# నవ్యసంప్రదాయోద్యమ ప్రయోక్తగా విశ్వనాథ

పరిశోధకురాలు

దంతుర్తి. శారద

పర్యవేక్షకులు

ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

పి.హెచ్.డి. పట్టానికై

సమర్పించబడిన సిద్ధాంతవ్యాసం

ఆగష్టు — 1993

# DECLARATION

D. Sarada,
Ph.D. Research Scholar,
Department of Telugu,
University of Hyderabad,
Hyderabad-500 134.

Date: 14.9.93.

This is to certify that I, **D. SARADA** have carried out the research embodied in the Present thesis for the full period prescribed under Ph.D., ordinances of the University.

I declare that no part of this thesis was earlier submitted for the award of any research degree or diploma of any University.

D. Sarada.
D. SARADA

ENROL NO.
K.H. 2210.

R. Sri 20/9
Head Of the Department.

K.K. Ranganathan
Dean of the School.

DEAN
SCHOOL OF HUMANITIES,
University of Hyderabad,
Hyderabad-500 134

G.V. Subrahmanyam
Supervisor

**G.V. SUBRAHAMANYAM**

Professor of Telugu
University of Hyderabad,
Hyderabad-500 134.

# CERTIFICATE

This is to certify that **MS. D. SARADA** worked under my supervision for the Ph.D. degree in Telugu. Her thesis entitled " **NAVYASAMPRADĀYŌDYAMA PRAYŌKTAGĀ VISWANĀTHA**" represents her work at the University of Hyderabad and it has not been submitted for a degree or diploma elsewhere.

Date: 14.9.93.

**(G.V. SUBRAHMANYAM)**

# కృతజ్ఞతలు


పితృవాత్సల్యంతో పర్యవేక్షించిన

సుబ్రహ్మణ్యం మాష్టారుకి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

కేంద్రీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగానికీ,

ఆర్థిక సహాయాన్నందించిన యు.జి.సి. వారికీ

నా కృతజ్ఞతలు.

తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయ సిబ్బందికీ,

'స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ' సిబ్బందికి నా కృతజ్ఞతలు.

పుస్తక సహాయాన్నందించిన విశ్వనాథపావని శాస్త్రి గారికీ,

కోవెలసంపత్కుమారాచార్యులగారికీ,

పద్మావతి గారికి కృతజ్ఞతలు.

ఈ అంశాన్ని గురించి నాతో చర్చించిన నాగరాజు గారికీ,

రావుగారికి నా కృతజ్ఞతలు.

జన్మనిచ్చిన అమ్మ, నాన్నలకు, జీవిత భాగస్వామి

(సాయిరామప్రసాదు) కి, నా స్నేహితులకు, ఇతర కుటుంబ సభ్యులకు

నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఇట్లు

దంతుర్తి. శారద

# ము ం దు మా ట

విశ్వనాథ నత్యనారాయణగారు తెలుగు సాహిత్యానికి చేసిన సేవను ఇప్పుడు కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. ఆయన [illegible] తెలుగు సాహిత్యంలో ఈ శతాబ్ది తొలిదశకంలోనే గుర్తించబడ్డారు. విశ్వనాథ సాహిత్యంపై జరిగిన విమర్శ, పరిశోధన కూడా సాహిత్యరంగంలో విస్తృతంగా ఉంది. ఇంతవరకు పరిశోధనా రంగంలో విశ్వనాథ సాహిత్యాన్ని గురించి శిల్ప పరంగానో, పాత్ర చిత్రణ పరంగానో, తులనాత్మక అధ్యయనం దృష్టితోనో కృషి జరిగింది. ఈ కృషి అంతా విశ్వనాథ సాహిత్యం నంప్రదాయ మార్గంలోనిదే అనే భావంతో జరిగింది. నేను విశ్వనాథను గురించి పరిశోధించడానికి తీసుకున్న అంశం నవ్య నంప్రదాయోద్యమ ప్రయోక్తగా విశ్వనాథ.

ఇరవయ్యోవ శతాబ్దంలో మొదటి పాదంలో కాల్పనిక కవితాచైతన్యం తెలుగుసాహిత్యంలో వెల్లివిరిసింది. 1933-34 నుంచి ఆయుగ ప్రభావం నుంచి తప్పుకొన్న కవులు కొందరు సాహిత్యంలో క్రొత్త మార్పులు, ప్రయోగాలు, ప్రయత్నాలు చేశారు. ఆప్రయోగాలు, ప్రయత్నాలు చేపట్టి ఉద్యమించిన వారిలో శ్రీ.శ్రీ, విశ్వనాథలను ముఖ్యులుగా పేర్కొనవచ్చు. శ్రీ.శ్రీ. అభ్యుదయ కవితా చైతన్యం ప్రభంజనంలా ప్రారంభించాడు. అది దాదాపు మూడు దశాబ్దాలు అవిచ్ఛిన్నంగా సాగింది. అభ్యుదయ కవిత్వానికి శ్రీ.శ్రీ యుగకర్తగానూ, ఆయన ప్రయోగాలను నమీక్షించడం, విమర్శించడం విరివిగా సాగింది. కానీ నమకాలీనంగా (1933-1934) శ్రీమద్రామాయణ కల్పవృక్షాన్ని ప్రారంభించి 1962 దాకా సాగించిన విశ్వనాథ నవ్య నంప్రదాయ యుగ చైతన్యాన్ని పోషించిన విధానాన్ని గురించి గానీ, దానికి విశ్వనాథ నత్యనారాయణ నాయకుడు అన్న విధానాన్ని గురించి గాని పరిశోధన విస్తృతంగా సాగలేదు. అందువలన ఈ అంశాన్ని పరిశోధించి తత్సంబంధమైన విషయ పరిజ్ఞానాన్ని సేకరించి కొన్ని నమన్వయాలు చేయాలనే ఆలోచనతో ఈ ప్రయత్నంచేయడం జరిగింది.

నంప్రదాయ వ్యతిరేకులు విశ్వనాథ సాహిత్యం అభివృద్ధి నిరోధకంగా భావించి విమర్శించారు. విశ్వనాథ తన సాహిత్యం ద్వారా అందించినటువంటి విలువైన నందేశాలను, సిద్ధాంతాలను నమాజానికి పనికిరావని తలచి మరుగు పరచడానికి ప్రయత్నం చేశారు. ఎగిసిపడే ఒక పెద్ద అల చిన్న అలలను దాటి ముందుకు వచ్చినట్లుగా విశ్వనాథ సాహిత్య చరిత్రలో నేడు నవ్య నంప్రదాయ సాహిత్యంగా విమర్శకుల చేత గుర్తించబడింది. అనేక వ్యాసాలలో, ఉపన్యాసాలలో ఈ

అంశాన్ని గురించి విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ విధమైన అవగాహనకు రావడానికి విమర్శకులు గత కొంత కాలంగా ప్రయత్నాలు చేసి ఉన్నారు. విశ్వనాథ సత్యనారాయణ గారితో పాటు దుర్భాక రాజశేఖర శతావధాని, గడియారం వేంకట శేషశాస్త్రి మొదలైన కవులందరి సాహిత్యంకూడా నవ్య సంప్రదాయ సాహిత్యానికి చెందినటువంటిదే అని విమర్శించారు. ఈ విమర్శలను అన్నీ పరిశీలించిన నేను విశ్వనాథ సాహిత్యాన్ని పరిశీలించి నవ్య సంప్రదాయ లక్షణాలు ఆ సాహిత్యంలో పొదివికొన్న విధానాన్ని గుర్తించి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించాలని అనుకున్నాను. ఈ పరిశోధనాంశానికి సంబంధించిన విషయ సామగ్రిని సేకరించాను. సేకరించిన తరువాత ఇంత విమర్శగాని, ఇంత పరిశోధనలు కాని మరేకవిపైన జరగలేదని అనిపించింది. ఇంత విస్తృతమైన విమర్శలు, సమన్వయాలే విశ్వనాథను సాహితీలోకంలో గొప్పవ్యక్తిని చేశాయి. అందులోను నా పరిశోధనకు సంబంధించినటువంటి విషయంలో ఒక నిర్దుష్టమైనటువంటి సిద్ధాంతం ఉంది. దానికి సంబంధించిన విమర్శకూడా ఎంతో ఉంది. నేను నవ్య సంప్రదాయ సిద్ధాంత దృష్ట్యా విశ్వనాథ సాహిత్యాన్ని విమర్శకుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ కొత్తగా సమన్వయం చేయడానికి ప్రయత్నం చేశాను. ఈ సమన్వయ పూర్వకమైనటువంటి సిద్ధాంత వ్యాసానికి నేను నాలుగు అధ్యాయాలను ఏర్పరచుకొన్నాను. మొదటి అధ్యాయం నవ్య సంప్రదాయం —పరిచయం, రెండవది నవ్య సంప్రదాయోద్యమం —ఆధునిక దర్శనం, మూడవది నవ్య సంప్రదాయోద్యమం —కావ్య ప్రక్రియలు, నాలుగవది నవ్య సంప్రదాయోద్యమం —విశ్వనాథ దర్శనం.

మొదటి అధ్యాయంలో నవ్య సంప్రదాయ పదచర్చను చేశాను. నవ్య సంప్రదాయ పారిభాషిక పదం, ఆ పదక్రమ వికాసాన్ని చెప్పాను. ఈ పారిభాషిక పదం పుట్టడానికి ముందున్న పూర్వ రంగాన్ని మూడు దశలుగా గుర్తించి చర్చించాను. నవ్య సంప్రదాయం పారిభాషిక పదంగా గుర్తించడం 1980లలోనే జరిగినప్పటికీ అంతకు ముందు నుంచీ అంటే 1960 నుంచి నవ్య సంప్రదాయ లక్షణాలను దృష్టిలో పెట్టుకొని అనేక మంది విమర్శకులు చర్చలు చేశారు. విమర్శకులు ఏపేరుతో ఈ సాహిత్యాన్ని గుర్తించి, పిలిచారో చెప్పాను. పారిభాషిక పద ఆవశ్యకతను గురించి చర్చించాను. చరిత్రలో నవ్య సంప్రదాయ కావ్య యుగ ఆవశ్యకతను గురించి చెప్తూ ప్రక్రియా పరమైన వికాస చరిత్రల వల్లే కొన్ని సాహిత్య ప్రక్రియలు వెలుగును చూసే అవకాశముందనీ, ఈ ప్రయత్నం ప్రథమంగా డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారు చేసి ఉన్నారని చూపించాను. ఈ అధ్యాయంలోనే సంప్రదాయ వ్యతిరేకులు సంప్రదాయాన్ని ఏవిధంగా దుష్ప్రచారం చేశారో చెప్పి, ఇటీవల నవ్య సంప్రదాయ సాహిత్యంపై వచ్చిన కొన్ని విమర్శలను ఎత్తి చూపి, దానికి సమాధానాలు ఇచ్చాను. ప్రస్తుతం నవ్య సంప్రదాయ సాహిత్యంగా పిలుస్తున్నటువంటి సాహిత్యం ఇంతకు పూర్వం ఎలా

వర్గీకరించి విమర్శించారో చూపించాను. ఇంతకు పూర్వం విశ్వనాథ సాహిత్యాన్ని గురించి పరిశోధించిన పరిశోధకుల అంశాలను పేర్లు ఇచ్చి వారి దృష్టి లక్ష్యం అప్పటికి వేరనీ, ప్రస్తుత నా పరిశోధన అంశం దృష్టి సమన్వయ పూర్వకమైనదనీ ప్రతిపాదించాను. విశ్వనాథ సాహిత్యం పూర్వయుగ సాహిత్యానికి చెందింది కాదనీ, ఆధునిక స్పృహ, ఆధునిక జీవన దర్శనం విశ్వనాథ సాహిత్యంలో ఉన్నాయని గుర్తించాను. ఈ లక్షణాలను దృష్టిలో పెట్టుకొని వచ్చిన కొన్ని విమర్శలను, వ్యాసాలను చూపించాను. ఈ నవ్య సంప్రదాయ సాహిత్యం ఒక ఉద్యమంగా కొంతకాలం నడిచిందనీ, ఇది రాజకీయ ఉద్యమం కాదనీ, స్వతంత్ర ప్రతిపత్తితోకూడిన సాహిత్యోద్యమమని తేల్చాను.

రెండవ అధ్యాయంలో సంప్రదాయం అన్న అంశంలో సంప్రదాయ ఆవశ్యకతని గురించి తెలియజేశాను. సంప్రదాయం కొత్త మార్పులని అంగీకరిస్తుందనీ, అదే అసలైన సంప్రదాయమనీ చర్చించాను. దీనికి అనేక ఉదాహరణలు ఇచ్చాను. నవ్య సంప్రదాయ స్వరూప స్వభావాలని గురించి, దాని ఆరంభం గురించిన విషయాలను చర్చించాను. ఈ నవ్య సంప్రదాయ స్వరూప స్వభావాలను విమర్శకులు ఏ విధంగా గుర్తించారో వివరించాను. నవ్య సంప్రదాయ సాహిత్య రథానికి నవ్యరసరీతి, సామాజిక స్పృహ రెండు చక్రాలవంటి వనీ, ఇవి సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని వచ్చిన కాలానుగుణమైన మార్పులే అనీ చెప్పాను. పాశ్చాత్య నాటకంలోని 'ట్రాజెడీ'లోని మౌలికాంశాలను భారతీయ నాటకాలలో పోషించే ప్రయత్నం గురించి చెప్తూ కొన్ని నాటకాల పేర్లు ఉదహరించాను. పరంపరాగతంగా వస్తున్న రస సిద్ధాంతానికి, నవ్య సంప్రదాయ వాదులు దర్శించిన రస దర్శనానికి గల భేదాన్ని చూపించాను. ఆధునిక రసదృష్టిలో వచ్చిన విమర్శలను గురించి చెప్తూ, వీరరస ప్రాముఖ్యాన్ని చర్చించాను. భావ కవిత్వం – నవ్య సంప్రదాయం, అభ్యుదయ కవిత్వం – నవ్య సంప్రదాయం అన్న అంశాలను కూడా ఈ అధ్యాయంలో చర్చించాను. భావ కవిత్వంలో పాల్గొని నవ్య సంప్రదాయ కవులు తమ మార్గాన్ని మళ్లించుకున్న విధానాన్ని తెలియజేశాను. భావకవిత్వం నుంచే అభ్యుదయ కవిత్వం, నవ్య సంప్రదాయ కవిత్వం ఒకేసారి ఉద్భవిల్లాయి కాబట్టి ఈ అంశాలను గురించి కొంత విపులంగా వివరణ ఇచ్చాను. అలా చర్చించుకోకపోతే నవ్య సంప్రదాయం మిగిలిన రెండింటినుంచి ఎలా భేదిస్తోందో తెలుసుకోలేం. నవ్య సంప్రదాయ సాహిత్యం రస దర్శనంపై ఆధారపడి ఉందనీ గుర్తించి చర్చించాను. ఇదే అధ్యాయంలో నవ్య సంప్రదాయోద్యమం – జాతీయ దర్శనం అన్న అంశంలో దేశభక్తిని గురించి చెప్తూ జాతీయోద్యమ కవిత్వం నవ్య సంప్రదాయోద్యమంలో మహా కావ్య ప్రక్రియగా వికాసాన్ని పొందిందన్న విషయాన్ని చెప్పాను.

మూడవ అధ్యాయంలో చారిత్రక కావ్యాలను గురించి చెప్పి అవి వస్తు, రస తత్త్వ కావ్యాలుగా వింగడించిన విమర్శల ఆధారంగానే చర్చించాను. ఆంధ్రపురాణం, వందేమాతరం, రాణాప్రతాప సింహ చరిత్ర, శివభారతము, ఝాన్సీరాణి, శివార్పణము, కీర్తితోరణము, విజయశ్రీ కావ్యాలను చర్చించాను. చారిత్రక నవల కూడా నవ్య సంప్రదాయోద్యమంలో ప్రక్రియావరంగా సాధించిన ప్రయోగంగా చర్చించాను. ఈ చారిత్రక నవలా ప్రక్రియ మాత్రమే నేటికీ సాగి వస్తోందనే అభిప్రాయాన్ని వెలిబుచ్చాను.

నాల్గవ అధ్యాయంలో ఉద్యమ నాయకుడికి ఉండవలసిన లక్షణాలు పేర్కొంటూ, విశ్వనాథలో ఆ లక్షణాలు సంపూర్ణంగా ఉన్నాయని పేర్కొన్నాను. నవ్య సంప్రదాయోద్యమానికి నాయకుడు విశ్వనాథ అని చెప్పాను. విశ్వనాథ ధార్మిక మూల్యాలు కాపాడాలనే ఉద్దేశంతో తన వాదాన్ని ప్రతిపాదిస్తూ ఉంటే, సమకాలీనంగా వచ్చే వ్యతిరేక వాదాలను కూడా పరిశీలించి చర్చించాను. సర్వతోముఖ ప్రతిభను కనబరుస్తూ, ప్రక్రియా వైవిధ్యాన్ని సాధిస్తూ నవ్య సంప్రదాయోద్యమాన్ని ముందుకు నడిపారని, ఆ సాహిత్యోద్యమానికి నాయకుడు, ప్రయోక్తకుడు విశ్వనాథ అని ప్రతిపాదించాను. ఈ అధ్యాయంలో విశ్వనాథ ప్రక్రియా వైవిధ్యాన్ని ఖండకావ్యాలు, నాటకాలు, నవలలు, మహాకావ్యం విమర్శ రూపంలో సాధించారని చెప్పి ఆ ప్రక్రియావరంగా విశ్వనాథ సాహిత్యంలో నవ్య సంప్రదాయ లక్షణాలను గురించి చర్చించాను. కల్ప వృక్షంలో గల రస విషయంలో గల విమర్శలను చర్చించి వీరరసం కల్పవృక్షంలో అంగిరసం అవుతుందన్న విమర్శకుల వాదనలను మరింత లోతుగా పరిశీలించాలని సూచించాను. నవ్య సంప్రదాయ వాదానికి సాహిత్య దర్శనమే కాదు, జీవన దర్శనం సాహిత్య దర్శనంలో సందేశంగా ప్రతి ఫలించిందని చెప్పాను. ఈ సిద్ధాంత వ్యాసానికి సంబంధించిన విమర్శకుల విమర్శలను, అభిప్రాయాలతోను ఏకీభవిస్తూ వారి అభిప్రాయాలను విరివిగా వాడుకొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. విజ్ఞులు ఈ సిద్ధాంత వ్యాసంలోని లోపాలను మన్నించి ఆశీర్వదిస్తారని ఆశిస్తాను.

ఇట్లు

దంతుర్తి. శారద

(విద్యార్థుల)

# విషయ సూచిక


| | | పుట |
|---|---|---|
| I | నవ్యసంప్రదాయం — పరిచయం | 1-47 |
| 1. | నవ్య సంప్రదాయం — పారిభాషిక పదం — క్రమవితానం | 1-10 |
| 2. | నవ్య సంప్రదాయం — చరిత్రలో దాని గుర్తింపు | 11-18 |
| 3. | నవ్య సంప్రదాయం — దుష్ప్రచారం — ఇటీవలి విమర్శలు | 19-30 |
| 4. | నవ్య సంప్రదాయం — పూర్వవర్గీకరణం | 31-39 |
| 5. | నవ్య సంప్రదాయం — సాహిత్య ఉద్యమం | 40-47 |
| II | నవ్య సంప్రదాయోద్యమం — ఆధునిక దర్శనం | 48-137 |
| 1. | సంప్రదాయం | 48-61 |
| 2. | నవ్య సంప్రదాయం | 62-68 |
| 3. | నవ్య సంప్రదాయం — రసదర్శనం | 69-88 |
| 4. | భావకవిత్వం — నవ్య సంప్రదాయోద్యమం | 89-96 |
| 5. | అభ్యుదయ కవిత్వం — నవ్య సంప్రదాయోద్యమం | 97-123 |
| 6. | నవ్య సంప్రదాయోద్యమం — జాతీయ దర్శనం | 124-137 |
| III | నవ్య సంప్రదాయోద్యమం — కావ్య ప్రక్రియలు | 138-200 |
| 1. | నవ్య సంప్రదాయం — చారిత్రక కావ్య ప్రక్రియలు | 138-141 |
| 2. | చారిత్రక వస్తుకావ్యాలు, — ఆంధ్ర పురాణము — వందేమాతరము | 142-153 |
| 3. | చారిత్రక రస కావ్యాలు, — రాణా ప్రతాపసింహ చరిత్ర ; శివ భారతము | 154-166 |
| 4. | చారిత్రక తత్త్వకావ్యాలు, — ఝాన్సీరాణీ, శివార్పణము | 167-175 |
| 5. | కీర్తి తోరణము, విజయశ్రీ | 176-200 |

| | | |
|---|---|---|
| IV | నవ్య సంప్రదాయోద్యమం — విశ్వనాథ దర్శనం | 201-382 |
| 1. | నవ్య సంప్రదాయోద్యమ ప్రయోక్తగా విశ్వనాథ | 201-218 |
| 2. | ఖండకావ్యాలు — విశ్వనాథ | 219-228 |
| 3. | కల్పవృక్షం — విశ్వనాథ సాహిత్యదర్శనం | 229-298 |
| 4. | కల్పవృక్షం — రస విమర్శ | 299-305 |
| 5. | నాటకం — విశ్వనాథ | 306-319 |
| 6. | నవల — విశ్వనాథ జీవనదర్శనం | 320-364 |
| 7. | విమర్శ — విశ్వనాథ | 365-382 |

# నవ్యసంప్రదాయం

## పరిచయం

I 1. నవ్య సంప్రదాయం - పారిభాషిక పదం - క్రమ వికాసం.

ఇటీవల నవ్య సంప్రదాయ సాహిత్య ఉద్యమాన్ని గురించిన చర్చలు తీవ్రంగా జరుగుతున్నాయి. ఈ ఉద్యమ స్వరూపాన్ని గురించి పరిశీలించి, ఆ ఉద్యమంలో విశ్వనాథ నిర్వహించిన పాత్రను పరిశీలించడమే ఈ పరిశోధన ఉద్దేశం. మరో విధంగా చెప్పాలంటే విశ్వనాథ సాహిత్య వ్యక్తిత్వాన్ని ఆయన నిర్వహించిన సాహిత్య ఉద్యమం దృష్ట్యా పరిశీలించడమే ఈ వ్యాస పరమార్థం.

ఇటీవలి చర్చల కారణంగా 'నవ్య సంప్రదాయ సాహిత్య ఉద్యమం', 'నవ్య సంప్రదాయ సాహిత్య యుగం' లాంటి పారిభాషిక పదాల పట్ల స్పష్టమైన అవగాహన ఏర్పడుతూ ఉంది. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో 1935 మొ. 1975 దాకా సాగిన సాహిత్య ఉద్యమమే నవ్య సంప్రదాయోద్యమమని, ఆ కాలాన్ని నవ్య సంప్రదాయ కావ్య యుగంగా గుర్తించడం చాలా అవసరమని సాహిత్య విమర్శకులు భావిస్తున్నారు.

ఏ సాహిత్యోద్యమంలోనైనా ఒక పదం పారిభాషిక పదంగా పుట్టడానికి, ఒక అర్థంలో స్థిరపడడానికి కొంత కాలం పడుతుంది. అది సహజం. ఏ పదం కూడా ఉన్నపళాన ఒక్క సారిగా పారిభాషిక పదమై స్థిరపడిపోదు. ఉదాహరణకు

అభ్యుదయ కవిత్వోద్యమం 'Progressive Movement' కు సమానంగా వ్యవహారంలోకి రావడానికి సుమారు ఆరవై సంవత్సరాలు పట్టింది కదా! నవ్య సంప్రదాయ విషయంలోనూ అదే విధంగా జరిగింది. చారిత్రక అవసరంలో పుట్టిన నవ్య సంప్రదాయం అనే పారిభాషిక పదం. సాహిత్య క్షేత్రంలో స్థిరపడటానికి కడచిన కొంత కాలంగా ప్రయత్నాలు జరిగాయి.

నవ్య సాంప్రదాయ పారిభాషిక పదం పుట్టడానికి ముందున్న పూర్వరంగాన్ని మూడు దశలుగా పేర్కొనవచ్చు.

1. ఇప్పుడు నవ్య సంప్రదాయ సాహిత్యం అని పిలిచే కావ్యాలన్నింటినీ సంప్రదాయ సాహిత్యం అని పిలిచే మర్యాద మొదట ఉండేది. ఉదాహరణకు శివభారతం లాంటి చారిత్రక కావ్యాలు ప్రాచీన మహాకావ్యాల వలె ఆధునికులకు గోచరించటం వలన వాటిని సాంప్రదాయ సాహిత్యానికి సంబంధించిన మహాకావ్యాల గానే మొదట భావించారు. సాహిత్య చరిత్రలలో పేర్కొన్నారు. ఇది మొదటి దశ.

2. శివభారతం లాంటి కావ్యాలను ఆధునిక మహాకావ్యాలు (Modern Classics) అనే పేరుతో పిలిచిన దశ రెండవ దశ. ఉదాహరణకు

"శివ భారతము Modern Classic కవిత్వములో ఉండవలెనని నేను అనుకొను లక్షణములు కొన్ని ఇందులో ఉండుట చేత, నా భావములను భావుకులతో పంచుకొనవలెనను కోర్కెతో వ్రాసిన గ్రంథమిది" ①

అదే విధంగా 1973 లో డి. కుటుంబరావు గారు కూడా త్రివేణి పత్రికలో 'Modern Classic' అన్న పదాన్ని వాడినట్లు తెలుస్తుంది.

"Sivabharatamu of Sri Gadiyaram Venkatasesha Sastri is one of the most out-standing Modern classics in Telugu literature." ②

ఇదే విధంగా 'సుప్రసన్న' ఆధునిక మహా కావ్యాలని గురించి చెప్తూ ఇలా అంటారు. ఆధునిక మహా కావ్యాలకి, ప్రాచీన కావ్యాలకు గల తేడాని ఇలా వివరిస్తారు.

"ఆధునిక కాలాన వెలువడే మహాకావ్యం ప్రాచీన కావ్యాలతో పోల్చడానికి వీల్లేకుండా పరిణమించవచ్చు. ప్రాచీన కావ్యాలలో మానవుడి వైయక్తిక జీవనం ఇతివృత్తం కాగా ఆధునిక కావ్యం 'సమాజ చైతన్యాన్ని' సామూహిక అభివ్యక్తిగా రూపొందించుకుంటుందని ఊహించే వీలున్నది." ③

క్లాసిక్ అనే మహా కావ్యం అనే భావన భావకవితా యుగానికి గానీ, అభ్యుదయ కవితా యుగానికి గానీ చెందింది కాదు. అందువల్ల శివభారతం ప్రాచీన సంప్రదాయానికి చెందింది అని అనుకోవటానికి వీల్లేదని పై విమర్శకుల భావన. ఆ చారిత్రక కావ్యం ఆధునిక లక్షణాలతో వెలువడిన ఒక మహా కావ్యం అనడం పాత సంప్రదాయ మార్గంలో రాయబడి నప్పటికీ ఆధునికతను సంతరించుకొన్న ఒక మహా కావ్యంగా భావించి విలక్షణంగా వివేచించడం జరిగింది. ఆధునిక లక్షణాలతో కూడు కొన్న సంప్రదాయ కావ్యారచనం అనే స్పృహ ఈ విమర్శకుల ఆలోచన వెనుక ఉంది. ఇది నవ్య సంప్రదాయ భావధారకు పోషణమైన ఆలోచనా దశగా భావించవచ్చు. ఇది రెండవ దశ.

ఇంగ్లీషు సాహిత్య చరిత్రలో 'నియో క్లాసిసిజమ్' అనే పేర ఒక సాహిత్య యుగం ఉందనీ సాహిత్య ప్రక్రియా పరంగానూ సాహిత్య విమర్శా పరంగానూ అనేక రచనలు ఆ యుగంలో వచ్చాయనీ ప్రసిద్ధమై యుంది. ఆధునికాంధ్ర సాహిత్యం మీద ఆంగ్ల సాహిత్య ప్రభావాన్ని అనుశీలించే విమర్శకులు తెలుగులో కూడా అటువంటి ధోరణిగా వచ్చిందని, విశ్వనాథ, గడియారం వేంకట శేష శాస్త్రి మొదలైనవాళ్ళ తరహాకు చెందిన కవుల్ని:

పేర్కొనటం జరిగింది. ఇంగ్లీషు సాహిత్యంలో 'రొమాంటిక్ ఉద్యమానికి ముందున్న' 'నియోక్లాసిక్' యుగం తెలుగులో భావ కవితా యుగం తర్వాత వచ్చిన నియోక్లాసిక్ యుగంగా చెప్పబడుతూ వచ్చింది. అయితే ఇంగ్లీషులోని 'నియోక్లాసికల్ మూవ్‌మెంట్'కీ; తెలుగులో వచ్చిన నవ్యసంప్రదాయ ఉద్యమానికి కాల విషయంలో గాని, అర్థవిషయంలో గాని ఎటువంటి సామ్య లక్షణాలు కనపడవు. అందు చేత ఇంగ్లీషులో ఉన్న నియోక్లాసికల్ మూవ్‌మెంట్ తెలుగులో నవ్య సంప్రదాయం అని భావించే దశ మూడవ దశగా చెప్పుకోవచ్చు. నాటి సాహిత్యం ఉన్న స్వరూప స్వభావాల చేత అది శిల్పం అని భావించే దశ నాల్గవ దశ. అందు వల్లనే ఈ నాడు ఈ నాల్గవ దశలోని నవ్య సంప్రదాయమే రూఢికెక్కి ఉంది. ముందున్న మూడు దశలను పూర్వరంగంగానే పరిగణించ వలసి వస్తుంది.

నవ్య సంప్రదాయ పదం దాదాపు 1960 ప్రాంతంలో నుండి విశ్వవిద్యాలయాల్లో పాఠ్య ప్రణాళికల్లో పఠన పాఠనాల్లో, విశ్వవిద్యాలయా వార్షికలు రచించే సాహిత్య విమర్శ వ్యాసాల్లో ఎడనెడ గోచరిస్తూనే ఉంది. ఉదాహరణకు నారాయణ రెడ్డి గారు తమ సిద్ధాంత వ్యాసంలో నవ్య సంప్రదాయ సాహిత్యాన్ని

జాతీయోద్యమ సాహిత్యంగా గుర్తించి విమర్శించారు.(4) ఇదే విధంగా ఆచార్య భోగరాజు గారు నవ్యసంప్రదాయాన్ని 'పునరుద్ధాన సంప్రదాయం'గా భావించడం కనపడుతుంది.(5) సంప్రసన్న గారు కూడా 'కథాకావ్యం' అన్న పేరుతో నవ్య సంప్రదాయ సాహిత్యంగా నేడు పిలుచు కుంటున్న సాహిత్యాన్ని విమర్శించడం వారి 'సాహిత్య వివేచన' అన్న విమర్శ వ్యాసాలలో కనపడుతుంది.(6) పైన పేర్కొన్న విమర్శకులు నవ్య సంప్రదాయాన్ని ఆ పేర్లతో పిలిచారు. అనుమాండ్ల భూమయ్య గారు నవ్య సంప్రదాయాన్ని నవీన ప్రబంధంగా పిలుస్తారు.(7) కొంతమంది విమర్శకులు నవ్య సంప్రదాయాన్ని నియోక్లాసిసిజానికి అనువాదంగా పిలుస్తున్నారు.(8)

ప్రధానంగా విశ్వవిద్యాలయ మార్గాలు రెండు దశాబ్దాలకు పైగా ఇంగ్లీషులోని నియోక్లాసిసిజానికి అనువాద రూపం గానే నవ్య సంప్రదాయ పదాన్ని కాని దానికి ~~[illegible]~~ సన్నిహిత రూపాల కాని వాడుతూ ఉండేవారు. కాని, తెలుగులోని నవ్య సంప్రదాయ ఉద్యమంలో వెలసిన కవులు, నవలా కర్తలు నాటక కర్తలు ప్రయోగించిన విశిష్ట ప్రయోగాల వంటివి అనుశీలించినప్పుడు ఇంగ్లీషులోని నియోక్లాసిక్ ధోరణికన్న తెలుగు నవ్య సంప్రదాయ ఉద్యమం భిన్నమైనది కొంతమంది భావిస్తూ వస్తున్నారు.

ఈ ఆలోచన పరిణామమే నేటి నవ్యసంప్రదాయోద్యమం.

నవ్య సంప్రదాయ పదాన్ని పారిభాషిక పదంగా కాకుండా నవీన పద్ధతులు అనే అర్థంలో సామాన్యంగా ప్రయోగించవచ్చు. అటువంటప్పుడు అది పారిభాషిక పదం కాదు.

> "విప్లవ కవిత్వావిర్భావంతో కావ్యదృక్పథంలో నవ్య సంప్రదాయాలు కాలు పెట్టసాగాయి. కవితా వస్తువులో మార్పు, కావ్య స్వరూపంలో మార్పు అనివార్యమైనాయి." (9)

పై విమర్శలో నవ్య సంప్రదాయాలు అంటే కొత్త మార్గాలు అని అర్థం. విప్లవ కవిత్వంలోనే అంతకు పూర్వం లేని కొత్త మార్గాలు వచ్చాయని వ్యాసకర్త ఇందులో చెప్తున్నారు. అంతేకాని వారు పారిభాషిక పదస్థాయిలో ఆ పదాన్ని వాడటం లేదని గమనించాలి.

వడలి మందేశ్వరరావు గారు మొదలైన విమర్శకులు ఇంగ్లీషులో ఉన్న పారిభాషిక పదాలను, సాహిత్య సిద్ధాంతాలను, సూత్రాలను వ్యాఖ్యానిస్తూ ఆ అర్థంలోనే తెలుగులో వెలువడుతున్న సాహిత్య ప్రయోగాలను సమీక్షిస్తున్నారు. అందువలన తెలుగులో స్వతంత్ర పారిభాషిక పద నిర్మాణం జరుగుతుందని దానికి చారిత్రకమైన కారణాలు ఉంటాయని గమ

సించటం కొంత వరకు తక్కువైంది. వారు ప్రయోగించిన 'క్లాసిక్', 'రొమాంటిక్', సుప్రసన్న ప్రయోగించిన 'క్లాసిక్', 'క్లాసికత' నియో క్లాసిక్ ఇంగ్లీషు పారిభాషిక పదరూపార్థాలని తెలుగులో మోసుకు వస్తాయి కాని తెలుగు వారి సొంత అవసరాల కోసం నిర్మించుకున్న నవ్య సంప్రదాయం లాంటి పదాల సృజనాత్మక శక్తిని నిరూపించటం లేదు. వడలి మందేశ్వరరావు గారు ఇంగ్లీషు పారిభాషిక శబ్దాలకున్న లక్షణాలను ఆంధ్ర రచయితలు, విమర్శకులు సరిగ్గా తెలుసుకొని ఉపయోగించటం లేదని ఆ నియమాలను సరిగ్గా  పాటించటం లేదని ఆయన ఎడనెడ భావించారు. అలా కావడానికి కారణం తెలుగు వారు కూడా అప్పుడప్పుడు సొంతంగా పారిభాషిక పదాలను నిర్మించుకొనే ప్రయత్నం చేసి ఉండటమే.

అభ్యుదయ రచయితలు తమ ప్రత్యేకతను సాహిత్య క్షేత్రంలో చెప్పుకోవటానికి సాహిత్య అవగాహనకు సంబంధించిన ఎన్నో పారిభాషిక పదాలను ఏర్పరుచుకున్నారు. ఇదివరకే ప్రసిద్ధమై యున్న కొన్ని పదాలను తమ కనుకూలంగా కొత్తగా నిర్వచించుకొని వాడుకున్నారు. కొన్ని కొత్తపదాలను నిర్మించుకున్నారు. అభ్యుదయ కవిత్వానికి వ్యతిరేకమైంది. 'సంప్రదాయ కవిత్వం' అని స్థిరీకరించారు. సంప్రదాయానికున్న అర్థాన్ని వక్రీకరించారు.

ఈ నేపథ్యంలో నవ్య సంప్రదాయానికి, సంప్రదాయ సాహిత్యానికి కొంత వైవిధ్యం ఉందని గుర్తిస్తూ విమర్శకులు నవ్య సంప్రదాయ సాహిత్యాన్ని సాహిత్య వికాస చరిత్రలో గుర్తించవలసిన అవసరాన్ని పేర్కొన్నారు.

సంప్రదాయ కవిత్వాన్ని Traditional 'Poetry' గా కొంతమంది విమర్శకులు వాడారు.(10) సంప్రదాయ వ్యతిరేకులు దీనిని ప్రచారం చేస్తారు. 'సంప్రదాయ వ్యతిరేకుల దృష్టిలో 'సంప్రదాయం అంటే 'ట్రెడిషన్.' వారు అలాగే ఉపయోగిస్తారు. అదే విధంగా నవ్య 'సంప్రదాయాన్ని 'నియో ట్రెడిషనలిజమ్' గా భావించడం కనపడుతుంది. నవ్య 'సంప్రదాయాన్ని ఇంగ్లీ సాహిత్యంలోని 'నియో క్లాసిసిజానికి' అనువాదంగా కూడా భావించి విమర్శించడం కనపడుతుంది. ఉన్నదంతా 'సంప్రదాయ సాహిత్యమే. తప్ప 'నవ్య 'సంప్రదాయ సాహిత్యం అంటూ ఏదీ ఉండదని సంప్రదాయ వ్యతిరేకుల అభిప్రాయం. వీరికి 'నవ్య' అనే విశేషణం అర్థరహితంగా కన్పించవచ్చు : . సంప్రదాయ కవులలోనే 'వారసత్వపు సంప్రదాయ కవులు', 'నవ్య సంప్రదాయ కవులు' ఉన్నారు. ఇది గమనించిన కొంతమంది విమర్శకులు విశ్వనాథను, విశ్వనాథ అనుయాయులను నవ్య సంప్రదాయ కవులుగా వేరు చేసి చూపించి, వారు సృష్టించిన సాహిత్యానికి 'నవ్య' అనే విశేషణాన్ని తగిలించి చర్చించడం జరుగుతోందని, అంటున్నారు. 'నవ్య' అనే విశేషణం

సంప్రదాయకవులు నుండి నవ్య సంప్రదాయ కవులను గుర్తించడానికి మాత్రమే దోహదం చేసిందని చెప్పవచ్చు. ఇది ఒక లక్ష్యాన్ని, మార్గాన్ని సూచిస్తుంది. సంప్రదాయ రచనల లోని అనుభవానికి, నవ్య సంప్రదాయ రచన లోని అనుభవానికి తేడాని గమనిస్తే నవ్య సంప్రదాయ సాహిత్యంగా దేనిని వ్యవహరిస్తున్నామో తెలుస్తుంది. చారిత్రకంగా ఈ సాహిత్యాన్ని గుర్తించడం వల్ల తెలుగు సాహిత్య వికాసం స్పష్టమవుతుంది.

2. నవ్య సంప్రదాయం - చరిత్రలో దాని గుర్తింపు:

ఆధునిక సాహిత్య చరిత్ర ఇంకా నిర్మాణదశ లోనే ఉంది. ఇంతవరకు మనకు సాహిత్య చరిత్రలు వచ్చాయి కాని, అవి ఒక క్రమ పద్ధతిలో యుగ విభజన చేసినట్లు కనపడటం లేదు. అయితే నన్నయ యుగం నుంచి ప్రబంధ యుగం వరకు ఒక పద్ధతిని, ఆధునిక యుగం వచ్చేసరికి ఒక పద్ధతిని అనుసరించడం కనపడుతుంది. ఆధునిక యుగంలో తెలుగు సాహిత్యం సాధించిన ప్రక్రియా వైవిధ్యమే ఇందుకు కారణం అని చెప్పుకోవాలి. ప్రక్రియా వైవిధ్యం వల్ల సాహిత్య చరిత్రలు ఏక సూత్రతని, సమన్వయాన్ని పాటించడం జరగటం లేదు. అందువల్ల ఆధునిక యుగంలో ప్రక్రియా పరమైన సాహిత్య వికాస చరిత్రల నిర్మించుకోవడం తప్పని సరి అని సాహిత్య చరిత్రకారులు, విమర్శకులు భావిస్తున్నారు. ఇటువంటి ప్రయత్నాలు సాహితీ లోకంలో జరుగుతున్నాయి. ఈ ప్రయత్నంలో ముందడుగు వేసి సాహిత్య వికాస చరిత్రను ప్రక్రియా పరంగా ఎలా నిర్మించుకోవాలో జి.వి. సుబ్రహ్మణ్యంగారు 'సాహిత్యంలో చర్చనీయాంశాలు' లో సూచించారు. ప్రక్రియా పరంగా ఒక్కో సాహిత్యోద్యమం ఒక్కొక్క ప్రక్రియలో శక్తిమంతంగా నడచి ఉండవచ్చు. అందువల్ల గుర్తింపు పొందని ఎన్నో సాహిత్య ప్రక్రియలు వెలుగులోకి వచ్చి సాహిత్య వికాస చరిత్రలో సుస్థిర స్థానాన్ని పొందవచ్చు.

భావ కవిత్వం అప్పటి వరకు వస్తున్న మహా కావ్య స్వరూపాను నిరాకరించి ఖండ కావ్య ప్రక్రియను ఆవి

యింది సాగింది. కారణం భావకవిత్వం రొమాంటిసిజ్ఞ ధోరణి తో ప్రవర్తిల్లింది. పెద్ద ప్రక్రియల జోలికి పోలేదు. భావ కవిత్వం తర్వాత వచ్చిన అభ్యుదయ కవిత్వంలో కూడా క్లాసిక్ కు వ్యతిరేకమైన ధోరణే కొన సాగింది. అభ్యుదయ కవిత్వానికి సమాంతరంగా వచ్చిన నవ్య సంప్రదాయం మాత్రం 'క్లాసిక్' ను మహా కావ్య రూపంలో ఆదరించింది. నవల మొదలైన పెద్ద ప్రక్రియలను పరిపుష్టం చేసింది. ఈ ప్రక్రియ ప్రభావంతోనే అటు తర్వాత వచ్చిన వచన కవిత్వ ఉద్యమంలో వచన కవిత్వ కథా కావ్య రచనకి ఉపయోగ పడాలన్న వాదం కుందుర్తిలో కనిపిస్తుంది.

ఇటువంటి అంశాలను గుర్తించడానికి ప్రక్రియా పరమైన సాహిత్య వికాస చరిత్రలు దోహదం చేస్తాయి. తెలుగు సాహిత్యంలో ఇటువంటి వికాస చరిత్రలు లేక పోవటం వల్లనే అనేక ప్రక్రియలను గుర్తించక పోవడం జరిగింది. ఈ విషయం మనం పూర్వ సాహిత్య చరిత్రలను ఒక సారి గమనిస్తే అవగతమవుతుంది.

> "తెలుగులో కవుల చరిత్రలూ, సాహిత్య చరిత్రలూ వచ్చాయి కాని సాహిత్య వికాస చరిత్రలు రాలేదు. ఇటువంటి ప్రయత్నం కూడా శాస్త్రీయంగా ప్రణాళికా బద్ధంగా జరగలేదు. అంతే కాదు; ఈ ప్రయత్నంలో సాహిత్య చరిత్ర కారులు ఎదుర్కొన్న ముఖ్యమైన సమస్యలను గుర్తించి

వాటిని సమన్వయ దృష్టితో చర్చించే మార్గాలు సాగలేదు" (2)

పై వాక్యాలు తెలుగు సాహిత్య చరిత్రల పరిస్థితిని స్పష్టంగా తెలియచేస్తున్నాయి. కవుల చరిత్రలు, జీవిత చరిత్రలు తప్ప వికాస చరిత్రలు రావడం లేదు. నిజమే. ప్రారంభంలో తెలుగు సాహిత్య చరిత్రలు కేవలం కవుల జీవితాలు, కవుల చరిత్రలు, కవి గ్రంథ పరిచయాలు, కవిత్వ చరిత్రలు గానే వెలువడ్డాయి. ఇవి కవి జీవిత చరిత్రలు గానే వేలాముక్కి ఉపయోగపడతాయే గాని సాహిత్య చరిత్రలుగా గుర్తింపు పొందలేవు. సాహిత్య చరిత్రలో ఇవి ఒక భాగమే తప్ప పూర్తి సాహిత్య చరిత్రలు కాలేవని చెప్పవచ్చు.

కొన్ని సాహిత్య చరిత్రలలో ఆధునిక యుగ విభజన కనపడినా కవితా ప్రక్రియలకు ప్రాధాన్యాన్ని వహిస్తూ చర్చించబడ్డాయి. ప్రక్రియా పరమైన చారిత్రక దృష్టి వీటికి లేదు. ప్రక్రియా వికాసాన్ని గుర్తించక పోవడం వలన అనేక ప్రక్రియలు తెరచాటున ఉండి పోవలసి వస్తుంది. అప్పుడు సమగ్ర సాహిత్య వికాసాన్ని తెలియ చేసినట్లు అవదు. అశాస్త్రీయమైన సాహిత్య చరిత్ర అవుతుంది. సాహిత్య చరిత్రలు శాస్త్రీయ పద్ధతిలో నిర్మించాలంటే ఏక సూత్రతని పాటించడం, సమన్వయ దృక్పథాన్ని కలిగి ఉండడం ముఖ్యం. ఈ దృక్పథాన్ని కలిగి ఉంటే అనేక

సాహిత్య ప్రక్రియల వికాసాన్ని తెలియజేసే అవకాశం ఉంటుంది. చారిత్రకమైన ఈ ప్రక్రియ వికాస గుర్తింపు ఎంతో ప్రయోజనాన్ని కలిగి ఉంటుంది.

"ఇప్పుడు సామాన్యంగా మనం పాటించే యుగ విభజన పద్ధతుల నాశ్రయించిన చరిత్ర రచన కంటే ప్రక్రియా పరమైన సాహిత్య వికాస వివేకాన్ని వెలార్చే సాహిత్య రచనం ఉత్తమమని, ఒకొక్క సాహిత్యంలో ఒకొక్క ప్రక్రియలో క్రియా కర్తలు, రచయితలు, పాఠకులతో సింధుకున్న ప్రతిభనూ, దర్శన పొందిక్తాన్ని, కళా వైభవాన్ని వెలార్చిన విధానానికి ప్రాధాన్యమిస్తూ సాహిత్య చరిత్ర రచన ఉపాదేయమని, ఈ మార్గంలో భావించటం జరుగుతున్నది. ఈ బాటలో ప్రయోగాలు సాగుతున్నాయి కాని ప్రామాణిక పద్ధతుల కొరకై ఇంకా అన్వేషణ సాగుతూనే ఉన్నది." (13)

అంటూ సుబ్రహ్మణ్యంగారు ప్రక్రియా పరమైన సాహిత్య వికాస చరిత్ర ఉత్తమమని భావించడం జరిగింది. ఈ రకమైన సాహిత్య చరిత్ర వల్ల కవుల అపూర్వ ప్రయోగ ప్రతిభా పాటవాలు గుర్తింపుకు వస్తాయి. కవుల కన్నా వారి ప్రయోగాలు శక్తివంతమైనవిగా నిరూపించబడతాయి. వారు చేసిన ప్రక్రియా ప్రయోగం, దాని స్వరూప స్వభావాలను వివరించడం వల్ల సమగ్రతతో పాటు భారతీయ సాహిత్యాలలోనే తగిన గుర్తింపు వస్తుంది. ఈ విధమైన

ఆలోచనా ధోరణితో నిర్మించిన సాహిత్య వికాస చరిత్ర సశాస్త్రీయమైన అవగాహనకు, ఆలోచనకు తోడ్పడుతుందని వీరు భావించారు. ఆ భావనతోనే 'సాహిత్యంలో వర్గ నియామాంతాలు' లో ప్రక్రియా పరమైన ఆధునిక సాహిత్య వికాస చరిత్రలో యుగ విభజన చేసి నిరూపించారు. (పు 218-220) వీరి ప్రణాళికా పద్ధతిలో ప్రక్రియ ప్రాధాన్యాన్ని బట్టి ఒకోసారి కవి రెండేసి ప్రక్రియలకు ప్రాధాన్యాన్ని ఇస్తూ రెండు యుగాలలో కూడా కల్పించడం కనపడుతుంది. ప్రస్తుత వ్యాస సంబంధితమైన అంశం ఆధునిక యుగానికి చెందింది కాబట్టి ఆధునిక యుగం నుంచి వారు చేసిన యుగ విభజన క్రింద ఇస్తున్నాను.

(19) (త్యాగరాజు) కృతయుగం - క్రీ.శ. 19వ శతాబ్ది మొదటి పాదం.

(20) శతక యుగం - క్రీ.శ. 19వ శతాబ్ది రెండవ మూడవ పాదాలు.

(21) నాటక యుగం - క్రీ.శ. 19వ శతాబ్ది నాల్గవ పాదం నుండి 20వ శతాబ్ది మొదటి పాదం వరకు. (కోరాడ రామచంద్ర శాస్త్రి నుండి తిరుపతి వెంకట కవుల వరకూ గల నాటక వికాసం ఈ కాలంలో గోచరిస్తుంది.)

(22). ఖండ కావ్య యుగం - 20వ శతాబ్ది పూర్వార్ధం.
(23). నవలా యుగం - 20వ శతాబ్ది రెండవ పాదం. ('మాలపల్లి' నవల నుండి 'చివరకు మిగిలేది' వరకు)
(24). నవ్య సంప్రదాయ కావ్యయుగం - 20వ శతాబ్ది రెండు మూడు పాదాలు (విశ్వనాథ రామాయణ కల్పవృక్షం నుండి వందే మాత రం దాకా)
(25.) ఆధునిక కావ్యేతిహాస యుగం - క్రీ.శ. 1975 - 1985.
(26.) సమీక్షా వ్యాస యుగం - క్రీ.శ 1985 నుండి.....

ఆధునిక యుగ విభజనలో కూడా మనం పూర్వ సాహిత్య చరిత్రలకంటే భిన్నమైన యుగ విభజన గమనించవచ్చు. ఇంత వరకు కవిత్వోద్యమాల పరంగానే యుగ విభజన చేయడం కనబడుతుంది. ఆధునిక కాలంలో అనేక ప్రక్రియలు మనకు కనబడతాయి. ఆ దృష్టితోనే ఖండ కావ్య యుగం గాను విభజించారు. అయితే ఆధునిక కాలంలో వెలసిన చారిత్రక కావ్యం, మహా కావ్యం మొదలైన ప్రక్రియలను పూర్వ చరిత్ర కారులు గమనించ లేదు. ఆధునిక సాహిత్య వికాస చరిత్రలో పై నవ్య సంప్రదాయ ప్రక్రియలకు గుర్తింపు వచ్చింది.

ప్రక్రియకు మూలం కవి సాహిత్య దర్శనం.
ప్రక్రియా పరిజ్ఞానం అనుశీలనకు, సాహిత్య విమర్శకు
ముఖ్యం. కవి సాహిత్య దర్శనం లోని అంతర్గత సూత్రం
మీదే సాహిత్య వికాసం ఆధారపడి ఉంటుంది. ఇటు
వంటి సాహిత్య చరిత్రలు సాహిత్య పరిణామాన్ని తెలి
య జేస్తాయి. సాహిత్య వికాస చరిత్రలో చరిత్ర తత్వం,
చారిత్రక అన్వయనం కూడా ఉండాలి. ప్రక్రియా పర
మైన సాహిత్య వికాస చరిత్ర వల్ల అది సాధించేది వెల్లడౌతుంది.

ప్రక్రియా విమర్శలో సాహిత్య స్వరూప
స్వభావాలు, తాత్విక కళాత్మక విలువలు వివేచించబడతాయి.

ప్రక్రియకు సంబంధించిన ఏ రచన అయినా
వ్యక్తిగతం కాకూడదు. సార్వజనీనాన్ని, విశ్వజనీనతను
కలిగి ఉండాలి.

ప్రక్రియ తన స్వరూప, స్వభావాలని పూర్తిగా
సంతరించుకొని అనుభవాన్ని సహృదయ లోకానికి
కలిగించాలి. అప్పుడే ఆ ప్రక్రియ ఉనికిని గుర్తించడం
జరుగుతుంది. ఆ ప్రక్రియలో సాహిత్య సంప్రదాయా
లనే, విలువలను పాటించినప్పుడే సాహిత్య మార్గాన్ని
తెలియ జేయడం సులభ తరం కావచ్చు. ఆ కాలంలో
ఆ ప్రక్రియ సాహిత్య లోకంలో వేసిన ప్రభావాని
నిర్ణయించవచ్చు. ఆ ప్రభావాన్ని బట్టి ప్రక్రియకు
పేరు పెట్టి యుగ విభజన చేయవచ్చు.

పై ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొంటే నవ్య సంప్రదాయ సాహిత్యం లోని ప్రక్రియల స్వరూప స్వభావాలు, ఆ ప్రక్రియలు సాధించిన విశేషాలు అవగతమవుతాయి. అందువల్ల ఆధునిక సాహిత్య వికాస చరిత్రలో 'నవ్య సంప్రదాయ కావ్య యుగంగా' నవ్య సంప్రదాయాన్ని గుర్తించడం జరిగింది. ఈ గుర్తింపు వల్ల సాహిత్యోద్యమంలో నవ్య సంప్రదాయోద్యమం ప్రవర్తిల్లిన విధానంతో పాటు ఆ ఉద్యమ వికాసం తెలుసుకోవడానికి వీలవుతుంది[139]

3. నవ్య సంప్రదాయం - దుష్ప్రచారం - ఇటీవల విమర్శలు.

నవ్య సంప్రదాయాన్ని విమర్శించే వాళ్ళలో దుష్ప్రచారం చేసే వారూ ఉన్నారు. సమర్థించే వారూ ఉన్నారు. ఉన్నదంతా సంప్రదాయ సాహిత్యమే తప్ప నవ్య సంప్రదాయం అనేది వేరు కాదని దుష్ప్రచార విమర్శకుల అభిప్రాయం. వారు సంప్రదాయ సాహిత్యమనే 'లేబిల్' వేసి సాహిత్యంలోకి ప్రచారం చెయ్యడం మొదలు పెట్టారు.

సంప్రదాయాన్ని దుష్ప్రచారం చేసిన వాళ్లు కమ్యూనిస్టులు. వారు సంప్రదాయాన్ని వ్యతిరేకించడానికి గల కారణాలు ఇలా చెప్పుకోవచ్చు.

1. సంప్రదాయం ఆధునికతకు వ్యతిరేకం. కాబట్టి ఆధునికులు కావాలంటే సంప్రదాయాన్ని వ్యతిరేకించాలి.
2. సంప్రదాయం అంటే గత కాలానికి చెందినది. కనుక ఈ కాలంలో దీనికి ప్రయోజనం లేదు. సంప్రదాయం స్వేచ్ఛకి అడ్డు వస్తుంది. సృజనాత్మకతకి ఆటంకం కలిగిస్తుంది.
3. మతాన్ని సంప్రదాయం సమర్థిస్తుంది. కమ్యూనిస్టులు మతాన్ని వ్యతిరేకిస్తారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు ప్రామాణికంగా గ్రహించిన అభ్యుదయ కవి శ్రీ శ్రీ మతంపై తన అభిప్రాయాన్ని ఇలా వ్యక్తపరిచారు.

"మతం తోనూ, మతం తాలూకు మూఢ విశ్వాసాల తోనూ అమరణాంతం పోరాడి నన్ను మళ్లీ ఊబిలోకి ఎవరు దించ దలచు కొన్నా నేనెంత మాత్రమూ అంగీకరించను. ఎందుకో గాని దేవుని మీద కూడా నమ్మకం పోని నాకూ నేను చని పోయే లోగానే మారి పోవచ్చును గాని మనుష్యుల్లోని మతం, పిచ్చి ఒక పట్టాన వదలదు. నాలాంటి వాళ్ళలో కూడా దైవ భక్తి, దైవ భీతి ఉండవచ్చు. ఈ రెండూ సమూలంగా నాశనం కావాలి. భక్తులకీ, పిరికి పందలకీ ఈ ప్రపంచంలో స్థలం ఉండకూడదు." (14)

'సంప్రదాయం' అంటే మతం అని, 'మతాన్ని' ఎదిరించి తమ వ్యతిరేకతను అభ్యుదయ వాదులు ప్రకటించారు.

సంప్రదాయంపై వ్యతిరేకతను 'కమ్యూనిస్టు మేని ఫెస్టో'లో మార్క్సిస్టులు ఇలా ప్రకటించారు.

1. సంప్రదాయం సాంప్రదాయిక ఆస్తి సంబంధాలను సమర్థిస్తుంది. కమ్యూనిస్టులు సాంప్రదాయిక ఆస్తి సంబంధాలను తొలగించాలనుకుంటారు. కనక సంప్రదాయాన్ని కూడా వ్యతిరేకిస్తారు.

2. సంప్రదాయ వాదులు ఆధునిక పెట్టుబడి దారీ వ్యవస్థ లేదా బూర్జువా వ్యవస్థలోని దుర్లక్షణాలను చూసి బాధపడి ఇంతకంటే (దీనికంటే) రాచరిక వ్యవస్థే నయమని గతకాలపు మధుర స్మృతులలో జీవిస్తూ, ఆ కాలపు సామాజిక వ్యవస్థే మళ్ళీ వస్తే ఈ సమస్యలు పరిష్కరింపబడతాయని అనుకుంటారు. కనుక వీళ్ళే తిరోగాములు(15) అని సంప్రదాయ వాదులని గుర్తించడం జరుగుతుంది.

సంప్రదాయం అంటే వీళ్ళు మతం అనుకుంటారు. అందుకని మతాన్ని ఎదిరించడానికి, వ్యతిరేకించడానికి పూనుకుంటారని చెప్పడం జరిగింది. మతాన్ని బహుశః ఈ క్రింది కారణాల వల్ల వ్యతిరేకిస్తారు.

1. మతం విజ్ఞాన పూర్వ యుగానికి సంబంధించింది. సైన్సు వచ్చాక మతంతో పని లేదు. మనుష్యులని మతం స్వశక్తి మీద కాక దేవుడి మీద ఆధారపడేలా చేస్తుంది. మతం ఉన్న దానితో మనిషిని తృప్తి పడేలా చేసి ప్రాపంచికంగా ఎదగడంలో అడ్డు వస్తుంది. దోపిడి చేసే వాళ్ళ దోపిడీకి మతం సమర్థనని అందిస్తుంది. మతాలు భావ ధోరణికి చెందినవి, భావ వాదం తప్పని; భౌతిక వాదం సరి అయినది కాబట్టి మతాలను వ్యతిరేకించాలి. సంప్రదాయ వాదులు ఇప్పుడున్న వ్యవస్థ మారడానికి ఇష్టపడరు.

సొంత వ్యవస్థను నడిపే పేరుతో వీరు ఉన్న వ్యవస్థను ఉన్నట్లుగానే ఉంచేస్తారు. అందుకే వీరిని యథాస్థితి వాదులు అని కన్సర్వేటివ్స్ అంటారు.

సంప్రదాయం పునరుద్ధరింపబడితే ఇంతకు ముందు సమాజంలో ఏ వర్గం ఆధిపత్యంలో చెలామణి అయ్యేదో వాళ్ళ ఆధిపత్యం మళ్ళీ పునరుద్ధరింపబడుతుందని వీరు భావిస్తారు.

## ఇటీవలి విమర్శలు :-

ఇటువంటి అభిప్రాయాలతోనే నవ్య సంప్రదాయం ఈ మధ్య తీవ్రంగా చర్చకు గురైంది. నవ్య సంప్రదాయంపై ఇటీవల వచ్చిన కొన్ని విమర్శల గమనించడం ఇక్కడ అప్రస్తుతం కాదని భావన.

ఇటీవల కొన్ని పత్రికలలోనే నవ్య సంప్రదాయం తీవ్రంగా చర్చలకు గురైంది. విమర్శలు సాహిత్యానికి వెన్నెముకలు కదా! ఏ సాహిత్యం అయినా నాలుగు నాళ్ళు నిలవడానికి విమర్శలు దోహదం చేస్తాయన్నది అందరికీ తెలిసిన విషయమే. ఏక పక్షంగా విమర్శించడం విమర్శ లక్షణం కాదు. విమర్శలు ఆలోచనా పూరితంగా ఉండాలి. నవ్య సంప్రదాయంపై వచ్చిన విమర్శలు గమనిస్తే సాహిత్య బంధువులంతా ఈ అంశాన్ని స్పష్టంగా

గుర్తించినట్లు తెలుస్తుంది. వారి అభిప్రాయాలు వివేచనాత్మకంగా ఉన్నాయి. ఈ వివేచనాత్మకమైన ఆలోచనా తీరే నవ్య సంప్రదాయానికి ముఖ్యం. ఎందుకంటే ప్రక్రియా పరమైన సాహిత్య వికాస చరిత్రలో నవ్య సంప్రదాయోద్యమం బలమైన, సాహిత్య ఉద్యమంగా నడిచిన విధానంతో పాటు, ఒక ప్రత్యేక కావ్య యుగంగా గుర్తించటానికి మరింత ఖాయపరుస్తోంది.

నవ్య సంప్రదాయం అనేది లేదని అనే వారి విమర్శలు ముందు చూద్దాం.

"సుమారుగా 1965 నుంచి వచ్చిన
కవితా ధోరణులలో ప్రతిభావంతమైన
ధోరణులు మూడు. (1) విప్లవోద్యమ
కవిత (2) స్త్రీ చైతన్య కవిత
(3) ఉద్యమేతరమైన ఆలోచనాత్మక కవిత.
ఇవి కాక నవ్య సంప్రదాయ కవిత,
జాతీయ వాద కవిత అనే రెండు ధోరణులున్నట్లు
కొందరంటున్నారు. ఇంకా మిగిలి ఉన్న
సంప్రదాయాన్ని నవ్య సంప్రదాయంగా
పిలుస్తున్నారు. అది కొత్త ధోరణి కాదు.
జాతీయ వాద కవితలో ప్రధానమైనది
హిందూ జాతీయత. కమ్యూనిస్టు వ్యతిరేకత.
ఈ ధోరణి బలమైన ధోరణిగా నిలదొక్కుకున్నట్లు లేదు.[17]

మరో విమర్శ చూడండి.
"సాహిత్య విమర్శలోకి వచ్చిన అతి కొత్త
పెడధోరణి నవ్య సంప్రదాయ వాదం అన్న
పెద్ద విరోధాభాస. దీన్ని ప్రతి పాదించి,
ప్రచారం చేస్తున్న విమర్శకులు ఇంగ్లీషు
విమర్శ లోని "నియోక్లాసికత" అన్న మాటకు
సమానార్థకంగా "నవ్య సంప్రదాయం" అన్న
మాటను ఉపయోగిస్తున్నారు. కాని, ఇందులో
"నవ్యత" ఎక్కడుందో మాత్రం చెప్పడం లేదు... (18)

"తెలుగు కవిత్వం లోని ఒక ముఖ్య
లక్షణం దాని అవిచ్ఛిన్నత (కంటిన్యూటీ)
గత సంస్కృతితో పూర్తి విచ్ఛేదం
(బ్రేక్ విత్ ది పాస్ట్) తెలుగు కవిత్వంలో
ఏ దశలోను కన్పించదు ....... ఒక్క సారి
వెనక్కి తిరిగి చూస్తే తెలుగు సాహిత్యంలోని
ఏ గత సంప్రదాయమూ నశించ లేదని తేస్తుంది."
ఈ ఆధునిక సమాజంలో కూడా పురాణాలు
ప్రబంధాలు రచించ బడుతున్నాయి ...... (19)

విశ్వనాథ వారి సాహిత్యంలోని సమకాలిక స్పృహ ఉంది
ఆయన సాహిత్యంలో చలం లాంటి వాదాలకు సమాధానాలు

చూపించారు. నవ్య సంప్రదాయ వాదమనేది అభ్యుదయ ఉద్యమాలకు ప్రతిక్రియగా ఆవిర్భవించింది. నవ్య సంప్రదాయ వాదుల గతంలోకి వెళ్ళిపోయే రకం. గతంలోకి వెళ్ళిపోతామని అనుకుంటారే కాని నిజానికి యథాస్థితివాదులే![20]

ఇంకా నవ్య సంప్రదాయ సాహిత్యం నిర్జీవకవిత్వమో వృత్తప్పగీతమనీ కూడా కొందరు విమర్శించారు. (21)

ముఖ్యంగా నవ్య సంప్రదాయోద్యమ విషయంలో రాజకీయ పార్టీల ప్రోత్సాహాల, పోషకాల పాత్రని గమనించాలి. ఈ ఉద్యమానికి జాతీయోద్యమ పునరుజ్జీవనోద్యమాల భూమికలని గుర్తించాలి. నవ్య సంప్రదాయ కవుల లక్షణాలు, సిద్ధాంతాలు చాదస్తపు సంప్రదాయ కవుల కన్నా వేరు. నవ్య సంప్రదాయ కవుల పూర్వ సంప్రదాయానికి మోటుకు రాలేదని గుర్తించాలి. తమదైన సిద్ధాంత ప్రతిపాదనలతో ముందుకు వచ్చారు. కొత్త ప్రక్రియలను సృష్టిస్తూ ఉద్యమ రూపంలో ముందుకు సాగిపోయారని చెప్పవచ్చు. అందువల్లే సాహిత్య వికాస చరిత్రలో ప్రత్యేక యుగంగా గుర్తింపబడ్డారు. అయితే కొంతమంది విమర్శకుల వ్యాఖ్యల్లో నవ్య సంప్రదాయ సాహిత్యం సంప్రదాయ సాహిత్యంగానే విమర్శింపబడడం కనబడుతుంది. అయితే సంప్రదాయ సాహిత్యంలో కనపడే వైవిధ్యమే ఇటీవల సాహిత్య విమర్శకుల్లో నవ్య సంప్రదాయ సాహిత్యంగా గుర్తింపబడి పారిభాషిక పదంగా స్వీకరించి, నవీకృతం చేయడం జరిగింది.

'నియోక్లాసిసిజానికి' అనువాదంగా నవ్య సంప్రదాయాన్ని కొంతమంది విమర్శిస్తున్నారు. ఇది అనువాదం కాదని మనం గుర్తించాలి. అనువాదమైతే 'నియో క్లాసిసిజమ్' అవ్వాలి. అటువంటి సాహిత్యం సాహిత్య చరిత్రలో ప్రవర్తిల్లిన విధానం కనబడటం లేదు. ఇది తెలుగు పారిభాషిక పదమే అని గమనించాలి. పేరులో కొంత పోలిక కనపడినట్లున్నా తీరులో మనదైన జాతీయతా దృక్పథం ఉంది. (22)

ఆంగ్లంలోని నియోక్లాసిసిజానికి, తెలుగు సాహిత్యంలోని నవ్య సంప్రదాయానికి కాల విషయంలోనూ, అర్థ విషయంలోనూ తేడా స్పష్టంగా కనబడుతోందని చెప్పవచ్చు. చారిత్రకంగానూ, సాహిత్యపరంగానూ, నియోక్లాసిసిజానికి, తెలుగు సాహిత్యంలోని నవ్య సంప్రదాయానికి కొన్ని భేద సామ్యాలు కనపడుతున్నాయని గమనించాలి.

ఆంగ్ల సాహిత్యంలోని 'నియోక్లాసిసిజమ్' 17వ శ॥ చివరి నుండి 18వ శ॥ వరకు ప్రవర్తిల్లింది. తర్వాత విక్టోరియన్ యుగం.

తెలుగు సాహిత్యంలో నవ్య 'సంప్రదాయ సాహిత్యం భావకవిత్వం తర్వాత వచ్చింది. 'నియోక్లాసిసిజానికి' రొమాంటిసిజం' వ్యతిరేకంగా వస్తే 'నవ్యసంప్రదాయం' భావకవిత్వంలో అంతర్భవించినా, ఖండ కావ్య ప్రక్రియను నిరాకరిస్తూ మహాకావ్య ప్రక్రియవైపు దారి తీసింది. ఇది

కాల విషయకంగా రెంటిలోను కనపడే ప్రాధాన్యం. దీని బట్టి ఇంగ్ల సాహిత్యంలోని 'నియోక్లాసిసిజం' ప్రభావం నవ్య సంప్రదాయంపై లేదని తెలుస్తుంది. ఎందుకంటే ఇంగ్లసాహిత్య ప్రభావాలు కానీ, ప్రేరణలు కానీ తెలుగు సాహిత్యంలో భావ కవిత్వం నుండే కదా ప్రారంభమయింది. ఇది చరిత్ర గతికి సంబంధించిన విషయం.

ఇంగ్ల సాహిత్యం లోని 'నియోక్లాసిసిజమ్' ఏర్పడడానికి చారిత్రక వాతావరణం కారణంగా భావించాలి. అది యూరోపియనుల పునరుజ్జీవనం.

'నవ్య సంప్రదాయం' ఏర్పడడానికి కారణం భారతీయ పునరుజ్జీవనం.

సామ్యం అంతా రెండు సాహిత్యాలు. 'పునరుజ్జీవనం' లోంచి రావడమే.

యూరోపియనుల పునరుజ్జీవనం స్వదేశీయం.

భారతీయుల పునరుజ్జీవనం యూరోపియను పునరుజ్జీవనం వల్ల వచ్చిన పరిణామాలతో, భారతీయతా ముద్రతో వచ్చింది.

సాహిత్య పరంగా భేద సామ్యాలు రెండింటిలోను మనం గమనించవచ్చు.

1. ప్రక్రియా వైవిధ్యాన్ని రెండూ సాధించాయి.
2. రెంటిలోనూ పెద్ద ప్రక్రియలు వున్నాయి.
3. ప్రాచీనమైన విలువలకు, అభిప్రాయాలకు గౌరవం

రెండు సాహిత్యాల లోనూ కనపడుతుంది. నవ్య సంప్రదాయ సాహిత్యంలో సమకాలీన స్పృహ కనపడడాన్ని గమనించ వచ్చు. వాస్తవ దృక్పథంలో వర్తమానానికి అనుగుణంగా సంప్రదాయాన్ని మెరుగులు దిద్దుతూ పోయారు.

4. నియోక్లాసిసిజం దృక్పథం, స్వభావం, వ్యంగ్యం, మెళకువలతో కూడినది. 'నవ్య సంప్రదాయ' సాహిత్య దృక్పథం జాతీయత, ఆధునిక రస దృష్టితో కూడిన సాహిత్యాన్ని వెలువరించడం.

ఇంకా వెంకట సుబ్బయ్య గారన్నట్లు 'నియోక్లాసిసిజమ్' విమర్శకు మాత్రమే పరిమితం కాలేదు. ప్రక్రియా వైవిధ్యాన్ని సాధించింది అని చెప్పడం జరిగింది. ఉదాహరణకు ఆ యుగ కవులైన 'పోప్' 'డ్రైడన్'ల నాటక ప్రక్రియలో 'జాన్సన్' 'గోల్డ్ స్మిత్'లు ఖండ కావ్యానికి సారథ్యం వహించారు. 'జేమ్స్ థామ్సన్' కావ్యానికి ప్రాధాన్యం ఇచ్చాడు [22]

తెలుగు సాహిత్యంలో కూడా నవ్య సంప్రదాయం స్వకీయమైన దృక్పథంతో అవతరించిందని గమనించాలి. ఇది పెడధోరణిగా భావించకూడదనీ, అనువాదంగా కూడా సాహిత్య లోకంలో గుర్తించడం అంత సమంజసం కాదనీ భావించడం జరుగుతోంది.

'శివశంకర్' గారు కూడా తెలుగు సాహిత్యంలో ప్రత్యేకంగా కవిత్వంలోని అవిచ్ఛిన్నతని గూర్చి చెప్తూ తెలుగు కవిత్వంలో ~~ఈ~~ అవిచ్ఛిన్నత విచ్ఛిన్నం కావటం లేదని చెప్తారు. ఆద్య యుగ లక్షణంగా భావించినట్లు వారి వ్యాసంలో

కనపడుతుంది. నిజమే ఈ అవిచ్ఛిన్నత తెలుగు కవిత్వంలో తెగిపోవటం లేదు. దేశీయ సంస్కృతులకు, సంప్రదాయాలను తిరస్కరించి విదేశీ ప్రమాణాలను అవలంబించడం నవ్య సంప్రదాయ కవులకు గిట్టని విషయం. వారి వల్లే ఈ అవిచ్ఛిన్నత విచ్ఛిన్నం కాకుండా సంతత ధారలా రక్షింపబడుతూ ఉంది. విదేశీ లక్షణాలను స్వీకరించేటప్పుడు సమంజసంగా ఇలాగే చెయ్యాలంటారు. నవ్య సంప్రదాయ కవుల ఒకప్రక్క విదేశీయులతో మన ఆధ్యాత్మిక లక్షణాలను స్వీకరిస్తూ (అకాడ రచయితలు) మన ఆధ్యాత్మిక, తాత్త్వికతల సారాన్ని సాహిత్యంలో ప్రతిఫలింపజేస్తున్నారు. మరి వాటిని మనం వదులుకుని విదేశీయానం చేయటం ఎందుకని మాత్రమే ప్రశ్నిస్తారు. విలువైన మన తాత్త్విక స్థితి కాపాడుకోవాలే కాని తిరస్కరించకూడదు అది నవ్య సంప్రదాయ కవుల అభిప్రాయం. సంప్రదాయం కాలానుగుణంగా మారుతుందని తెలిసే వర్తమానాన్ని ఉపేక్షిస్తూ సాహిత్యాన్ని నడిపిస్తారో కాని అవశేషాలని యథాతథంగా మోసుకు వచ్చినట్లు కనపడదు. వీరు చరిత్ర చర్వణ ప్రియులు కారని గమనించాలి.

ఇలా కొంతవరకి విమర్శకులు విశ్వనాథ లో సమకాలీక స్పృహ ఉందని భావించి, నవ్య సంప్రదాయం గురించి విమర్శిస్తున్న వాళ్ళను దృష్టిలో పెట్టుకొని వారిలో నవ్య సంప్రదాయ వాదులుగా చెప్పుకుంటున్న వాళ్ళల్లో ఈ లక్షణాన్ని

గార్కి మార్క్సిస్టన్ వాళ్ళని కలిపి వారిని నవ్య సంప్రదాయ
వాదులుగా భ్రమించి విమర్శించారు. సంఘ శాసన స్పృహ
లేకుండా ఉద్యమ రూపంలో నడిచిన ఈ సాహిత్యాన్ని నవ్య
సంప్రదాయ సాహిత్యంగా పిలుచుకోవడం సబబని ఈ సాహి
త్యాన్ని గురించి చర్చలు వస్తున్నాయి తప్ప వారే నవ్య సంప్ర
దాయ వాదుల మని ఎక్కడా చెప్పుకోలేదు. విమర్శకుడు
నవ్య సంప్రదాయ కవులని యథాస్థితి వాదులుగా భావించడం
వారి ప్రాసంలో కనపడుతుంది నిజమే. గతాన్ని వర్తమానానికి
వర్తమానాన్ని గతానికి ఏక కాలంగా సమన్వయిస్తారు.
అది కాల్పనిక తత్త్వ పరిశీలనమా సూత్రంలోకి వస్తుందే తప్ప
యథాస్థితి వాదులుగా మిగిలిపోవడం కాదని గుర్తించవచ్చు.
కుందుర్తి కూడా గతం నుంచి మేలిమిని తీసుకోవడం సబబు
అని చెప్తాడు. అయితే ఎంతవరకు అవసరమో అంతే
స్వీకరించాలంటారు. గతంలోకి వెళ్ళడం సాహిత్యానికి తప్పని
సరి అని కూడా భావించారు. (34)

## 4. నవ్య సంప్రదాయం - పూర్వ వర్గీకరణం

సాహిత్య రంగంలో విశ్వనాథ సాహిత్యం పై జరిగిన పరిశోధనలు గాని, విమర్శలు కాని తక్కువ సంఖ్యలో ఏమీ లేవు. ఇక్కడ వారందరి పట్టిక ఇవ్వడం ముఖ్యోద్దేశం కాదు. విశ్వనాథ సాహిత్యం పైనే కాకుండా, విశ్వనాథ వంటి మిగిలిన కవులందరి సాహిత్యం పైనా ఎంతో పరిశోధనాత్మకంగా, విమర్శనాత్మకంగా కృషి జరిగిందని స్థూలంగా చెప్పడం మొదటి అంశం. ఈ పరిశోధనలు, విమర్శలు ఏ దృక్కోణంతో సాగాయి? ఈ సాహిత్యాన్ని ఏ వర్గీకరణంలోకి చేర్చి పరిశోధించారు? లేదా విమర్శించారు? ఇప్పుడు ఈ సాహిత్యాన్ని ఏ దృష్టితో చూస్తున్నారు? దానికి కారణాలు ఏమిటి? అన్నవి చర్చనీయాంశం. విశ్వనాథ సాహిత్యాన్ని ఇంతవరకు ఏ దృష్టితో పరిశీలించారో కొన్ని ఉదాహరణలను చూస్తే తెలుస్తుంది.

1. శ్రీమద్రామాయణ కల్పవృక్షం - శబ్దశిల్పం.
2. శ్రీమద్రామాయణ కల్పవృక్షం - విశేషచ్ఛందములు - ప్రయోగౌచిత్యము
3. రామాయణ కల్పవృక్ష బాలకాండము నందలి కథా కథన శిల్పం.
4. శ్రీమద్రామాయణ కల్పవృక్షం - శ్రీమద్రామాయణ దర్శనం - తులనాత్మక పరిశీలనం
5. శ్రీమద్రామాయణ కల్పవృక్షం - అవాల్మీకములు
6. రామాయణ కల్పవృక్షం - స్త్రీ పాత్రలు

7. విశ్వనాథ దేశభక్తి కవిత్వం.
8. విశ్వనాథ ప్రణయ కవితా తత్త్వం.
9. విశ్వనాథ లఘు కృతులు
10. కిన్నెర సాని పాటలు - సమీక్ష
11. విశ్వనాథ నవలా శిల్పం.
12. పురాణ వైర గ్రంథమాల - సమీక్ష
13. పురాణ వైర గ్రంథమాల - జ్ఞాన విజ్ఞానములు
14. వేయి పడగలు - పరిశీలన
15. వేయి పడగలు - సవిమర్శక పరిశీలన
16. విశ్వనాథ వారి సంస్కృత నాటకాలు - ఒక పరిశీలన
17. విశ్వనాథ వారి నాటకాలు - ఒక పరిశీలన
18. విశ్వనాథ చిన్న కథలు - పరిశీలన
19. విమర్శకునిగా విశ్వనాథ.

ఈ విధమైన అంశాలను ఎన్నుకొని పరిశోధకులు పరిశోధన సాగించారు. సాహిత్య రంగంలో విశ్వనాథ సాహిత్యానికి ఉన్న ప్రాధాన్యత కారణంగా ఇప్పటికి ఎంతో మంది పరిశోధన చేశారు. ఒక విధంగా చెప్పాలంటే, విశ్వనాథ సాహిత్యం పైన జరిగినంత పరిశోధన మరే ఇతర కవిపై జరగలేదనడంలో అతిశయోక్తి లేదు. జాతీయోద్యమ స్ఫూర్తితో వెలువడిన నవ్య సంప్రదాయ యుగంలోని చారిత్రక కావ్యాలపై కూడా ఇంతకు ముందు పరిశోధన చాలా జరిగింది. అయితే ఇవన్నీ కూడా సంప్రదాయపు కోణంలో చేసిన దృష్టి

తోనే పరిశోధన జరిగిందని చెప్పవచ్చు.

పరిశోధనా రంగంలో జరిగిన కృషిలో ఎక్కువగా శిల్ప పరంగానో పాత్ర చిత్రణల పరంగానో లేదా తులనాత్మక అనుశీలనంగానో మాత్రమే జరిగాయని తెలుస్తూ ఉంది. వీరందరి దృష్టిలోను విశ్వనాథ సాహిత్యం సంప్రదాయ మార్గంగానే ఉందని చెప్పవచ్చు. అయితే అప్పటి వారి దృష్టి వేరు. వారు ఎన్నుకున్న అంశాల దృష్ట్యా వారి లక్ష్యం వేరు. నవ్య సంప్రదాయ దృక్కోణంతో విశ్వనాథ సాహిత్యాన్ని అనుశీలించడం, నవ్య సంప్రదాయ యుగ లక్షణాలను విశ్వనాథ సాహిత్యంలో ఏ విధంగా పొదివికొని ఉన్నాయో పరిశీలించడం ఈ వ్యాస కర్తవ్యం.

మన సాహిత్య రంగంలో విశ్వనాథుల సాహిత్యాన్ని కొంతమంది ప్రసిద్ధ విమర్శకులు గుర్తించడం కూడా జరగలేదు. విశ్వనాథ సాహిత్యాన్ని సంప్రదాయ మార్గానికి చెందినదని తోసివేయడం కూడా జరిగింది. ఉదాహరణకు వెల్చేరు వారి వాక్యాలను పరిశీలిస్తే మనకు విశ్వనాథాదుల సాహిత్యాన్ని గుర్తించని తీరు ద్యోతకమవుతుంది.

> "ప్రతి యుగంలోనూ ఆ యుగానికి ప్రాతినిధ్యం
> వహించే సాహిత్యం వుండగా, విదేశీ
> ప్రభావాల వల్లనో పాత సాహిత్య యుగాలకు
> చెందిన రూపాల పునరుద్ధరణ వల్లనో
> కొంత ఇతర సాహిత్యం వుంటుంది.

భారత దేశపు ప్రత్యేక చారిత్రక
పరిస్థితులు కారణంగా ఈ స్థితి తెలుగు సాహిత్యంలోనే
మరీ ఎక్కువ." (25)

"సాంప్రదాయిక రీతుల్లోనే కవిత్వం రాసిన వారు
తిరుపతి వేంకట కవుల తరువాత చాలా
మంది వున్నారు. అందులో ముఖ్యంగా
చెప్పుకోదగిన వారు విశ్వనాథ సత్యనారాయణగారు." (26)

పై వాక్యాలను పరిశీలిస్తే నవ్య సంప్రదాయ ఉద్యమాన్ని మొత్తం ఒక్క మాటలోనే పక్కకు తోసేసినట్లు కనబడుతోంది. ఇది భారత దేశపు చారిత్రక పరిస్థితులు అర్థం చేసుకోక పోవడానికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. నవ్య సంప్రదాయ సాహిత్యానికి గుర్తింపు రాక పోవడానికి కారణాలు (1) సాహిత్య చరిత్రకి కవిత్వానికి యుగ విభజన కావడం (2) చారిత్రక పరిస్థితులు అని చెప్పుకోవచ్చు.

డా॥ సి. నారాయణ రెడ్డి గారి సిద్ధాంత గ్రంథం లో కూడా విశ్వనాథ సాహిత్యాన్ని ఆధునిక సాహిత్యంగా గుర్తించ లేదని చెప్పారు. జంధ్యాల పాపయ్య శాస్త్రి గారి కవిత్వాన్ని కూడా భావకవిత్వంలోనే చేర్చి వర్ణించడం జరిగింది. మనకు తెలుగు సాహిత్య చరిత్రలు ఎన్నో వచ్చాయి. అన్నింటిలోనూ ఎక్కువ భాగం కవిత్వం పైనే తప్ప మొత్తం సాహిత్యంపై

ఎక్కువ దృష్టి కనబర్చలేదు. భావ, అభ్యుదయ వాద కవిత్వా
లని విభజించారు. ఆ మార్గంలోనే వర్ణించుకుంటూ
పోయారు. 'కడియాల రామమోహన రాయ్' గారి తెలుగు
కవితా వికాసంలో కూడా విశ్వనాథ సాహిత్యాన్ని సంప్ర
దాయ మార్గానికి చెందిందని విమర్శించారు. వెల్చేరు
నారాయణ రావు గారి లాంటి విమర్శకులు విశ్వనాథను
అవశేషాలు అంటించే కవిగా భావించారు. పాత రాతి యుగ
కాలపు విశేషాలు ప్రజలకు అందిస్తారని విమర్శించారు.
ఉదాహరణకు శ్రీనాథుడు స్థల పురాణాలు రాశాడు.
ధూర్జటి, తెనాలి వంటి ప్రబంధ యుగానికి చెందిన కవులు
కూడా స్థల పురాణాలు రాశారు కదా! మరి వీరిని మనం
శ్రీనాథ యుగానికి చెందిన వారుగా పరిగణిస్తున్నామా?
లేదు. వీరిని ప్రబంధయుగ చైతన్యానికి చెందిన వారుగానే
గుర్తిస్తున్నాం కదా! అలాగే విశ్వనాథ కూడా రామాయణ
కల్పవృక్షాన్ని రాశారు. రామాయణాన్ని ఇలా ఎంతో మంది
రాశారు. 'మొల్ల' కూడా రామాయణం రాసింది. అలా
అని విశ్వనాథను పూర్వ యుగానికి చెందిన వాడుగా
గుర్తించడం ఎంతవరకు సబబు? విశ్వనాథ కల్పవృక్షంలో
ఆధునిక స్పృహ ఉంది. సమకాలీన స్పందన ఉంది. సామా
జిక స్పృహతోనే కూడిన ఆధునిక జీవన దర్శనం ఉంది.

నవ్య సంప్రదాయ కవులందరికీ ఆధునిక జీవన
దర్శనం ఉంది. చారిత్రక పరిస్థితుల వల్ల పాత విశేషాల

భారత దేశంలోను ఎక్కడ అని చెప్పడం కంటే భారతీ గుర్తించి పరిశీలించి నప్పుడే భారత దేశ చారిత్రక పరి స్థితులతో కాకుండా మరి ఎక్కడి చారిత్రక పరిస్థితులైనా అర్థం అవుతాయి అని చెప్పవచ్చు.

నవ్య సంప్రదాయాన్ని సాహిత్యాన్ని అసలు గుర్తించని వారికంటే గుర్తించిన వారు కూడా మన సాహి త్యంలో ఉన్నారు. అయితే ఈ సాహిత్యాన్ని సంప్రదాయ సాహిత్యమనో లేదా, సంప్రదాయ పునరుద్ధరణోద్యమ సాహిత్యంగానో, భారతీయ పునరుజ్జీవన సాహిత్యంగానో గుర్తించి చర్చించిన విమర్శకులు కనబడు తున్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 'సంప్రదాయ పునరుద్ధరణ సాహిత్యంగా నవ్య సంప్రదాయాన్ని గుర్తించి, ఆ పార్శ్వం శోధించడం జరుగుతోంది. కె.వి. రాఘవన్ గారు భారతీయ పునరుజ్జీవనోద్యమ సాహిత్యంగా వేయి పడగలను అను శీలించడం జరిగింది. ఇప్పుడు మనం నవ్య సంప్రదాయ సాహిత్యమని పిలుచుకుంటున్న సాహిత్యాన్ని ఇంతకు ముందు సంప్రదాయ మార్గంలోకి చేర్చి విమర్శించిన విధానం చూడండి.

"మనం స్వతంత్రులమైన తరువాత మన ప్రజాస్వామ్య వ్యవస్థ పోషిస్తున్న భావ విప్లవమును లక్ష్యముగా చేసుకొని ప్రవర్తించునది లోపించినది. రాజకీయమైన తో

సామ్రాజ్యవాద ప్రభావం మన జీవితం మీద విస్తృతంగా పడ్డది. ఈ దశలో మన సాహిత్యం రెండు పాయలుగా ప్రవహించటం స్పష్టంగా కనిపించ సాగింది. ఒకటి దేశీయమైన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాల మీద అభిమానం నుండి పుట్టి బయలు దేరింది. రెండోది సోషలిస్టు విప్లవోద్యమాల తాత్విక శక్తి నుండి పుట్టి బయలు దేరింది. ఇక్కడ గమనించవలసిన ముఖ్య విషయం ఏమిటి అంటే మొదటి పాయ మీద రెండో పాయ ప్రభావం ఉన్నంతగా రెండో దాని మీద మొదటి దాని ప్రభావం కానరాదు. మొదటిది సంప్రదాయ మార్గం. రెండోది అభ్యుదయ మార్గం. కావ్య భాషలో ప్రసిద్ధమైన ఛందో మార్గాన పురాణేతి హాసాల నుండి చరిత్ర నుండి వస్తువును గ్రహించి పరంపరంగా వస్తున్న రచనా విధానాన్ని అవలంబించి చేసే రచనలన్నీ సంప్రదాయ మార్గం లోకి ...... అందువల్ల సంప్రదాయ మార్గమూ, అభ్యుదయ మార్గమూ రెండూ ప్రక్క ప్రక్కగా సాగు తున్నాయి." (27)

ఈ వాక్యాలు 'కల్పవృక్షాన్ని' విమర్శిస్తున్న

సందర్భంలోనివి. రామాయణ కల్పవృక్షాన్ని సంప్రదాయ కవితా మార్గానికి చెందినదిగా గుర్తించి రామకోటి శాస్త్రి గారు విమర్శించడం జరిగింది.

"వస్తురచనా విధానములందు కొంత
వైలక్షణ్యమున్నను రంగా ప్రతాప
సింహ చరిత్ర, శివ భారతము, సౌందర నందము
ఆంధ్ర ప్రశస్తి, శశి దూతము మున్నగు
కావ్యములు కూడా సంప్రదాయ
సాహితీ మార్గమునకు చెందినవే". (28)

"సంప్రదాయ మార్గములో ఎన్నో ఉత్తమ
కావ్యములవతరించినవి. శ్రీ రాజశేఖర శతావధాని
రంగా ప్రతాప సింహ, శ్రీ పుట్టపర్తి
శివతాండవము, శ్రీ విశ్వనాథ రామాయణ
కల్పవృక్షము, శ్రీ శివశంకరుల పద్య
నాటకములు ఇట్టి వానిలో ప్రసిద్ధమైనవి." (29)

పై వాక్యాలను బట్టి ఇంతకు ముందు విశ్వనాథ సాహిత్యాన్ని నవ్య సంప్రదాయ సాహిత్యంగా ఈ నాడు గుర్తింపబడుతున్న ఇతర కవుల రచనలన్నింటిని సంప్రదాయ మార్గానికి చెందినవిగా వర్గీకరించారు, అని తెలుస్తో ఉంది. నేటి సాహిత్య విమర్శకులు సంప్రదాయ సాహిత్యంలోని మౌలిక భేదాన్ని గుర్తించారు. ఈ గుర్తింపు వల్ల నవ్య సంప్రదాయ సాహిత్యం ప్రత్యేక ఉద్యమ రూపంలో

వెలువడిందని తెలుస్తూ ఉంది.

విమర్శనాత్మక దృష్టితో పరిశీలించిన వాటిలో మనకు నవ్య సంప్రదాయ దృష్టి కొంతవరకు కనపడుతుంది. 'శివ భారతము' పై 'సర్దేశాయి తిరుమలరావు' గారు రచించిన గ్రంథం 'శివభారత దర్శనము' ప్రాచ్య పాశ్చాత్య భావసమ్మిళితంగా సాగింది.

విమర్శనాత్మక దృష్టితో విశ్వనాథ సాహిత్యం పై ఎంతో కృషి జరిగింది. వరంగల్లులో విశ్వనాథ సాహిత్య పీఠాన్ని ఏర్పరచి ఆ విశ్వవిద్యాలయం వార్షులు ఎంతో కృషి చేస్తున్నారు. అనేక మంది సాహిత్య విమర్శకులు అనేక అంశాలతో పరిశీలించారు, పరిశీలిస్తున్నారు కూడా. ఈ పరిశీలనలలో నవ్య సంప్రదాయ దృష్టి కనపడుతున్నదని చెప్పవచ్చు. ఉదా: 'ప్రాజ్ఞమయ మూర్తి' 'ఇది కల్పవృక్షము' 'వేయి పడగలు - సమకాలీనత, సార్వకాలీనత' మొదలైనవి పేర్కొనవచ్చు. విశ్వనాథ సాహిత్యం పై సుబ్రహ్మణ్యం గారు రాసిన అనేక వ్యాసాలలో కూడా మనకు ఈ దృష్టి కనపడుతుంది. ఇటీవల వచ్చిన 'అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు' అనే పుస్తకం లోని వ్యాసాలు కూడా ఈ దృష్టిలో నుంచి వెలువడ్డాయని తెలుస్తూ ఉంది. ఈ నవ్య సంప్రదాయం అనే పదం ఈ ఉద్యమాన్ని గురించి, ఈ యుగాన్ని గురించిన ఆలోచన 1989 సం॥లో సారస్వత పరిషత్తులో ఈ అంశంపై జరిపిన ఉపన్యాసాల వల్లే ఎక్కువగా ప్రచారాన్ని పొందిందని చెప్పవచ్చు.

5. నవ్య సంప్రదాయం - సాహిత్యోద్యమం:

1935 నుండి 1975 దాకా సాగిన సాహిత్యాన్ని నవ్య సంప్రదాయ సాహిత్యంగా మనం పిలుస్తున్నాం. ఈ నవ్య సంప్రదాయ సాహిత్యం ఏ ధోరణికి చెందింది? ఇది వాదమా! ధోరణా! ఉద్యమమా! అన్నది ముందు నిర్ణయించవలసి ఉంది. వాదం అనేది ఒక వ్యక్తికి మాత్రమే సంబంధించింది. ఒక పక్షంగా మాట్లాడుతున్నాం అని తెలిసి వాదించడాన్ని వాదంగా పేర్కోవచ్చు. వాదనలో వారు నమ్మిన సిద్ధాంతం ఉంటుంది. సిద్ధాంతాను సారం సాహిత్యాన్ని ఆ మార్గంలో తన వాదాన్ని నిలబెట్టుకోవడం జరుగుతుంది. అయితే ఈ వాదం వ్యక్తిగత విషయానికి సంబంధించి ఉండదు. సమాజ శ్రేయస్సును లక్ష్యించేదే అయి ఉంటుంది. వాదం ఉద్యమ విషయాలకు సంబంధించింది. ఏ ఉద్యమానికైనా వెనక ఉండేది తమ సిద్ధాంతాన్ని ప్రతిపాదించే వాదమే. నవ్య సంప్రదాయ కవులు ఆధునిక స్పృహతో పాటు ఆధునిక జీవితానికి అవసరమైన గత సంప్రదాయపు విలువల ఆవశ్యకతని గుర్తించిన వారు. గుర్తించి సాహిత్య మార్గంలో ఆ విలువలని పోషిస్తూ అనేక మహా కావ్యాలు వెలువరించారు. నమ్మిన వాదాన్ని గుణంగా ఆ ధోరణిలో అనేక రచనలు వచ్చాయి. కాబట్టి నవ్య సంప్రదాయ కవులు సాగించిన

సాహిత్యం వారికే పరిమితమై పోలేదు. ఈ మార్గంలో అనేక రచనలు వచ్చాయి. ఈ ధోరణిలో అంటే ఒక పద్ధతిలో పుంఖానుపుంఖంగా రచనలు రావడం, ఆ రచనలలో నిర్దిష్టమైన దృక్పథాన్ని తెలియ జేయడం. నవ్య సంప్రదాయ కవులందరూ ఒకే దృక్పథంతో అనేక కావ్యాలను రాశారు. ఇది ధోరణిగా సాగింది ధోరణే ఉద్యమ రూపాన్ని సంతరించు కుంటుంది. రచనా విధానాన్ని బట్టి ఉద్యమ రూపాన్ని పొందుతుంది. ఒక వ్యక్తి అనుభవ పూర్వకమైన ఆస్వాదనా గుణాన్ని కలిగి ఉండి అది తనలో ప్రవహించే అక్షర రూపంలో ఆకారాన్నిస్తే రచన అవుతుంది. ఆ రచన అనుభవం సమాజం వైపు ప్రవహించి, సమాజం దాన్ని ఆస్వాదించి చైతన్యాన్ని కలుగ జేసి నట్లయితే ఉద్యమం అవుతుంది. అంటే ఒక లక్ష్యాన్ని కలిగి ఉన్న కొందరు కవులు ఆ లక్ష్య సిద్ధి వైపు చేసే తీవ్రప్రయత్నమే ఉద్యమంగా చెప్పవచ్చు. ఈ ప్రయత్నం సంకుచిత ప్రయోజనాల వైపు కాక సమాజ వికాసం కోసం సాగాలి. సమగ్ర మానవ వికాస దృక్పథ సాధన కోసం నవ్య సంప్రదాయ కవులందరూ ఆ దిశలో ప్రయత్నం ఏకోన్ముఖంగా చేశారు. కాబట్టి నవ్య సంప్రదాయ కవులు సాగించిన సాహిత్యోద్యమం నవ్య సంప్రదాయోద్యమం.

సాధారణంగా మార్క్సిజం కాని దంతా నవ్య

సంప్రదాయ సాహిత్యంగా భ్రమింపే వీలుంది. నవ్య సంప్రదాయం తాత్త్వికమైన, ప్రయోగ పరమైన అను శీలనాత్మక దృష్టితో సాగిన సాహిత్యోద్యమం. అభివ్యక్తిలో కాల్పనికత, ఇతి వృత్తం ప్రాచీనత సాధారణంగా నవ్య సంప్రదాయ రచనలో కనపడే లక్షణాలు. నవ్య సంప్రదాయ సాహిత్యోద్యమంలో ప్రధానంగా కనపడే గుణాలు. 1. భారతీయ తాత్త్విక ధార. 2. ఆధునిక రసదృష్టి. 3. సామాజిక సాహిత్య స్పృహ. సాంస్కృతికమైన సంస్కారంతో కూడిన ఈ సమన్వయం నవ్య సంప్రదాయ కవులందరిలోనూ కనబడుతుంది. సమకాలీన జాతీయోద్యమాలకు స్పందించి జాతీయోద్యమ సాహిత్యాన్ని రాశారు. నవ్య సంప్రదాయ సాహిత్యోద్యమం ఈ చారిత్రక నేపథ్యంలో ఆవిర్భవించింది.

భావ కవిత్వానికి ముందున్న నవ్య సంప్రదాయ సాహిత్యం రూపరేఖలు లేని వట్టి శిల్పంగానే ఉండేది. ఇతి వృత్తం రూపంగా, ప్రతిభా పాటవాలు రేఖలుగా నవ్య సంప్రదాయ సాహిత్యాన్ని తీర్చి దిద్దాడు నవ్యసంప్రదాయ కవి. పైకి సంప్రదాయ కవిలా కనపడినా వెనుకటి కవుల మార్గాన్ని పరిశీలిస్తూ, విస్తృత పరుస్తూ నగిషీలు చెక్కుతూ సాహిత్యానికి కొత్త అందాన్ని, కొత్త అర్థాన్ని ఇచ్చాడు. ఆధునిక సాహిత్య దర్శనంతో ఆధునిక కాలాను గుణంగా వ్యక్తం చేస్తూ పోయాడు.

అంతర్బహిర్జీవితాల సమన్వయమే నవ్య సంప్రదాయ సాహిత్యంగా అవతరించింది.

నవ్య సంప్రదాయం ప్రక్రియా పై అన్వేషణ సాధిస్తూ సాగింది. ప్రారంభంలోని నవ్య సంప్రదాయ కవులందరూ భావకవిత్వం రాసిన వారే. కానీ, వీరంతా భావకవిత్వంలోని అంతర్ముఖత్వాన్ని లోపంగా గుర్తించారని చెప్పవచ్చు. లోపాన్ని గుర్తించి లక్ష్య సాధన వైపు మార్గాన్ని నవ్య సంప్రదాయంగా మార్చుకున్నారు. సాహిత్య శ్రేయస్సును గుర్తించి మార్గాన్ని ఎన్నుకొని భావకవిత్వం నుండి విడిపోయారు. సమగ్ర మానవ వికాస సిద్ధి కోసం ఖండ కావ్యాలను వదలి మహాకావ్య ప్రక్రియని చేపట్టారు. వారు ఇచ్చే సందేశం సప్రమాణంగా ఉండాలని భావించారు. దానికి మహాకావ్య ప్రక్రియనే సాధనంగా ఎన్నుకొన్నారు. వినయ సాధనతో పాటు కళాత్మకత దృష్టి ప్రకటించాలి వీలుంటుందని భావించారు. సాహిత్య ధర్మాన్ని ఆధునికంగా వ్యక్తీకరించారు. మహాకవికి కావలసిన లక్షణాలతో పాటు మహాకావ్యం ఏ విధంగా ఉండాలో నవ్య సంప్రదాయ కవులకు తెలుసు.

గతాన్ని గురించిన ఆలోచన ఉండడం అన్నదియు కవుల దృష్టిలో ప్రాధాన్యం. ఈ ఆలోచన కలిగిన కవులు సంప్రదాయ కవులుగా వారి విమర్శల్లో గుర్తింప బడ్డారు. విశ్వనాథ ఈ విమర్శలను ప్రకట

పెట్టి సమగ్ర మానవ వికాసమే ధ్యేయంగా పెట్టు
కున్నారు. వారి సాహిత్యం అంతా ఈ దృష్టితో సాగిందని
చెప్పవచ్చు. ఆయన తన రచనల గురించి ఇలా అంటారు.

"నేను ఏమి వ్రాస్తానో నేను తెలుసుకొని
వ్రాస్తాను గనుక నేను వ్రాసిన దానికి
అనంతవిషయముల నేను [illegible]
వ్రాస్తాను కనుక అనాది నుంచి
ఈ దేశంలో ఒకటి జ్ఞానం ఉద్దీపించుకుంటూ
వస్తున్నది ఆ జ్ఞానం నా పాఠకులకు
కల్పించి నేను సఫలుణ్ణాను వాళ్ళని
జ్ఞాన వంతులను చేస్తున్నాను అనే భావం
నాకు తెలుసు కనుక" (30)

అని అంటారు. విశ్వనాథ ఆత్మ విశ్వాసంతో తెలిపిన ఈ
మాటలు ప్రతి వ్యక్తి నమ్మ వలసినవే. ఇంతేగ సాహిత్యం
అంతా ఆధునిక ప్రాచీన విజ్ఞానంతో నిండి పోయి ఉంటుంది.
అవి విషయాన్ని విశ్వనాథ చెప్పుకున్నారు కూడా.

"నేను వ్రాసిన సుమారు అరువది నవలలలో
ఏ విషయాన్ని గూర్చి వ్రాయలేదు? శాస్త్రముల
యొక్క, సైన్సు యొక్క చరిత్రలో విషయాలు
ఉంటవి. వాళ్ళ ఫిలాసఫీ యొక్క విషయాలు
ఉంటవి. వాళ్ళ సాహిత్యం లోని
రహస్యాలు ఉంటవి. వాళ్ళ శాస్త్రాల లోని

నేను

మనకు విషయాలన్నీ ఉంటాయి. వృక్ష శాస్త్రము పశు శాస్త్రము, ఆఖరకు 'మనీ' (Money) మారకం అవసరమయితే అది ఉంటుంది, అది ఉండదని ఉండదు. ఇలా చూస్తే వేదాలు, ఉపనిషత్తులు, శాస్త్రాలు, తర్కాలు, వ్యాకరణాలు - ఇలా చూస్తే పాశ్చాత్య విజ్ఞానములలో నేను విద్యాలయాలు లేకుండా సంపాదించిన విజ్ఞానమంతా నా నవలలలో నా పుస్తక ములలో ఉంటుంది." (31)

వీరు ప్రపంచ జ్ఞానాన్నంతా అవగాహన చేసుకోవటం వల్లనే సమాజ శ్రేయస్సు కాంక్షించే నవ్య సంప్రదాయ మార్గాన్ని ఎన్నుకొన్నారని గుర్తించవచ్చు. వీరందరికి లోతైన భారతీయ ఆధ్యాత్మిక దృక్పథంతో కూడిన సాహిత్య దర్శనం ఉంది. సమగ్ర మానవ వికాసం కోసం చతుర్విధ పురుషార్థాలు సాధించే జీవన దర్శనం ఉంది. ఈ విధమైన లక్ష్య సాధనతో నవ్య సంప్రదాయ కవులు ఏకోన్ముఖంగా సాగిపోయారు. వీరి లక్ష్య సాధనకు జాతీయ ఉద్యమాలే ప్రేరణాలుగా పని చేశాయి. తప్ప రాజకీయమైన ఉద్యమ దృష్టి ఈ ఉద్యమ కవులలో మనకు కనబడదు. రాజకీయ నేపథ్యం లేని స్వతంత్రమైన ఉద్యమం నవ్య సంప్రదాయోద్యమం.

# మొదటి అధ్యాయం - పాద సూచికలు

1. తిరుమల రావు, సర్వేసాయి, 1971; శివభారత దర్శనము; పు: 5
2. కుటుంబ రావు, కొ., 1973; త్రివేణి పత్రిక పు. 3
3. సుప్రసన్న, కోవెల; 1971; సాహిత్య వివేచన; పు: 19
4. నారాయణ రెడ్డి, సి. 1989; ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు: ప్రయోగములు (1967 ప్ర.ము).
5. జోగారావు, యస్వీ; 1985; ఆరుద్ర అభినందన సంచిక: షష్ఠి కవితావాటిక
6. సుప్రసన్న, కోవెల, 1971; సాహిత్య వివేచన; పు: 15-16
7. భూమయ్య, అనుమాండ్ల; 1987; అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు పు: 61
8. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. 1990; ఆం. జ్యోతి. 8. వ(వ్యా) జూన్.
9. నరసింహారావు. వివియత 1987; అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు. పు: 124
10. కృష్ణ కుమారి, నాయని, 1979; 1900-1947 మధ్య తెలుగు సాహిత్యం; పు: 3, 4
11. సుప్రసన్నాచార్య, కోవెల, 1987; అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు; పు: 91
12. సుబ్రహ్మణ్యం, జి. వి. 1991; ప్రవేశిక; సాహిత్యంలో చర్చనీయాంశాలు
13. ″ ″ ″ ″ ″ పు: 3
13a. ″ ″ ″ ″ ″ప్రవేశిక, పు. 221-222
14. శ్రీ శ్రీ ″ అనంతం; ″ పు: 21

15. రామచంద్రారెడ్డి, రాచమల్లు, కమ్యూనిస్టు మేనిఫెస్టో; పు: 4[illegible]
16. ,, ,, ,, ,, ,, పు: 51
17. రామారావు, చేకూరి, 1988; పాతికేళ్ళ తెలుగు కవిత్వం. పు: 2[illegible]
18. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి; 1990: జూన్. 4. తెలుగు విమర్శలో ఇటీవలి పెడ ధోరణులు. వ్యా (ఆం. జ్యో.)
19. శివశంకర్, పాపినేని, 1990, జూ. 15; తెలుగు కవిత్వంలో అవిచ్ఛిన్నత; ఆం. జ్యో. వి.ప.
20. భాస్కర్, కల్లూరి; 1990; తెలుగు సాహిత్యంలో కాలికస్పృహ (వ్యా) [illegible]
21. మధుసూదన రావు, త్రిపురనేని, 1991, నవంబర్, నేటి కవిత్వ తత్వం. (వ్యా). ఆం. జ్యో. వి.ప.
22. సుబ్రహ్మణ్యం, జి.వి. 1991; సాహిత్యంలో వస్తు శిల్పాలు; పు 473.
23. సాంబశివరావు, గోపరాజు; ఆంగ్ల సాహిత్య చరిత్ర. 212-2
24. ఆంజనేయులు, కుందుర్తి, కుందుర్తి పీఠికలు (ఇంటర్వ్యూ [illegible])
25. నారాయణ రావు, వెల్చేరు; 1978; పీఠిక, తెలుగులో కవితా విప్లవాల స్వరూపం.
26. నారాయణరావు, వెల్చేరు; 1978 పు 83
27. రామకోటి శాస్త్రి, కేతవరపు; మహతి. పు: 36
28. వెంకటావధాని, దివాకర్ల ; ,, – పు: 41
29. నరసింహ శాస్త్రి, నోరి ; 1971 శివభారత దర్శనము
30. సత్యనారాయణ, విశ్వనాథ ; మహతి; నేను నా సాహిత్య [illegible] పు-[illegible]
31. సత్యనారాయణ ,, ,, ,, ,, –

# నవ్య సంప్రదాయోద్యమం

## ఆధునిక దర్శనం

1. సంప్రదాయం:

"అంత కడచిపోవు పాలపై ఒకింత మీగడ పేరినట్లుగా, మనకు మిగులు నగతము లోపలి మంచి, అదియే సంప్రదాయము." (1)

ప్రతి సంప్రదాయమూ ఒక నాటి ప్రయోగమే. అలాగే ప్రతి ప్రయోగమూ ఒక నాటి సంప్రదాయమే అవుతుంది. "సంప్రదాయము ఒక జీవనది వంటిది" జీవనది ఎప్పుడూ ఒకే విధంగా ప్రవహించదు. సంప్రదాయం కాలానుగుణంగా మారుతూ ఉంటుంది. జీవత్సంప్రదాయం ప్రక్షిప్తాలతో సంకెళ్ళను కూడా అలంకారాలు చేసుకొని అవరోధాలను అధిగమించి వాటిని విలంబనాలుగా చేసుకొని ఒడిదుడుకులకు తట్టుకొని మరల పూర్వ గతితో ముందుకు ప్రవహిస్తుంది. మానవునిలో వికాసం ఉన్నన్ని నాళ్ళు సంప్రదాయం సజీవంగా ఉంటుంది కాని. ప్రతి వర్షం వసంతోత్సవంలా సంప్రదాయం కొత్త కొత్త మార్పులతో సర్వతో ముఖంగా వికసిస్తూ ఉంటుంది. మార్పులకు లోనగుతున్న సంప్రదాయాన్ని మాసి గట్టిం చరగ్రీతి కాని తిరస్కరించాల్సిన అవసరం లేదు.

'మాక్స్ రాడిన్' (Max Radin) మహాశయ ఇలా అంటారు

Tradition is the handling on the past to the present - (2)

వర్తమానానికి సంక్రమించిన గతమే సంప్రదాయము.

ఇతని అభిప్రాయం. అంటే గతం లోని కొంత భాగాన్ని ఒక తరం నుంచి మరో తరానికి అందజేయటమే సంప్రదాయం కర్తవ్యంగా గ్రహించాలి. తాతల నాటి ఆచారాలు, సమాజం, కళలు మనకు ఆదర్శాలు కాక పోవచ్చు. మార్గాన్ని చూపవచ్చు. కానీ అదే సర్వస్వం అనుకోవడం పొరపాటు. మా తాతగారు తవ్వించిన బావి అని ఉప్పు నీళ్ళనే తాగాలనుకోవడం అవివేకం. సంప్రదాయం జీవనది వంటిది అంటే ప్రవాహంతో పాటు కశ్మలం కూడా కొట్టుకొని వస్తుంది. నదిలోని నిర్మల జలాన్ని స్వీకరించి నట్లుగా గతం నుంచి వర్తమానానికి వస్తున్న సంప్రదాయాలలో మంచిని గ్రహించ గలగాలి. ఇది చాల మంది మాగడు గ్రహించ డమంటే. ఈ విషయాన్ని బాల గంగాధర్ తిలక్ ఈ విధంగా చెప్పారు:

"మన సంస్కృతి నశించి పోతుందన్న
మన పెద్దల విచారానికి
మన వాళ్ళు పిలకమారి క్రాపింగ్ పెట్టుకున్నందుకు బాధ
మన గలిగినదే
కాలానికి నిలబడ గలిగినదే వచ్చినా పోదు
మరణించిన అవ్వ నగలు
మన కాంతాలి అమ్మాయి ఎంతపోరినా పెట్టుకోదు
యుగ యుగానికి స్వభావం మారుతుంది
అగుపించని ప్రభావాలకు లొంగుతుంది
ఇంత మాత్రాన మనది మనం చిన్నబుచ్చుకొన్నట్లు ఊహించకు!"[3]

తిలక్ చెప్పిన దాన్లో 'యుగయుగానికి ప్రభావం మారుతుంది!' అన్నది సంప్రదాయం గురించి మనం గమనించాల్సిన విషయం. అంతేకాని 'ప్రాచీన మని, ..' మత గ్రంథాలలో చెప్పబడ్డాయని, పాతబడిన కాలం చెల్లిన ఆచారాలని, ఇలాగే వాటిని అనుసరించడం అసమంజసం. దేశకాల పరిస్థితుల దృష్ట్యా సామాజిక పరిణామానికి పైదోడుగా ఉండే సంప్రదాయం మాత్రమే స్వీకరించ దగ్గది. అందుకే గతాన్ని గతం దృష్టితో కాక వర్తమాన దృష్టితో సమాలోచించాలని ప్రఖ్యాత ఆంగ్లకవి, విమర్శకుడు 'ఎలియట్' అంటాడు.

"Not only the pastness of the past
But of the present." (4)

అంటే గడిచిన కాలంలోని గతాన్ని కాక దాని వర్తమాన స్వరూపాన్ని గమనించాలని ఆయన భావం. అందు గతాన్ని గుడ్డిగా పూజించడం తగదని ఆయన భావం. ఈ విషయాన్ని శతాబ్దాల క్రితం ఎప్పుడో కాళిదాసు మనకు చెప్పనే చెప్పాడు.

"పురాణమిత్యేవ న సాధు సర్వం
న చాపి కావ్యం నవమిత్యవద్యమ్
సంతః పరీక్ష్యాన్యతరద్భజంతే
మూఢః పరప్రత్యయనేయ బుద్ధిః" (మాళవికాగ్నిమిత్రమ్ 1. 2.)

ప్రాచీనమైనంత మాత్రాన సర్వం గ్రాహ్యం కాదు. కొత్తదైనంత మాత్రాన నింద్యమూ కాదు. అనడంలో గతంలోని

మంచి విషయం మాత్రమే గ్రహింప దగినదని, అది నవ్యానికి నాంది వాక్యం కావాలని గ్రహించవచ్చు. "Novelty is Better than Repetition" అని ఎలియట్ ఈ విషయమే చెప్తాడు. వేదాలలో ఉండే మనోహరమైన ప్రకృతి వర్ణన-। వాల్మీకి రామాయణంలో నూతన శై-లులతో వర్ణన చేస్తుంది. సంప్రదాయం కాదనుకోవడం నేల విడిచి సాము చేయడం లాంటిది. కవి ఏదైనా ఒక విషయాన్ని కొత్త అనుభవాన్ని ప్రదర్శించాడంటే దాని వెనక ఎంత అనుభవమో, ఎంత సంప్రదాయమో దాగి ఉంటుంది.

"The Experience of the mass is behind the single Voice" (5)

అని 'వర్జీనియా ఉల్ఫ్' [Virginia Woolf] ఈ విషయాన్ని చెప్తాడు.

ఆధునికులలో కొందరు సంప్రదాయాన్ని నిరసించడమే పనిగా పెట్టుకున్నారు. 'సంప్రదాయం పక్షపాతమని' ఒక పెద్ద ఉద్యమాన్ని లేవదీసారు. మీజాన్ పత్రికలో 23-7-44 తేదీన 'సంప్రదాయ శవం' అని ఒక గేయం ప్రచురించడం జరిగింది.

"సంప్రదాయం కుష్టు రోగం
జాతి వేదపు పక్షపాతం
నీకు పెద్దల వారసత్వం

నాక వద్దని చాటువోయి
చచ్చి పోయిన సంప్రదాయపు
శవము కౌగిలి విడువలేవా?
శవము చుట్టూ దిష్ఠవాగి
క్షోల ఒదిగో మూఢ లేవా?" (6)

ఇందులో కవి తన ఆవేదనను తెలియ పరుచుకొంటు న్నాడు. కాని చరిత్ర తెలియని వారని గ్రహించవచ్చు. సంప్రదాయం శవమైతే ఆ సంప్రదాయంలో బ్రతికే వారిని మరి ఏమనాలి? సంస్కృతి, సంప్రదాయాలకు మూలభూతమైన విషయాలుంటాయి. వాటిని కాదని ఏ జాతీ మనలేదు. ఒక చెట్టు కొమ్మ మీద కూర్చుని ఆ కొమ్మ నరుక్కోవడం వంటిదే ఈ సంప్రదాయ నిరాసనం. ఇదే విషయాన్ని నారాయణరెడ్డి గారు సంప్రదాయం లేని జాతి, వెన్నెముక లేని శరీరం వంటిది (7) అంటారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు కూడా ఈ విషయాన్ని ఇలా అన్నారు.

"Our attitude to those whom we are plased to call pimitive must be one of Sympalthy."
"The task of the civilised is to respect and foster the live impulses of backword communities and not destroy them" (8)

సత్సంప్రదాయం మానవుని అంతర ప్రకృతిని ప్రక్షాళనం చేసి తామసిక వికారాలను తుడిచివేసి అతనిని దివ్య పదవికి చేరుస్తుంది. చెట్టు మొగ్గ తొడిగినట్లు సంప్రదాయంలో నుండి సామాజికావసరాలకు అనుగుణంగా కొత్త రూపాన్ని సృష్టి కవిత్వాన్ని, సంఘాన్ని నడిపించడం అనేది అందరికీ సాధ్యమయ్యే పనికాదు. అపార ప్రతిభావంతుడైన శక్తి సంపన్నుడే తన పూర్వులు నడిచిన బాటలోనే నడువక ఏదో ఒక కొత్తదనాన్ని సంతరించుకొని ముందుకు దూసుకు పోతాడు.

"యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః
స యత్ప్రమాణం కురుతే లోకస్తదను వర్తతే" _ భగవద్గీత - కర్మయోగం. శ్లో-21.

కాబట్టి ప్రతి నూతన మార్గం కొన్నాళ్లకు సంప్రదాయమై పోతుంది.

"దృష్టపూర్వా అపిహ్యర్థాః కావ్యే రస పరిగ్రహాత్
సర్వే నవా ఇవా౽భాంతి మధుమాస ఇవ ద్రుమాః"(9)

విషయం ప్రాచీనమైనా కవి కల్పనా చాతుర్యంతో వసంతకాల సంఫుల్ల వృక్షద్రుమంలా సర్వమూ నవీనంగా మారుతుంది.

మానవుడు నిత్య నూతన మార్గ గవేషణా సక్తుడు. మానవునికి నవ్యతా ప్రీతి సహజ ప్రవృత్తి. నవ్యత రమణీయతా స్వరూపం. లోకోత్తరాహ్లాదాన్ని కలిగించడమే రమణీయతా లక్షణం. కవితల్లజులగు వ్యాస వాల్మీకాది మహర్షుల రచనా రీతులు ఒకనాటి కాళిదాసాది కవులకే ఈ నాటి కవులకును వర్ణ్య వస్తువైంది. ఎంత చెప్పినా [illegible] కొత్తే

జనం ఉంటున్న విషయాన్ని తోసివేయలేం.

పరంపరాగతమైన సంప్రదాయాలు ప్రజల అభిరుచి భేదాల వల్ల కాలానుగుణంగా, సామాజికావసరాల కనుగుణంగా మారుతాయి. ఈ మార్పు తత్కాలీన సాంఘిక పరిస్థితులను బట్టి జరుగుతూ ఉంటాయి అని చెప్పొచ్చు. వస్తు శోభితమైన ప్రథమ కావ్యం వాల్మీకి రామాయణం. ఇందులోని ఇతివృత్తం ఇతిహాస సంబంధమైనది. తర్వాతి కాలంలో వస్తు వర్ణనలలో మనోజ్ఞమైన మార్పుల, ప్రయోగాలు చేశారు. ఉదా: మేఘ సందేశం లోని వస్తువు కల్పితం. ఇందులోని విచిత్రం నాయికా నాయకుల పేర్లు సూచించక పోవడం. కల్పితమైన వస్తువు ఆధారంగా ప్రయోగం చేసిన అపూర్వ ప్రయోగం కాళిదాసుని మేఘసందేశం. 'మాళవికాగ్నిమిత్రమ్'లో ఈ విషయాన్ని కాళిదాసు స్పష్టంగా చెప్పాడు. అతడు బుద్ధిపూర్వకంగానే కొత్త ప్రయోగాలు చేశాడు.

మానవ జీవితంలో కొన్ని శాశ్వత సమస్యలున్నాయి. కాలం మారినా సమాజం మారినా ఈ విలువలు, సమస్యలు మారేవి కావు. రాగద్వేషాలు, ఇంద్రియ ప్రీతి, ప్రకృతి రక్తి, దైవభక్తి మొదలైన ప్రవృత్తులు సార్వకాలికాలు. ఇవి నిత్య సత్యాలు. దేశ కాలావధులు వీటికి లేవు. కానీ అన్ని కాలాలకు సంబంధించిన రచయితలు ఈ శాశ్వత సమస్యలను సమానంగా చిత్రించలేదు. గతం నుంచి వర్తమానానికి వచ్చే సరికి ఇతివృత్త

సాహిత్యంలో ప్రధానాంశంగా తరతరాల వారసత్వాన్ని, వర్తమానాన్ని పొరసుకు వస్తున్న ఈ రీతి సంప్రదాయం అనే పేరుతో పిలవబడడం మాత్రం ఇరవయ్యోవ శతాబ్దం లోనే. నన్నయ నుంచి వీరేశలింగం గారి దాకా కవిత్వం ఒక పద్ధతిలో నడిచింది. వీరేశలింగం గారు ఆధునిక వాఙ్మయ ద్రష్ట అయ్యారు, తెలుగులో నవలా రూపంలో మొదటి దాన్ని, అలాగే నాటకాలు, ప్రహసనాలు, జీవిత చరిత్రలు వంటి సాహిత్య ప్రక్రియలన్నింటినీ తెలుగులోకి తెచ్చిన గౌరవం వీరేశలింగం గారికి దక్కుతుంది. ఇరవయ్యోవ శతాబ్దం మొదటి దశకంలోనే రాయప్రోలు వారొక వైపు, గురజాడ వారొక వైపు నవ్యాలోకాన్ని, రమ్యాలోకాన్ని చూడగలిగారు. దానితో వెనకనున్న కవిత్వంపై తిరుగుబాటు ఉద్యమం సాగింది. ఆ సమయంలో వీరికి అవసరమైంది సంప్రదాయ కవిత్వం అనే మాట. కాబట్టి సంప్రదాయ కవిత్వ మనేది ఇరవయ్యోవ శతాబ్దానికి ముందున్న కవిత్వాన్ని నవీన సంప్రదాయ కవిత్వమని పిలుస్తూ వచ్చారు. అయితే 1935 దాకా రచనలు సాగించిన వారు తాము నవ్య కవిత్వం చెప్పుకుంటూ స్వామికి చెప్పుకున్న వారి కాలం దాకా కొనసాగుతూ వచ్చిన వాటి కవిత్వాన్ని అనగా ఆధునికుల మాటల్లో చెప్పాలంటే సంప్రదాయ కవిత్వాన్ని నిరసించ లేదు. 1935 లో అభ్యుదయ కవిత్వం పుట్టింది. అప్పటి నుంచి సంప్రదాయ కవిత్వం మీద నిరసన, తిరుగుబాటు వ్యక్తమయింది.

'మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది' అని ముందుకు సాగిన ఈ అభ్యుదయ కవిత్వం 'సంప్రదాయ కవిత్వ వ్యతిరేకోద్యమంగా విరుచుకు పడింది.' 'నాటి వచన పద్యాలకు ముళ్ళ కర్రలతో పద్యాల నడుములు విరగ్గొడదాం' అంటూ సంప్రదాయ రచనలపై విరుచుకు పడడం కనిపిస్తుంది. విచిత్రమేమంటే అభ్యుదయ యుగకర్త అయిన శ్రీశ్రీయే

"మానవా! భీరుడా! ఒక తమాషా
సంప్రదాయం నిలిచి ఉంటుంది మానవా
మూఢాచారాలు మారుతూ ఉంటాయి నిజం
కాని సంప్రదాయం తాతముత్తాతల ధనం
జాతికి జీవనాడిక - జానపద గీతిక"

అని చెప్పడం గమనించ వచ్చు. శ్రీశ్రీ చెప్పింది ఏ సంప్రదాయమైనా అదే సంప్రదాయమే. సంప్రదాయాన్ని వర్తమానానికి అను సంధానం చేస్తూ రచయితలు సాధించిన ప్రయోగాలను గురించి డా॥ సి. నారాయణరెడ్డి గారు వివరించారు.

"అనుమంచితమైన ఆలోచనా పాటవము గ్గ వారే
సంప్రదాయములను నిర్మించి పోవుదురు. అల్ప
ప్రతిభులు వట్టి తిరుగని బాటలతో తృప్తి నొందుదురు.
సంప్రదాయ మార్గాన గల మార్పు ప్రయోగములు
సదా వాంఛనీయములే - సృష్ట్యాది నుండి నేటికిని
ఎడనెడ క్రొత్త ప్రయోగములు జరుగుతునే యున్నవి

ఈ ప్రయోగము వలన సంప్రదాయ మహా ప్రవాహా మంకను విస్మృతమై, అనేకుల మనశ్శాద్వలములలో మరకత ములను పండించు చున్నది. అవాంఛనీయ మొకటి అది నేలవిడిచి చేసిన సాము: అనగా సంప్రదాయమునకు ఖాత్రీగా కాదని చేసెడు ప్రయోగము." (10)

సాహిత్యాన్ని ఆధునిక సాహిత్యమని పిలువడం మొదలు పెట్టిన దగ్గర నుంచి వెనుకటి కవిత్వాన్ని సంప్రదాయ కవిత్వమని పిలువడం అవసరం ఏర్పడింది. అంటే ఈ సంప్రదాయ సాహిత్య మన్న పదం మన ప్రాచీన కవిత్వ లక్షణాలలో వివేచింపబడ లేదు. అందువల్లే ఈ సంప్రదాయ కవిత అనే పదానికున్న అర్థాన్ని మనం ఇంగ్లీషు సాహిత్య విమర్శలో వెదుక్కోవలసి వస్తుంది.

టి.యస్. ఎలియట్ ఈ రకమైన రచనను Tradition అంటారు. ఈ సంప్రదాయ కవితను గురించి డాక్టర్ 'నాయని కృష్ణ కుమారి' గారు కొంత చర్చ చేశారు. (11) ఈమె తన వ్యాసంలో సంప్రదాయం అంటే ఏమిటో వివరించారు. 'సంప్రదాయ కవిత్వాన్ని "Traditional Poetry' కి సమానార్థకంగా వాడినా 'Traditional Poetry.' అంటే పాతది అన్న అర్థంలో కాక "Classical Poetry" అన్న అర్థంలో వాడాలని మనకు అర్థం అవుతుంది. 'సంప్రదాయం అంటే సమన్వయాత్మకమైనదిగా కృష్ణకుమారి గారు భావించినట్లు మనం గుర్తించవచ్చు. సంప్రదాయ వాదం గురించి 'ముకురాల రామారెడ్డి' గారు వివరించారు. (12) ఆధునిక కాలంలో సంప్ర

దాయి ఆవశ్యకతను తెలియ జేస్తూ, సంప్రదాయ లక్షణాలను, ఆధునిక లక్షణాలను సరిగ్గా అర్థం చేసుకోవాలంటారు వీరు.

పైన పరిశీలించిన దాన్ని బట్టి మనమో నిర్ణయానికి రావచ్చు. ఇదే విషయాన్ని ఎలియట్ కూడా ఆంగ్ల సాహిత్య చరిత్రను గురించి వివరిస్తూ చెప్తాడు. ఏ సాహిత్య చరిత్రలోనైనా ఒక పరిణామం బలంగా సాగేటప్పుడు మూడు రకాల కవులు, రచయితలు గోచరిస్తారు.

1. 'గతాన్ని మాత్రమే గౌరవించే వారు. వీరిని అనుకర్తలు అంటారు. వీరికి గతం మీద మక్కువ. గతానికి నీడలాగ గతాన్ని నెమరు వేసుకొనే లాగా వర్తమానాన్ని భావిస్తారు.' అంటే వీరికి ఆధునిక స్పృహ ఉండదన్న మాట. ఈ విధమైన గతానుగతికంగా మొక్కుబడిగా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ రచనలు సాగించిన వారిలో శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారు, వావిలికొలను సుబ్బారావు గారు, జనమంచి శేషాద్రి, వడ్డాది సుబ్బారాయకవి మొదలగు వారు. వీరంతా ఇతిహాసాలను, పురాణాలను అనువాదాలు చేశారు. తప్ప స్వతంత్ర రచనకు పూనుకోలేదు అని చెప్పవచ్చు.

2. 'భవిష్యత్తు మీద ఆశతో గతాన్ని కాలదన్నే వారు తిరుగుబాటు దారులు. వీరి దృష్టిలో సంప్రదాయం గతవైభవం లాంటిది. మృతప్రాయమైంది వర్తమానానికి పనికి రానిది. త్యజించ దగింది.'

3. 'గతంలోని మంచిని వర్తమానంలోని వ్యక్తిత్వాన్ని సంతరించుకొని 'సంయుక్త మూర్తిమత్వాన్ని' సమకాలీనంతో సాధించిన వారు.' వీరే అసలైన ప్రతిభావంతులు. వీరు ఆధునిక స్వభావంతో పాటు ప్రపంచ విజ్ఞాన సంపన్నులుగా ఉంటారు. కొత్త ప్రయోగాలు కొత్త 'సంప్రదాయాలు 'సృష్టించే శక్తి వీరికి ఉంటుంది. 'సంప్రదాయ భిత్తికతో కూడిన రచనలు శాశ్వతమైన విలువలని పొందవచ్చునని అభిప్రాయం వీరికి ఉంటుంది. వీరు కొత్త సిద్ధాంతాలు 'సృష్టించుకొని ఆ సిద్ధాంతాల ప్రకారం రచనలు సాగిస్తారు. వీరు సిద్ధాంత అనుకర్తలు కారు. సిద్ధాంత సృష్టి కర్తలు. ఇలా 'సంప్రదాయాన్ని గురించి విమర్శించిన వారెవరూ 'సంప్రదాయం అంటే పాత విలువలని మోసుకు వస్తుందని అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు మనకు ఎక్కడా కనపడదు. ఉష్ట్రపక్షి ఇసుకలో తలదూర్చుకున్నట్లుగా గిరిగీసుకొని కూర్చున్న కొందరు ఆధునికులు 'సంప్రదాయాన్ని విమర్శించడం మనం గమనించవచ్చు. నిజానికి సంప్రదాయం లేని సమాజం ఉండదు. ప్రపంచ జాతుల 'సంప్రదాయ విధానాలలో కనపడే అభివృద్ధికరమైన అంశాలను పరిశీలిస్తూ తమ జాతి విధానానికి అనువైన వాటిని మాత్రమే ఎన్నుకుంటూ తమ సాహిత్యంలో సంతరింపుకొని ప్రయోగాలు చేయడం ధార్మికుల లక్షణం. అలాంటి దార్శనికుల చేతిలోనే సంప్రదాయం నదిలా ప్రవహిస్తుంది అని చెప్పవచ్చు. 'సుబ్రహ్మణ్యం గారి మాటలలో చెప్పాలంటే,

"జాతి జీవనంలో లాగానే సాహిత్య జీవితంలో కూడా

అవిచ్ఛిన్నంగా సంప్రదాయం ప్రవహిస్తూనే ఉంటుంది. సాహిత్యక్షేత్రం సంప్రదాయ చారిత్రిక భూమిక. వివిధ ప్రయోగాల ద్వారా సాహిత్య దర్శన కళాత్మక ప్రాశస్త్యం ఉద్భవ భూమిక. ఉద్భవ భూమిక ద్వారా రెండో అవగాహన ప్రతి పఠితలో కళాత్మక విలువలను అనుశీలించే విమర్శ విధానం ఆ తరహా భూమిక. సాహిత్య రంగంలో ఒక కొత్త రచన వెలువడిందంటే ఒక క్రొత్త విలువ ఏర్పడిందన్నమాట. దాని వెనుక ఒక అవగాహన గాని, సమన్వయంగాని, వైశిష్ట్యంగాని, తత్త్వంగాని, దర్శనంగాని తప్పక ఉండి ఉంటుంది దానిని గ్రహించి ప్రశంసించినప్పుడే ఆ క్రొత్త రచన అందించే విలువ యొక్క రూపం అవగతమవుతుంది. ఆ విలువ సంప్రదాయంలో అంటే సాహిత్య ప్రస్థాన ప్రగతిలో ఒక ఘట్టంగా, ఒక పరిణామంగా, ఒక వికాసంగా అన్వయించుకునేంత వరకు సిద్ధాంత రాద్ధాంతాలు తప్పవు. అవిగాక కుదుట పడితే ప్రయోగం సాహిత్య సంప్రదాయంలో సాహిత్య సజీవ దర్శన విజ్ఞానంలో ఒక భాగంగా కుదురుకుంటుంది. అలా కుదురు కొనక పోతే సాహిత్య ప్రయోగంలో జాతి అనుభవంలో ఇమడదు. కొన్నాళ్ళు కొత్తగా కనపడ్డా కొద్ది కాలంలోనే కనుమరుగై పోతుంది. కాబట్టి సంప్రదాయంతో సమన్వయం పొంది సజీవంగా సంప్రదాయాన్ని ముందుకు సాగించ గలిగేదే నిజమైన సంప్రదాయం. (13)

ఈ విధంగా సంప్రదాయాన్ని విమర్శించిన వారెవరూ సంప్రదాయం పాత విలువలను పొందుతూ వస్తుందని అభిప్రాయాన్ని కనపర్చుతారు, సంప్రదాయం అంటే సమన్వయం అని మనం గ్రహించగలుగుతాం.

2. నవ్య సంప్రదాయం :

'ఆధునిక కాలంలో సంప్రదాయాన్ని గురించి దాని శక్తిని గురించి కవులు, రచయితలు, విమర్శకుల గాఢంగా భావించటం దానిని శాస్త్రీయంగా ఆలోచించటం, ప్రయోగాల రూపంగా ప్రదర్శించటం ప్రారంభించారు. ప్రతిభావంతులు, ప్రగతి నేలురు అయిన కవిశేఖరులు ఆధునిక తాత్త్విక ధారల తోను, సమకాలీన, జాతీయోద్యమ ప్రవృత్తులతోనూ కలిపిన సంప్రదాయాన్ని అభినవ రూపంలో సాహిత్య క్షేత్రంలో సాక్షాత్కరింప చేయుటం ప్రారంభించారు. ఈ పరిస్థితి 1930-35 సంవత్సరాల మధ్య ప్రారంభమైందని చెప్పవచ్చు. 1935 తర్వాత జాతీయోద్యమ స్ఫూర్తితో భారత సంస్కృతి పునరుజ్జీవన చైతన్యంతో మహాకావ్య నిర్మాణం వంటి క్లాసిక్ ప్రమాణాల గల కావ్య ప్రక్రియలలో ప్రయోగాలు సాగినాయి. ఈ ప్రయోగాలు చేసినవారే నవ్య సంప్రదాయ కవులు. ముందున్న కవుల కంటే వీరు సాధించిన నూతనత్వం హెచ్చు లేదు కాని వీరి రచనలను నవ్య సంప్రదాయ రచనలు అని అంటున్నారు.'[13 a]

నవ్య సంప్రదాయ కావ్య స్వరూపాన్ని సంప్రసన్న గారు ఇలా వివరించారు.

"నవ్య సంప్రదాయ కావ్యాలకు ప్రధాన లక్షణం క్లాసిక్ రూపం. సంప్రదాయ ఛందోరూపం కథా కావ్యత్వం. రీతితో పాటు కాల్పనిక

అభివ్యక్తి కలిగి ఉండడం. కాల్పనిక యుగలక్షణాలైన ప్రకృతి వారాత్మ్యనేది లక్షణాలను తనలో పొదవి కొని ఉండటం. ఈ లక్షణాలన్నీ గాని, కొన్ని కొన్ని గాని ప్రాధాన్యం వహించి కావ్య భావ భూమికను ఆక్రమించి నప్పుడు అది నవ్య సంప్రదాయ రూపంగా ఏర్పడుతున్నది. (14)

ఇతివృత్తం గతానికి సంబంధించింది అయినప్పటికీ చెప్పే పద్ధతిలో రమ్యత్వం ఉండడం నవ్య సంప్రదాయ రచనల్లోని ప్రత్యేకత. సమకాలీనంగా సాగే జాతీయోద్యమం నవ్య సంప్రదాయ కవులను ప్రేరేపించగా, గాంధీజీ సిద్ధాంతాల సారాంశంగా చేసికొని ఉద్యమ రూపంలో ముందుకు నడిచింది అని చెప్పవచ్చు. వర్తమాన స్పృహను పాటిస్తూ, గతంలోని లో పాలను గుర్తించి, గతంలోని గొప్పదనాన్ని మాత్రమే స్వీకరించింది. తత్ఫలితంగా నవ్య సంప్రదాయ కవుల సృజనాత్మక ప్రతిభ వెల్లడయింది

'సంప్రదాయానికి మూడు అవస్థలుంటాయి.

1. పరంపరాగత ప్రవాహ రూపం.
2. నవ్య ప్రయోగంలో అవిచ్ఛిన్నంగా భాసించే ప్రాచీనాంశం కూడా వర్తమానంలో ప్రస్తుతంగా ప్రకాశించే ప్రాచీనాంశం.
3. ఆదర్శ రూపంలో ఆవిర్భవించే ప్రక్రియా శీల చైతన్యం.

పై మూడవ అవస్థ మళ్లీ ఒక సంప్రదాయాన్ని, ప్రమాణాన్ని సాంకేతిక జగత్తులో నిలుపుతుంది. అది తర్వాత కాలంలో ప్రవాహరూపమైన సంప్రదాయ అవస్థగా ముందుకు

సాగుతుంది. ఈ సంప్రదాయానికి సంస్కారం, ప్రయోగం, ప్రమాణం అనేవి మూడు భుజాల మేర. కాబట్టి నేటి కోణంలో సంప్రదాయం అనే పదానికి ఈ మూడర్థాలు గ్రహించాలి. ఇందులో మొదటిదైన సంస్కారం. సంప్రదాయాన్ని వ్యతిరేకిస్తున్న వారు ఈ సంస్కారాన్ని కాలం చెల్లినదిగా, పాతబడిన దానిగా, పనికి రానిదిగా భావిస్తారు. ఇది వారి నిబద్ధతకు అనుకూలమైన భావన. కానీ సంప్రదాయజ్ఞుల సమకాలీన ప్రయోగాలలో వర్తమాన వికాసానికి తోడుపడే నవీన చైతన్యంగా, నవ్య లౌకికంగా సంప్రదాయాన్ని సంభావిస్తారు. అంటే మారిన కాలానికి, భావానికి, సిద్ధాంతానికి, దర్శనానికి అనువైన చైతన్యంతో అభినవంగా ప్రయోగంలో ప్రతిఫలించే పరంపరాధార సంప్రదాయం, వీరి దృష్టులూ. ఇలాగైనా ఉభయుల గమనిస్తే భేదం తెలిసిపోతూనే ఉంది. నిబద్ధతకు కట్టుబడిన వారైన వామపక్షీయులు గతించినది గతం అనో, పాతదనో చెప్తుంటే సంప్రదాయవాదులు వర్తమానంలో జీవిస్తున్న గతం అని చెప్తారు.'

'ఇందులో 'ప్రమాణం' అనే మూడవ అవస్థ ముఖ్యం. ఇందులో సంప్రదాయ ధ్యేయాన్ని, గమ్యాన్ని అర్థం తెలిపేదిగా ప్రధానంగా గుర్తించాలి. అంటే సంప్రదాయం ఒక కొత్త సంప్రదాయాన్ని సృష్టించి తన ఉనికిని సార్థకం చేసుకుంటుంది. కొత్త సంప్రదాయం, పరంపరాగత ప్రవాహరూపమైన ప్రాచీన పద్ధతులను మూలధాతువులుగా గ్రహించే మాట యథార్థమే కానీ, ఆ సంప్రదాయం ఇక్కడ వేసిన, కాల పాత్రోచితంగా

తాను సమాజంలో నిర్వహించవలసిన కొత్త బాధ్యతలకు అనుగుణంగా అభినవ ప్రమాణాలను సాధించుకుంటుంది. గతాన్ని వర్తమాన దృష్టితో పునః పరిశీలిస్తుంది. ఆధునిక జాతీయ జీవన ప్రవృత్తితో గతాన్ని అభినవంగా వ్యాఖ్యానిస్తుంది. తన కాలం నాటి ప్రపంచానికి తనదైన ఒక సందేశాన్ని సాహిత్య ప్రక్రియా వైవిధ్యం సమున్నతంగా, ఆదర్శప్రాయంగా అందిస్తుంది. ప్రసిద్ధ ప్రపంచ దేశాల చరిత్రలు చూస్తే తన విధానాలతో ఆదేశ భవిష్యత్తుపై విస్తృత ప్రభావాలు వేసిన మహాత్ములెందరో కనపడతారు. ఠాగూరునకు జీవిత సాఫల్యం రాజకీయంగా, సామాజికంగా, తాత్వికంగా ప్రకటితమైన ప్రభావం సమున్నత మైనది. అయితే ఆయన ఆలోచనా ధోరణి భారతీయ, సంప్రదాయ పునాదులపై సముద్భవించిన మహాసౌధమని గమనించవచ్చు. అంటే ఆయన గతంలోని మంచి తీసుకొని సమాజావసరాలకు కాలానుగుణంగా కొత్త సంప్రదాయం సృష్టించాడన్న మాట. సంప్రదాయం అంటే ఒక కొత్త ఆశయంగా భావించవచ్చు. మహోన్నతమైన లక్ష్యం. సమాజాదర్శ మార్గం.'

'సంప్రదాయమనీ, నవ్య సంప్రదాయమనీ, ఈనాడు మనం పదాలను కవితా రీతులను వాడుతుంటాం. ఇదివరకే పదాలు వాడిన మాట నిజమే, ఇంత మాత్రంతో నే-కా సంప్రదాయ, నవ్య సంప్రదాయ విధానం సాహిత్యరంగంలో

ఈ నాడే వెలసిందని భావించ నవసరం లేదు. సాహిత్యంలో ఆదర్శ ప్రక్రియా సాధన కృత్యాన్ని సంప్రదాయమని అంటారు. ఇంగ్లీషులో 'క్లాసిజం' అనే పదం సంప్రదాయానికి సమాంతరంగా ఉంటుంది. ప్రాచీనాంధ్ర మహా కవుల సృష్టియైన కావ్యేతిహాసాలు, పురాణాలు, మార్గరస కావ్యాలు, కథాకావ్యాలు, ప్రబంధాలు, శతకాలు వంటి ప్రయోగాలు చేసి ఆదర్శరూపాలు సాధించారు. అంటే వీరు ప్రాచీన సాహిత్యంలో 'క్లాసిక్' రూపాలను నిర్మించి తమదైన విశిష్ట సంప్రదాయాన్ని సృష్టించు కున్నారు.'

తెలుగు సాహిత్య చరిత్రలో యుగ విభజన కనపడుతుంది. ఈ విభాగాలు ఒక్కొక్కరు ఒక్కొక్క రీతిలో చేశారు. కవుల పేర్లతో కొందరు ప్రక్రియలను అనుసరించి కొందరు సారస్వత చరిత్రను విభజించడానికి ప్రయత్నించారు. ఈ ఆధునిక కాలంలో మనం సాహిత్య విమర్శ చేసుకునేటప్పుడు నవ్య సంప్రదాయ కవిత్వాన్ని గురించి చెప్పుకుంటున్నాం. కాని సాహిత్య చరిత్ర రాసిన వారు ఈ పేరుతో ఒక విభాగాన్ని సూచించిన వారు లేరు. అని ముందు చెప్పుకున్నాం. ఆధునిక యుగంలో ఇరవయ్యవ శతాబ్దారంభం నుంచి గమనిస్తే భావ కవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం అనే విభజన కనబడుతోంది. 1934 లో శ్రీశ్రీ రాసిన 'మరో ప్రపంచం' గేయంతో అభ్యుదయ కవిత్వం ప్రారంభమయిందని చెప్పుకుంటున్నాం. సరిగ్గా అదే కాలం నుండి 'నవ్య సంప్రదాయ

కావ్య యుగం' ఆరంభమయిందని చెప్పవచ్చు? అనుమాండ్ల భూమయ్య గారు సాహిత్యోద్యమాలను గురించి చెప్తూ:-

"ఆధునిక కాలంలో సాహిత్య పరంగా వచ్చిన ఉద్యమాలలో మొదటిది, భావకవిత్వోద్యమం. రెండవది నవీన ప్రబంధ ఉద్యమం. ఈ కాలంలోనే అభ్యుదయ కవిత్వోద్యమం వెలసింది. నవీన ప్రబంధ ఉద్యమం జాతీయ పునరుజ్జీవన ప్రేరణగా వస్తే, మార్క్సిస్టు దృక్పథం ప్రేరణగా మరొకటి వచ్చింది"(15) అని అంటారు.

ఈ విషయాన్ని గురించి మాట్లాడుతూ కోవెల సుప్రసన్నగారు 'నవ్య సంప్రదాయం తెలుగు కవిత్వంలో నూతన వసంతాన్ని తెచ్చి పెట్టింది'(16) అంటారు. వీరు 'ఆధునిక కవితకు రస లోక ద్వారాలను నవ్య సంప్రదాయం వాదం తెరచి ఉపకారం చేసిందని చెప్పాలి.'(17) అని అంటారు.

ఈ నవ్య సంప్రదాయ రచన స్వరూప, స్వభావాన్ని గురించి సుప్రసన్న గారు వివరించారు.

"ఈ ధోరణి మూలల్లో పాదుల్లో క్లాసికత- లక్షణాలైన జాతి పరంపరగా అందించిన సాంస్కృతిక విలువలు మానవీయ చేతన విశ్వజనీన లక్షణం కలిగించి ఈ కావ్యాలను నవీన కాలాలకు అతీతంగా, తీర్చి దిద్దుతున్నవి. ఈ రెండు అంశాలను అంతర్గతీకరించుకోకుండా ఎంతగా ప్రాచీన రూపం కలిగి ఉన్నా, కాల్పనిక అభివ్యక్తిని సంతరించుకొన్నా అది సాహిత్యిక రచన అవుతుందే కాని నవ్య

సంప్రదాయ రచనలో మిగిలి ఉండదు" (18)

ఈ విధమైన రచనలు చేసే కవులలో మనం గమనించే అంశం రస పోషణా విధానం. ఈ రస పోషణా విధానంలో వెనుకటి కవుల లాగా వీరికి శృంగార రసం ప్రధానం కాదు. దేశ భక్తి, మాతృదేశానికి పరాయి పాలన నుంచి విమోచన ప్రసాదించడం. గతకాలపు కీర్తి ప్రతిష్ఠలు ముఖ్యంగా చెప్పుకోవచ్చు. అందువలన నవ్య సంప్రదాయ కవుల రచనల్లో ఎక్కువ భాగం దేశీయ, ఉత్సాహ భావాలు చోటు చేసుకుంటాయి. అని చెప్పవచ్చు.

ఇటీవలి కాలంలో తెలుగు సాహిత్యం బోధిస్తున్న ఆచార్యులు 1933-34 నుంచి వెలువడిన సాహితీ ప్రక్రియలను పరిశీలించి ఇది నవ్య సంప్రదాయ కావ్యయుగారంభం భాష్య సాగుతోందని చెప్పుతున్నారు. పైన చెప్పుకున్న ఈ నవ్య సంప్రదాయ స్వరూప స్వభావాల విశ్వనాథ సత్యనారాయణ, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, గడియారం వేంకట శేషశాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యులు, దుర్భాక రాజశేఖర శతావధాని వంటి ఎంతో మంది కవుల ప్రక్రియా పరమైన మార్పులలో వారి సాహిత్యంలో కనబడుతున్నాయని తెలియజేశారు.

3. నవ్య సంప్రదాయం - రసదర్శనం:

నవ్య సంప్రదాయ కావ్య యుగమని పిలవ బడుతున్న 1935-1975 మధ్య కాలం సామాజికావ సరాల కనుగుణంగా పుట్టింది. ఈ నవ్య సంప్రదాయ సాహిత్యోద్యమ రథానికి నవ్య రసలీల, సామాజిక స్పృహ రెండు చక్రాల లాంటివి. సామాజికావసరాలను తీర్చ టానికి ప్రతిభావంతులైన రచనల్లో కాలానుగుణంగా వచ్చిన మార్పు తో ఈ రెండూను. అయితే 1935 కు ముందే ఈ లక్షణాలు పొడసూపాయన్నది గమ నించవలసిన విషయం. ప్రాచీనాంధ్ర సాహిత్య రచనా వృక్షంలో సాహిత్య విలువలకు అగ్రతాంబూలం; సామాజిక ప్రబోధకు రెండవ స్థానం. వీరేశలింగం గారి కాలంలో ఈ వరుసలు తలక్రిందులయ్యాయి. సా హిత్యం సమాజ సంస్కరణకు సాధనం. కాబట్టి సమాజ ప్రబోధం ముఖ్యం. ప్రబోధానికి వస్తువు ముఖ్యం. చెప్పే పద్ధతి కంటే చెప్పే వస్తువు, అది చెప్పే సందేశం బలంగా ఉండేటట్లు రచించడానికి వీలయిన ప్రక్రియలను ఎన్ను కోవడం పంతులు గారి కర్తవ్యమయి పోయింది. అందు వల్లనే పద్యం కంటే గద్యమే వారికి ప్రియతమై నిలి చింది. పంతులు గారి ప్రక్రియలకు పాశ్చాత్య సాహిత్య సంప్రదాయం ఆధారం. సాహిత్య రంగంలో కరువు రాకుండా కాపాడిన సాహితీ రక్షకుడు వీరేశలింగం గారు.

'ఇరవయ్యోవ శతాబ్దం మొదటిశతకంలో ప్రసిద్ధప్రక్రియ అన్నింటిలోనూ ప్రయోగాలు ఖిలంగా సాగిన విలువైన కాలం. అన్ని రంగాలలోను సృజనాత్మకత నటించిన కాలమది. ఈ కాలంలో సాహిత్య క్షేత్రాన్ని ప్రధానంగా చైతన్యం నాలుగు రకాలుగా ప్రభావం చూపింది. అందులో రెండు రకాల సాహిత్యానికి సంబంధించినవి. మరో రెండు సమాజానికి సంబంధించినవి. సాహిత్యానికి సంబంధించినవి సంప్రదాయ చైతన్యం, కాల్పనిక చైతన్యమును చెప్పుకోవచ్చు. సామాజికమైన మార్పులలో జాతీయోద్యమ చైతన్యమున్నూ, సామాజిక చైతన్యమును చెప్పుకోవచ్చు. సమకాలీన సామాజిక చైతన్యానికి విశేషంగా స్పందించి వివిధ ప్రయోగాలను రచయితలు చేశారు.[18a] అవి నాటకాలు, నవలలు, కావ్యాలు - ఖండ కావ్యాలు మొ॥వి.

డా॥ పి. ఎస్. అప్పారావు గారు తమ తెలుగు నాటక వికాసంలో

"1920 - 35 మధ్య దేశ భక్తి పూరితములు, సంఘ సంస్కరణాత్మకములును అయిన రూపకములు వెలువడినవి 1925-35 మధ్య రచన యందు ప్రయోగాత్మకములును, సంఘ చారిత్రాత్మకములును అయిన రూపకములు వెలువడినవి" (19)

అంటారు, వీరే చారిత్రక నాటకాలను గురించి చెప్తూ ఇలా అంటారు.

"భారతవీరుల కథలతో పల్లె ప్రజలకు ఉత్సాహ ప్రోత్సాహముల కొసంగినవో చారిత్రక వీరులకథలు కూడా అల్లె

ప్రజలకు ఉత్సాహ ప్రోత్సాహముల నొసంగ సాగెను. చరిత్ర ప్రజల దృష్టి కెంతను సన్నిహితమైన దగుట చేత చారిత్రక నాటకములు వారిని మరింత యాకర్షింప దొడగినవి. కాగా శివాజీ, రాణా ప్రతాప్ మున్నగు మహా వీరుల కథలను, బొబ్బిలి యుద్ధము వంటి చరిత్రలను కవులు నాటకీకరించ సాగిరి." (20)

'1920 తర్వాత స్వాతంత్ర్య సమరాన్ని ప్రత్యక్షంగా ప్రతిబింబించే నాటకాలు అనేకం వచ్చాయి. ఇవి ఎంతో ఆసక్తి దాయకంగా ప్రచారాన్ని పొందాయి. ఈ కాలంలో వెలువడిన పౌరాణిక, చారిత్రక నాటకాలలో కూడా సామాజిక స్పృహ ననుసరించి రాజకీయ ఘటనలను స్ఫురింపజేసే ఘట్టాలను, భావాలను చిత్రించడం ఒక ప్రత్యేక లక్షణమై పోయింది. ఈ కాలంలోనే వాస్తవిక దృక్పథంతో సాంఘిక సమస్యా నాటకాలెన్నో రచింపబడ్డాయి. గాంధేయ వాదానికి అనుకూలంగా సంఘ సంస్కరణ ముఖ్యాయుధంగా రూపక ప్రక్రియ వికసించిందని చెప్పవచ్చు.'

'సంఘ సంస్కరణ ప్రబోధం ప్రధానాయుధంగా నాటకాలు వెలువడ్డాయని ముందే చెప్పుకున్నాం. దీనితో పాటు పాశ్చాత్య రూపకాల్లోని ఉండే ట్రాజెడీ భారతీయులకు పరిచయమై పోయింది. పాశ్చాత్య నాటకాల లాగ ఉండే 'ట్రాజెడీ' మనకి లేక పోయినా అందులో ఉండే విశిష్టమైన అంశాల భారతీయ నాటకాలలోనూ ఉన్నాయని మన సాహిత్య విమర్శకు

ప్రవేశించారు. దాని ఫలితంగా సంస్కృత నాటకానువాదం, ఇంగ్లీషు 'ట్రాజెడీ' లను తెలుగులోకి తెచ్చే ప్రయత్నం తెలుగులో సొంత నాటకాలు రాసి ఒక ఉదాత్త ప్రక్రియను పోషించాలన్న ఉత్సాహం మన ఆధునిక కవులకు కలిగిందని చెప్పవచ్చు. [20] తెలుగులో అవతరించిన విషాదరూపకాల్లో ధర్మవరం రామకృష్ణమాచార్యుల వారి 'విషాద సారంగధర' విశ్వనాథ వారి 'నర్తనశాల' ముఖ్యమైనవిగా చెప్పవచ్చు.

'విషాదాంత నాటకం' వస్తుత: మన దేశానికి సంబంధించింది కాదు. సజాతీయ, విజాతీయ భావ సంఘర్షణల్లో నుంచి పుట్టి అంతర్వేదనం సృష్టించి ఆనంద పర్యవసాయిగా చేరగల రసదృష్టి. పాశ్చాత్యులది పరస్పర విరుద్ధ భావ సంఘర్షణాలలో నుండి అంతర్వేదనను పొందించి అంతశ్చైతన్యాన్ని ప్రక్షాళనం చేసే పద్ధతి - కెథార్సిస్ ప్రక్రియా ప్రవృత్తి. మొదటి దానికి సామాజికుల సహాను భూతి ముఖ్యం. రెండవ దానికి సానుభూతి ప్రాతిపదిక. కాళిదాసు 'అభిజ్ఞాన శాకుంతలం' లా 'భవభూతి' 'ఉత్తర రామ చరిత్ర' లా సమాజంగానే విషాద భావ సాంద్రత ఇమిడి ఉంది. ఈ విషాద గంభీర లక్షణం మన నాటకాలల్లో సహజంగా ఇమిడిన కెథార్సిస్. చిలకమర్తి వారి 'గయోపాఖ్యానం' కూడా ఇలాంటిదని చెప్పవచ్చు. విశ్వనాథ వారి 'నర్తనశాల' విషాదాంత నాటకోచితంగా వెలువడిన మహోత్తర రూపకం. [20.6] ఈ నాటకం గురించి విశ్వనాథ సాహిత్యాన్ని చర్చించేటప్పుడు వివరించడం జరుగుతుంది.

'భావకవిత్వం తర్వాత సామాజిక స్పృహతో జరిగిన తిరుగుబాటే అభ్యుదయ కవిత్వమని వామపక్షీయులు చెప్పుకుంటూవచ్చారు. కానీ సమకాలీన సమాజమే సామాజికావసరాలకు అనుగుణంగా సృష్టించుకున్న ఉద్యమమే నవ్య సంప్రదాయ సాహిత్యోద్యమమని వామపక్షేతరులు భావిస్తున్నారు. సామాజిక స్పృహ గురించి ఇద్దరూ చెప్తున్నా వామపక్షీయులు చెప్పే సామాజిక స్పృహ వర్గపోరాటానికి పరిమితమైంది. వారి సామాజిక స్పృహ మార్క్సిస్టు దృక్పథానికి నిబద్ధమైంది. వారికి విషయమే ప్రధానం. కాని ఆలోచింపటం ప్రధానం కాదు. వారికి సత్వర కార్యాచరణమే ప్రధానం కానీ ఆలోచనావ్యాప్తం ప్రధానం కాదు. ఈ విషయాలు మనం అభ్యుదయ సాహిత్యోద్యమాన్ని పరిశీలిస్తే తెలుస్తాయి. ఇదే నవ్యసంప్రదాయవాదులకు వామపక్షీయులకు ఉన్న భేదం. చెప్పేది ఆలోచింపచేయాలని, సమాజాన్ని సంస్కరించాలని నవ్యసంప్రదాయుల పరమోద్దేశం. అందువల్ల వీరి రచనకు రసదృష్టి ప్రాణం.' (పు. 477. సా.చ.)

కవిత్వానికి సాహిత్య దృక్పథం ప్రధానమైంది. ఇది లేని కవిత్వం ఎంతో కాలం మనజాలదు. కవిత్వానికి నిబద్ధత ఏర్పాటులు చేసి చట్రంలో బిగించినప్పుడు రచనలకు విరసము, నిస్తేజము ఏర్పడుతుండటంలో ఆశ్చర్యం లేదు. అస్వతంత్రతను కౌగిలించుకున్న వామపక్షీయుల కవిత్వం ఒకటి పాతిక సంవత్సరాలు, మరొకటి మూడు సంవత్సరాలు, మరొకటి

పది సంవత్సరాలలో కన్నుమూసాయి. కవిత్వంలో భావ సౌందర్యం కల్పనా సౌందర్యం అవసరం లేదనుకొని అర్థాన్ని అస్పష్టపుటదళాలలో పదలి పెట్టాలని 'పాపా పత్తిమాటలు' కాదా 'మామామా కవిత్వంలో ఉండవచ్చని చాటుకున్న వారి కవిత్వాల చూస్తుండగానే కనుమరుగైనాయి. గమ్మత్తుగా, హుషారుగా రాసే కవిత్వాలు కాదు, ఉద్రేకాలు, హింసలు ప్రేరేపించే కవిత్వాలు కాని శాశ్వతమైన విలువలని ప్రసాదించలేవని చెప్పవచ్చు. ఒక వైపు పాశ్చాత్య సాహిత్య సిద్ధాంతాలను, ప్రయోగ నైపుణ్యాలను మనం గ్రహిస్తుంటే మన భారతీయ తాత్విక భూమికతో కూడిన సాహిత్య దృక్పథ ప్రభావం పాశ్చాత్య కవుల మీద, రచయితల మీద విమర్శకుల మీద కనపడటం మొదలైంది. 'సాహిత్య సమస్యలకు భారతీయాలంకారికులు చూపిన పరి ష్కార మార్గాలని పరిపక్వాలని పరిపూర్ణాలని భావించటం జరుగుతోంది. సాహిత్యానికి సామాజిక, మానసిక, తాత్విక సూత్రాలే ప్రధానమని మార్క్సిస్టు సిద్ధాంతం భావిస్తుంటే దీనికి ప్రతిగా ఇతరుల సాహిత్య దార్శనిక పరిస్థితులతో సరితులాః ప్రమాణాలుగా నిలువ గలవని ప్రకటించుకుంటూ భారతీయ దృక్పథాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లడం 'నవ్య సంప్రదాయోద్యమం'లో కనపడుతుంది [1996. సా. వ.]

ధ్వన్యాలోక సంస్థ కర్తలైన శ్రీ డి. నరసింహాచార్యులు గారు ఇలా చెప్తున్నారు, పాశ్చాత్యులపై భారతీయ ప్రభావం గురించి —

"His definition of the function of criticism as the common pursuit of true judgement closely corresponding to the concept of Sahridaya and his objective correlative, which takes back straight to Bharata's Theory of rasanishpatti, to a Bengali correspondent's query if he had read Bharata's Natya Sastra, Eliot simply said I am familiar with the author of Vibhava 'Objective Correlative is more than Vibhava (విభావ) it is Sadharanikarana (సాధారణీకరణ) It is what the poet does with his Karayatripratibha (కారయిత్రీప్రతిభ) seeks corresponding concrete equivalents so as to evoke those feelings and that state of mind, which are also present in the reader, How little we have pursued this very central Indian concept which helped Eliot to perceive what was lacking in Shakespeare's Hamlet and Milton's Poetry. And what Eliot did should have reminded us of our own contribution to criticism and helped to carry it forward." (21)

డా॥ వేదవ్యాస్ పాశ్చాత్య భారతీయాలంకారికులు

ప్రతిపాదించిన కావ్య తత్త్వ విశేషాలు పాశ్చాత్యులను ఎలా ఆకర్షించాయో మనం గమనించవచ్చు. అయితే పరంపరాగతంగా వస్తున్న రససిద్ధాంతానికి నవ్యసంప్రదాయవాదులు దర్శించిన రస సిద్ధాంత దృక్పథానికి భేదం ఉంది. ఇది ఆధునిక స్వభావంతో కూడుకొన్నది. సంప్రదాయ కవిత్వమనే విభజన ఉన్నది కదా! మరలా నవ్యసంప్రదాయ కవితావాదమని చెప్పుకోవలసిన అవసరమేమున్నదని వాదించేవాళ్ళున్నారు. దానికి జవాబే ఈ ఆధునిక స్వభావంతో కూడుకున్న రససిద్ధాంత విధానం. భరతుని నుండి రసవాదం మార్పులు చెందుతూనే వస్తోంది. విషయగతంగా చెప్పబడిన భరతుని సిద్ధాంతం అభినవగుప్తుని అద్వైత సిద్ధాంతానుకూలమైన ఆనంద తత్త్వ ప్రతిపాదనతో విషయగతంగా మార్పు చెందింది.

'భట్టలోల్లటుని మతంలో రసం నాయక నిష్ఠం. రామాది నాయక నిష్ఠమగు రసం సహృదయుని హృదయంలో స్ఫురిస్తుందని భావించడం కనపడుతుంది. శ్రీ శంకుకుని మతంలో రసం అనుకర్తృ నిష్ఠం. రామాది పాత్రల ననుకరించు నటుని యందున్న రసాన్ని సామాజికుడు అనుమానించడం కనబడుతుంది. భట్టనాయకుని దృష్టిలో రసం సామాజిక నిష్ఠంగా మొట్టమొదటిసారిగా చెప్పడం కనబడుతుంది.

సాధారణీకరణాన్ని చెప్పింది. భట్ట నాయకుడు కూడా కావ్య శబ్దానికి అభిధ, భావకత్వ భోజకత్వ వ్యాపారాల నితను చెప్పాడు.

అభినవ గుప్తుడు వేదాంతులంగీకరించిన 'వాసనా' సిద్ధాంతాన్ని ఆలంబించి రసాస్వాదన నిది ముఖ్య సాధనంగా చెప్పడం జరిగింది. రసం లౌకిక మని, అలౌకిక మని, సాధారణీకరణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి సహృదయ నిష్ఠంగా చెప్పడం జరిగింది.

16 వ శ॥న రూప గోస్వామి, మధుసూదన సరస్వతులు భక్తి, రస వాదాలని లేవనెత్తి దాన్ని ప్రతిష్ఠాపించారు. రస సమీకరణ వాదాలను, 'రసములు అనంతములు' అన్న వాదనలని సాహిత్య దర్శనంలో దర్శన మిస్తూనే ఉన్నాయి. ఈ భక్తి రస వాదమే నవ్య సాహిత్య రీతులలో దేశ భక్తిగా కీర్తింప బడింది అని చెప్ప వచ్చు. అటు కాల్పనిక కవులూ, ఇటు అభ్యుదయ కవులూ రసాన్ని గురించి అనేక విధాలుగా వ్యాఖ్యానించారు. పాశ్చాత్య నాటకాలలో కనిపించే 'కెథార్సిస్' కలిగించే స్ఫూర్తి నవ్య సంప్రదాయానికి ఒక స్థిరమైన చైతన్యాన్ని అందించింది. సమాంతరంగా సాగే స్వాతంత్ర్య (స్వాతంత్ర్య పోరాటం లో ఉద్యమ చైతన్యం, జాతి అభిమానం, దేశభక్తి, దేశం కోసం ప్రాణాన్ని సైతం వదిలేసిన వీరుల చరిత్రలు, జాతీయాభిమానం నవ్య సంప్ర)

దాయ కవుల రసదర్శనం మీద ప్రభావాన్ని బాగా
వేసిందని చెప్పవచ్చు. తత్ఫలితంగా ఈ కవులు చేసే
ప్రయోగాలపై ఈ ప్రభావముద్ర అధికంగా కనబడుతుంది.

అభ్యుదయ వాదులు వాస్తవికతను కోరుకున్నారు.
వాస్తవికతా చైతన్యం నవలలకే పరిమితం. అటువంటి
చైతన్యం కవిత్వానికి కావాలని అంటారు. కవిత్వానికి
రసదర్శనం ప్రాణం. అది గ్రహించి రసదర్శనాన్ని కాదం
టూ వాస్తవికతా చైతన్యం కవిత్వానికి తప్పనిసరి అని
వ్యాఖ్యానాలు చేశారు. ఇది ఎంత భ్రాంతి మూలకమైందో
డాక్టర్ నగేంద్ర ఇలా వివరించారు.

"ప్రస్తుత కాలంలోని సాహిత్య విలువలతో రస సిద్ధాంతానికి
పొంతనలేని భేదమున్నట్లు అనిపిస్తుంది కాని, అది
పూర్తిగా భ్రాంతి మూలకమయింది. ప్రతి కొత్త ఉద్యమం
వలెనే ప్రగతి వాదం కూడా సంప్రదాయానికి విరుద్ధంగా
గుడ్డి తిరుగుబాటులా లేవెత్తింది. భారతీయ సాహిత్యంలో
రస సంప్రదాయం దాదాపు నిరంతరాయంగా సాగివస్తున్నటు
వంటిది. అందువల్ల ప్రగతి వాదానికి చెందిన భారతీయ
వ్యాఖ్యాతలు అతి అభినివేశంతో రససిద్ధాంతాన్ని ప్రతిఘ
టించారు. ఈ ప్రతి ఘటనలో అసలు రెండు అభిమతాలున్నాయి.
ఒకటి రసవాదానికి ఆధారం కేవలం ఆహ్లాదం అని, మానవ
చేతన వికాసం వల్ల అది సాపేక్షం వహించి ఉన్నదే
అనే. రెండవది రసం ఆధ్యాత్మికమైన పారా - అర్థ - భావాత్మకమైన

కల్పన. అది అభిజాత్య వాదపు లేదా సామంతవాదపు యుగానికి చెందిన ఎన్నో ప్రపంచక సిద్ధాంతాల వలె అబద్ధాల పుట్ట. జనహిత భావనకు విరుద్ధమయింది. అందువల్ల హిందీలో కొంతమంది రచయితలు 'బ్రహ్మానంద సహోదరమనే' పదాన్ని పట్టుకొని రకరకాల వాద వివాదాలయిన నిర్ణయాలు ప్రతిపాదించ సాగారు. నిజానికి పై రెండు అభిమతాలు సమంజస మయినవి కావు. 'రసం' (Pleasure) ప్లెజర 'రుచి' లేదా 'వినోదం' అన్న మాటలకు పర్యాయ పదంగా ఎప్పుడూ పరిగణించబడలేదు. అది ఆనందానికి పర్యాయం. ఆ ఆనందం వ్యష్టి, సమష్టి హితానికి అంతిమ పరిణతి. అందువల్ల మొదటి అభిమతం ఆనందానికి కళ్యాణానికి మధ్య మిధ్యా భేద కల్పన మీద ఆధారపడింది. రెండవదానికి ఆధారం రసం యొక్క ఆధ్యాత్మిక కల్పనకు సంబంధించిన భ్రాంతి".

ఈ భ్రాంతి పూర్ణమయిన అభిప్రాయాలు ఖండించబడిన తరువాత రసవాదం పట్ల మార్క్స్‌వాద కావ్యదర్శన విరోధభావం - కనీసం దాని ఉగ్రత్వం అన్నా - చాలా మటుకు సమసి పోతుంది. ప్రగతివాదంలోని ప్రముఖ అభిమతం - సమష్టిగత కావ్యచేతనకు సాధారణీకరణ సిద్ధాంతంలో ప్రత్యక్షంగా సమభావం

ఉండటం ఉన్నది. ఇతర భక్తి మతాలకూ రస పద్ధతిలో పూర్తి అవకాశం ఉన్నది. రసంలో ప్రేమ-శాంతి వలెనే సంఘర్షణ లేదా ద్వంద్వ భావం కూడా గ్రాహ్యమే. సంఘర్షణలో ఉన్న విభిన్న తత్వాలకు - ఉత్సాహం, క్రోధం లేదా మన్యువు, కరుణ మొదలయిన వాటికి రస చక్రంలో మహత్తర పూర్ణమయిన స్థానం ఉంది. ప్రజాసాహిత్యం అయితే అది కూడా ప్రజల సుఖదుఃఖాలను, హర్ష విషాదాలను, ఆశ-ఆకాంక్షలను, సంఘర్షణ సిద్ధులను చిత్రించేదిగానే ఉంటుంది కదా. మరి అది రసానికి ఆధార సామగ్రి సామ్రాజ్యవాద - సామంతవాద సంస్కృతి యొక్క ఉన్మూలన జాతీయ స్వాతంత్ర్య రక్షణ, ప్రజా తంత్రం, శాంతి స్థాపన వంటి ప్రజాహితకరాలయిన లక్ష్యాలతో రస సిద్ధాంతానికి విరోధం ఎందుకుంటుంది? మానవ సంవేదన, సౌందర్య జ్ఞానాల వికాసం రస వాదానికి కూడా లక్ష్యమే. నైతికాలయిన విలువలను కూడా అది పూర్తి అభినివేశంతో స్వీకరిస్తుంది; ఉన్నత భావాన్ని రేకెత్తించడం, కర్మచేతనా స్ఫూర్తి, వ్యక్తిగతాలయిన క్షుద్ర భావాల నుంచి విముక్తి, నిరాశా-కుంఠ భావాల ఖండన మొదలయినవి రసవాదానికి ఆధారభూతాలయిన లక్షణాలు కాబట్టి వ్యాపకమయిన అర్థంలో సాహిత్యంలో ఉండే ప్రగతిశీల భావాలను రసవాదం పూర్తిగా సమర్థిస్తుంది. మార్క్సువాద విమర్శకుడు ప్రజా సంక్షేమానికి పరిమితమయిన ఏకపక్షీయమయిన అర్థం చెప్పినప్పుడే సమస్య ఏర్పడుతుంది.

కానీ ఇది రస సిద్ధాంత దోషం కాదు." (22) అభ్యుదయ వాదులు నవలాదుల ప్రక్రియలకు సంబంధించిన సామాజిక వాస్తవికతను కవిత్వానికి అవసరమని వ్యాఖ్యానించి ప్రతిపాదించారు. వారి ప్రతిపాదన వెనకాలుండే భారతీయ రస దర్శనాన్ని కాలదన్నారు. రస దృష్టితో కనపడే సాహిత్యాన్ని కాలరాయడమే కాకుండా ఫ్యూడల్ వ్యవస్థకు చిహ్నంగా భావించారు. దీనిని కాదని నవ్య సంప్రదాయ వాదులు తమదైన నవీన రసదర్శనాన్ని సామాజిక చైతన్యాన్ని కలిగిస్తుందని చెప్తూ కొత్త పంథాలో సాగి పోయారు. ఉద్యమ రూపాన్ని సంతరించారు. సాహిత్యానికి రస ప్రాధాన్యతను గుర్తించారు నవ్య సంప్రదాయ కవులు. ఆ దృక్పథంతో కావ్య ప్రయోగాలను, నాటకాలను నటనా ప్రయోగాలను చేసి చూపించారు. నవ్య సంప్రదాయ యుగంలో ప్రతిపాదింప బడిన రస సిద్ధాంతాలలో 'ధర్మవీర ఏవ రసానాం రసః' అన్న రస సిద్ధాంతం ప్రముఖమైందని చెప్పవచ్చు దీనిని ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారు స్థాపించారు. ఈ సిద్ధాంతానికి 1960 లోనే ప్రతిపత్తి ఏర్పడింది. 1980 లలో ఇది ఒక వాదంగా ప్రతిపాదింప బడింది.

ఈ వీరరస ప్రతిపాదనకు నాకు సమకాలీనంగా సాగుతున్న నవ్య సంప్రదాయోద్యమం 'నవ్య ప్రేరణ' కలిగించింది అనడంలో అనుమానం లేదు

ఆ యుగం సాహిత్యానికి రసదర్శనం అభినవంగా
ప్రసాదించింది. విశ్వనాథ సత్యనారాయణ లాంటి
ప్రముఖులు కావ్య రూపాన్ని గురించి ఎన్నో చర్చలు
చేస్తుండేవారు. ఉపన్యసిస్తుండేవారు.
వ్యాసాలు రాస్తుండేవారు. ఆ యుగంలో నాకు
దర్శన మిచ్చింది ధర్మవీరం దానికి
రసానాం: రసః అన్యేను" (23)

అని అంటారు. కవిత్వానికి సాహిత్య స్పృహ అవసరం లేదని వారు పక్షీయుల వాదం. అంతే కాదు రససమన్వితమైన సాహిత్యం సంభవానికి అవసరం లేదని అందులో సామాజిక స్పృహ లేదని, సామాజికులకు పొందే ఆనందం, సామాజిక కర్తవ్యం లేదని వారి వాదన. కాని భారతీయాలంకారికుల రససిద్ధాంత ప్రణాళికను పరిశీలిస్తే ఇందుకు భిన్నంగా కనబడుతుంది. 'విశ్వశ్రేయః కావ్యం' అని కావ్య పరమోద్దేశాన్ని మనవారు చెప్పడం జరిగింది. 'హితేన సహితం సాహిత్యం' అన్నప్పుడు ఆ హితం జగత్కల్యాణం అవుతుంది కాని వ్యక్తి నిష్ఠం ఎలా అవుతుంది? సాహిత్యానికి ప్రథమ లక్షణం వాస్తవికత్వం. ఆధునిక యుగంలో మన కళ్ల ముందే ఎన్నో కవిత్వోద్యమాల పుట్టడం, గిట్టడం జరుగుతున్నాయి. సామాజికావసరాలకు పుట్టాయని చెప్పబడుతున్న ఈ కవితలు అందులో విఫలం అయ్యాయని భావించాలా? లేక వారు అనుకున్న సామాజికావసరాలు తీరాయని భావించాలా? ఇదొక ధర్మసూక్ష్మంగా

చెప్తారు మరి అవి ఎందుకు కనుమరుగయ్యాయి? సమాధానం అందులో అంటే ఆ రచనలో శాశ్వతత్వం కొరవడిందని చెప్పవచ్చు. మరి ఎన్నో శతాబ్దాల క్రితం రూపొందిన రామాయణ, భారతాలు నేటికీ కీర్తింపబడుతున్నాయి అంటే అందులోని శాశ్వతత్వమే కారణంగా చెప్పుకోవాలి.

సార్వకాలికకు రెండవ లక్షణం విశ్వజనీనత. ఈనాటి ప్రజా కవిత్వం అని చెప్పుకుంటున్న ఉద్యమ కవితలు వర్గ పోరాటానికి చెందినవి. వారి సామాజిక స్పృహ, వర్గాతీతం కాలేక పోయాయి. ఇటువంటి కవిత్వంలో విశ్వజనీనత ఎలా లభిస్తుంది? అన్ని దేశాలకు కాలాలకు సంబంధించిన రచనతో విశ్వజనీనతను వెలార్చ గలుగుతాయి. ఇటువంటి రచనలకు వ్యక్తిత్వపు ముద్ర తప్పనిసరి. వస్తువు ఉదాత్తమైనా, రమణీయంగా చెప్పబడకున్నా ఆ రచన నిస్తేజమవుతుంది. వస్తువుకి భావనాభూమిక తోడు కాకపోయినా రచన త్వరలోనే కనుమరుగవుతుంది. కాబట్టి కవి తన అనుభూతులను, భావావేశాలను, వ్యక్తిత్వాన్ని ప్రతిభావంతంగా, స్వాయత్తంగా, స్వాతంత్ర్యంతో రసాత్మకంగా ప్రకటించ గలిగితే కావ్యము సాహిత్యంలో స్థానాన్ని పొంద గలుగుతుంది. ఉత్తమ కవిత్వమెప్పుడూ సమాజానికి ప్రయోజనాన్ని ఆకాంక్షించే ఉంటుంది. మమ్మటుడు తన 'కావ్య ప్రకాశము' లో

"కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే కాంతాసమ్మితతయోపదేశయుజే"

అని చెప్పడం జరిగింది. ధర్మ ప్రబోధం, యశస్సు, అర్థలాభం, హితోపదేశం, కాంతా సమ్మిత తత్త్వం వంటి కావ్య ప్రయోజనాలుగా మన ఆలంకారికులు భావించడం జరిగింది. ఈ కావ్య బోధల వలన సాధించవలసిన పురుషార్థాలను సామాజికుడు అభిమానంతో తీసుకొని వాటి సాధనలో అధికోత్సాహంతో భావాన్ని ప్రకటించడం జరుగుతుంది. ఈ ఉత్సాహానికే 'వీరము'. ఉత్సాహం ఉత్తమ ప్రకృతికం. ఉత్తములలో సహజంగా తమ తమ కార్య నిర్వహణలో దెబ్బలు, కష్టాలు మరియని ధైర్యం ఉంటుంది. అది ఔత్సుక్య రూప భావ విశేషమయితే అదే ఉత్సాహం అని చెప్పవచ్చు. అంటే కావ్య శాస్త్ర మర్యాద ననుసరించి చెప్పినట్లయితే, విభావానుభావాలచే అభివ్యక్త మయ్యే సంచారీ భావాలతో పరిపుష్టమైన స్థాయీ భావమయిన ఉత్సాహమే, వీరరసంగా నిష్పన్నమవుతుంది. ఈదే విషయాన్ని 'వీరరసము'లో ఇలా చెప్పడం జరిగింది.

"వీరరసము, శక్తిమత్త్వయును, ధీరత్వమును
దుర్వార కృత్య నిర్వాహకమును, ప్రోత్సాహకత్వమును,
చలనరము, బాలనమును, విశారదమును, విషయ(భావ)
గర్భితత్వమును, అభిలాష యును, ప్రేరకత్వమును,
ధీర భావమును, దెబ్బకు ~~పోవునట్టి~~ ఓర్పునట్టి లక్షణము,
మార్గ దర్శకత్వ లక్షణమును, ప్రక్షేపణమును అనెడి
అర్థ విషయములు కలిగి ఉదాలంచిన భావమగు
నాయకున యందలి లక్షణము లన్నియు మూర్తీభవించి

నట్లు మేయఁగల్గునని యూహింపవచ్చును." (24)
పురుషార్థ సాధనం కావ్య పరమ ప్రయోజనం. అందు అర్థ సాధనీభూతాత్మకమైన కామం లోకంలో సర్వమానవ కార్యాలకు మూలం. అర్థ కామాలు సర్వసామాన్యాలు. కాని అవి ధర్మ బద్ధమైనప్పుడే పురుషార్థాలవుతాయి.

"తతోఽర్థ కామయోర్ధర్మ మూలకత్వాత్ ధర్మ ప్రధానో వీరః" అని అభినవ గుప్తుడు చెప్పాడు. కాబట్టి ధర్మ విరుద్ధమైన 'ఉత్సాహం' వీరానికి స్థాయి అవడం జరగదు. ధర్మ పురుషార్థాలయిన ధీరోదాత్తుల నాశ్రయించిన ఉత్సాహమే వీరానికి యోగమని అర్థం. చతుర్విధ నాయకుల జీవితాలను ధర్మవీరమే శాసించడం కనపడుతుంది. ధీరోదాత్తునిలో ధర్మం వీరంగాను, ధీరోద్ధతునిలో వీరం రౌద్రంగాను, ధీరలలితునిలో వీరం కామంగాను, ధీరశాంతునిలో వీరం శాంత వీరంగాను అని శాసించడం కనపడుతుంది. (25)

ఉత్తమేతరుల విషయంలో ఉత్తమత్వ సాధన నిమిత్తమగు మన్నది కాబట్టి వారి ఉత్సాహోత్సాహం వీరరసానికి యోగ్యంగా గ్రహించడంలో ఎటువంటి విప్రతిపత్తి ఉండదని సుబ్రహ్మణ్యంగారు భావించడం జరిగింది. దీనికి ఉదాహరణంగా 'అమానిత్వాదులు జ్ఞానమని' చెప్పబడిన నప్పటికి అవి జ్ఞాన నిమిత్తములగుటచే వానిని జ్ఞానమను పేరు కుదురునని శంకర భగవత్పాదులు భావించడం కనపడుతుంది.

"జ్ఞాన నిమిత్తత్వాత్ జ్ఞాన ముత్పత్తేః ఇతిః ఉపాయాయ;
జ్ఞాన సమాకారి కారణ త్వాచ్చ" అని కూడా శంకర భగవత్పాదుల చెప్పడం జరిగింది. అందువలన "ఉత్సాహాత్మ కోవిదః" అన్న చోట కూడ ఉత్తమ ప్రవృత్తి సాధన నిమిత్తమైన ఉత్సాహం కూడా వీరరసమున వస్తువని వీరు భావించడం జరిగింది. (26). "ఉత్సాహః సర్వకృత్యేషు సత్వరా మానసీ క్రియా (27) అని శారదా తనయుడు పేర్కొన్నాడు. జ్ఞానేచ్ఛా క్రియాశక్తులను ప్రవర్తింప చేసే మానస వ్యాపారం ఉత్సాహం. ఇచ్ఛ నుంచి : భావముద్బుద్ధమవడానికి, ఆ భావం చేష్టల ద్వారా ప్రకటిత మవటానికి గాని ప్రకటితమైన అటువంటి భావాన్ని తన్మయీ భవన యోగ్యత కలిగించడానికి ఉత్సాహాత్మకమైన మానస ప్రవృత్తి అవసరం శక్తి వ్యాపారం చేత చైతన్యవంత మవుతుంది. శక్తి చైతన్యాశ్రయమై ఉంటుంది. శక్తి వ్యాపారం చైతన్యం. ఉపనిషత్తులు శక్తి చైతన్యాత్మకమైన మనసును ప్రకృతిగా పేర్కొనడం జరిగింది. "మనః ప్రకృతి రిత్యుక్తః మనో జ్ఞానం మనః క్రియా మన ఇచ్ఛా మన స్పర్శం" అని శ్రుతి మతము. భరత మహర్షి ఉత్సాహస్థాయి అయిన వీరాన్ని నిర్దేశించి "అథ వీరో నామోత్తమ ప్రకృతి రుత్సాహాత్మకః" అని నిర్దేశించినాడు. భంగ్యంతరంగా "మతి ప్రాక్షోత్సాహాది సర్వేంద్రియాణాం ప్రహర్షో వా వీరః" అని రస తరంగిణీ కర్త భావించినాడు. సత్త్వగుణోపేతమైన ప్రకృతిగల ఉత్తమ ప్రకృతి. రస సాధనలలో చిత్తం సత్త్వము పాత్ర

యిందుంట వలన దానిని ఉత్సాహాత్మకమైన ఉత్తమ ప్రకృతిగా సంభావించడానికి వీలవుతున్నది. కాబట్టి రసోన్ముఖమైన సాగు సర్వ మానస వ్యాపార మంతయు సాధనాత్మకమైన ఉత్సాహ ప్రవృత్తి రూపమగుట వలన సర్వ రసాలకు ఉత్సాహం మూల ప్రకృతి యని నిర్ధారించడం జరిగింది.[28]

ఇలాంటి ఉత్సాహ ప్రవృత్తి సామాజిక వ్యవహారంలో రససాధనలో స్థాయి భావంగా నిలుస్తుంది. అంటే సహృదయ రస సాధన మంతా అలౌకిక విభావ దర్శనమవడం వల్ల రసానుయోగ్యంగా సంభవించవచ్చు. అంటే ఈ వీరరస నిష్ఠం. వీరం సర్వ రసాలకు రసత్వాన్ని కల్పించు స్థాయి రసం. ఇలాంటి స్థాయి రసంగా భావించే వీరం లోకప్రీతి రస భావాభివ్యక్తి. భావోన్మీలనం, ఉత్కర్షావస్థ, స్థాయి పర్యాయ దశ, శృంగారాది రసానుభవ స్థితి పొందడం అర్థం. అందువలన రసానాం రసః వీర రసం అని అనవచ్చని సుబ్రహ్మణ్యం గారి అభిప్రాయం. ధర్మ నిష్ఠమైన వీరమే వీరమని అభినవ గుప్తుడు చెప్పాడు. కాబట్టి ధర్మమే వీరరసానికి మూలం. మిగిలిన వీరరస భేదాలు ఉత్సాహ భావాలే కాబట్టి ధర్మ వీరానికి అనేక భేదాల ఏర్పడుతున్నాయి. నీరు ఒక్కటే అయినా ఆకారాన్ని బట్టి రూపం ఎలా మారుతుందో అలాగే వీర రస భేదాల కూడా ధర్మ స్వరూపమయి కూడా నిమిత్త భేదం వల్ల వివిధమైన పేర్లతో పిలవడం జరుగుతోంది.

రస తత్త్వాన్వితమైన స్థాయి భావాలకు రసత్వసిద్ధిని సాధించు సహృదయ హృదయస్థమైన ఉత్సాహమనే స్థాయి భావమే

రసభేదాలన్నింటికి మూలమైన రసం. నవ రసాలకు ధర్మోత్సాహాలు ప్రాతిపదికలైనప్పుడే శక్తిమంతాలవుతాయి. కాబట్టి ఉత్సాహ స్థాయి అయిన వీరం సర్వ రస ప్రేరణా కారణమైన స్థాయీ రసం. ప్రవృత్తి నివృత్తి కలిగిన చిత్తవృత్తుల చేత వీరం చతుర్వర్గ సాధనకు ఉపయోగపడింది కాబట్టి రసాలన్నింటిలోను వ్యాప్తి పొందిన రసం వీరం. నిమిత్త భేదాలని బట్టి వీరం అనేక రూపాలుగా కనబడినా అన్నిటికీ మూలం ధర్మవీరం. వీర రస భేదాలన్నింటికీ ధర్మవీరమే రసత్వసిద్ధిని కలిగిస్తుందని సారాంశం. (29)

ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారు వారు రచించిన 'వీరరసము' అనే గ్రంథంలో ఈ విషయాన్ని సవివరంగా వర్ణించి ప్రతిపాదించడం జరిగింది.

4. భావకవిత్వం - నవ్య సంప్రదాయం:

నవ్య సంప్రదాయ కవిత్వం - అభ్యుదయ కవిత్వం ఈ రెండు ఉద్యమాలు ఒకేసారిగా అంటే 1933-35 ప్రాంతంలో తెలుగు కవితా రంగం మీద కాలు మోపాయి. ఇవి రెండూ మొదట భావ కవిత్వం పై తిరుగుబాటుగానే పుట్టాయి. అయితే ఈ రెండింటికీ స్వరూప స్వభావాల్లో ఎంతో తేడా ఉంది. సమకాలీనంగా సాగిపోతున్న కాల్పనిక కవితా ప్రవృత్తి కంటే విలక్షణమైన ఒక నూతన చైతన్యాన్ని సాహిత్యంలో తీసుకురావాలన్న ధ్యేయంతో పాటు సమాంతరంగా సాగాయని గమనించవచ్చు. ఈ రెండు ఉద్యమాలు తిరుగుబాటు చేయడానికి మాత్రమే ఏకాభిప్రాయం కలిగి ఉన్నాయి కాని వాటి గమ్యాలు మాత్రం వేరు. అస్పష్టమయ కవితా రూపంలో వ్యక్తి నిష్ఠంగా ఉన్న కవిత సమాజానికి ఉపయోగపడేది కాదని అభ్యుదయ కవిత్వోద్యమం, నవ్య సంప్రదాయ కవిత్వోద్యమం భావించాయి.

"ఎదలో నెమ్మదిలో జీవిత రహస్యములలో
బ్రతుకు బాటలలో నడిపింతువు సఖీ!"

అని కృష్ణ శాస్త్రి గారు 'నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు' అని లోకం పట్టని వాడిలాగా 'మ్రోయింపకోయి మురళీ' 'మ్రోయింపకోయి కృష్ణా' అని పాటలు పాడుకుంటుంటే కృష్ణశాస్త్రి బాధ లోకానికి బాధై కూర్చుంది. ఈ అస్పష్టమయ

ద్వారా సమకాలీన సమాజానికి నచ్చింది కాదు. భావాంబర వీధి విస్తృత విహారిణి అయిన కవితా భారతిని దివి నుండి భువికి దింపాలని, సామాజిక స్పృహ కవితకు కావాలని ఆనాటి సమాజం అనుకోవడం వల్లనే ఈ తిరుగుబాటు జరిగింది. కవి లోకాన్ని మరచి సామాజిక వాస్తవికతను మరచి ఆత్మాశ్రయ మానసికావస్థలకు, భావోద్వేగావస్థలకు, స్వభావావస్థలకు మాత్రమే ప్రాముఖ్యానిస్తూ, 'కళ కళ కోసమే' అని భావించి సామాజిక ప్రయోజనాన్ని సాహిత్యం ద్వారా సాధించలేక పోయినాడని అభ్యుదయ వాదులు విమర్శించారు.

భావకవిత్వంలో భావకవిత్వం ఆత్మాశ్రయ కవిత్వంలా సాగి పోతూ ఉంటుంది. సామాజికునికి అనుభవ యోగ్యమైన స్థాయిని భావాన్ని కవితలో కవి వ్యక్తీకరించడం సామాజికుడు దాన్ని ఆత్మీకరించుకొని తాదాత్మ్యంతో అనుభవించడం అనే విధానం ఇందులో గాఢంగా గోచరిస్తుంది. ఈ విధమైన సాత్మీయీకరణం ద్వారా అనుభవించే అవస్థలు మూడు రకాలుగా విభజించ బడ్డాయి -

1. మానసికావస్థ (State of mind)

మానసికావస్థలను వ్యక్తం చేసే ఖండకావ్యాలను ఎక్కువగా రచించిన వారు దేవులపల్లి, కవికొండల, వేదుల, మల్లవరపు విశ్వేశ్వర రావు మొదలైన వారు.

2. రెండవ తెగకు చెందింది భావోద్వేగావస్థ (Mood).

భావోద్వేగావస్థలను ప్రకటించే ఖండకావ్యాలకు ప్రాముఖ్యం ఇచ్చి రచించిన వారు వేంకట పార్వతీశ్వర కవులు, బసవరాజు అప్పారావు, నండూరి సుబ్బారావు ముదలైన వారు.

3. స్వభావావస్థ (Attitude)

వివిధ స్వభావావస్థలకు ప్రాతినిధ్యం వహించే ఖండకావ్యాలను రచించిన వారు రాయప్రోలు సుబ్బారావు గారు, విశ్వనాథ సత్యనారాయణ గారు, అడవి బాపిరాజు, అబ్బూరి రామకృష్ణారావు, తల్లావఝ్ఝల శివశంకర శాస్త్రి, దువ్వూరి రామిరెడ్డి, నాయని సుబ్బారావు మొదలైన వారు.

'మామిడి కొమ్మమీద కలమంత్ర పరాయణుడైన ఈ కోకిల స్వామికి ప్రేమకు - ఈ అభినవద్యుతి కర్పూరమంటికను'

అని పలికి నవ్య కవిత్వోద్యమపతాకాన్ని ఎగుర వేసిన రాయప్రోలు సుబ్బారావు నుండి చివరకు నవ్య సంప్రదాయపతాకాన్ని ఎగుర వేసిన విశ్వనాథ సత్యనారాయణ గారును ఈ భావ కవిత్వంలోని స్వభావావస్థలకు ప్రాతినిధ్యం వహించే కవితలు అల్లిన వారే. భావకవిత్వం లోని మానసికావస్థ, భావోద్వేగావస్థలకును, స్వభావావస్థలకును తేడా ఉంది. మానసికావస్థల రాసే కవికి లోకాన్ని తనలోకి ఊహించుకోక ఊహించుకున్న వాటిని తానుగాని లోకమయిత్వాన్ని పొందుతూ ఎలుగెత్తి పాడటం కాక స్వభావావస్థ కేవలం

దీనికి విలక్షణమైంది. ఈ అవస్థలో రాసే కవులు ఒక దృక్పథంతో దర్శించడం కనపడుతుంది. ఒకోసారి తత్త్వం తో వ్యాఖ్యానించడం కనపడుతుంది. అయితే వారు మాదిన చూపులే? గాని, దర్శనం లాగ కాని, వ్యాఖ్యానం లాగ కాని కాల్పనికావేశం ఉండక మానదు. వీరి కవితలలోనిది 'నేను' (I) మానసిక వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పవచ్చు. భావోద్వేగావస్థ కంటే ఆలోచనా పద్ధతిని ఎక్కువగా పోసుకు వస్తుంది. కాని స్వభావావస్థలోని నేను (I) లోకాన్ని స్వీయ దృక్పథంతో దర్శిస్తూ కాల్పనిక రేఖలతో చిత్రిస్తున్న కవిలోని 'నేను'. ఈ విధంగా వారు ఒక వ్యవస్థకు ప్రాతినిధ్యం వహించే కవిత్వం రాయడం వల్లే భావకవులలో వీరిని ఈ భేదంతోనే గ్రహించడానికి వీలవుతుంది.'[29]

విశ్వనాథ వారు ఎన్ని కవితలు చెప్పినా వారి నవ్య సంప్రదాయం వేదంలో నుంచి పుట్టిన సంస్కార ధార అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తూ ఉంటుంది. ఈ తేడా చూడండి. రాయప్రోలు వారు దేశభక్తి కవిత్వం రాసినా దానిని స్నేహ భావాన్ని స్థాయిగా సమావేశంతో ప్రదర్శించడం కనపడుతుంది.

'శ్రీలు పొంగిన జీవ గడ్డయు
పాలు పారిన భాగ్యసీమయు
వరలినది ఈ భరత ఖండము
భక్తి పాడర తమ్ముడా!'

సంస్కార ధారలతో పాటు లాలిత్యం కనపడుతుంది.

'ఈ నాదదారిద్ర్యత క్షోణీ సేరాంఘ్రి ధ
ర్మో సనంఘుండి స్వాత్మార్థ మనెనా

- - - - - - - - - - - - - - - - - - - -

ఈ నా శరీర మందిర వేశించిన గాలి
యెంత పోరాతన్న పొయి కొనెనా!

ఇది విశ్వనాథ వారు అనడంలో పురాణ వైభవం కళ్ళకు కనపడుతుంది. మానసిక, భావోద్వేగావస్థ కవితల్లో ఆత్మాశ్రయ రీతికి ప్రాతినిధ్యం వహిస్తే, స్వభావావస్థ కవితలు మాత్రం వస్త్వాశ్రయ రీతికి ప్రాతినిధ్యం వహిస్తాయని చెప్పవచ్చు.

'ఇందులో కవి తన కవిత ద్వారా ఒక తత్త్వాన్ని ప్రకాశింపాలని ప్రయత్నిస్తాడు. అది రచయిత (Attitude) అంటే కవిత యొక్క స్వభావం (Character) అన్నమాట. విశ్వనాథ కవితలలో ఊహా చమత్కారం కంటే భావనాశక్తి అధికం. కవితలోని వర్ణనాంశం ప్రతీక ద్వారా కాని పద చిత్రం ద్వారా కాని, అలంకారం ద్వారా కాని పఠిత చేత వ్యంగ్యంగా అనుభవింప చేయడానికి అవసరమైన అభివ్యక్తి వారి కవితలలో సహజంగా ఉంటుంది. కాల్పనిక కవిత్వ క్రమ చరిత్రలో స్వభావావస్థ కవితలు రచించిన కవుల నిర్వహించిన పాత్రను మనం ప్రత్యేకంగా గమనించవలసి ఉంది. వీరు మానసికావస్థ కవితలను భావోద్వేగావస్థ కవితలను రచించిన కవులలాగా ఆ ఉద్యమానికి

పరిమితమై పోలేదు. ఖండకావ్య ప్రక్రియకే అంకితమైన వారు అసలే కారు అని చెప్పవచ్చు. వీరు వస్తుత: క్లాసిసిస్టులు. వీరు కాల్పనిక ఉద్యమ ప్రభావానికిలోనై కొన్ని ప్రయోగాలు చేసారు. ఆ ప్రయోగాలలోనే తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నారు. విశ్వనాథ క్లాసిసిస్టు కావడంతో ఖండకావ్య ప్రక్రియ ఆయనకి సరిపోలేదు. రస సిద్ధికి దక్షుడు కావడంతో మానసికావస్థను చిత్రించే ఖండకావ్య ప్రక్రియకు అంకితమవలేదు. అంతే కాకుండ సమకాలీన సమాజ చైతన్యంలోని స్వాతంత్ర్య, సాంస్కృతిక ఉద్యమాలకు దూరంగా ఉండి పోయిన కాల్పనిక కవిత్వం జీవితానికి దూరం అవుతుందని గ్రహించారు. విశ్వనాథాదుల వంటి వారికి జీవన దర్శనంతో కూడిన సాహిత్యంతో సమాజానికి చైతన్యవంతం చేయాలని దృక్పథం ఏర్పడి. అందుకే భావాంబర వీధి నుండి క్రిందకు దిగారు. మార్గాన్ని మళ్ళించుకున్నారు. మహాకావ్య ప్రక్రియను చేపట్టి నవ్య సంప్రదాయానికి ప్రయోక్తగా నిలిచాడు. [29.6]

ఇదే విషయాన్ని కోవెల 'సంపత్కుమారాచార్య'గారు ఇలా చెప్పారు.

"మొదటి 'నవ్య సంప్రదాయ కావ్య' ఉద్యమం భావకవితోబాటు పూర్వార్థంలోనే కేవలం ముడి సరుకుగానూ, వ్యంగ్యంగానూ మాత్రమే ఉండి అల్పాల్ప పరిధుల్లో ఇరుక్కుని పడి పోతూ ఉండిన 'వస్తు' వును పరిపక్వమయిన. ప్రాక్

ప్రోత్సాదకమయిన 'ఇతివృత్తంగా' తీర్చి దిద్దుకొని ప్రయోజన దృష్టితో, మానవుని అంతర్బహిర్జీవితాల సమన్వయ ప్రాధాన్యంతో విస్తృతమయిన సమగ్ర దేశీయతా ప్రాతిపదికపయి కావ్యశిల్ప మహితంగా, సమష్టి చైతన్య సమగ్రత్వాభివ్యక్తి ముఖంగా ఉద్యమం పురోగమించింది. సమకాలీన వివిధ దేశీయోద్యమాల నుంచి ప్రేరణ, స్ఫూర్తి ఈ ఉద్యమానికి గాఢంగా లభించింది. దేశీయమైన ఉదాత్త కావ్య సంప్రదాయాన్ని అధునీకరించుకొని నవ్య సంప్రదాయ కావ్య-విధానాన్ని నెలకొల్పింది." (30)

ఇదే విషయాన్ని విశ్వనాథ మార్గాన్ని ఏ విధంగా మళ్ళించుకొన్నారో కేతవరపు వారి మాటల్లో చూడండి,

"నవ్య కవిత్వము నందు కృష్ణశాస్త్రి మలుపు తెచ్చి భావ కవిత్వమునకు, వేగుచుక్క కృష్ణపక్షము నందు చూపగా తన ఆలోచనా ధార చేత దానికి పరిపూర్ణము చేసి ప్రస్థాన గ్రంథముగా విశ్వనాథ ప్రేమ గీతాలను రచించినాడు. ఆధునిక దర్శనాన్ని ఒకటి విశ్వనాథుడు - గిరికుమారుని ప్రేమగీతాల రచయితలు ఇతర కాల్పనిక రచయితల భావనను లోకి తత్త్వపరిపూర్ణతను సమకూర్చినది. అందువల్ల ఇయన భావకవిత్వము పరిణతకు [illegible] ఇదంతా చెన్నైపోయి చేత [illegible] నాశనదిగమించే మహాకావ్యములకు ప్రస్థానము చేసినాడు." (31)

"విశ్వనాథ గొప్ప వ్యక్తిత్వమున్న కవి. ఆయన ప్రారంభం రొమాంటిక్ విప్లవ గాని, రొమాంటిక్ స్థితిలలో నుంచి క్లాసికల్ కవిగా ఎదిగిన వాడే ఆయన విశిష్టత." (32)

ఇవి మల్లేశ్వరరావు గారు విశ్వనాథ సత్య సంప్రదాయ కవిగా మారిన విధానం తెలియజేశారు. సుబ్రహ్మణ్యం గారి వాక్యాలలో చెప్పాలంటే తెలుగులో రొమాంటిసిజం నుంచి క్లాసిసిజం వైపు పరుగు పందెం వేసుకున్న కవుల ఈ స్ఫూర్తి పాంథస్థ కవితలు రాసిన వారు. ఆ పందెంలో చివరి దాకా పరుగెత్తి మొదటి వాడుగా గెల్చిన వాడు విశ్వనాథే అంటారు ఆయన.

5. అభ్యుదయ కవిత్వం - నవ్య సంప్రదాయం

సమకాలీనమైన భావకవితా ప్రభావానికి లో నైన విశ్వనాథ వంటి వారు వస్తుత్రయ రీతిని అనుసరించారు. సంప్రదాయ మహా కావ్యం వైపు దృష్టి సారించారు. రసభావ సమన్వితంగా సాహిత్యాన్ని సృష్టించారు. ఇదొక తిరుగుబాటు అయితే భావకవిత్వంలో సామాజిక వాస్తవికత లేదంటూ కవిత్వం సామాజిక ప్రయోజనానికి గుణంగా ఉండాలని అభ్యుదయ వాదం. తిరుగుబాటు చేసింది. సామాజిక వాస్తవికత అనే, సామాజిక ప్రయోజనమన్నా మార్క్సిస్టు ఉద్యమంలో ఆయా కాలాలలో చెప్పబడిన సైద్ధాంతిక పరమైన అర్థాలే చెప్పుకోవాలి. అందువలన సాహిత్య పారిభాషిక పదజాలానికి మార్క్సిస్టు సామాజిక సిద్ధాంతంలోనుంచి గ్రహించే ప్రయత్నం చేస్తారు, అభ్యుదయ వాదులు. అభ్యుదయ కవిత్వానికి రాజకీయ, మార్క్సిస్టు పద్ధతుల ప్రభావంగా పనిచేసి ఉద్యమ తీవ్రతను పెంపొందించే విజయాన్ని సాధించారు. పాశ్చాత్య నిబద్ధ కవిత్వమైనా రాసేది మార్క్సిస్టు భావాలైనా వీరు తమ కవిత్వానికి పెట్టుకొన్న పేరు మాత్రం చాలా ఆకర్షణీయంగా ఉంది. అభ్యుదయ కవిత్వం అనగానే ఎంతటి వారైనా ఆకర్షితులై పోయారు. దీనంతటికి ప్రగతి వాదులు, మానవతా వాదులు, జాతీయ వాదులు సామాజిక వాద వృత్తి రేఖల మొదలైన వారేకాక సామాన్య

భావకవులు, అభ్యుదయ విరోధకులు వివిధ భావజాలాల వారు మొదటి రోజుల్లో అభ్యుదయ వాదుల మీద అపహసించుకోవటానికి ఉబలాట పడిన వారే! భావకవిత్వానికున్న పేరు ఎలా వచ్చిందో బహుశా మనకు తెలుసు. భావం లేని కవిత్వం ఏనాడు లేదని ఎవరికి తెలియదు? కాబట్టి భావమే ప్రధానంగా కలిగిన కవిత్వం భావకవిత్వమని ఎలా చెప్పుకున్నారో అలాగే కవిత్వమంతా అభ్యుదయాన్ని కాంక్షించాలనే జగత్కళ్యాణాన్ని కోరేది 'సర్వేశ్వర విభూతిని' కాంక్షించేది కవిత్వమని తెలిసినా అభ్యుదయమే ప్రధానంగా కాంక్షించేది అభ్యుదయ కవిత్వమని భావించి ఆ పేరు పెట్టుకోవడం వల్ల ఏకీభావముంది ఎగబడి ఆ రకమైన కవిత్వాన్ని చెప్పడానికి, ~~ఇటీ ఆ రకమైన కవిత్వాన్ని~~ అభ్యుదయ వాదుల మీద అపహసించుకోవడానికి ఉబలాట పడ్డారు. అది ఒక 'ఫేషన్' కూడా అయిపోయింది అని చెప్పవచ్చు. ఉబలాట పడి చేరిన వారంతా ఎక్కువకాలం నిలబడలేకపోవడం, ఉన్న వారైనా ఈ కవిత్వోద్యమాన్ని బతికించుకోలేక పోవడం చరిత్ర చెప్పిన సత్యం. ఒక్క మాటలో చెప్పాలంటే అభ్యుదయ కవులు కొంతవరకే సాయం చేసారు.

అభ్యుదయ కవిత్వోద్యమం ముందుకు సాగటానికి దాని వెనుక మార్క్సిస్టు సిద్ధాంత వేత్తలైన రాజకీయ వాదులైన నేతృత్వం బలంగా పని చేసిందని చెప్పవచ్చు.

రూపయితలకు వారు ఏర్పాటు చేసిన సాహిత్య పాఠశాలలు పరోక్షంగా రాజకీయ పాఠశాలలే. అభ్యుదయ కవిగా చెలామణి కావాలంటే మార్క్సిస్టు దర్శనాన్ని అర్థం చేసుకొని ఆ భావజాలంతో ఆ మార్క్సిస్టు దర్శనం లక్ష్యించే సమసమాజ వ్యవస్థ కోసం సాహిత్యాన్ని సృష్టించే శక్తిని సాధించేవారు.

దీనిలో ఒక కొసమెరుపు ఉంది. ఈ కాలంలో అభ్యుదయ వాదులమని కవితలు చెప్పిన వారిలో చాలా మందికి నిజంగా మార్క్సిస్టు దర్శనం వంటబట్టలేదని తేలుతుంది. అభ్యుదయ కవులు వాగాడంబరతనే ఆయుధంగా తీసుకున్నారు. అలాగే అంటే వాగాడంబరతలో అభ్యుదయ కవిత్వమని కవితలు చెప్పుతూ ఉండడం జరిగింది. దీనికి కారణం వారికి మార్క్సిస్టు దర్శనం ఉన్నదని భావించడమే. మార్క్సిస్టు దర్శనం సామాజిక దర్శనమే కాని సాహిత్య దర్శనం కాదు. అందువల్లే అభ్యుదయ కవులకూ ముందు తెలియవలసింది సామాజిక తత్త్వదర్శనం. ఈ ఆలోచనా ధోరణి ఆ వర్గాలలో పెట్టి సమాజాభ్యుదయానికి తోడ్పడటం వారికి ముఖ్యం. ఇది ఏకపక్షమైన దృష్టి. వీరు చెప్పుకునే సామాజిక దృష్టి కూడా వివాదాస్పదమైందని చెప్పుకోవడానికి వీలులేదు. అభ్యుదయ వాదికి రచన అలంకారం కాదు. శిల్పం కాదు. ఆ వర్గాలకు అవగాహనకు తోడ్పడే శాస్త్ర బోధకరణం లేదా ప్రచార సాధనం అని చెప్పవచ్చు.

అంటే ఉపయోగము ఉపకరణానికి జీవితం. ఉపదేశం కంటే ఆలోచన కలిగించడం కంటే ఆవేశం క్రియాశీలత ప్రధానాలు. మరం ఆలోచిస్తే అభివ్యక్తి విలాసం లేని వాగాడంబరం కవిత్వం ఎలా అవుతుంది.? ఈ విషయాన్నే అభ్యుదయ వాదిగా నలుగురి చేత అనిపించుకో బడిన తిలక్ 'గులక రాళ్ళ డబ్బా మోగింపే కవిత్వం' అని అంటాడు. ఆ యాంత్రి కత కవిత్వానికి అపరిపక్వమే. ఈ విషయాన్ని వివరించటం ఇలా పోతే అది వేరే వ్యాసమవుతుంది. ఏమైనా అభ్యుదయ కవిత్వోద్యమం కృతకమైనదని కాదు సామాజికావసరాల నుండి ఉత్పన్నమైనదని వాదించటానికి వీలు పడదు. చారిత్రక పరిణామం కూడా అభ్యుదయ వాదానికి తోడ్పడింది. కందుకూరి వీరేశలింగం గారు కవిత్వేతర ప్రక్రియ లన్నింటినీ సంస్కరణోద్యమ చైతన్యానికి సాధనాలుగా వాడుకునే నైపుణ్యాన్ని ప్రదర్శించి చూపించాడు.

రాజశేఖర చరిత్ర వంటి నవలలు, బ్రహ్మవివాహం వంటి ప్రహసనాలు ప్రముఖంగా స్త్రీ జనోద్ధరణ కోసం సాంఘిక సంస్కరణం కోసం వీరేశలింగం రచనలు సాగించారు. తన కాలం దాకా వస్తున్న కవిత్వాన్ని సాధనంగా కాకుండా పంతులు గారు నవలలు, నాటకాలు, వ్యాసాలు వంటికి తోడు కొన్ని సామాజిక స్పృహతో రచనలు చేసి కొత్త మార్గాన్ని తొక్కారు. ఒక విధంగా చెప్పాలంటే ఆ కాలం రచయితలు వాడు రచించిన ప్రక్రియలన్నిటిలోనూ సాంఘిక వాస్తవికతే

జీవితం. సంస్కరణ ప్రబోధం ప్రయోజనంగా నిబంధించారు. అది సాంఘిక వాస్తవికత జీవితం గానూ, సంస్కరణ ప్రబోధాన్ని కవిత్వానికి వర్తింపజేసి చూపించిన వారు గురజాడ వారు.

'మనిషి చేసిన రాయి రప్పకి
మహిమ కలదని సాగి మొక్కుతూ
మనిషి అంటే రాయి రప్పల కన్న కనిష్ఠంగాను చూస్తావేలా బేలా!

అని సాంఘిక స్పృహతో రాస్తారు

'మంచి చెడ్డలు మనుజులందున ఎంచి చూడగ రెండె కులములు
మంచియన్నది మాల అయితే మాలనేనగుదును'

అని చెప్పి "మల్లెలోకము లాకు ఇల్లయి, వర్ణ భేదము వెల్లకిల్లై
వేలనేరుగని ప్రేమ బంధము, వేడుకలు కురియ
మతములన్నియు మాసిపోవును, జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును
అంత స్వర్గ సుఖము లన్నవి అవని విలసిల్లును"

అని గురజాడ వారు సంఘ సంస్కరణ గురించి కవితలల్లారు. కానీ గురజాడ వారిది ఆధునిక దృక్పథం. అభ్యుదయ దృక్పథం కాదా అనాలి. అంటే గురజాడ వారు చెప్పింది నిబద్ధమైన అభ్యుదయ దృక్పథం కాదు అని అర్థం. మార్క్సిస్టు సిద్ధాంతాలకి లోబడింది కాదు. గురజాడ వారు చెప్పినదే అభ్యుదయ కవిత్వమనుకుంటే 1935 లోనే అభ్యుదయ కవిత్వం పుట్టిందని చెప్పుకోవాలి కదా! అంటే దీనిని బట్టి తేలిన దేమిటంటే అభ్యుదయ దృక్పథంతో రాసే రచనలు వేరు. అభ్యుదయ కవిత్వం వేరు అని చెప్పుకోవచ్చు. నిబద్ధత దీనికి గీటురాయి. అభ్యుదయం అన్నమాట

మార్క్సిస్టులు దృష్టి కేంద్రీకరించిన సాహిత్య పారిభాషిక పదం.
అభ్యుదయ వాదులు అంటే మొదట రాజకీయ వాదులు.
వారు రచయితలకు శిక్షణ ఇస్తారు. వారికి మార్క్సిస్టు
దర్శన విశేషాలను బోధిస్తారు. ప్రత్యక్షంగా తమ సిద్ధాం
తాలను సాహిత్య ప్రక్రియల ఆలంబనా ద్వారాలలో ప్రవహింపచే
యాల్సి ప్రయత్నిస్తారు. ఉద్యమారంభంలోని అభ్యుదయ కవుల
మన్నింపు కోవాలని అందరూ ఉబలాటపడి ఎగబడిన మాట
నిజం. వామపక్షీయులు పన్నిన ఈ ఛాందసంలోకి మొనగాళ్ళ
మనుకున్న రచయితలు కూడా చిక్కుకుపోయారు. సామా
జిక ప్రయోజనం పరమావధి కావాలని నమ్మినవారు వీరంతా.
సంఘసంస్కరణాభిలాషులైన వీరు అభ్యుదయ కవులుగా
ముద్రలు రాసుకొని తిరిగినవారే! కాని, వీరు సాహిత్యాన్ని
సాహిత్య తత్త్వ దర్శన మూలంగా చదువుకున్నవారు. సాహి
త్య తత్త్వ దర్శనం సంఘ సంస్కరణానికి సామాజిక ప్రయో
జనానికి అవసరం లేదని మార్క్సిస్టులు బోధిస్తుంటే వీరు
ఆశ్చర్యపోయారు. సంఘ సంస్కరణమైనా, సామాజిక స్పృహ
అయినా మార్క్సిస్టు సిద్ధాంతానికి నిబద్ధమై ఉండాలనే ని
బంధనలను తెలుసుకొని ఈ అభ్యుదయ వాదులవైపే వీక్షించు
కొని వారి నిజస్వరూపం తెలుసుకొని పక్కకు తప్పుకున్నారు.
'ఇకలిముంటలు ఒక వాదే, అవధూ రాజులు ఒక వాదే' అని అంటూ
నిగర్వ శ్రీమంతుడికి అనాథుడికి అనంతంగా సాగుతున్నది
అనంత సంగ్రామమని కేకలు పెట్టి ఈ కవితా వాద ఆర్భాటం

మార్క్సిజం ముప్పుట అయిపోయిందని చెప్పక తప్పదు.
రాజకీయ ప్రభావాల వలన సాహిత్య లోకంలో కలిగిన భంగ
పాట్లను మొదటిసారి అభ్యుదయ వాదుల వద్ద చూశారు,
సాహిత్య రంగంలోకి రాజకీయ ప్రభావం రానీయరాదని ఎత్తి
చెప్పిన మొదటి ఉద్యమం అభ్యుదయ కవిత్వోద్యమం. ఎవ
రెన్ని చెప్పినా శ్రీ శ్రీ వంటి వ్యక్తిత్వమున్న కవులు రాజ
కీయవాదుల రాపిడులను నిరాకరించారు. అందువల్లనే ఆయన
మార్క్సిస్టు సామాజిక తత్త్వావగాహనను అంతర్జాతీయ దృక్ప
థంతో పెంచుకొని తరువు గుణంగా తనదైన శైలిలో
స్పందించి రచనలు సాగించారు. సామాజిక దృక్పథంలో
ఎందరి చెట్టంత ఎత్తు ఎదిగి పోయిన ఈ రచనలు, కవితలు
మార్క్సిస్టు దృక్పథానికి, సిద్ధాంతాలకు అనుకూలమైనా కూడా వ్యక్తి
స్వేచ్ఛకు విశిష్టమైన సంప్రదాయ ప్రతీకలతో కూడిన రచనా
విధానాన్ని వినియోగించారు కూడా. ఇలాగ! అభ్యుదయ భావాలతో
కవిత్వం చెప్పి అభ్యుదయ వాదుల మన్నన ముద్ర వేయించుకో
పోవటానికి ఇష్టపడని మహా కవులున్నారు.- అంటే జాషువ
వంటి వారు. మార్క్సిస్టు పంథా కంటే గాంధీయ మార్గం పరిణత
మార్గమని భారతీయులు ఆ రెండు తత్త్వాలను అంతర్లీనంగా
అనుకరించాలని భావించి రచించారు. అంటే అభ్యుదయ
కవిత్వం ఈ రాజకీయ నేతల అజమాయిషీలో సంపూర్ణంగా
ఉండలేక పోయింది. అందువల్ల ఆ లక్ష్యం సాధించటానికి మరొక
పేరుతో ఉద్యమించవలసి వచ్చింది. మొత్తం మీద అభ్యుదయ

కవిత్వోద్యమం రావడానికి యింకా విఫలమైనా శోషితుల అవగాహనకు ప్రాప్తి చేయడంలో విజయాన్ని సాధించడాని ఉపకరించాల్సిందే.

భావ కవిత్వోద్యమం లో నుంచి చీలి సారి ఉద్భవిల్లిన రెండు కవిత్వోద్యమాలు అభ్యుదయ కవిత్వం, నవ్య సంప్రదాయ కవిత్వం. అయితే భావ కవిత్వానికి - నవ్య సంప్రదాయ కవిత్వానికి ఉన్న ఒక సామ్య లక్షణం సౌందర్య దర్శనమైతే ఈ రెండింటికీ అభ్యుదయ కవిత్వంతో ఉన్న విరోధం ప్రధానంగా సౌందర్య దర్శనమే. అందువల్ల అభ్యుదయ కవిత్వం గురించి మనం సంపూర్ణంగా సంభావించుకో పోతే నవ్య సంప్రదాయ కవిత్వం భావ కవిత్వాన్నుండి, అభ్యుదయ కవిత్వాన్నుండి ఎలా భేదిస్తున్నదో తెలుసుకోవచ్చు. స్థూలంగా అభ్యుదయ కవిత్వ లక్షణాలు ఇలా ఉంటాయి.

అభ్యుదయ కవులకు మార్క్సిస్టు పరమైన సిద్ధాంతాలు తెలిసి ఉండాలి. అవి సమాజాభ్యున్నతికి ప్రమాణాలని, సోపానాలని వారు విశ్వసించాలి. అభ్యుదయ కవిత్వం మార్క్సిస్టు అవగాహనకు, అన్యాయాన్ని ఆవిష్కరించాలి. సమాజంలో సోషలిస్టు సమసమాజ వ్యవస్థ ఏర్పడటానికి సాహిత్యం సాధనంగా ఉపయోగపడాలి. మరో ప్రపంచం పిలిచిందని, ఘర్మజలానికి విలువ కట్టే షరాబు కోసం వెదుక్కుంటూ పోవాలి. ఈ ప్రయోజనం కంటె కవితకు మరొకటి లేదు. ఉద్దేశం, క్రియానుకూలం

అంతే. మరొకటి ఉండ కూడదు. మార్క్సిస్టు విమర్శకులు అడ్డువస్తే ఖూని చేసైనా నిరాదరించాలి' అలాంటి సాహిత్య ప్రక్రియలను, పద్ధతులను 'సమాదరించాల్సిన అవసరం లేదు అని అనుకుంటారు వైగా

'మా పుట్టుకల మధ్య 'సరదాలాం లాంటి జీవితంలో
నలువైపులా అంధకారం మంచి గంధంలా పరిమళించె
మానవత్వం మాకున్న ఒకే ఒక అలంకారం'.

అన్న రచన సామాజిక స్పృహ కలిగిన దైనా కాల్పనికతా దోషం ఉందని వీరు నిరసించారు. వాటిని అభ్యుదయ నిరోధ కాలని తీసి వేసారు.

ఇంతా అయితే ఈ మార్క్సిస్టు సిద్ధాంతం నియతం కాదు. ఒక పరిణామాన్ని చెందిన ఆలోచనాధార అని నమ్మితే ఆయా కాలాలలో ఆయా నాయకులు చెప్పే నిర్వచనాలకు, ఆదేశాలకు, ఆశయాలకు అనుగుణంగా రచనా లక్ష్యాలను మార్చుకుంటూ ఉండడం కూడా అభ్యుదయ వాదుల లక్షణమే అన్నట్లుంది. 'కారల్ మార్క్స్' చెప్పిన సిద్ధాంతం, 'లెనిన్' చెప్పిన ఆలోచనా విధానానికి లోబడి మార్పు చెందింది. ఈ సిద్ధాంతమే తరువాతి రోజుల్లో 'మావో' ఆలోచనా ధోరణికి అనుకూలంగా మారిపోయింది. అందువలన ఆయా కాలాలలో నాయకులు మార్క్సిస్టు సిద్ధాంతానికి చెప్పే భాష్యానికి అనుకూలంగా వీరి ఆలోచనా సరళి మారుతూ ఉంటుంది.

వీరికి సిద్ధాంతము నియతం కానట్లే సమాజంలో

శాశ్వతమైన విలువలుంటాయని కూడా గుర్తించరు. సమాజంలో శాశ్వతమైన విలువలు గుర్తించని వారు సాహిత్యంలో ఆ విలువలను ఎలా గుర్తిస్తారు? అంటే కాలానుగుణమైన కొన్ని విలువలను ప్రచారం చేయటానికే కవిత్వం, కార్యోన్ముఖులను చేయడమే కవిత్వ ప్రధాన లక్ష్యం. వీరి దృష్టిలో సాహిత్యం ప్రబోధం చేయడానికి కాని, తరతరాల ప్రమోదాన్ని కల్పించడానికి కాని వినియోగ పడదు. అందువల్లనే అభ్యుదయ కవిత్వంలో పెద్ద పెద్ద ప్రక్రియలు పనికిరావు. ఈరకం కవిత్వానికి ఖండ కావ్యాలే అనువుగా ఉన్నాయి. కవిత్వంలో ప్రక్రియ కంటే రూపం, కథకంటే వర్ణనం, మనోభావాల కంటే మార్క్సిస్టు భావజాలం ప్రధానం. చెప్పే పద్ధతికంటే విషయం గణనీయం. సామాజిక స్పృహతో కవిత్వం రాయాలన్నది వీరికి ప్రధాన లక్ష్యమే అయినా, కార్మిక, కర్షక, పీడిత వర్గాల అభ్యుదయం కోసం రచయిత కృషి చేసే యత్నం లోనే తన కవితను సాధనంగా వాడుకోవాలి.

"అభ్యుదయ కవిత్వానికి రస సిద్ధాంతం వర్తించదు.
దానికి కారణం అభ్యుదయ కవిత్వ పర్యవసానం
రసానందం కాదు, చైతన్యం" (33)

భావ కవిత్వానికి రసానందం పర్యవసానం కాకపోయినా హృదయానుభూతికి, రసానందానికి మధ్య ఉన్న భేదం విస్మరించి ఆనందాన్ని పర్యవసానంగా అంగీకరిస్తూ వచ్చారు కవులు, విమర్శకులు అని కూడా వారే అంటారు.

కాల్పనిక ఉద్యమం మీద తిరగబడ్డ అభ్యుదయ వాదుల భావ కవితా యుగంలో ప్రసిద్ధి చెందిన ఛందశ్శాస్త్ర ప్రక్రియను మాత్రం తిరస్కరించకుండా గ్రహించారు. దీనికి బలీయమైన కారణముంది. వామపక్షీయులకు కవిత్వం మనోరంజనం చేసేది కాదు, ఉపదేశమిచ్చేది కాదు. ఆలోచించుకోమని చెప్పేది కాదు. ఆవేశం రావాలని కోరుకునేది పాఠకుల వాంఛించేది. కార్యరంగంలోకి దూకమని ఉత్తేజం చేసేది. మరి ఇలాంటి కవిత్వం దీర్ఘమైన రచనగా ఎలా ఉండగలదు? కాబట్టి పెద్దవైన ప్రక్రియలు ఉద్యమ వేగానికి పనికి రావని కోవటంలో ఆశ్చర్యమేమీ లేదు. దీర్ఘ కవితా ధోరణి ఫ్యూడల్ వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తాయని తలుస్తారు. ఇలా అనుకోవడానికి కారణం లేక పోలేదు. తెలుగు సాహిత్యంలో దీర్ఘకవితా లక్షణాలు కలిగిన రచనలన్నీ రససంబంధమైనవి కావడమే.

ఈ రస సిద్ధాంతం మార్క్సిస్టు దృక్పథానికి వ్యతిరేకమైనది. దీనికి మరో ఉదాహరణగా చెప్పొచ్చు. అభ్యుదయ వాదులు పద్యాన్ని ద్వేషించారు. అందుకని వారు ఛందోబంధాలన్నీ తెంచుతామన్నారు. అది సర్వ ప్రతిష్టాగానం అన్నారు. ఛందస్సులంటే పద్యాలని అభ్యుదయ వాదులు భావించారు. పద్యం రాస్తే సంప్రదాయ వాది అనీ, అలా అని ఊహించకుండా వాడు అభ్యుదయ విరోధకుడని కూడా ప్రచారం చేశారు. వీరంతా అభ్యుదయం కోసం గేయాన్ని ఆశ్రయించారు. అయితే!

అభ్యుదయ వాదులు పద్ధతిని కాదన్నా వచన పద్యాలను స్వీకరించారు. వాళ్ళు ముక్త కరుల వచన పద్యాలతో వెళ్లారు వారు చెప్పినట్లు అభ్యుదయ కవిత్వోద్యమం లోని గేయ వచన పద్యాల చైతన్యం కలిగిన ప్రయోజనంతో విమర్శించ బడ్డాయి.

పైన మనం చెప్పుకున్న ఈ అభ్యుదయ కవిత్వం కంటే, ఆ ఉద్యమం కంటే నవ్య సంప్రదాయ కవిత్వోద్యమం ఎన్నో రకాల, ఎన్నో విధాల విలక్షణమైనది. అంతేకాదు, విశిష్టమైనది కూడ. ఈ నిర్ణయంలోని ఎలాంటి పక్షపాతం లేదు. ఒక పక్షమవలంబించి మనం చేస్తున్న నిర్ణయం కాదిది. నవ్య సంప్రదాయ కవిత్వోద్యమ రథ సారథులైన వారు అటు భావ కవిత్వం తోనూ, ఇటు అభ్యుదయ కవిత్వం తోనూ సంబంధమున్న వారే. వాటి లోతు పాతులు తెలిసిన వారే. యుక్తా యుక్తాలను ఆలోచించిన వారే. విశ్వనాథ సత్యనారాయణ, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, పుట్టపర్తి నారాయణాచార్యులు, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, తల్లావఝ్ఝుల శివశంకర శాస్త్రి, నాయని సుబ్బారావు వంటి వారు కాల్పనిక కవిత్వోద్యమంలోని మునిగి తేలిన వారే. భావకవిత్వోద్యమాన్ని నిరాకరించి బయట పడుతుండగానే అభ్యుదయ కవిత్వం పేరిట వెలువడిన అభ్యుదయ కవిత్వోద్యమం వైపు పయనించగానే ఆకర్షితులయ్యారు. తీరా పోయి చూస్తే తాము అభ్యుదయ వాదుల లాగా వామ పక్షీయుల

పూర్ణిమలో చుక్కకు గ్లోయని తొందరగానే గ్రహించగలిగారు. రాజకీయ పక్షాల అధీనమైపోయి, మార్క్సిస్టు సిద్ధాంత నిబద్ధత వారికి గిట్టలేదు. తమ పాదాలు తామే చూసుకొని, కూలంకషంగా మథించుకొని సాహిత్య శ్రేయస్సు లక్షించి మొత్తంగా సంఘ సంస్కరణాన్నభిలషించి అటు భావకవిత్వం నుండి విడివడిన, ఇటు అభ్యుదయ కవిత్వాన్ని వ్యతిరేకించిన వారైనారు. ఈ రెండు ఉద్యమాల కంటే విలక్షణంగాను, విశిష్టంగాను ఉండే నవ్య సంప్రదాయ మార్గాన్ని ఎన్నుకొన్నారు. వారు నవ్య సంప్రదాయ స్ఫూర్తితో ప్రయోగాలు సప్రయత్నంగా సాధికారికంగా నిర్వహించారు. భావకవిత్వం మీద తిరుగుబాటుగా మొదలు తలెత్తినా అభ్యుదయ కవిత్వానికి ప్రత్యర్థిగా క్రమంగా రూపొందిన ఉద్యమం నవ్య సంప్రదాయోద్యమం అని గ్రహించాలి. అభ్యుదయ కవిత్వోద్యమం సామాజిక తత్వ దర్శనం ప్రాతిపదికగా పుట్టింది. అది జీవితంగా, లక్ష్యంగా సాగింది.

"నైలునది నాగరికతలో సామాన్యుని జీవన మెట్టిది?
తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీ లెవ్వరు?"

అని సాగే ఈ అభ్యుదయ కవితా రచనలన్నీ సాహిత్యమంటే మార్క్సిస్టు సాహిత్యమే అని భావించడం కనబడుతుంది. ఈ ఉద్యమాన్ని సాహిత్య రంగంలో స్థాపించటానికి ఉద్యమించారు. అదే ఉద్యమంలోని మహోన్నత శిఖరం. సరిగ్గా అప్పుడే నవ్య సంప్రదాయ వాదుల తిరస్కార ప్రారంభమయిందని చెప్పాలి.

'సద్సంప్రదాయులు మార్క్సిజం గురించి అవగాహన లేని వారు కారు. కూలంకషంగా చదివిన వారే, యథార్థంగా మార్క్సు, ఏంగెల్స్, తమ సిద్ధాంతంలో సాహిత్యం ఆర్థిక, సాంఘిక, వ్యవస్థల చేత నియంత్రిత మవుతుందని ఆర్థిక సాంఘిక ప్రమాణాల తోనే సాహిత్యపు విలువలు నిర్ణయించబడ తాయని నిర్ద్వంద్వంగా ఎక్కడా పేర్కొన లేదు. అంతే కాదు కొన్ని కొన్ని యుగాలలో వెలసిన మహా కావ్యాలకు ఆయా కాలాలలో ఉన్న ఆర్థిక, సాంఘిక పరిస్థితులకు సంబంధం కనపడటం లేదని కూడా వారు చెప్పారు. కానీ స్టాలిన్ కాలంలో సాహిత్య స్వాతంత్ర్యం పూర్తిగా అంతరించింది. పార్టీ విధానాల ననుసరించి రాసే రాతలుగా ప్రచార సాధనాలుగా మాత్రమే సాహితీ ప్రక్రియలు ఉండాలని పరిగణించటం జరిగింది. క్రమంగా మార్క్సిస్టు సిద్ధాంతమే సాహిత్యాన్ని ప్రమాణం కట్టేదిగా మార్పు చెందింది. [33]

"Marxism never answers the question of the degree of dependence of literature on society ..... There is great literature which has little or no social relevence, social literature is only one kind of literature and is not central in the theory of literature, unless we holds the view that literature is formarily an 'imitation' of life as it is and of social life

in particular. But, literature is no substitute for sociology or politics. It has its own justification and will" (34)

నవ్య సంప్రదాయ వాదులు నవల, కథానిక, మొదలైన ప్రక్రియలకు నియతమైన మార్క్సిస్టు దృక్పథమే కావాలని, అదే ప్రధానమని నమ్మరు. మానవ వికాసానికి మార్క్సిజము కేవలం ఒక మెట్టు గానే భావిస్తారు, నవ్య సంప్రదాయ వాదులు. సమగ్ర మానవ వికాసాన్ని కోరుకుంటారు. అదే వారి లక్ష్యం, ధ్యేయం అని చెప్పవచ్చు. సమగ్ర మానవ వికాసాన్ని తెలియ జేసే వాక్యాలు చూడండి. పెరిప్రాయి కాలంలో ఇలా చెప్పబడింది.

"ఈనాడు మా ప్రధాన కర్తవ్యం వ్యక్తిని ఆత్మికంగా ఉన్నతుని చేయడం, అతనికి ఆంతరిక ప్రపంచాన్ని గౌరవిస్తూ అతనికి నైతిక శక్తిని అందిస్తూ మేం మా కర్తవ్యం నిర్వహించాలి. సామాజికంగా చురుకైన వ్యక్తిని ఆత్మికంగా సంపన్నుడుని, న్యాయమైన వ్యక్తిని, శుద్ధమైన అంతరాత్మ గల వ్యక్తిని తీర్చి దిద్దేందుకు సమాజంలోని సమస్త భౌతిక శక్తుల, సంస్కృతీ శక్తులని కృషి చేసేలా చేసేందుకు మేము ప్రయత్నిస్తున్నాం. తన కృషితో సమాజానికి అవసరం ఉన్నదని, ఆత్మ గౌరవానికి భంగం కలగటం లేదని, తనను విశ్వసిస్తున్నారని, గౌరవిస్తున్నారని, ప్రతి వ్యక్తి తెలుసు కోవాలి, హృదయంతో అను భూతి చెందాలి.

వ్యక్తి ఇదంతా మూఢ గతిగా నమ్మకు మరింత సాధించే
శక్తి ఉనికి కుంటుంది" (35)

ఇదే విషయాన్ని విశ్వనాథ వారు 'సుమారు అరవై సం॥ల క్రిందటే ప్రకటించినట్లు గమనించవచ్చు. వారు ఆశించిన విధానం వారిమాటల్లోనే

"If you go through my writings carefully and dispassionately you are sure to attribute to me unqualified admiration for the sort of government that the Russians have in their country. My Ideal briefly stated is socialism plus God plus religion"

"If you can read between the lines of my writings, I want the type of government which now people are having in Russia but I want at the same time not to do away with metaphysics, the mysticism and spiritual" (36)

నాడు విశ్వనాథ మొదలైన వారు నవ్య సంప్రదాయవాదులకు లక్ష్యంగా పెట్టుకున్న అంశాలు నేడు విశ్వజనీనంగా ఆమోదయోగ్యాలవుతున్నవన్న మాట. విశ్వనాథ చెప్పింది వారి తాత్త్విక దర్శనం లోని నుంచి పుట్టింది. వివేకానందుల ప్రవచించినది ఆధ్యాత్మిక సోషలిజానికి చెందిన మానవతావాదమే. వివేకానందుల వాణ్ణి జీవితానికి అన్వయించి శోధిస్తే నవ్య సంప్రదాయ వాదులు దాని సాధారణంగా చేసుకొని తమదైన ఒక నవ్య సంప్రదాయాన్ని నిర్మించుకున్నారు.

'ఈ విధంగా నవ్య సంప్రదాయ వాదం సామాజిక స్పృహ లేదని చెప్పడానికి వీలు లేదు. అభ్యుదయ వాదానికి సామాజిక తత్త్వ దర్శనం మూలం. నవ్య సంప్రదాయ వాదులకు సాహిత్య తత్త్వ దర్శనం మూలం. ఒకటి వర్గ సంఘర్షణను చిత్రిస్తుంది. మరొకటి వర్గ సామరస్యాన్ని లక్షిస్తుంది. అని చెప్ప వచ్చు. అభ్యుదయ సాహిత్యంతో గతానుకరణాన్ని వ్యతిరేకిస్తుంది. సామాజిక స్పృహ జీవిత శ్రేయస్సును శాసిస్తుంది. నిబద్ధతను ప్రత్యేకించి చెప్పుకొంటుంది. ఇది విప్లవమని చెప్పతుంది. నవ్య సంప్రదాయుల దృష్టిలో సంప్రదాయం అవిచ్ఛిన్న వికాస శీలం కలిగినది. ఆయా కాలాలలో అభినవ దర్శనాన్ని సమాజానికి, సాహిత్యానికి అందించేది సనాతన జీవచైతన్యం సంప్రదాయం. మహాకవికి జీవిత తత్త్వాన్ని గురించి ఎంత అవగాహన ఉండాలో సాహిత్య కళా తత్త్వాన్ని గురించిన అంత దార్శనిక శక్తి ఉండాలి. మానవ సమాజంలోనూ మానవత్వపు విలువలు ధ్వంసం చేసే దమన శక్తులున్నాయి. వాటిని పోషించే వారున్నారు. వారిని శిక్షించి మానవ వికాస ప్రస్థానాన్ని నిష్కంటకంగా ముందుకు సాగించటానికి ముఖ్యంగా తోడ్పడేది మానవ భౌతికశక్తి కాదు. మానవుని అంతశ్శక్తి. దానిని నవ్య సంప్రదాయ వాదులు ఆత్మ శక్తి అని, ఆధ్యాత్మిక శక్తి అని, ధార్మిక శక్తి అని, దైవశక్తి అని ఎన్నో పేర్లతో పిలవడం గమనించవచ్చు. నవ్య సంప్రదాయ వాదులకు వారిదైన సామాజిక స్పృహ ఉంది. దాన్ని వ్యక్తీకరించేది సాహిత్య స్పృహ ఉంది.

పరిణామాన్ని అంగీకరిస్తూనే పరిపూర్ణత్వము పట్ల ప్రగాఢమైన నిబద్ధత ఉంది అని చెప్పవచ్చు. 136 a.

నవ్య సంప్రదాయ వాదులు మానవ వికాస వాదులు. వీరు అభ్యుదయ వాదుల చెప్పే జీవితపు విలువలను ద్వేషించరు. అయితే, అవే నిత్యాలని, సత్యాలని, పరమార్థాలని విశ్వసించరు. నవ్య సంప్రదాయ వాదుల జీవిత విమర్శలో భారతీయ తత్త్వ దర్శనాలను, సాహిత్య దర్శనాలను పరమ ప్రమాణంగా నమ్ముతారు. భారతీయ దర్శనం మంచి ఎక్కడున్నా గ్రహిస్తుంది. అందుకే వారు ఆధునికతను వ్యతిరేకించిన వారు కారు. పాశ్చాత్య దేశం నుంచైనా మంచిని తీసుకోడానికి వెనుకాడరు. తీసుకొనే ముందు ఆలోచించి అవసరమైన దాన్ని మాత్రమే తీసుకొంటారు. ఇదే విషయాన్ని వివేకానంద మాటల్లో చూడండి. పాశ్చాత్యులను గుడ్డిగా మాత్రం అనుకరించ వద్దని చెబుతూ అది జాతి సత్త్వాన్ని తెలియజేస్తుందని అంటారు వివేకానంద

"ఓ భారతీయులారా! ఇదియే నీకు గల మహోపద్రవము మంత్ర ముగ్ధుని వలె నీవు పాశ్చాత్యుల ననుకరించు చున్నావు. ఈ దురాచారము నిన్ను దాస్య బుద్ధిని చేయుచున్నది. దాని ప్రభావము వలన వస్తువుల యోగ్యతాయోగ్యతలు నీవిప్పుడు పోలుబడ్డ విచారమూలమున గాక, నీ బుద్ధి బలము వలన గాని, నీ వివేకము వలన గాని, శాస్త్ర ప్రమాణముల వలన గాని నిర్ణయింపక

తెల్లవారు ఏ భావములను, ఏ ఆచారములను
ప్రశంసింతురో, వేనిని ప్రీతితో చూతురో అవన్నియు
యోగ్యములనియు, వారికేవి ప్రియములు కావో
వేనిని నాక్షేపింతురో అవన్నియు, అయోగ్యములనియు
నిర్ణయింపు మన్నారు అకటా! బుద్ధిరాహిత్యమున
కింతకన్న నిష్పష్టమగు నిదర్శన ముండునా!" (37)
అని తెలియజేస్తారు. ఎంతైనా పై వాక్యాలలోని సత్యాన్ని
మనం తప్పక గ్రహించవలసిన అవసరం ఉంది.

నవ్య సంప్రదాయ వాదుల సాహిత్య దర్శనం రస
సిద్ధాంతం మీద ఆధారపడి ఉంది. ఈ విషయమై ఆచార్య
నగేంద్ర ఇలా అంటారు.

"ఈ సిద్ధాంతం ఆధారంగా సమస్త దేశాలకు, సమస్త
కాలాలకు సంబంధించిన సృజనాత్మక సాహిత్యాన్ని, సృజ
నాత్మక సాహిత్యంలోని ప్రతి రూపాన్ని, సముచితంగా
విలువ కట్టవచ్చు. దీని పరికల్పన ఎంత సర్వాంగీణమయిన
దంటే మానవ చేతనకు మూల ప్రవృత్తి అయిన రాగ
తత్త్వాన్ని ఆధారంగా గ్రహించి ఇది ఇతరాలయిన
అన్ని ప్రముఖ తత్త్వాలను సముచిత రూపంలోనే
స్వీకరిస్తుంది. అందువల్ల జీవితంలోని సమస్త రూపాలతో
వివిధ ప్రమాణాలతో రస సిద్ధాంతానికి సంపూర్ణ
సామంజస్యం కుదురుతుంది. ఈ సామంజస్యంలోనే
వేర్వేరు వాదాల అంతర్విరోధం అంతర్హితించి

పోతుంది. రససిద్ధాంతం దృఢమయిన మానవతా విధానం కూడ సుప్రతిష్ఠితములు ఉండటమే దీనికి నిజమయిన కారణం. ఇది మానవవ్యక్తి చేతనకు చెందిన, ఇచ్ఛ, శక్తి-శివ, శక్తి-వాద్యాల, సమస్త రాగద్వేషాల-వాటితో సహా స్వీకరిస్తుంది; అందువల్ల మానవుడికి భూత, భవిష్యత్, వర్తమానాలతో దీనికి విడదీయరాని సంబంధం, మానవవాదం మానవ్యక్తి ఉనికిని సత్యంగా భావించి జీవన వికాసంతో పాటు నిరంతర వికాసశీల సిద్ధాంతాలను, అవసరాలను మానవవాదము అవలంబించుకోగలిగినట్లు, సాహిత్యం లోని వికాస శీల చేతనకు కూడా రససిద్ధాంతం వల్లనే పరితృప్తి కలుగుతుంది. జీవన భూమికలో మానవతను మించిన మహత్తర సత్యం ఆవిష్కృతించనంతవరకూ, సాహిత్య భూమికలో మానవ సంవేదనను మించిన రమణీయ సత్యం కల్పించబడనంతవరకూ, రససిద్ధాంతాన్ని మించిన మరో ప్రామాణికమయిన సిద్ధాంత పరికల్పన కూడా జరగదు." (38)

ఆనూచానంగా వస్తున్న సాహిత్య సృష్టిశాస్త్రీ, రససిద్ధాంతాన్ని వారు పక్షీయుల వ్యతిరేకించారు, భారతకవిత్వానికి కూడా రససిద్ధాంతం పరిపాలిత దశలో తెలుగు భూమికగా ఉంటుంది. నవ్య సంప్రదాయ వాదులు రససిద్ధాంతాన్ని ఆధునికీకరించి పరిగ్రహించారు. అలంకార శాస్త్రాల సారం రసమని భావి

ఈ క్రింది విధంగా ఉంటుంది. రసానుభూతి సామాజి
కునికి. సహృదయుడు జ్ఞానేచ్ఛా క్రియా వృత్త్యాత్మకమగు
మనసు ఇచ్ఛా క్రియావృత్తిని వదిలిపెట్టి వాసనాత్మకమైన
శుద్ధ సత్త్వ జ్ఞాన వృత్తితో రసాస్వాదన నెమరుస్తూ దాని
అనుభూతిని పొందుతాడు. సామాజికుడు రసానుభూతి
పొందుటకు నాలుగు అవస్థలు దాటాలని, అయితే దాంట్లో
రసానందం కలుగుతుందని అభినవ గుప్తుని సిద్ధాంతం.

1. విభావం సామాజికుల కనులను, చెవులని విస్ఫారం చేస్తుంది. (Scence level)
2. వర్ణన ప్రభావాల వలన సామాజికుడు భావనను మొదలు పెడతాడు. తర్వాత అతడు ఆ విభావం యొక్క పరిమిత బాహ్య స్వరూపాన్ని కాక అందులో దాగి ఉన్న బాహ్యేంద్రియాలకు చూపట్టని విశిష్ట ధర్మాన్ని అనంతత్వాన్ని దర్శించ గలుగుతాడు. (Imaginative level).
3. ఇలా విశిష్ట దర్శనానందంతోనే అతని ప్రవృత్తి మారిపోతుంది. తాను భావన చేసిన విశిష్ట స్వరూపమే వాని మనః ఫలకంపై నిలిచి ఉంటుంది. ఇదే సామాజికుడు లౌకిక ప్రవృత్తి నుంచి మళ్లీ స్వీయ దృష్టి అయిన ఒకానొక భావనా లోకంలో సంచరిస్తాడు. ఆ స్థితిలో ఉన్న అతడు పునః పునరనుసంధానంతో తన భావనకి కారణమైన విభావంతో తాదాత్మ్యాన్ని పొందుతాడు. వెంటనే నాయికా నాయకుల అనుభావాల వలెనే ఎలాంటివో

అలాంటివే ఈ తడికి కలుగుతుంది అంటే వారి సుఖ దుః
ఖాలని ఈతడు కూడా పొందుతుంటాడు. ఇదే ఉద్వేగ
స్థితి లేదా సత్త్వస్థితి. (Emotional level)

4. ఈ విధంగా సాక్షాత్తూ నాయిక కార్యాను భవాల్ని పొందు
తూ ఆ భావతీవ్రతకు లోనైన సామాజికుడు క్రమంగా
తనని తాను మరచిపోవడం జరుగుతుంది. (Self forgetfull-
ness). అంటే అతడు స్వ-పర భేదాలకు కారణమైన
వ్యక్తిత్వాన్ని కోల్పోతాడు. ఇలాంటి అలౌకిక స్థితికి సాధార
ణీకరణం అని పేరు. (Universalization).

5. ఈ సాధారణీకరణ స్థితిలోని సామాజికుని భావేంద్రి
యాలు పని చేయడం పూర్తిగా మాని వేస్తాయి. స్థాయితో
కూడిన హృదయం ఆనందంతో కూడిన ఆత్మ ఇవి రెండూ
మాత్రమే పని చేస్తూ ఉంటాయి. ఇదే బ్రహ్మానందంగా
చెప్పవచ్చు. సబ్రహ్మానందం రసస్థితి." (Transcendency

'భావ కవిత్వంలో ఆధునికులు వర్ణించిన ఈ రసానంద
స్థితి లేదు. వారి కవిత్వంలోని మానసికావస్థలని ... భావో
ద్వేగావస్థలను వివిధ స్వభావావస్థలని గమనిస్తాం. దీనికి కార
ణం లేక పోలేదు. భావ కవిత్వ ప్రాముఖ్యం వంటిదానా కావ్యారచన
సాగింది. విస్తృతమైన ప్రౌఢి పదికతో రచించ బడిన కావ్యానికే
రసస్థితి వర్తిస్తుంది. భావ కవిత్వానికి ఖండ కావ్యం ప్రధాన
లక్షణం అయిపోయింది. ఖండ కావ్య ప్రక్రియలో రసాను
భవస్థితి పొందడం జరగదు. అందు వల్ల వాళ్ళ కవిత్వంలో

రసస్థితి మానసికావస్థ, భావోద్యోగావస్థ, స్వభావావస్థతో వ్యక్తమవడానికి అవకాశముంది. నవ్య సంప్రదాయ వాదులు ఈ స్థితిని నిరాకరించారు. వారు కావ్య ప్రక్రియను చేపట్టి మరల రస సిద్ధాంతానికి ఊపిరి పోశారు. అంతేకాకుండా సంప్రదాయంగా అలంకార శాస్త్రజ్ఞులు నవరసాలని చెప్పడం జరిగింది. తరువాతి కాలాలలో కొత్త రసాలను ప్రతిపాదించిన వారున్నారు. కాని వాటికి అంతగా ఆదరణ లభించలేదు. 16వ శ॥న రూప గోస్వామి, మధుసూదన సరస్వతుల చేత ప్రతిపాదింపబడి, స్థాపింపబడిన భక్తి రస సిద్ధాంతం చాలా మందిని ఆకర్షించింది. కావ్య శాస్త్ర మర్యాదకు నోచుకోక పోయినా ఈ భక్తి రసం అపరిహార్యంగానే తోస్తుంది. ఈ భక్తి రసం ప్రాతిపదికగా ఆధునిక కాలంలో ప్రబోధ కవిత్వం, దేశభక్తి కవిత్వం వెలిశాయి. ఈ ప్రబోధ, దేశభక్తి కవిత్వాలని తమ కావ్యాలందు పోషించిన నవ్య సంప్రదాయ వాదులు రససిద్ధాంతానికి నూతనత్వాన్ని ప్రసాదించారని చెప్పవచ్చు. అంటే సామాజిక తత్వ భూమికలను ఆధారంగా చేసుకొని పుట్టిన సాహిత్య స్వభావాన్ని తమలో ప్రతిఫలింప చేసుకొని రసానుభవ స్థితిని మరల కావ్య రంగంలో పునః స్థాపనం చేయాలని లక్ష్యంతో కాలానుగుణంగా ఆవిర్భవించిన సాహిత్యోద్యమం నవ్య సంప్రదాయం. ప్రసిద్ధ పాశ్చాత్య సాహిత్య విమర్శకుడు 'రెనే వెలక్' 'సాహిత్యం మీద దాడి' -

(The attack on literature) అనే వ్యాసం రాశాడు. ఈయన భావాలు తెలుగులో నవ్య సంప్రదాయ వాదుల భావాలకు సాహిత్య సిద్ధాంతాలకు సరితూగు తున్నాయి. ఈ విషయం పరిశీలిద్దాం.

ఈ శతాబ్దంలో సాహిత్యం మీద దాడులు జరిగాయి. అందులో మొదటిది రాజకీయ సిద్ధాంతాల ప్రేరణతో సాగిన దాడి.

పూర్వ కాలంలో సాహిత్యం పాలక వర్గాల ప్రయోజనాలని కాపాడటానికే సృష్టించ బడింది. అభ్యుదయ నిరోధకమే దాని స్వభావం. ఉన్నత వర్గాల చిత్రణమే దాని గుణం. వర్గ భేదాల గురించి కానీ, మేధావి వైఖరిని గురించి కానీ సామాన్య ప్రజలకు అందక పోవడమే ఆ సాహిత్యం గొప్పదనం. కాబట్టి అటువంటి సాహిత్యాన్ని పాతి పెట్టాలి. మానవుడు రాజకీయంగా, సాంఘికంగా అభ్యుదయాన్ని సాధించటానికి ఉపయోగపడే సాహిత్యమే ఆధునిక యుగానికి అవసరం. ఇది రాజకీయంగా జరిగిన దాడి.

వీరేశలింగం గారి దాకా వచ్చిన కవిత్వంలో పురాణ పురుషులు, చారిత్రక పురుషులు వారికి సంబంధించిన రాజులు, రాణుల చరిత్ర తప్ప సామాన్య మానవుడు ఆ కావ్యాలలో చిత్రించ బడేవాడు కాదని వామ పక్షీయుల వాదన. యదార్థ మూలంలో చూస్తే సద్యః

పరనిర్వృతిని , కాంతా సమ్మితమైన ఉపదేశాన్ని కోరి చెప్పబడిన మహా కావ్యాలలోని విషయం అంతా సమాజానికి పనికి రాని చెత్త అని చెప్పడం అసమంజసం. పురుషార్థ సాధనకు అవసరమైన ఆ రచన కాలానుగుణంగా జనించింది అని మనం గ్రహిస్తే, ఈ ఆధునిక కాలానికి సంబంధించిన వర్గ విభేద కల్పన వంటి సామాజిక విషయాలు ఆ నాటి కవిత్వంలో ఉండాలని భావించడం యుక్తం కాదని గ్రహించాలి. అంతేకాక ఈ రాజకీయమైన దాడిలో విషయానికి, భావజాలానికి ఇచ్చిన విలువ దాని విశ్వజనీనమైన కళాత్మక శక్తికి ఇవ్వటం లేదు. ప్రబోధానికి, ప్రచారానికి ఇచ్చిన గౌరవం కళాభివ్యక్తికి ఇవ్వటం లేదు.

భాషకు, అభివ్యక్తికి సంబంధం లేదని, మనిషి లోని అంతరంగావస్థలను తెలియజేసే శక్తి భాషకు లేదని ఈ దాడి చేసే వారంటారు. ఇది రెండవ దాడి. నిజంగా భాషకు అభివ్యక్తి లేదనడం పరిహాసాస్పదం. కవి తన మనో భావాలను శబ్ద చిత్రాలలో, భావ చిత్రాలలో, ప్రతీకలలో చెప్పడం లోపం కాదు. ఎందుకంటే భావాన్ని వాచ్యంగా చెప్పడం కళా స్వభావం కాదు. అది కళారాహిత్యానికి చిహ్నం. కళాభివ్యక్తికి సృజనాత్మక శక్తి ముఖ్యం. శబ్దం అర్థ సముద్రాలలో వ్యంగ్యశక్తిని ప్రదర్శిస్తుంది. భాషకు కళ జీవన ధర్మం. వాచ్యమైన వాక్యం కళావిహీనంగా

భావిస్తే, భాష బలహీనంగానూ కనపడుతుంది. కాబట్టి భావ ప్రతీకగా, అనుభూతికి ఆలంబనగా భాషను దర్శించినప్పుడే కళా జగత్తులో భాష ఆస్వాదమధురంగా అలరిస్తుంది.

సాహిత్యం ఒక ఉత్తమమైన కళ అనీ, సాహిత్యానుభూతి అలౌకికమనీ సంప్రదాయ వాదులు భావిస్తారు. వీరిపైన దాడి చేస్తారు అభ్యుదయ వాదులు. వీరి దృష్టిలో కళానుభూతికి, భౌతికానుభూతికి భేదాన్ని అంగీకరించే అవసరం లేదని చెప్పవచ్చు. సంప్రదాయ వాదుల సౌందర్య దృష్టిని, సంవిధాన శిల్పాన్ని వీరు విశ్వసించరు. వీరికి కవిత్వంలో భౌతికాంశ విశ్లేషణం ప్రధానం. వీరి దృష్టిలో కవిత కంటే కవి వేరు, కవితా వస్తువు వేరు, కవితా కళ వేరు. ఇది వీరి మూడవ దాడి. సాహిత్యంలో రచయిత తన దర్శనాన్ని సృజిస్తాడు. తన భావాలకు అభివ్యక్తిని కల్పిస్తాడు. కవి కవిత్వాన్ని ప్రజల కోసం చెప్తున్నా దాన్ని కళాత్మకంగా ఆవిష్కరిస్తాడు. ఆ కళా గౌరవం లేకపోతే కవిత్వానికి, పత్రికా రచనకు అంటే ప్రకటన పద్ధతులకు భేదం లేకుండా పోతుంది.

సాంకేతిక పరమైన దాడి నాల్గవది. నేటి సాహిత్యం ప్రచార సాధనాల ప్రక్రియల మీద ఆధారపడి ఉంది. టి. వి. ప్రభావం బలంగా ఉన్న రోజులివి. నేటి మానవుడు విద్యుత్కాంతి ద్వారా సాహిత్యాని-

సృష్టిస్తారు. ఇదే సాహిత్య జీవితం. మరోకు అవసరం తీరం టారు వీరు. ఇది చాలా ప్రమాదకరమైన పరిణామం. ప్రచార సాధనాలే సాహిత్య విలువలకి ప్రమాణాలని భావిస్తే పతనం దగ్గరలోనే ఉంటుంది. సాహిత్య ప్రమాణాలతో ఇక ఉండవు. రాజకీయాందోళనలకి ఉపకరణంగా సమాజం కోసం సాహిత్యం ప్రచార సాధనంగా భావించే వారి దృష్టి ఎలా ఉన్నా సాహిత్యాన్ని ఒక కళగా సమాదరించాలి. సహృదయ జగత్తు మాత్రం సౌందర్య తత్వాన్ని సాహిత్య ధర్మంగా స్వాగతిస్తుంది. అని చెప్పవచ్చు. (39) పైన చెప్పిన భావాలన్నీ నవ్య సంప్రదాయ వాదులు వ్యతిరేకించారు. రాజకీయ దృక్పథం సాహిత్యంలోని సౌందర్యాంశాలని విచ్ఛిన్నం చేయగలదని వీరు నిరూపించారు. భావ వాదం కాని, సౌందర్య తత్త్వ వివేకవాదం కాని మానవ కళానుభూతిని నిర్దేశం చేయలేదని చాటి చెప్పారు. ప్రచార సాధనాలైనా కళా సృష్టిత్వాన్ని పోగొట్టలేవని కూడా నవ్య సంప్రదాయ వాదులు నిరూపించారు.

# నవ్య సంప్రదాయోద్యమం - జాతీయ దర్శనం:

"నిజానికి శిల్పము కాని, సాహిత్యము కాని జాతీయమై యుండ వలయును, విజాతీయమై యుండరాదు. వ్రాసిన వానికి ముక్తి - చదివిన వానికి రక్తి, ముక్తి. ఎంత సముద్రము మీద ఎగిరినను, పక్షి రాత్రి గూటికి చేరును ఇది జాతీయత - ఇది సంప్రదాయము." (40)

నవ్య సంప్రదాయ కవులకి జాతీయ దృక్పథం ప్రాణం. వీరి రసాను రక్తి కానీ, ప్రక్రియా వికాస స్ఫూర్తి కానీ, సామాజిక సాహిత్య స్పృహ కానీ జాతీయ దృక్పథంతో ముప్పేటలుగా పెనవేసుకు పోయాయని చెప్పవచ్చు. నవ్య సంప్రదాయ కవిత సమకాలీన సామాజికావసరాల నుండి పుట్టినది. ఈ విషయాన్ని పరిశీలిద్దాం.

1. దేశభక్తి:- ప్రాచీనాంధ్ర సాహిత్యాలలో భక్తి రసం చెప్పబడింది. ఎందరో ఎలా ఉన్నా భక్తి రసాన్ని పరిపోషించారు. ఆ కాలంలో ఇది దైవపరంగా నిరూపించబడింది. స్థాపించబడింది. ఆధునిక కాలంలో భక్తిరసము మార్పు చెంది దేశభక్తి రసంగా దర్శన మిస్తోందని చెప్పవచ్చు. ఎందుకంటే దేశాన్ని గురించి ఆలోచించడం, జాతీయాభిమానంతో కూడిన సాహిత్యం రావడం ఆధునిక కాలంలోనే కనపడుతుంది. పరాయి పాలనా దాస్యంలో క్రుంగిపోతున్న జాతిని కాపాడాలనే ఉద్దేశంతో పాటు, విమోచనం కావాలనే ఆలోచన బయలుదేరింది.

ఈ భావనవే సాహిత్యంలో దేశభక్తితో కూడిన రసంగా ఆవిష్కరించడం మొదలైంది, అని చెప్పవచ్చు. ఇది స్వాతంత్ర్య పోరాటానికి చెందిన సమస్య. 'జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అన్నది దీనికి నేపథ్యం. దేశాన్ని తల్లిగా, దేవతగా, భావించాలన్నది నాటి కవుల భావయాత్రకి మూలం. ఈ విధంగా భావించడంలో ఆమెలో దైవరతి లాంటి భావాన్ని రతి పోషించిన కవులలోను, ఒక నవ్య భక్తిరస, విస్ఫూర్తి తెలుగు సాహిత్యంలో ప్రారంభమయింది. దేశభక్తి అనేది మానవ జాతిలోని స్వభావ సిద్ధంగా ఉంటే ఒక రస భావ సంస్కారం నవ్య సంప్రదాయ వాదులు గుర్తించారు. సాహిత్యంలో రససిద్ధికి దానిని దోహదంగా నిలిపారు. ఒక జాతి సుప్త చైతన్యం లోలో సజీవంగా ప్రవహించే స్థాయి దేశ రతి ఈ రస దర్శనానికి మూల చైతన్యం. దానిని జాగృతం చేయుటం నవ్య సంప్రదాయ కవితా లక్ష్యం. అది కావ్య భావ ప్రపంచంలో అలౌకికంగా ఆస్వాదించబడుతుంది. దేశభక్తి రసంగా అనుభవించబడుతుంది.

నవ్య సంప్రదాయ కవిత్వం ఈ శతాబ్దం నాలుగవ దశకంలో ప్రారంభమయింది. కాలానుగుణంగా సామాజిక వసరంగా దేశభక్తి ప్రబోధితంగా వెల్లువెత్తినదే స్వాతంత్ర్యోత్సాహం. దేశ భక్తి రసానికి స్థాయి భావం స్వాతంత్ర్యోత్సాహం. ఈ స్వాతంత్ర్యోత్సాహం 1947 దాక దేశ విముక్తి కోసం, ఆపైన సంస్థానాల విముక్తి కోసం పోరాడటం వరకు ఎక్కువగా కనిపిస్తుంది.

అంతర్జాతీయ దృక్పథంతో ఆఫ్రికా దేశాల వంటి వలస దేశాల స్వాతంత్ర్యానికి తన సహకారాన్ని అందించింది. ప్రపంచం లో ఎక్కడ అస్వతంత్రత చోటు చేసుకున్నా దాని స్వాతంత్ర్యం కోసం సాహిత్య చైతన్యంతో ఈ నవ్య సంప్రదాయోద్యమం తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే ఉంటుందని చెప్పవచ్చు.

అభ్యుదయ వాదులు వ్యతిరేకించిన, నవ్య సంప్రదాయ వాదుల ప్రత్యేకంగా భావించింది ఈ రసాను భక్తి. భావ కవిత్వం నుండి విడివడిందని చెప్పటానికి, అభ్యుదయ కవిత్వాన్ని ఎదిరించి నిలిచిందని చెప్పటానికి నవ్య సంప్రదాయ వాదుల కున్న ఈ రసానురక్తి తార్కాణంగా చెప్పవచ్చు. దేశభక్తి రసం నవ్య సంప్రదాయ సాహిత్యోద్యమ ఆత్మ చైతన్యం, ఆశువైనా చాటువైనా ఉద్యమ గీతమైనా, స్మృతి గీతమైనా, ఖండ కావ్యమైనా, లఘు కావ్యమైనా, వస్తు కావ్యమైనా తుదకు మహాకావ్యమైనా ఏదైనా సరే దేశభక్తి స్థాయిగా నిలిపే రచన చేయడం నవ్య సంప్రదాయోద్యమ స్వభావం. ఇది భారతీయ సంస్కృతి స్థాయీ భావం ఏ విధమైన ఇతి వృత్తమైనా, ఏ విధమైన భావంతో వెలువడినా కావ్య ప్రయోజన దృష్టితో రసానుభవం కలుగ జేస్తుంది. ఇది రసభావ పరంగా సాధించిన అత్యుత్తమ స్థితిగా పేర్కొన వచ్చు.

సమకాలీన రాజకీయోద్యమ స్ఫూర్తితో జన్మించి దేశభక్తి కవిత్వం సాహిత్యోద్యమంగా సాగిపోవటం ఇదే

ఒక నూతనానుభవం ఆంధ్ర సాహిత్యానికి లభించింది. ఈ దేశ భక్తి కవిత్వమే జాతీయోద్యమ కవిత్వంగా కూడా సాహిత్య చరిత్రకారులు వ్యవహరిస్తారు. జాతీయోద్యమ స్ఫూర్తి సాహిత్యోద్యమంగా రూపొందడమే సామాజిక సాహిత్య స్పృహగా నవ్య సంప్రదాయ వాదులు సంభావిస్తారు. మార్క్సిస్టు సిద్ధాంత దృక్పథంలోని వామ పక్షీయుల మొత్తంది కూడా జాతీయోద్యమ కవిత్వమే. ఖండకావ్య ప్రక్రియను ఆలంబనగా తీసుకొని వారు సమాజాన్ని ప్రబోధిస్తూ ఉద్యమ స్ఫూర్తితో కవితలు చెప్పారు. శ్రీశ్రీ మహాప్రస్థానానికి జాతీయోద్యమ భావం ఆధారంగా వెలువడి విశ్వరూపాన్ని చూపింది. మార్క్సిస్టు నిబద్ధమైన ఈ అభ్యుదయ వామ పక్షీయుల కవిత్వోద్యమ నిర్మాణానికి అభ్యుదయానికి, దేశభక్తి కవిత్వంలోని ఉద్యమ స్ఫూర్తి ప్రేరకమయిందని గ్రహించవచ్చు. నిబద్ధతే కొలబద్ద అనుకుంటే దేశభక్తి కవులకున్నది జాతీయ నిబద్ధత. అభ్యుదయ కవులకున్నది మార్క్సీయ నిబద్ధత.

ఈ జాతీయోద్యమ కవిత్వమే నవ్య సంప్రదాయోద్యమ ప్రగతిలో ప్రథమ రంగం. రెండవ రంగంలో ఈ ఉద్యమం మహాకావ్య ప్రక్రియా వికాస దశ నడుస్తుంది. మొదటి దశలో రాయప్రోలు వారి 'శ్రీలు పొంగిన జీవగడ్డై - పాలు పారిన భాగ్యసీమై - వరలినది ఈ భరత ఖండంబు - భక్తి పాడర తమ్ముడా.' అని దేశభక్తి గేయంగా వెలువడింది. 'కౌశాంబి మానవు'

నాకు కద్దని వట్టి గొప్పలు చెప్పుకోకోయ్, పూని ఏదై
నాను ఒక మేల్ - కూర్చి జనులకు చూపవోయ్' అని
గురజాడ వారు ఎలుగెత్తి చాటారు. 'ఈ నా పరాధీనతక్షోణి
భర్జీసనం ఋటుంది - ఏ రాజు స్వతంత్రత. మనేదో' అని
విశ్వనాథ వారు బేతాళ మాని ' శంఖాన్ని పూరించారు.
'నీచపు దాస్యవృత్తి తను నేరని భారత' అంటూ వేముల సత్య
నారాయణ గారు యుద్ధ భేరిని మ్రోగించారు. సంగరమున
ఖడ్గముల్ గదలు - గాండీవముల మెరలాడ వలెనని కరుణశ్రీ
గారు చెప్పారు. ఈ విధంగా ఖండ కావ్య ప్రక్రియలో సాగిన
ఈ జాతీయోద్యమ కవిత్వం తరువాతి రోజులలో దుర్భాక
రాజశేఖర శతావధాని గారి - రాణా ప్రతాప సింహ చరిత్ర -
గడియారం వేంకట శేషశాస్త్రి గారి శివభారతంగా - విశ్వ
నాథ వారి ఝాన్సీరాణి, మధునాపంతుల వారి 'ఆంధ్రపురా
ణంగా రూపు దాల్చాయి. జాతీయోద్యమ కవితా జాతిలో
ఒక దేశభక్తి మయమయిన సంస్కారాన్ని శాశ్వతం
చేసింది. అది రసానుభవానికి మూలశక్తి. దానిని పోషించి
జాతీయోద్యమం ఒక నవ్య సంప్రదాయాన్ని సాహిత్యానికి
అందించిందని చెప్పవచ్చు. ఈ జాతీయోద్యమం గాంధీయ
సిద్ధాంతాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించింది.

గాంధీయ దర్శనంలో మానవులంతా ఒకటే. కాని
ఒక జాతిని మరో జాతి వారు బలప్రయోగంతో అణచి
ఉంచటం అధర్మం. మనిషి స్వేచ్ఛ కోసం గాంధీ ధరించిన

ఆయుధం సత్యాగ్రహం. స్వాతంత్ర్యసిద్ధి కోసం మనిషి
సమగ్ర ప్రేరణతో స్పందించి ఆ స్వాతంత్ర్యాన్ని పొందాలి.
దాని వలన జాతి వాస్తవ ప్రధానమైన విముక్తిని
పొందుతుంది. ఆ తర్వాత జాతి స్వాతంత్ర్యాన్ని మానసికంగా
స్పందించటంలోనే సాధించాలి. స్వాతంత్ర్యం జాతి మనస్సుతో
జీవిస్తుంది. బుద్ధితో వికసిస్తుంది. బౌద్ధిక వికాసం లో భాగం
గానే సాహిత్యం, శాస్త్రం, కళలు, మొదలైనవి వస్తాయి.
శాస్త్రం వైజ్ఞానికంగాను, కళా సాహిత్యాల ప్రజ్ఞాపరంగాను
జాతి బుద్ధికి, శక్తికి రెండు రెక్కలుగా నిలిచి దాని
వికాసానికి తోడ్పడతాయని చెప్పవచ్చు. గాంధీయ దర్శనం
భౌతిక స్థితినుండి ఆధ్యాత్మిక స్థితి వరకు మానవ వికాస
స్థితిని జాతి జీవన పరంగా, విశ్వమానవ భావపరంగా
నిరూపించ గలిగిన అపూర్వ దర్శనం నవ్యసంప్రదాయోద్యమం;
కావ్య ప్రయోగాలలోనే ఈ జాతీయోద్యమం ప్రతిధ్వనించింది.
అయితే ఈ జాతీయోద్యమం కవుల భావాలకు ఏ
ఉద్యమం కూడా శాసించలేదు, వీరంత తమ భావాలను
వెల్లడించు కోవడానికి స్వతంత్రం ఉన్నవారు. ఈ రచయి
తలు ఏ పార్టీకీ, సాంస్కృతిక దళంగా పరిగణించ బడలేదు.
రచయిత సామాజికంగా పొందిన వాస్తవానుభవాన్ని సాహి
త్యంలోనే కళానుభవంగా మార్చ గలిగినప్పుడే విశ్వజనీన
సాహిత్యంగా రచన గౌరవింప బడుతుందని నవ్యసంప్రదాయ
వాదుల నమ్మినారు.

ఒక జాతి సాంస్కృతిక భూమిక నుండి అనుభవ స్పందనలు పుడుతూ ఉంటాయి. వివిధ కవులు పొందిన అనుభవాల నుండి పురాణాలు, ప్రతీకలు, భావ చిత్రాలు, కవి సమయాలు, ఛందో సాంప్రదాయాలు, రూపక రూపాలు, సాహిత్య కళా దర్శనాలు ఆవిర్భవిస్తూ ఉంటాయి. జాతీయోద్యమ కవులు కొత్త రూపులతో తెలుగు సహృదయ లోకానికి ఈ కళా సంస్కార సంపదను పరిచయం చేశారు. అభ్యుదయ వాద పక్షీయులు మాత్రం ఈ జాతీయతను, దేశీయతను మన్నించరు. ఈ అభ్యుదయ మార్గం గతి తార్కిక, భౌతిక వాద దృక్పథంతో మానవ సమాజాన్ని పరీక్షిస్తుంది. దేశీయమైన జాతీయమైన సామాజిక స్పృహతో నవ్య సంప్రదాయ వాదులు దేశభక్తి కవితాగానాన్ని చేశారు, అభ్యుదయ కవుల, నవ్య సంప్రదాయ కవుల దృక్పథాలలోని భేదాన్ని మనం సులభంగానే గమనించగలం. గురజాడ వారు 'దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా' అంటారు. రాయప్రోలు వారు 'ఏ దేశమేగినా ఎందుకాలిడినా' 'ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని' అంటారు. ఈ గేయాల కంటె విలక్షణంగా ఉంటాయి. వారు పక్షీయుల రచనలు 'ఏ దేశ చరిత్ర చూచినా ఏమున్నది గర్వ కారణం, నరజాతి చరిత్ర సమస్తం పర పీడన పరాయణత్వం' అని ఈ గీతంలోని గతి తార్కిక భౌతిక వాద దృక్పథం స్పష్టంగా కనిపిస్తుంది. భారత జాతిని మరు

పోని మానవ జాతి దృక్పథం నవ్య సంప్రదాయ వాదులది. నరజాతి చరిత్ర సమస్తంలోని మన జాతి చరిత్ర గతార్థంగా ప్రత్యేకమయి వారు పక్షీయులు భావిస్తారు. అంతేకాదు మరి వీరికి 'love of Mother country' జీవితానికి 'art and poetry' అక్కర లేదు. Unnecessary' అని అంటారు. నవ్య సంప్రదాయ వాదులది లౌకికంగా జాతీయ వాద దృక్పథం. పర్యంతంగా విశ్వనాథ దృక్పథం. అందుకనే గురజాడ వారు 'ఎల్ల లోకము లొక్క యిల్లై వర్ణభేదం ఎల్ల కల్లై, వేల నెరుగని ప్రేమ బంధం, వేడుకలు కురియ' మతము లన్నియు మాసి పోవును, ప్రేమ యన్నది నిలిచి వెలుగును, అంత: స్వర్గ సుఖంబు లన్నవి అవని విలసిల్లున్' అని అంటారు.

'నవ్య సంప్రదాయ వాదుల జీవన దర్శనం భౌతిక స్థాయిలో మొదలై ఆధ్యాత్మిక స్థాయి వరకు వ్యాపించి ఉంటుంది. వారి దృష్టిలో సాహిత్యం భౌతిక ఆధ్యాత్మిక క్షేమాలకు వారధి. సమాజానికి అంగాంగమైన సాహిత్యానికి కూడా స్వతంత్ర ప్రవృత్తి ఉండాలని నవ్య సంప్రదాయ వాదుల కోరుతారు. భారత స్వాతంత్ర్యోద్యమం జాతీయ దృక్పథంతో వెలువడితే నవ్య సంప్రదాయ సాహిత్యోద్యమానికి జీవితాన్నిచ్చింది. ఈ సాహిత్యోద్యమం ఆధునిక సాహిత్యానికి ఒక కొత్త జీవితాన్ని ప్రసాదించింది. అని చెప్పవచ్చు.

భారతీయ భాషా సాహిత్యాలలో అభ్యుదయ విప్లవ ధోరణులు, ఉద్యమాలు నేడు వెనక బడ్డాయన్న

సత్యం మనకు తెలుసు. ఈ నాడు 'పోస్ట్ మోడర్నిజమ్' (Post modernism) ఉద్యమ స్ఫూర్తితో ముందుంచి వేస్తున్నాయి. అంటే అభ్యుదయ కవిత్వానంతర ధోరణుల ఆధునిక దృక్పథంతో భారతీయాత్మను, భారతీయతను అంటే జాతీయతను, జాతీయ జీవన ధర్మాన్ని, జీవన తత్త్వాన్ని దర్శించి వ్యాఖ్యానించి చెప్పే ప్రయత్నం చేస్తున్నాయి. ఇదే సమయంలో జాతి అంతర్జాతీయ దృక్పథం, జాతీయ దృక్పథం కంటే విశాలమయినదనీ, ఉన్నతమైనదనీ, ఉపాదేయమనీ వ్యాఖ్యానించిన అభ్యుదయ వాదం నేడు ప్రపంచంలో పునర్విమర్శకు గురి అవుతోంది. జాతీయమైన అస్తిత్వం లేనిదే అంతర్జాతీయంగా గుర్తింపు కలుగదం లేదు. ప్రతి దేశం, తన జీవన విధానానికి, సంస్కృతికి తాత్త్విక చింతనకు అనుగుణంగా మలుచుకొని తన వ్యక్తిత్వాన్ని ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. మానవుని స్వేచ్ఛ ఒక రాజకీయ, ఆర్థిక, సామాజిక సిద్ధాంతం వలన రాదని, అతని ఆధ్యాత్మికత లేదా తాత్త్వికమైన జీవన వికాసానికి ఏర్పడే స్వాతంత్ర్య వాతావరణానికి కల్పించే రక్షణ వల్లనే ఏర్పడుతుందని గుర్తించగలుగుతున్నారు. ఇటువంటి సమాజాన్ని ప్రపంచంలో పునర్నిర్మింప చేయటానికి ఏదేశానికాదేశం లేదా ఏ ప్రాంతానికా ప్రాంతం వ్యష్టిగా కృషి చేస్తూ సమష్టిగా జగతి యొక్క శ్రేయస్సుకు పాటుపడాలనే భావం ప్రపం

శమంతటా నేడు ప్రజ్వలిస్తోంది. ఈ భావమేమీ సంకుచితం కాదు. ప్రపంచ అస్తిత్వాన్ని రక్షించే విశ్వ వ్యాప్త మయిన భావం. ఈ నాటి కాలంలో జీవిస్తున్న రచయితల కిది కొత్త ఊపిరి, కొత్త ఉత్సాహం అని చెప్ప వచ్చు. నా జాతికి, నా సంస్కృతికి, నా భారతీయతకు, నా అస్తిత్వానికి, నా అనుభూతికి, నా అభివ్యక్తికి, నా దర్శనానికి, సాహిత్యానికి ఉన్న సంబంధాన్ని, నా సాహిత్యం అంటే నేను చెప్తున్న సాహిత్యం నాతో చెప్తున్న వారి సాహిత్యం కూడా మనం చెప్పాలి. సాహిత్యం అంతర్జాతీయ వికాసానికి ఎలా దోహదం చేయ గలదో అన్న ఆలోచనని ప్రతి భారతీయుడు చేయ గలగాలి. ఇది అత్యంత ఆధునికమైన ధోరణిగా పేర్కొన వచ్చు.

నేటి యువతరం సాహిత్యంలోని అంతర్గూఢంగా ప్రవహించే జాతీయ శక్తిని అన్వేషిస్తోంది. అంతర్జాతీయ అవగాహనకు తన జాతీయమైన అస్తిత్వం ఒక బలమైన సాధనం కావాలని యత్నిస్తోంది. ఆధునిక సాహిత్య చరిత్రలోని ఈ నవతరం వారు తాము నిర్వహించ వలసిన పాత్రను సంఘటితంగా సాగించాలని ప్రయత్నం సాగుతోంది. 1987 లో ప్రచురించిన 'భారతీయ కవిత్వాంతర ధోరణులు' అనే వ్యాస సంకలనం ఈ చైతన్యాన్ని కొంత సంప్రతీకరించిందని చెప్పవచ్చు. 1989 లో

నిర్వహించిన నవ్య సంప్రదాయోద్యమం' మీద ఉపన్యాస వ్యాస పరంపర ఈ ఉద్యమ ప్రచారానికి మరో ముందడుగుగా చెప్పవచ్చు. ఇదే సంవత్సరంలో స్థాపించబడిన 'మానవ వికాస రచయితల సంఘ స్థాపన' ఈ దశలో మరికొంత పురోగతిని సాధించిందని చెప్పవచ్చు.'41

# రెండవ అధ్యాయం - పాదసూచికలు

1. వేటూరి ఆనందమూర్తి గారి వ్యాసంలోని మున్నుడి, సి.నా.రె. సాహిత్య సమాలోచన ; పు : 20.
2. నారాయణ రెడ్డి. సి. 1989 పు. 2. ఉదాహృతం.
3. తిలక్, 1984 ; అమృతం కురిసిన రాత్రి పు:149. 1968 (ద్వి.ము.)
4. Eliot, T. S. Traditional and 10 Individual Talent (వ్యా)
5. నారాయణ రెడ్డి, సి. 1989 పు. 6 ఉదాహృతం.
6. సీతారామా చార్యులు, కురుగంటి ; 1942 ద్వి.ము. పు. 242.
7. నారాయణ రెడ్డి, సి. 1989 ఉదాహృతం, పు : 7.
8. కురుగంటి సీతారామాచార్యులుగారి ఉదాహృతం ; పు - 242
9. కర్ణాలంకార సంగ్రహము - సంగ్రహము పు : 122 (ద్వి.ము.)
10. నారాయణ రెడ్డి, సి, 1990 (ద్వి.ము) ; పు : 9.
11. కృష్ణకుమారి, నాయని ; 1979 ; 1900-1947 మధ్య తెలుగు కవిత్వం. : పు : 2.
12. రామిరెడ్డి, ముకురాల ; 1982 తెలుగు సాహిత్యంలో వివిధ ధోరణులు - (వ్యా) - పు..
13. సుబ్రహ్మణ్యం, జి.వి. ; 1989 - నవ్య సంప్రదాయ కవిత్వోద్యమం; - విశ్వనాథ సాహిత్య వ్యక్తిత్వం ; పు : 42
13.a. ,, 1989 ; సాహిత్యంలో ... పు. 460-463
14. సుప్రసన్న, కోవెల ; 1987 ; అభ్యుదయ క. ధోరణులు ; పు : 89
14.a. సుబ్రహ్మణ్యం జి. వి. ; 1989 - నవ్య సంప్రదాయ ... విశ్వనాథ సాహిత్య వ్యక్తిత్వం పు. 165
15. భీమయ్య, రేమెళ్ళ 1987 " " పు : 58
16. సుప్రసన్న, కోవెల ; 1987 " " పు : 81

17. సుబ్రహ్మణ్య, కోవెల ; 1987 అభినవయుగ క. ధోరణులు. పు: 91

18. " పు: 89

18a. సుబ్రహ్మణ్యశాస్త్రి, జి.వి: " 1991; పు. 327 – 329 ". సా.చ. "

19. అప్పారావు, పి. యస్ 1967 తెలుగు నాటక వికాసం పు: 343

20. " " " " " పు: 346.

20.a. సుబ్రహ్మణ్యశాస్త్రి, జి.వి.; 1991; సాహిత్యంలో చర్చనీయాంశాలు, పు. 321 to 331

21.b నరసింహాచార్యులు, డి; – The literary Context in 346-34[illegible]
A Dhvanyalok quarterly,
Vol. XXIV; 304 పు: 16.

22. నగేంద్ర, 1985 రససిద్ధాంతం; పు 362-363.

23. సుబ్రహ్మణ్యశాస్త్రి, జి.వి. 1991 ; సాహిత్యంలో చర్చనీయాంశాలు పు: 52

24. " " 1961 వీరరసము .. పు: 52

25. " " 1961 " పు: 54

26. " " " " పు: 55

27 కావ్య ప్రకాశము [illegible] పు: 25

28. సుబ్రహ్మణ్యశాస్త్రి, జి.వి. 1980 రసోల్లాసం : పు: 107

29. " " 121-122

29.a " " 1991 సాహిత్యంలో చర్చనీయాంశాలు పు. 378

29.b పు. 382-385

30. సంపత్కుమారాచార్య, కోవెల; 1987 అ.క.ధో. , పు: 255

31. రామకోటి శాస్త్రి, కేతవరపు, విమర్శిని 1. భావకవిత్వ విమర్శ: పు:

32. మండేశ్వర రావు, వడలి ; 1984, సాహిత్యం: విమర్శ: పు: 76.

33. నారాయణ రావు, వెల్చేరు ; 1978 తెలుగులో కవితావిప్లవాల స్వరూపం ; పు: 176.

33.a. సుబ్రహ్మణ్యశాస్త్రి, జి.వి ; 1991 ; సా.చ. పు. 481; 482.

34. సుబ్రహ్మణ్యశాస్త్రి, జి.వి. – Theory of literature పు: 109.
సా. చ. లో ఉదాహృతం

35. రామకృష్ణహాన్, సాందు; 1986; పెరెస్త్రోయికా (తె.అ); పు: 24.

36. సత్యనారాయణ, విశ్వనాథ; 1977; కిన్నెరసాని పా. ; పు.

37 శ్రీ వివేకానంద సంభాషణములు - రామకృష్ణ మఠం ; పు 101

38. నగేంద్ర ; 1985, రస సిద్ధాంతం, పు 389-390

39. సుబ్రహ్మణ్యం, జి.వి.; 1991; సాహిత్యంలో చర్చనీయాంశాలు
పు: 486-488.

40. సత్యనారాయణ, విశ్వనాథ; మహాత్తి; నేను - నా
పాంతికోళ్ళ రచనలు - పు: 21.

41. సుబ్రహ్మణ్యం, జి.వి.; 1991, సాహిత్యంలో చర్చనీయాంశాలు (125 నుండి - 134 వరకు.)
కాలముగుంచి రంగాల ప్రయోజనం
పు: 516-520

38.a. అప్పారావ్. పి. ఎస్.; 1967; నాట్యశాస్త్రము, పు. 227, 228
229

# నవ్యసంప్రదాయం

# కావ్యప్రక్రియలు

## 1. నవ్య సంప్రదాయం - చారిత్రక కావ్య ప్రక్రియలు:

'చారిత్రక ప్రక్రియతో నవ్య సంప్రదాయ యుగంలో సమగ్ర చైతన్యానికి కలిగించాయని చెప్పవచ్చు. చారిత్రక కావ్యాలు, చారిత్రక నవలలు, చారిత్రక నాటకాలు ఇలా ఎన్నో రావడం జరిగింది. అందులోను 'చారిత్రక మహా కావ్య' ప్రక్రియ ఈ నవ్య సంప్రదాయోద్యమానికి ప్రయోగ గౌరవాన్ని కల్పించింది. నవ్య సంప్రదాయోద్యమ తాత్త్విక సూత్రాన్ని, రసధర్మాన్ని, సామాజిక ప్రయోజనాన్ని సంతరించుకొని సముద్భవించిన సాహిత్య ప్రక్రియ చారిత్రక కావ్యం! సామాన్యంగా చారిత్రక కావ్యంలో చరిత్ర, కావ్యత్వం సంగమించి ఒక ప్రక్రియగా రూపొందుతాయి. అయితే చరిత్ర యథార్థ ప్రమాణ మూలం కదా! చారిత్రక కావ్యం అలా కాదు. ఇది కళా ప్రమాణ మూలం. జరిగిపోయిన రోజుల్లో జీవితం ఎలా ఉందో చరిత్ర చెప్తుంది. చారిత్రక కావ్యం అలాకాకుండా గత జీవితాన్ని వర్తమానానికి అనువుగా వ్యాఖ్యానిస్తుంది. చరిత్ర జరిగిన విషయాన్ని చెప్పటానికి ప్రయత్నం చేస్తుంది. అది నీతిని చెప్పదు. చారిత్రక కావ్యం అలా కాదు. అది నీతిని చెప్తే జగతికి ప్రగతి మార్గం సూచిస్తుంది. చరిత్ర ఏ జాతికైనా గతంలో జరిగిన విషయాలను సింహావలోకనం చేసుకోవటానికి పనికి వస్తుంది. చారిత్రక కావ్యం మేల్కొల్పి జాతి తనను పునరుద్ధరించుకోవడానికి తోడ్పడుతుంది. అది

చెప్పవచ్చు. చరిత్ర రచనా విధానం వేరు. కావ్య రచనా విధానం వేరు. చరిత్ర రచనలో రచయిత ఎంతటి కళా సౌందర్యాన్ని నింపి రాసినా అది కావ్యం కాలేదు. అలాగే కావ్యం ఎంతటి సత్య నిష్ఠను ప్రకటించినా అది చరిత్ర కాదు. చారిత్రక కావ్యం రాయాలను కున్న కవికి ఒక చరిత్రాంశాన్ని కళామయంగా రాద్దామన్న ఆకాంక్ష కంటే తాను చెప్పాలను కున్న విషయాన్ని వస్తువు ద్వారా జాతికి ఒక కొత్త సందేశాన్ని ఇవ్వాలని అభిప్రాయం బలంగా ఉంటుంది. కవి మొదట తాను తీసుకున్న చారిత్రక అంశాన్ని కావ్యవస్తువుగా మలుచు కుంటాడు. చరిత్ర కంటే చారిత్రక కావ్యానికి అనుభవాన్నిచ్చే ఆలోచనా శక్తి ఎక్కువ. జీవిత తత్త్వాన్ని వ్యాఖ్యానించే వివేచనా శక్తి ఎక్కువ.

భారతీయ సాహిత్యాలలో ఆదిలో చరిత్రకు సంబంధించిన సాహిత్య ప్రక్రియలు పురాణాలు, ఇతిహాసాలు, ఇందులో పురాణం, మానవ జాతి వికాసాన్ని దార్శనిక దృష్టితో వ్యాఖ్యానిస్తుందని చెప్పవచ్చు. ఇతిహాసం రాజుల వంశాలను, వీరుల జీవిత గాథలను సత్య దృష్టితో చిత్రిస్తుంది. కావ్యం కూడా ఇతిహాసం లాంటిదే. కాని కావ్యపరిధి పరిమితం. ఈ కావ్యం లోని వస్తువు చరిత్రకు సంబంధించినదైనప్పుడు అది చారిత్రక కావ్యం అవుతుంది. చరిత్ర శాస్త్రీయతని పొందాలి అంటే రచయిత ప్రతిభ, పాండిత్యం తో పాటు భావనా పటిమ అవసరం. ఇందుకు రసిక హృదయం, రసా

విపులంగా చెప్పాం. చరిత్రలోని ఒక సంఘటనను కాని, సన్నివేశాలను గాని భావనా పూర్వకంగా రూపొందించే రచనే చారిత్రక కావ్యంగా చెప్పుకోవచ్చు. మామూలుగా కావ్యంలో ఇతివృత్తం, నాయకుడు, రసం, అలాగే రచనా విధానం ప్రాధాన్యత వహిస్తాయి. చారిత్రక కావ్యాల్లో పై నాలుగు అంశాలే కాక దేశ, కాల పాత్రలు పోషించబడతాయి. ఫలితంగా ఆ చారిత్రక కావ్యం ప్రత్యేక గౌరవాన్ని పొందుతుంది. అంటే వస్తువు దేశ సంబంధిగా ఉంటుంది. నాయకుడు కాలానికి సంబంధించి, రసం పాత్ర సంబంధంగా పోషించబడుతుంది. చారిత్రక కావ్యం ఒక చారిత్రక ఘట్టానికి రస శిల్పాన్ని అలవరిస్తుంది. నాయక పాత్ర వల్ల ఆ నాటి సామాజిక ప్రయోజనం సాధించబడుతుంది. అంటే వ్యక్తిగా చిత్రీకరించబడుతున్న నాయకుడు సమాజంలోని సమష్టి చైతన్యానికి ప్రాతినిధ్యం వహించి, ఆ చైతన్యానికి సజీవ శక్తిగా మారిపోతాడు. వర్ణింపబడుతున్న నాయకుడు ఒక్కడైనా సాధారణీకరణం చెంది పాఠకుల హృదయాల రసీకృతమవుతాయి. అందువల్ల చరిత్రలో లేని కళానుభవం చారిత్రక కావ్యంలో ఉంటుంది. ఆ అనుభవం కోసమే అది పుడుతుంది. దానిలోనే అది జీవిస్తుంది. తెలుగులో మనకున్న చారిత్రక కావ్యాలను మూడు దృష్టులతో చూడవచ్చు. ఒకటి వస్తు కావ్యదృష్టి. రస కావ్యదృష్టి. తత్త్వ కావ్యదృష్టి. చారిత్రక వస్తు కావ్యాల

చరిత్రలోని ఘట్టాలు వర్ణించి చెప్పటం ప్రధానంగా ఉంటుంది. అంటే ఒక చారిత్రక పరిణామ సూత్రాన్ని తీసుకొని సమన్వయం చేస్తూనో, వ్యాఖ్యానం చేస్తూనో సన్నివేశాలను వరుసగా చేర్చి చెప్పడం ఈ చారిత్రక వస్తు కావ్య లక్షణం. మధునా పంతుల సత్యనారాయణ గారి ఆంధ్ర పురాణం, ముదిగొండ వీరభద్రమూర్తిగారి వందేమాతరం వస్తుకావ్య దృష్టితో చూడదగినవని చెప్పవచ్చు. రస దృష్టితో చూసే కావ్యం అంటే రసము ప్రధానమని తెలుస్తుంది. ఇందులో ఏక నాయకుడుగా ఉంటాడు. వస్తువు మాత్రం చారిత్రకం. నాయకుడు కూడా చారిత్రక నాయకుడే ఉంటాడు. రస పోషణకు ఇతను ఆలంబనం కాదు. దీనికి ఉదాహరణలుగా మనం దుర్భాక రాజశేఖర శతావధాని గారి రాణాప్రతాప సింహ చరిత్ర, గడియారం వేంకట శేష శాస్త్రి గారి 'శివభారతము' ఈ కోవలోకి వస్తాయి. ఇక మూడవదైన చారిత్రక తత్త్వ కావ్యం. ఇందులో వస్తువు కథ కోసం చెప్పబడదు, రసం కోసం చెప్పబడదు, చారిత్రక సన్నివేశం వెనక రచయిత దర్శించిన తాత్త్విక సిద్ధాంతం ఉంటుంది. ఇందులో కథాకథనానికి ప్రాముఖ్యం లేదు. కవి కథని కావ్య తత్త్వానికి ఎలా వ్యాఖ్యగా ప్రతీకగా తీర్చి దిద్దాడన్నది ప్రధానంగా చెప్పుకోవలసిన విషయం. ఇలాంటి వాటికి విశ్వనాథవారి 'ఝాన్సీరాణి' 'శివార్జునం' మొదలైనవి పేర్కొనవచ్చు.(1)

2. చారిత్రక వస్తు కావ్యం - ఆంధ్ర పురాణం.

దీనిని మధునాపంతుల సత్యనారాయణ గారు రచించారు. చారిత్రక కావ్యాల్లో ఇది వస్తు కావ్య విధానానికి చెందినదిగా చర్చించబడింది. ఆంధ్ర పురాణం అనగానే ఇందులో చరిత్ర, పురాణం రెండూ కనపడతాయి. ఇది 1964 లో వెలువడింది. (1954 లో మొదటి భాగం, 1964 లో రెండవ భాగం వెలువడ్డాయి) చరిత్రలోని సన్నివేశాలు మానవులకి ఆదర్శ ప్రాయంగా మారాలని అభిప్రాయం ఉంటుంది. మానవుడు పొందిన ఉన్నత పతన క్షీణ దశలను సమీక్షించడం వలన సంఘానికి నీతి బోధం అవుతుంది. అందువల్ల చరిత్రకారుడు గతంలోకి చూస్తూ పోతాడు. వాస్తవాలను సేకరిస్తాడు. చరిత్ర నాక క్రమంగా రచిస్తాడు. చరిత్ర గతాన్ని విలువ కట్టడానికి పనికి వస్తుంది. వర్తమానాన్ని చక్కదిద్దుకోవడానికి ఉపయోగ పడుతుంది. భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకోవడానికి తోడ్పడుతుంది. ఇదే విషయాన్ని 'రాంకే' ఇలా చెప్తారు.

"History has had assigned to it the task of judging the past, of instructing the present for the benefit of the ages to come". (a

'ఆంధ్ర పురాణము' అంటే ఆంధ్రుల చరిత్ర ఇందులో పురాణం చదువదగినదని అర్థం. మధునాపంతుల వారు ఆంధ్ర రాజుల చరిత్రలో వెలసిన రసవత్తర ఘట్టాలను కావ్య స్ఫూర్తితో చిత్రిం

చాలని భావించారు. దానికి 'పురాణం' అని పేరు పెట్టారు. ఆధునికమైన శాస్త్రీయ జ్ఞానంతో ఆంధ్ర పురాణాన్ని ఒక వీరగ్రంథంగా రాశారని అనిపిస్తుంది. ఆంధ్రుల పురాణ కాలం నుంచి సుప్రసిద్ధులైన ఆర్యావర్తనాన్ని, వారి వైదిక, ధర్మ మార్గ నిష్ఠాంశములనీ వారి జీవన ప్రతిపాదకమైన ఆంధ్రుల ఇతిహాసాన్ని వర్ణించే కావ్యం కాబట్టి ఆంధ్ర పురాణం అనే దాని పేరు పెట్టుకోవడం జరిగింది. ఆంధ్ర దేశ చరిత్రాత్మక కావ్యాలలో ప్రసిద్ధమైనది ఆంధ్ర పురాణమని పేర్కొనవచ్చు. ఇందులో ఉద్భవ పర్వం నుంచి నాయక రాజుల పర్వం వరకు తొమ్మిది పర్వాలుగా ఆంధ్ర చరిత్ర వర్ణించబడింది. కవి పురాణాలలో కనబడే మునస్పృథుని కథ తీసుకుంటాడు. కవి అతనిలో జీవాన్ని, సౌందర్యాన్ని, అతని భయాన్ని, ఆవేదనను చూపగలుగుతాడు. ఇది చరిత్రా? యదార్థమా? అన్న ప్రశ్న కన్నా ఒక సన్నివేశంలో మానవ హృదయ స్పందనకే ప్రాముఖ్యాన్ని ఇవ్వడం కనపడుతుంది. ఆంధ్ర పురాణంలోని పాత్రలన్నీ చరిత్రలో కనిపించేవారే. అందు చేత చరిత్రలోని సంఘటనలను అనుసరిస్తూ అవసరానుగుణంగా పాత్రలను తీర్చి దిద్దడం ఇందులోని విశేషం. చరిత్ర అస్పష్టంగా ఉన్న చోట కవి తన స్వాతంత్ర్యాన్ని చక్కగా ఉపయోగించుకున్నాడు. అంటే కాల్పనికమైన ప్రభావంతో తన సృజనాత్మకత ప్రకటించుకున్నాడు. చారిత్రక కావ్యకర్త, భావప్రధానంగా, సన్నివేశోచితంగా, ఉక్తి వైచిత్రి ప్రధానంగా కావ్యాన్ని నిర్మి

పాటించినా వస్త్వైక్యం, ప్రధాన రసపోషణం లేదు. విపులమైన కథా వివరాలు కలిగి ఉన్నందువల్ల దీనిని వస్తు కావ్యాలలో సర్వ శ్రేష్ఠమైనదిగా భావించవచ్చు. చరిత్రలోని సత్యనిష్ఠ, కావ్యంలోని రమణీయ వర్ణనం రెండూ మిశ్రమ రూపం దాల్చాయని చెప్పాలి. పురాణం లోని ఏకదేశమైన వంశాను చరితం లోని ఏకవాక్యత కూడా ఇందులో సంపాదించబడిం దని భావించాలి. కవిగారి మాటలను అనుసరించి

"నేను ఆంధ్ర పురాణము వ్రాయుటకు నాకు ఆదర్శ కల్పము రఘు వంశము, జాతీయోద్యము కాలమున వెలువడిన ఆంధ్ర పౌరుషము, ఆంధ్ర ప్రశస్తి వంటి కావ్యములు చారిత్రక వస్తు వర్ణనమునకు ప్రేరేపించినది" (2)

ఆంధ్రుల ఆంధ్ర జాతి క్రమ పరిణామం, ఆంధ్ర సంస్కృతి నాగరికతల క్రమ వికాసం, ఆంధ్రుల సామ్రాజ్య నిర్మాణాదులు లలిత కళలకు ఆంధ్రులు చేసిన సేవలు ఆంధ్రుల వాణిజ్యం మొదలైన అనేక విషయాలపై ఆనాటి చారిత్రకులు, కవులు తమ దృష్టిని కేంద్రీకరించారు. ఇలా ఆంధ్ర పురాణంలో ఆంధ్రుల చైతన్యం అంతా మన కళ్లకు కట్టినట్లు కవి ప్రకటించాడు. మధునాపంతుల వారు చరిత్రలోని ఘట్టాలను ఎన్నుకొనేటప్పుడు తగు జాగ్రత్త తీసుకున్నారు. అయితే చారిత్రక కావ్యాలలోని చరిత్ర ఘట్టాలను యథాతథంగానే గ్రహించాలన్న నియమం లేదు. వస్తువులోని ఔచిత్య పోషణ కోసం కొన్ని మార్పుల కావ్య కర్త చేయవచ్చు. సత్యనారాయణ గారు కూడా తమ

కావ్యంలో ఇలాంటి మార్పులు చేశారు. ఆంధ్రజాతికి ఆత్మ
మానం ఎక్కువ అని మధునాపంతుల వారు నిష్కర్షగా
చెప్తుంటారు. దానిని ఆంధ్రుల్లో స్థాపించాలని తలపడమే
ఈ కావ్యంలోని వస్తువుగా చెప్పొచ్చు.

"తప్పుల చింత వేల్పుల మదిం గరఁగించి మహాధ్వరంబునన్
యూపము కట్టుఁ జేసి పునరుద్ధతి నాయెడఁ బద్ధ యాపన
శ్రేపుడు - దేవరాతుఁడు - ప్రసిద్ధుఁడు - వీనిని జ్యేష్ఠుఁగా
నే పరికింపుమం బటి వయించితి 'సంహిత' బంధవాసనన్"

ఉదయ పర్వము - పు. 22

"అప్పటన్ మీ రితేఁడన్న; మీ రితని నెయ్యంబెంచి సౌభ్రాత్రము
పొగ వర్తింపుడు నేటి నుండి; తలవంపు లేరాని, సంసారమున్
నాతో గలుపన్ వోకుడి మైత్రి నుత్సాహ( వసందుడ్ మీయెడన్ దిక్కున్నె
ద్దగఁ బూజింపుడు వీని శ్రేయ సకలార్థ ప్రాగ్రభాగాధికున్"

ఉ. ప. పు. 22

తండ్రి మాటకు ఎదురాడని విశ్వామిత్రుని పుత్రులు దేవ
రాతుని గౌరవించారు. అయితే వారిలో మధ్య 'ఆంధ్రుడు'
మాత్రం తండ్రికి ఎదురు తిరగడం కనపడుతుంది.

"జనకుని మాట పైఁబడుము వచ్చిన నాచ్చిన నాత్మగౌరవ
స్వకృతి నైఁపటాని గుణశాలి - యుదాత్తము క్షాత్రధర్మమా
పనకే నాంద నోరువని పౌరుషవంతుఁడు వాంధ్రుఁడం
తట స్వైరవారియై పలికెఁ దండ్రి కనుంగవ జేవురింపగన్"

ఉ. ప. పు. 23

'శరణే యుండము తండ్రి! విప్రుని మనస్సే ల్లాంబు ద్రోహకే

వ్వారు కాదందురు ? కాని యెవర సత( జూపన్ క్షాత్రసంపన్నతాం
గురుతల్ నిల్పునె. ! ప్రాణ్ప( బాసుప్ప పయిం గూర్పుండగా జేసియు
ల్లిర ముద్రింతుము గాక ! లోని తల( పేలా దాచి మాటాడుటల్!"
ఉ.ఆ. పృ. 23

'తన యొడాదార్ప్రము పొంగులై చన్నులు చిందన్ స్వార్థమున్ వీడి ట్లి
తన దానంబున సార్థకోము బ్రతికింపన్ మున్ను బాసెడి, యా
డిన మాటన్ దిగనాడి, కల్పకక ...... నేడెం బ్రాప్తం బిపిము
నాతనగా : గట్టి భయిష్య పెత్తనము నాంధ్రుం డెట్లు బుగ్గించెడిన్?'
ఉ.ఆ. పృ. 23.

క్షాత్ర జాతి ధర్మ సంతానము గారి
యుగ్గ్రము బులు మన్న వళుడు సెంద;
బిరమ తపము( గొన్న బ్రాహ్మణులుగ మిమ్మ
గొలుచు కొందు - నేడ(ద నిలుపు కొందు.'

"జనకు నాదేవతలునకు( గాదనెడు నంత
గుండె కలవాడ(డ(గాను; లో(కులన నడంగి
క్షాత్ర ధర్మమ్మునకు విపక్షముల తెచ్చి
యుండ( గలవాడ(గాను; బోనంటి నిప్పుడ' ఉ.ఆ. పృ. 2:

"ఇకి మారరాడి, స్వతంత్ర భారతి స్వధర్మోప ... స్వప్నపా
ల్గొన( గాలాడక తండ్రి వీడి యనురక్తుల్ పొడటుల్ కొంద అ
ల్లిన వెన్నెడ(గ 'నాంధ్ర' నేత యిలు వెలలన్ మట్టి పెల్లింట(బా
అనయుం జేయుట నాంధ్ర దేవతయె పిల్పుం జేసె నే తీయుకన్" (107-112)
ఉ.ఆ. పృ. 24

పై ఘట్టంలో కన్య తండ్రి మాటను ఎదిరించి, ఆత్మాభిమానాన్ని ప్రకటించుకున్న ఆంధ్రుడు వర్ణించబడ్డాడు. అతడు నిరంకుశమైన ఆత్మాభిమానం పోకుండా బ్రతికాడు. ఆంధ్ర దేశాన్ని పౌరుషంతో స్థాపించుకున్నాడు. ఈ ఆంధ్రదేశ స్థాపనకు తండ్రిని సైతం వదలి స్వతంత్ర ప్రవృత్తితో తన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటాడు. పై పద్యాలలో ఆత్మాభిమానంతో పాటు క్షత్రియులకుండే పౌరుషం కూడా చిత్రింపబడింది. ఇక్కడ ఆంధ్రుల ఆత్మాభిమానం చిత్రించబడడంలో కవి తన జీవన దర్శనాన్ని దర్శింపచేశాడు. ఆంధ్రుల చరిత్రను రాష్ట్రీయాభిమానంతోనూ తీర్చిదిద్దారు.

ఆంధ్ర పురాణంలో శాలివాహన చక్రవర్తి చరిత్రను మధునాపంతుల వారు రచించారు. దీనిలో ఆంధ్రుల సాహిత్యాభిమానానికి ప్రతీకగా చిత్రించడం కనపడుతుంది. ఆంధ్రులలో భాషాభిమానంతో పాటు సంస్కృత సాహిత్యాభిమానం కనపడుతుంది. ఈ భాషాభిమానాన్ని వ్యక్తీకరించేది ఆంధ్ర పురాణం లోని వాఙ్మయ పర్వం. ఈ అభిమానానికి రాజ రాజ నరేంద్రుడు సజీవమైన ప్రతీకగా పేర్కొనవచ్చు. రాజ రాజు భారతోత్సవం, నన్నయ గతించిన తర్వాత ప్రకటించిన విషాదం నన్నయ నారాయణ భట్టుల మైత్రి చరిత్ర పుటలలో మనకు కనపడవు. ఆంధ్ర పురాణంలో కావ్యసృష్టితో పాటు లేనుతూ ప్రత్యక్షమవుతాయి. ఈ పర్వం చదివిన తెలుగు వాడు ప్రియ భాషా సాహిత్యాభిమానాలను మనసులో

స్థాయిలో భావంగా వర్ణించం చేయగలుగుతారు. కాకతీయ పర్వాన్ని ఆంధ్ర దేశాభిమానాన్ని ద్యోతకంగా చిత్రించడం ఆంధ్ర పురాణం లోని సంకీర్తన శిల్పం గణపతి దేవుని వర్ణనలో వస్తు ధ్వనిని సూచిస్తూ సమకాలీన దేశీయాభిమానాన్ని ధర్మాభిమానాన్ని ప్రకటించారు. కాకతీయులలోని దేశాభిమానాన్ని కాపయ నాయకులలో జాతీయాభిమానాన్ని విద్యానగర పర్వంలో ధర్మాభిమానాన్ని క్రమ వికాసాన్ని పొంది ఉన్నట్లు చిత్రించారు కవిగారు. అని సుబ్రహ్మణ్యం గారు పేర్కొంటారు.

"గణపతి దేవుని పటిమ
లనమున పాదుకొల్పిన జిలధి మానంబున్
ఘనము పొందె మెల్ల మెల్లగ
దన పొందె స్వదేశ జాతి ధర్మ ప్రశ్నలుల్" (కా.ప.12) పు. 22.

ఈ విధంగా అంతః శిల్పాన్ని పతాకగా నిలిపి రాయడం ప్రౌఢ కవులకు మాత్రమే సాధ్యమయ్యేది.

రుద్రమదేవిని తెలుగు రాణిగా మధునాపంతుల వారు వర్ణించారు. 'మగలకు మగంటిమి నేర్పు మగువ వాణి'గా కీర్తించారు. ప్రతాపరుద్రుడు ఆంధ్రుల అభిమాన వీరుడు. అతని వ్యక్తిత్వంలో దేశాభిమానం స్వాతంత్ర్యాభిమానం కలిసి పోయినట్లు కవి వర్ణించాడు.

'భరత ఖండంబు జిల్లించి పట్టి తెల్గు
పొల్లు తొలగింప మిగిలిన పోరులను
వాటముగ కొంచు కాకతీశ్వరుడు పెంపు
ఢిల్లీ రాజుల ప్రహారాల బల్లెమయ్యె' (ఆంధ్ర-కా.ప. పు.19

ప్రతాపుని విజయ వర్ణనలు తెలుగు పౌరుషానికి తార్కాణం.

పునః ప్రతిష్ఠా పర్వంలోని ప్రోలయ నాయకుడిని వీరరసానికి రూపు కల్పిన నాయకుడిగా చిత్రించారు.

'తెలుగు ధాత్రికి వీర కళ దిద్దిన ప్రతాప
రుద్రవల్లభుని తీర్పుల నెడయంగ
బయినేడుగడ తేమిఁ బిల్లటింపేడి మ్రగ్గ
పతులకు భీర భావపుష్టిఁ గఱపి
ప్రోవుండి సరగ గర్వమున బెబ్బులి గొంతు
గుప్పటం గొను యువకులను కూర్చి
తన పిన తండ్రి సంతాన రత్నము లైన
కాపయ ప్రముఖుల దాప్ప జూపి
యవన సేనాంబుధి మునింగి యుంగలార్చు
సవని సేత్తు పురాణ చంద్రాంకురముగ
ధర్మ సామ్రాజ్య మింత సముద్ధరించు మహిమఁ (బు
నాయకత మించెఁ బ్రోలయ నాయకుండు.' (పు.స.19). ఛ: 2

ప్రోలయ, కాపయ నాయకుల కోవానికి తరువాత వారసులు ముందుకు రాలేక పోయారు. కృష్ణానది తీరంలో తెలుగు రాజ్యాలు వెలిసాయి. ఆ రాజ్యాలను పాలించిన ప్రభువులను గురించి ఈ పర్వంలోని మధునా పంతుల వారు వివరించారు. పునఃప్రతిష్ఠా పర్వం జాతీయాభిమానానికి ప్రతీక అని చెప్పవచ్చు.

విద్యానగర పర్వం హిందువుల ధర్మ విద్యాభిమానాలను ప్రస్ఫుటం చేస్తుంది. హరిహరాయులు వైరంకుశ ధర్మ రక్షా దీక్షను

పూరించి ఆంధ్ర దేశాన్ని స్థాపించారు. తిమ్మరుసు నీతి విక్రమం ఆంధ్ర రాజనీతికి మచ్చు దర్పణం, ఆంధ్రుల శౌర్యాభిమానం చక్కగా వర్ణించబడింది ఈ పర్వంలో. నాయక రాజుల పర్వంలో ఆంధ్ర జాతిలో వెలుగొందిన కళాభిమానానికి ప్రతీక. ఈ విధంగా ఆంధ్ర పురాణంలో ఆది నుండి ఆంధ్ర జాతిలో క్రమంగా వికాసాన్ని పొందుతున్న అభిమాన దశావస్థలను ఆయా యుగ ప్రవృత్తులను ఆశ్రయించుకొని ఆవిష్కరింపచేసి అంతః సూత్రం, సమన్వయ సుందరంగా రచింపబడినది. ఈ ఆంధ్ర పురాణం చారిత్రక వస్తు కావ్యం. (23)

యామిజాల పద్మనాభ స్వామి గారు 'ఆంధ్ర పురాణము' గురించి చెప్తూ దీనిని ఉదాహరించారు.

'మానవుని జీవితము మేలైన కబ్బు,
మంచి సత్కవి యేలిన యందు పాత్ర వాకిలి
యొక మహా కావ్యమౌను, నది సుకవి జాల
కావ్యతా సిద్ధి కొక్క సోపానమేరా చాల' సా.వ : పు. 38 సం. 62

పై పద్యం కావ్యకర్త హృదయాన్ని ఆవిష్కరిస్తోంది. ఇది మహనీయ కావ్యం, మహా కావ్యం. ఇది ఆంధ్ర చరిత్రను నవీన పురాణప్రక్రియలో చెప్పిన చారిత్రక మహా కావ్యం. నవ్య సంప్రదాయ యుగ చైతన్యానికి కవి అందించిన జాతీయ ఇతిహాసం.

వందేమాతరము:

ముదిగొండ వీరభద్రమూర్తి గారు 1806-1906 వరకు జరిగిన స్వాతంత్ర్య సంగ్రామాన్ని వందేమాతరం అనే చారిత్రక వస్తు కావ్యంగా రచించారు. ఇందులో వీరు పద్దెనిమిది (18) ఖండాలు రచించారు. మహాభారతాన్ని స్ఫురింపజేలా రాయడం కవిగారి అభిప్రాయంలా తోస్తుంది. ఇందులో బెంగాల్ కరువులలో ప్రజల దుస్థితిని అద్దం పట్టినట్లు వర్ణించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని కుటుంబ జీవితాన్ని, ప్రాణాన్ని త్యాగం చేసిన వారికి కవి శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్ర్య సమరంలో పరోక్షంగా జాతిని ఉత్తేజపరచిన రామకృష్ణ పరమహంస, దయానంద సరస్వతి, వివేకానంద మొదలైన జాతి చైతన్య కారులను ప్రస్తుతించారు. రవీంద్ర, అరవింద, బంకింబాబు వంటి కవిశేఖరులను కీర్తించారు. ఆనాటి ప్రజల జీవనాన్ని, త్యాగశీలతను కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమ ఉజ్జ్వల ఘట్టాలను చరిత్రకారుల లాగా తేదీలు, దస్తావేజులతో కాక కల్పనలతో తీర్చిదిద్దడం ఈ కవి ప్రత్యేకత.

వందేమాతరం లోనిది ఇతి వృత్తం నేల మీద నిలదొక్కుకొన్న ఉన్న చరిత్ర. అందువల్లనే ఇందులో వాస్తవికతతో పాటు యథార్థ కథనం కనిపిస్తాయి. యథార్థ కథనం అవడం వల్ల ఎక్కువ కల్పనలు కాకుండా అంటే కార్యాత్మకం కనక పరాయి పాలనను ప్రతిఘటించాలనే ఉత్సాహం ఎక్కువగా కనపడుతుంది. ఈ

ఆవేదన్ని, ఉత్సాహాన్ని రెండుకున్న కార్పొరేటర జీవితాలలోని సంఘటనలు, సన్నివేశాలు, వారి ఉద్వేగాలు సమకాలీన జాతీయ ఉత్తేజపరుస్తాయి. ఇది యథార్థ చిత్రణం కావటం చారిత్ర-జ్ఞానం ఉన్న పాఠకుడికి చదివేకొద్దీ మనోజ్ఞంగా తోస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

ఈ కావ్యంలోని పాత్రల చరిత్రలోకి దిగజారకుండ సమస్మృతి పథంలో మెదులుతూ - మనల్ని ఉత్తేజపరుస్తూ ఉంటాయి. వారంతా వ్యక్తులుగా కాకుండా నాయకులుగా కనపడతారు. ఇందులోని వర్ణనలు వాస్తవికతా ప్రతిబింబాలు. ఉద్యమ కాలంలో కాకుండా ఆ తరువాత కాలంలో ఉద్యమ స్ఫూర్తిని తనలో నిలుపుకొని దేశప్రజలలో నింపేందుకు చేసిన అపూర్వమైన కృషి ఫలం వందేమాతరం.

"ఎవడా చెప్పెడి వాడు భారత జనం ఇన్నేండ్లో నిర్మాణ వలెన్
స్వతంత్రో పాలన సల్పుకొనుటకు నా సర్వజ్ఞ దుజ్ఞ్యండయా
యవని స్తుగలకత్తు రేఖలకు జీర్ణోద్ధారణం చేసి
నె విశ్వారింపజేసిన భారతమున్ గురించి యీ ఆర్యోక్తి ప్రల్లదమా."
— స్వాతంత్ర్యసం.. పు. 253

పై పద్యంలో భారతీయుల జాత్యహంకారాన్ని ఆవిష్కరించే దేశభక్తి కనపడుతుంది.

"భారతీయ జనుల స్వాతంత్ర్య దీక్ష
మారాడుదాడికిగన మాకుతో నెనసె
భారత హృదయంబు పుల్లకించినది
సిరులతో మాతృ గీతిక పెల్లి విరిసె

భారతీయ ప్రజాభావ కుందనముల
స్వాతంత్ర్య సముపేక్షణల దగ్ధయజ్ఞ"

బానిసత్వాన్ని భరించలేని భారతీయుల స్వాతంత్ర్య ఆకాంక్ష, దీక్ష భారతీయుల హృదయాలను సాక్షాత్కరింప జేశారు కవిగారు.

## 3. చారిత్రక రసకావ్యం - రాణాప్రతాపసింహచరిత్ర: 1933

చారిత్రక రసకావ్యాలను నిర్మించిన వారిలో దుర్భాక రాజశేఖర శతావధాని గారు ప్రముఖులు. భారతీయులలో స్వాతంత్ర్యం, వ్యక్తి గౌరవం, భాషాభిమానం, దేశగౌరవం మొదలైన ఉదాత్త గుణాల వ్యాప్తి కోసమే దుర్భాక రాజశేఖర శతావధాని గారు ఈ రసకావ్యాన్ని చేపట్టారు. హైందవ జాతి స్వాతంత్ర్యానికి కృషి చేసిన వాడు రాణాప్రతాపుడు ధర్మరక్షణార్థం స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. హైందవుల నందరిని ఒక త్రాటిపైన నడిపించి విజయానికి కారకుడుగా నిలిచినవాడు రాణా ప్రతాపుడు. ఈ రాణా ప్రతాప సింహుని జీవిత గాథను ఇతివృత్తంగా తీసుకొని రసకావ్యంగా దుర్భాక వారు తీర్చిదిద్దారు.

భారతం పూర్వకాలం కథను చెప్తుంది. అందులోని ధర్మం మాత్రం మన జాతికి సంబంధించింది. అందులోని విషయం ద్వాపర యుగంలోనిది, మన సమకాలీన పరిస్థితులతో సంబంధం లేనిది. ప్రతాప సింహ చరిత్ర మన పూర్వీకులతో మన పరిస్థితులను కూడా చెప్తుంది. అక్బరు చక్రవర్తితో ఇరవై సంవత్సరాలు యుద్ధం చేసి కొండ గుట్టలలో నివసించి తిండికి మొహం వాచి దైవకృపతో మళ్లీ స్వాతంత్ర్యాన్ని సంపాదించిన మహా పురుషుడు రాణా ప్రతాపుడు. ధర్మ బంధుల కన్న ఆయన ఎక్కువ వాడు.

విశ్వనాథ పీఠికలో ఈ గ్రంథాన్ని గురించి స్వతంత్ర జాతి స్మృతి గ్రంథం వంటిది అని పేర్కొన్నారు. రాణాప్రతాపుడే గాంధీ

మహాత్మునికి పోలికలు కనపడతాయి. భారత జాతికి గల స్వాతంత్ర
ఆకాంక్ష సమస్య అప్పుడు, ఇప్పుడు ఉన్నది. రాణాప్రతాపుడు
కత్తితో పోరు సలిపితే మహాత్ముడు చేసింది కత్తి లేని పోరు.
ఈ విషయాన్ని అధునిక కవి ఒకడు

'కత్తి కదల్చ లేదు విశిఖాలు విదల్చను లేదు
గాండీవం ఎత్తను లేదు ~~...~~ ఏ క్రియ జయించితో
నరమాంస పోరాటోన్మత్తుల' అని కీర్తించారు

ప్రతాపుడు అక్బరును జయించాలని ఉద్దేశంతో యుద్ధం చేసినట్లు కనపడదు. పౌరుష శక్తితో గెలవలేనని ఆయనకు తెలుసు. కాని ప్రతాపుడు చేసిన యుద్ధం కేవలం ధర్మం కోసమే. భారత జాతీయ ధర్మం పరులకు లొంగి పోదు. తప్పబో దు. అది ఋజువు చేయడానికి యుద్ధం చేశాడు.

'కాన విజయంబు ముఖ్యంబు గాదు మనకు,
ధర్మ నిర్వాహణంబు కర్తవ్యమిప్పుడు!' ఇది ప్రతాపుని

అభిప్రాయం. మహాత్ముని సత్యాగ్రహానికి, ఆ నాటి ప్రతాపుని యుద్ధ ధర్మానికి భేదం లేదు ప్రతాపుడు ఆలు బిడ్డల కడగండ్లు చూపి అక్బరుకి తన లొంగుబాటు సూచిస్తూ ఉత్తరం రాయడం జరుగుతుంది. ఆ సందర్భంలోని

"చెప్పుము చిత్తమిప్పుడిది (ఢీ)కొనలేక జగద్ధరుండునా
యప్పు ప్రతాపదేవుని మొఖంబు రమాంబున ఇంద్రబింబమం
గొప్పది వెన్నెలల్లలరు మత్తమమారా తరవారిలెక్క తా
నిప్పటి యల్ల పాయక రమాంబు ము సు. ది వెల్లబేశెరా!"

"శ్రీ ప్రతాపదేవ" - ఇందులో రసధ్వని వేయి మూర్తుల రూపు గడుతోంది. ఇది అంటూ విశ్వనాథ ఇలా పేర్కొన్నారు.

"హృదయము నుండి వచ్చిన భాష యనగా నిది.
వట్టి యక్షరములుగా, మాటలుగా గనిపించుట
గాక ప్రతాపుడుగా మూర్తి గట్టిన వృద్ధసింహాని
స్వాతంత్ర్యాభిలాష యంతయు ధర్మవీర రసమంతయు
ఈ మాటలలో నున్నది. ఇట్టి రచన మహాకవులే
చేయ గలరు" (3)

ప్రతాపుని చరిత్రలో అంగిరసం స్వాతంత్ర్య వీరం కనుక ప్రధానంగా చరిత్రను చెప్తున్నప్పటికీ వీర రస ఘట్టాలను సమయోచితంగా రసపోషణతో నిర్వహించడం కనబడుతుంది. పృథ్వీరాజు సంయుక్తనెత్తుకొని పోవడం అల్లాయుద్దీనుతో రస ప్రతుల యుద్ధం ఆఖరు సంగ్రామసింహుల పోరు మొదలైన ఘట్టాలలో రౌద్ర వీర రసాలు ఉదాత్తంగా పోషించబడ్డాయి.

ఈ ఘట్టాలన్నీ రాణా ప్రతాపసింహ చరిత్రకు పూర్వ రంగాలు భావి సింహాలు ప్రాణాలనైనా స్వాతంత్ర్యానికి అర్పిస్తారని పలుకుతాడు.

'కంఠమున ప్రాణవాయువుల్ గల్గుదాక
ముందునకె గాని వెనుక వైపునకు జూడ
మరుల కరవాలములు ఘోరసమరంబు లెన్నో
కంఠముల్ కొంగ విడిచిన కాలమందు'.

ఈ పద్యంలో చరిత్రతో పాటు సమకాలీన జాత్యు ద్బోధకం కూడా ధ్వనిస్తోంది. చారిత్రకాంశాలను తీసుకొని సమకాలీన సామాజిక స్పృహతో కావ్యాలను ఇలా రాయడము నవ్య సంప్రదాయ కవుల లక్షణంగా గుర్తించవచ్చు.

ఖిల్జీ నాయకుడగు 'భీమసింహు' 'వీరరస వార్ధియయి ఉవ్వెళ్ళుగా యుద్ధరంగంలో ప్రవేశించాడు. ప్రతాపుని స్వాతంత్ర్య దీక్షను వర్ణిస్తూ కవివాణ్ణాని గారు 'స్వాతంత్ర్య లక్ష్మికై విశాల సేవలను జీవితములను పెంచి పెట్టినాఁడు' అనడంలో సమకాలీన సంఘస్థితి మనసుకు ఎరుక అవుతుంది. ప్రతాపసింహుని యుద్ధం వీరరసానికి ఆయువు పట్టు.

'పోరియై తాఁకెడు రాజపుత్రుల ఖలుంబుల్ ఘుమఘుమావర్తని
రదముల్ గాఁగ ఖిలా ప భూవరుఁడు పక్షుల్మీఁదు గాఁగ లక్ష
ప్రద సర్గాంబులు మంటలాతీగా మొంఖిల్జీ వీరాసుల్
గనులై రాల్ప మురుస్యా సైనికులు మగ్గుక సూపుఁ ఖై
కాలమొదల్కై వికటించగా రణరంగాన్నే వలతి వేయుచుని కర్ణ సింహారుల ప్రతాపునికి ఘోరికోల్పుతాడు. అప్పుడు ప్రతాపుడు తండ్రితో

"అదంతే! సమకట్టి కొల్చెగల సేనాధీశ్వరుల్ ప్రాతికూ
లిన నీ శ్రీకంటకుఁ ద్రోసి సేనేటులు హాస్పఘూంటు వేడంగనీ
రుసు మొవాడ్చుటు శౌర్యలక్ష్మి రణముంబున్ మున్నే పాలమ్మైతి
నని గాంచించెద శత్రులంబుకుయెదన్ బాణంబు లక్షించెదన్"

అని ప్రాగల్భ్యాన్ని ప్రదర్శిస్తాడు.

ప్రతాపుని భార్య పరమేశ్వరి 'నానా విధాల భర్తకు సతి

పోయెను ఆమె భర్తను మాని.

'అది పోయెను తండయుండు మన్మదిగి తెలియ
వలయు నని యుంటి యక్కట కతని జోడు
పరమ కృప తోడ నాన తీవలయు భార్య
ఎప్పుడగునో భారతదేశ మెప్పుడగునో!'

అని అడిగిన ధీరహృదయురాలు. ఈ వాక్యంలో ప్రశ్నించడమంత ధిక్కరించిన ధ్వనులు తోస్తుంది.

ఈ గ్రంథం ఇంచుమించుగా 1900 పద్యాలతో ఆయిదు ఆశ్వాసాలు కల కావ్యం వస్తు గౌరవంలో రససంపత్తిని, గ్రంథ విస్తృతిని ఆకారంలో వెలువడుతున్న కావ్యాలలో దీనికి ప్రముఖ స్థానం ఉంది. రాణి ప్రభృతుల దేశభక్తి, భిల్లవీరుల స్వామిభక్తి వారి మాతృదేశోద్ధరణ దీక్ష సమకాలిక భారతీయులకు ప్రేరకంగా ఉంది. అప్పటి వాడి ఆయుధ ప్రతాపుడు శాంతిని నడిపించుచున్న గాంధీ మహాత్ముడుగా తోస్తుంది. వీరులంతా స్వాతంత్ర్య సమరంలో పాల్గొనే యువకులుగా గోచరించడాన్ని గమనిస్తే జాతీయోద్యమ స్ఫూర్తి కవిపై ప్రభావం వేసిందని చెప్పవచ్చు. ఇటువంటి చారిత్రాత్మకమైన వీరరస ప్రధాన కావ్యాల ఆంధ్ర వాఙ్మయానికి క్రొత్త. అంటే నవ్య సంప్రదాయోద్యమ యుగ చైతన్యంతో పుట్టినవిగా చెప్పాలి. ఈ నవ్య సంప్రదాయ కావ్య యుగంలో ఆ యుగ చైతన్యానికి చారిత్రక కావ్యాలతో ఎంతో దోహదం చేకూరిందనేది వాస్తవం.

యాంధ్రులను పేరు ఖండ ఖండాంతరముల
వ్యాప్తి చెల్లరు శిరముల (దాల్చు) గాక! అని
దుర్భాక వారు చెప్పడం ఆంధ్రులంతా సంతోషించదగ్గది.

శతావధాని గారు ప్రతాపుని వీరరసానికి రూపు గట్టిన నాయకుడిగా చిత్రించారు. ఉప్పరుని ప్రతి నాయకుడిగా చిత్రించడంలో కూడా ఎంతో నైపుణ్యాన్ని చూపించారు. కవి ప్రతాప సింహునితో తాదాత్మ్యం వహించారు. చక్కని చారిత్రాత్మకమైన ఇతివృత్తాన్ని తీసుకుని సమకాలీనానుకూలమైన నాయకుడిని సంపాదించుకొని ఉదాత్త చరిత్ర కావ్యాన్ని చక్కని రస స్ఫూర్తితో తెలుగు జాతికి కానుక ఇచ్చిన కవిశేఖరులు దుర్భాక వారు అని కడియాల రామమోహన్ రాయ్ అంటారు.(4)

శివభారతము: 1948

శివభారతాన్ని గడియారం వేంకట శేష శాస్త్రిగారు 1943 లో రాశారు. సనాతన ధర్మ పునరుద్ధరణకు కంకణం కట్టి పరిశ్రమించిన వారిలో మహారాష్ట్రులు ముఖ్యులు. పరా పతిత అయిన భారత భూదేవిని ఉద్ధరించి శివాజీ అక్కునచేర్చి నాటి భారతదేశాన్ని సమైక్యంగా సాగించాడని చెప్పవచ్చు. శివాజీ భావన విశ్వజనీనమైనది. మహాత్ములకు లోకమే కుటుంబమనే మాటకు శివాజీ తీసిపోయిన వాడు కాడు. కాని అతడు 'నా' 'నీ' భేదాలవల్ల ఒక జాతికి, ఒక తెగకు అన్యాయం జరగడాన్ని సహించలేడు.

"యవనుల హైందవులకీ మైత్రి సమాధానం ఒకటిగా చేస్తూ మొదలే రాజ్యాలు నిలిచినవి తగవు తీసేవారు. ఈనాటి మన కారణములను బట్టి అయిన తెగ కష్టాలయినా గాంధీగారి సమ్మతం మారక 'వంత పాటువడి' 'సమయం కాలం' శ్రీ. 133. ప. 85

భారతావని పాలకులు ఎవ్వరైన ఇలాంటి విపరీత పరిణామం కలగకుండా చేయడమే నీతి". (5)

లోకంలో మానవ మానస ప్రవృత్తి ముఖ్యంగా దేశ కాల పాత్రలపై ఆధారపడి ఉంటుంది. మానవ ప్రవృత్తిపై రస భావాలు ఆధారపడి ఉంటాయి. శివభారత కావ్య నాయక మనః ప్రవృత్తి రసోచితంగా, విపులంగా ప్రశస్తంగా వర్ణించబడ్డాయని చెప్పవచ్చు. దీనికి హేతువైన దేశకాలాలను కూడా చక్కగా పోషించారు. శివభారత మనే పేరు ధ్వన్యాత్మకమైనది. ఒకప్పటి పాండవుల

రాజ్యాన్ని కౌరవుల నిర్బంధ పెట్టిన విషయం ఒకవైపు తోస్తుంది. మరోవైపు తెల్లరంగ జాతి పాలనని భారతీయులైన సిపాయిలు ఎదిరించి పోరిన విషయాన్ని తెలుపుతోంది. మరో కోణం లోంచి చూస్తే బ్రిటిష్ వారి పాలనని భారతీయులు ఎదిరించారో విషయం స్ఫోరక మవుతుంది. చారిత్రాత్మకమైన విషయాలను గ్రహించి ప్రస్తుతాంశాలకు ముడిపెట్టి దేశభక్తి పూర్వకంగా ప్రజలను ప్రబోధించడం, చైతన్యవంతులని చేయడం ఈ కావ్యాంలోని విశేషంగా చెప్పుకోవాలి. ఎప్పుడో జరిగి పోయిన చారిత్రకాంశాలు పునరుజ్జీవితమై, ఈ భారత స్వాతంత్ర్య సమర ప్రబోధం కావించడం ఈ నవ్య సంప్రదాయ కవుల వాంఛ. రచనలలో [illegible] రచయిత యొక్క మేధా విలసితమైన అపూర్వ సృష్టి. ద్రౌపదిని, సత్యభామను, సావిత్రిని, అరుంధతిని కలిపి చేసిన బంగారు బొమ్మలా సృష్టించారు కవి. చారిత్రకాంశాలకు అవిరోధంగా ఆదర్శాలను జోడించి రచించాలో స్వేచ్ఛ కవికి ఉంది. దీని వలన చరిత్ర పాతదైనా, కొత్తదైనా ఆదర్శాలను చెబుతుంది. ఉపదేశానికి శక్తి కలుగుతుంది. ప్రజలను ఉత్సాహవంతులని, చైతన్యవంతులని చేయడానికి వీలుంటుంది.

"తపము చాలు దేశదాస్య మోక్ష సిద్ధి గనుడు" - ప్ర.వా.ఆ. అని ఈయన ప్రబోధిస్తారు. దేశదాస్య శృంఖలాలను తెంచడమే ప్రతి భారతీయుని కర్తవ్యంగా భావించారు. అతి

మోక్షం పొందేటంతటిది. ఈ విధంగా దుష్ట శక్తులను పార ద్రోలి 'దేశదాస్య మోక్ష సిద్ధిని భారతీయుడు పొందిన ప్రబల సత్యాన్ని ప్రతిపాదించింది ఈ శివభారత మహాకావ్యం. జిజియాబాయి కుమారుడికి దేశస్వాతంత్ర్య కాంక్ష నూరి పోసింది. దేశాభిమానాన్ని రేకెత్తించే వీరచరిత్రలు కుమారుడికి చిన్నప్పుడే చెప్పింది.

భార్గవ రాముడి లాగ రణోత్సాహం వైనతేయునిలాగ స్వాతంత్ర్య పరం భారతీయులందు కల ధర్మ పరం తనయందు ఇముడ్చుకొని శివాజీ ముందుకు సాగాడు. సుల్తాను దర్బారు కు తనతో రమ్మని శివాజీ తండ్రిని కోరుతాడు. అప్పుడు శివాజీ తండ్రితో

కులధర్మంబుల కార్య వృత్తముల కెగ్గలవాడి ప్రాపుంచు
ర్మలులకే దాగయి కొంట, ధూర్తజనులన్ ఖండించి న్యాయమ్మునా
ర్తులకున్ ఖింబుల, గొప్ప తప్పులకు క్రింబుట్లు వీడుగా కొంట రా
ఖలులకున్ ధర్మము, లక్ష్మిటున్ విడు మహేశున్ గొల్వ మేలున్నదే?"

శి: 28: ౬

ఇది వీరరసోత్సాహంతో మాట్లాడడం గమనిస్తే గడియారం వారు ఈ కావ్యంలో పోషించిన ప్రధాన రసదృష్టి అవగతమవుతుంది.

'జనకా! నా మతమున్ వచించెద హరిన్ స్వచ్ఛంద్రపి రక్షిత
శిన యీ భారత భూమి గోవనన మాత్రిన్ దెబ్బనలార్చి
స్త్రీన జాతీయత నందగించవలె, సుల్తానైన నినాటి వా
లన సూత్రావళులు మార్చి తెలియవలె, గర్విన్ పుణ్య ప్రాపున
లెన్'

౬. ౨

గడియారం వారు చెప్పిన శివాజీ భావాలలో, మాటలలో పదిహేడవ శతాబ్ది వాతావరణం కాక ఇరవయ్యవ శతాబ్ది వాతావరణం తొణకడం యాదృచ్ఛికం కాదని చెప్పాలి. ఆయనకు ఇది వట్టి చరిత్రను చెప్పటం మాత్రమే కాదు. చరిత్రను కావ్యంగా తీర్చి దిద్దడం అంతమాత్రమే కాదు. సమకాలీన భారత జాతిని ఉద్బోధించి చైతన్యవంతుల్ని చెయ్యడమే ఆశయంగా పెట్టుకున్నారని చెప్పవచ్చు. నవ్య సంప్రదాయ వాదులు సామాజిక స్పృహతో స్పందించారని ఈ కావ్యం తెలుపుతుంది. ఈ కావ్యంలో జాతీయోద్యమ స్ఫూర్తితో జాతిని ఉద్బోధించాలన్న లక్ష్యం కనపడుతుంది. అడుగడుగునా ఈ సమకాలీనత, సామాజిక స్పృహ ఈ కావ్యంలో కనపడుతూంటాయి. నవ్య సంప్రదాయ యుగంలో ప్రత్యేక స్థానాన్ని పొందింది అందుకేనని చెప్పవచ్చు.

"వేయి తరమ్ములల్లోనికిఁ జేరిన లోగినఁ గొల్పు కాండ్రలై
దోయిలి పట్టినన్, గరుణ తోడ [illegible] సమాఖ్యల తుల్యగాఁ
గ్రీయుడఁ బోరు, వారి నెదిరించుటఁ గాదిది దేశ రక్షణా
స్థాయము. వీనఁ దప్పు గలదా? కలలో పడరాని ముక్తికిన్?"

ద్వి: 29: ప: 118

గడియారం వారి రచనల్లో జాతీయోద్యమ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది.

'చెదిరి పోయిన యంగమ్ముల్ కుదురు పడుచు
'నడలు వారిన తంతువుల్ చక్కఁబడుచు

యను గతశ్రుతి భువన మోహనము గాఁగ
హరియు బ్రతికించు తెమ్మెర నారితియు వేఁకు." శి.భా. 243.

దేశ భక్తిని, ధర్మ పద్ధతిని రక్తిని సాధించిన మహాకావ్యం శివ భారతం.

"నీవరి కౌగ్గుమన్ ఖిల్లము
నీసుల తాముఁ గోయసేతురో
మూరెరుఁ; చంద్రిఁ వైనఁ జగ
మూపినచో, నెదురొడ్డి మర్దిమల్
దోఁపెర్త;; త్రోసి ప్రాణ స్ఫురణము లభిస్ఫూర్తి యొంగగాఁ దూరెడు, నెడ్డెడు
దోఁగిన తెమ్మెర దారి వీచెదన్." శి.భా: ఆ.300, పు.119.

అని శివభారత కర్త కృతిలోని ఈ పద్యంలో మొదటి మూడు పాదాలు చివరి పాదంలోని మూర్తుని భేదం తెలుస్తుంది. శాంతరసం రంగంగా ఉండిన వీర రసం ఇందులో కనపడుతుంది. ఇలాంటి లక్షణం శివభారతంలో అనేక చోట్ల ఉండడాన్ని గమనించవచ్చు.

విశ్వనాథ శివభారతాన్ని గురించి ఇలా అంటారు.
"ఈ మహారాష్ట్ర దేశ వర్ణనము, భారతీయుల యుద్ధసన్నాహము చదివి తీరవలయును. వీరు వ్రాసిన యనేక ఘట్టములందెందు లేని మన స్థితి గుండెను కొట్టుచూచె యుండును." అని శివభారత కావ్యాన్ని ఇలా ప్రశంసిస్తారు.

"ఈ గ్రంథమొక రత్నఖని, ఇదునిక ఆంధ్ర భాషా సారస్వతమున శిరోమణి వంటి గ్రంథము." (6)

శివాజీ ధర్మ వీరుడు గాను, యుద్ధ వీరుడు గాను, పితృభక్తి తత్పరుడు గాను, రాజనీతి వేత్తగాను, మహోగ్ర పరాజ్ఞుడుగాను కనపడతాడు. జిజియా వీరపత్నిగా, అంతకంటే విశిష్టంగా వీరమాత గాను వర్ణనమిస్తుంది. యుద్ధ వీరాన్ని తలపింప చేసే ఈ పద్యాన్ని చూడండి.

"రండు రండోయి యువక శూర వీరులారా, వెడలి పోయెదరేల?
జాజీ ప్రభుండు, చిక్కనాడు గదోయి మా కోటలెల్ల?
దెంపు చూపించి యిప్పుడు బంధింపరాదె?" అని వీరులను ఉత్సాహపరచి "వెడలిరండు మహారాష్ట్ర వీరులారా" అని హెచ్చరించడం శివాజీ ప్రభువు పలికిన మాటలు వీరులని ఉత్సాహవంతులని తప్పక చేస్తాయి. ఈ కావ్య వైశిష్ట్యాన్ని మధునా పంతుల వారు 'శివభారత పత్రికలో ఇలా పేర్కొన్నారు.

"గ్రంథమంతయు రసగుళిక. జాతీయపు నుడువుల వాడుకలో, ప్రకృతి పలుకు పోకడల పొందికలో వైపు వాటము తెలిసి పద్యములు నడుపుటలో నడుమ నడుమ చానకవియలో జాతీయపు బలుకుబడి సంస్కృత పదముల సంతరింపులో నాటి నేటి రాష్ట్రేంగ సమస్యలు సమన్వయ పరచుటలో, క్రొంగొత్తగా వాటించుటలో శివభారత కర్తకుగల జిగి బిగి పోతనము మన తెలుగు నేలలో నీనాడు ఏ కవికిని మన దినములకు సాధింపకుంటున" (7)

కడియాల వారు శివభారత మహా కావ్యాన్ని గురించి
ఇలా అన్నారు.

"చరిత్ర నుంచి ఇతి వృత్తాన్ని స్వీకరించడమే
గొప్ప కాదు. ఆ పనిని రామలింగారెడ్డి
దువ్వూరి రామిరెడ్డి ఆది వరకే చేశారు.
కానీ చరిత్ర నేర్పిన గుణపాఠాన్ని మనస్సుకి
పట్టించుకొని, పరతంత్రాన్ని నిరసించి
స్వాతంత్ర్య కాంక్షను రగుల్కొల్పిన
మహా కావ్యం 'శ్రీ శివభారతము.'" (8)

ఇలా "చరిత్రతో కూడి శివగీతము పొలుపున మొగ
మిడిన తెలుగు పాణి' అన్నట్లుగా ఈ కావ్యాన్ని చదివిన
సహృదయులు పుష్కలంగా రసానందాన్ని పొందుతారు.
ఇలా శివాజీ వంటి దాన, దయా, యుద్ధ, ధర్మ వీర
వర్తనుడు తన కావ్యానికి నాయకునిగా చేసుకోవడం,
విజయవంతంగా రసపోషణ చేస్తూ రచన చేయ
డంలో కవి కృతార్థులయ్యారు.

## 4. చారిత్రక తత్త్వ కావ్యాలు : ఝాన్సీరాణి

విశ్వనాథ సత్యనారాయణ గారి 'ఝాన్సీరాణి' వీరరస ప్రధానమైన లఘుకావ్యం మన సంస్కృతి, పురాణాలతో పాటు దేశభక్తి ప్రబోధకమైన కావ్యం ఝాన్సీరాణి. ఇది స్వాతంత్ర్య వీర కావ్యం. పాశ్చాత్య చరిత్రకారులు 1857 నాటి జాతీయ విప్లవాన్ని సిపాయి పితూరీగా చెప్పి సత్యాన్ని మరుగు పరిచే ప్రయత్నం చేశారు. తర్వాతి కాలంలోనే భారతీయులలోని స్వాతంత్ర్య భావాలు ప్రబుద్ధమైన తర్వాత ఝాన్సీరాణి చరిత్ర ప్రథమ స్వాతంత్ర్య యుద్ధంగా లోకానికి చాటారు. ఆంగ్లేయుల దమన నీతికి భారతీయులలో పెరిగిన ద్వేషమే తాంత్యాకోట యుద్ధం. భారతీయుల హృదయాలలో స్వాతంత్ర్యేచ్ఛ కార్చిచ్చులాగా ప్రజ్వలించింది. ఝాన్సీలక్ష్మీబాయి ప్రచండ దావానల శిఖ. దేశ స్వాతంత్ర్యం కోసం ఆత్మబలిదానం కావించుకున్న వీరనారి, నాడు భారత దేశ స్వాతంత్ర్యాన్ని కోరిన విప్లవ వీరుల తమ చివరి శ్వాసవరకు దేశం కోసమే పోరాడి ప్రాణాలర్పించారు. ఈ విధంగా ఈ యుద్ధంలో భారతీయ విప్లవకారులు ఓడిపోయారు. ఆంగ్లేయులు జయించడం జరిగింది. కాని, భౌతిక విజయం ఆంగ్లేయులది అయినా ఆధ్యాత్మిక విజయం భారతీయులది. నాటి స్వాతంత్ర్య భావాగ్ని రగిలి ప్రళయాగ్ని వలె వ్యాపించి చివరకు విదేశీయులను పారద్రోలగలిగి మనకు స్వాతంత్ర్యం వచ్చింది. భారతీయుల స్వాతంత్ర్యేచ్ఛ ధర్మ ప్రధానమైంది. కాల

కలిసి రాక సాంస్కృతికంగా అది వెనుకబడడం జరిగింది. స్వాతంత్ర్యం ధర్మం కోసమే సాహసం చేసిన విప్లవవీరులలో ఝాన్సీరాణి నాయకురాలుగా వహించింది. శాంతి ధర్మాన్ని నిలబెట్టడానికి నిరంతరం కృషి చేసిన వీరవనిత. జాతికోసం శత్రువులను ఎదుర్కొనడానికి ప్రయత్నించింది.

"శత్రుజనుని వలనఁ జావదెప్పుడు గాని
యెట్టి జాతి ధర్మము ద్రియుండు.
మనుజు పశువు కాకుండు తన ధర్మము
త్యజించి శత్రుఁ జేరినప్పుడు మన్నికల్లు"

"తన దేశము తన ధర్మము
తన విద్యయు పరవశమవదు తాఁ జేరుఁ బరం
పని విద్యా ధర్మము లౌ
జనుఁ డొకఁడు మన్ను రెండు పాదాల ధరనిక్." - ఝా. రా. పు. 13.

కాబట్టి స్త్రీ శాంతి ధర్మానికై ప్రాణాలు వదలిన వీరుల మీద కొలిచిన పద్యాలకి వారు జీవించిన వారిగా చిత్రిస్తారు. ఈ ప్రయత్నంలో ఓడి పోయినా కూడా వారు జయించిన వారిగా చిత్రిస్తారు. దేశ గతమైన ధర్మ నిష్ఠమైన లక్ష్యాలంతా వీర రసంతో విశ్వనాథ కావ్యాల్లో రచించారని చెప్పవచ్చు. ఇరు వేర్ల ప్రతిపాదితమైన ఈ ధర్మ తత్త్వమే ఝాన్సీలక్ష్మీబాయి కావ్యంలో చేర్చు కొనేది.

"కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన
మా కర్మఫల హేతుర్భూః, మాతే సంగోఽస్త్వకర్మణి"
గీత-2, 47.

అని భగవద్గీతలో చెప్పినట్లుగా ధర్మాన్ని ఆచరించడమే మనిషి కర్తవ్యమని, ఫలితం మనది కాదని, ఎప్పటికైనా జయించేది ధర్మమే నని విశ్వనాథ వారి కావ్యం ఆద్యంతంగా బోధిస్తోందని తెలుసుకోవచ్చు.

"అనిత్యమయిన సౌఖ్యమ్మై యీ వేలు ఖండాలముగ
నిలరారు మహాజ్ఞాన స్థానమయితే యీ జ్ఞానము
నీవంటి వెలితి వారల తెలుంగగన్"

"ఈ కోట నేను వదలను నా కోటను గెలుగొనెద నాకుగల్గని!
నాకు ఖండాలము లుండిన దాకన్ పోరాడెదనని సర్వము నాకున్"
అని ధర్మనిరతి తప్పని ఝాన్సీరాణి ప్రదర్శించడం కనపడుతుంది. తన స్వాతంత్ర్య దీక్షను ఒక మహా యజ్ఞంగా ఆమె భావిస్తుంది. అలాగే నిర్వహించి కర్మవీరురాలై ప్రతీకగా చరిత్రలో నిలిచి పోయింది.

"......స్వతంత్ర భావ మహిమ ప్రతి వియ్యుడి యీ మహాగ్నిన
నాహుతియైన వాండ్రు లేని ఝాన్సియున్ హతమౌటయె పోరుగెల్చుటన్
సరిసియె లేద యిందుం జెడి జచ్చిన దుఃఖము తప్పిపోవున
స్థిరమును లేద కాలమయు ఘోరము వారుడు వచ్చి నేడికన్"
సఫలం కాని స్వాతంత్ర్య సమరాన్ని కాలమహిమగా చిత్రించి

ఋతు వర్ణనలు గావించి దానితో సమన్వయించి విశ్వనాథ
భారతీయ తత్త్వాన్ని, ధర్మ దృష్టిని తెలియజేశారు.

శివార్పణము:

విశ్వనాథ వారి రచనల్లో మన దర్శనానికి కనపడే అంశాలు ఇలా ఉంటాయి (1) ఆధ్యాత్మికత (2) పాఠకులలో భక్తిప్రపత్తిని పెంచడం (3) భారతీయత (4) సనాతన భావాలని వెలార్చడం. 'శివార్పణం' అనే పేరులోనే ఇది పరమేశ్వరుని తత్వాన్ని గురించి చెప్పేదని, ఆధ్యాత్మిక భావాలు వెలారుస్తోందని తెలుస్తుంది. కథాంశాలలో, వర్ణనలలో కూడా ఈ ఆధ్యాత్మికత కావ్యంలో సాగి వస్తూనే ఉంటుంది. భారతీయ తత్వం అంతా విశ్వనాథ శరీరం నిండా జీర్ణించుకు పోయింది. కాబట్టే లలితా మహాదేవి శివాజీ పాత్రని ఇలా యించినట్లుగా భారతీయ తత్వాన్ని విశ్వనాథ మనకు అందించారు. శివార్పణంలో ప్రధాన కథాంశాలు మూడు రకాలుగా కనిపిస్తాయి. అవి గోరక్షణ, విజయాలు, సామ్రాజ్య స్థాపన అని చెప్పుకోవచ్చు. శివాజీ తన బాల్యంలో ఒక రోజు తురకలు గోవధను ప్రోత్సహించడం చూడడం జరుగుతుంది. అప్పుడు శివాజి వారిని ఎదుర్కొంటాడు.

"బాలకుడనని యెంచకుడు ఏను విచిత్ర శిక్షవిధాన దీప్రభూత
మీరు ఎందరైనను చాలరు నాదు కత్తికిన్"..........
.......... కారణజన్ముడను ................"

అని శివాజి చెప్తాడు. నిజంగా శివాజీకి తాను కారణజన్ముడని నిజంగా తెలియదు. అతనికే కాదు ఏ వ్యక్తికీ తాను మహాత్ముడనని తెలియదు. శివాజి అనాలోచితంగా

తాను కారణజన్ముడని ప్రకటించుకొన్నాడు. ఈ పలుకుల ఆవేశంలో దేవి పరాశక్తిని ఈ కోత తత్త్వాన్ని శివాజీ వల్లు ప్రవేశించదని మాట్లాడించినది.

"తనతల్లి ప్రక్క నిలబడి
వనితాకృతి కాని దైవ భావమ్మేదో
తన యెదుర శివాజీకిని
కనిపించిన యట్లు విలగా నగు చుండున్." (-2.65) ప. 16

శివాజీకి దేవి తల్లిలాగా కనిపిస్తుంది. ఆలాగే నడిపిస్తుంది. శివాజీకి తల్లికి జిజియాబాయి 'వేదరహస్య మూర్తి' గా తోస్తుంది. పార్వతీ వరదా మంజీర సింహాసనాదాలం. 'వినిపించని రాణ విశ్రాంతి వల్లెడిగా నిశ్చలంగా విన్నది నట యట్లే యయి శివాజీ యిది' లా తోచింది. ఈ విధంగా పరమేశ్వరి అనుగ్రహాంతో లక్ష్యంతో శివాజీ విజయాలను సాధించినట్లు విశ్వనాథ తన శివార్థంలో కల్పనలు చేశారు.

అఫ్జలు ఖానుని శిరం శివాజీకి (దేవి)కి కోపకారణమయింది.

"కుంభ నిశుంభులన్ పదము గోటను చిమ్మిన తల్లి, తల్పమా
రంభము లొత్త ఎఱ్ఱనయో, రక్తము వారలెన్ని పేరరాద!" – ప. 37.

అంటే భవానికి కాళికమంటు తలకెక్కిందన్న. అయినా పాదాల 34 వద్ద ఉన్న ఆ ఎర్రదనం పాదాలలోని ఉందని భావం. దేవి తత్త్వం 'శివాజీ'లో అనుగుణమైనా రూపం గట్టింది. అఫ్జల్ ఖాన్ గుండె చీల్చిబడి, మహోద్ధరగా యజ్ఞం

ప్రేల్చ బడిందని కవి వర్ణించారు.

ఈ విధంగా విశ్వనాథ పాఠకునికి శాస్త్రీయ పరిశోధ జ్ఞానాన్ని బోధించి వరిపై వారికి వ్యుత్పత్తిని అందిస్తున్నారని చెప్పవచ్చు. భారతీయ తత్త్వాన్ని సంయుక్తంగా స్థాపించడమే విశ్వనాథ వారి జీవితాదర్శం. భారతీయ సంస్కృతి పరిరక్షణం ధార్మిక ప్రబోధం అనే ఉత్తమాదర్శాలు విశ్వనాథ వారి ప్రధాన లక్ష్యాలు. భారతీయతా దృక్పథానికి ఇది ఏకదేశం. వీరిది జాతీయతాభినివేశమే కాని విజాతీయులంటే ద్వేషం లేదని చెప్పవచ్చు. శివాజీ పాత్రను భారతీయ చారిత్రక దృక్పథంతో మన కళ్ళల ఎదుటే సాక్షాత్కరింపజేసి పరమ ధార్మికుడైన భూపాలకునిగా చిత్రించి జాతీయ సంస్కృతి పరిరక్షణకు కృషి చేశారు. విశ్వనాథ వారి రచనల్లో సాంఘిక ధర్మ ప్రబోధం అపరిహార్యమైన అంశం. బలవంతంగా మతాంతరీకరణం అభిలషణీయం కాదు. స్వధర్మాన్ని ఎరుగక పరధర్మాల, మతాల నాశ్రయించడం మూర్ఖత్వం.

"మతము మారెడు వాని మతము మార్చెడు వాని
వానికి నీ జన్మ భ్రష్టోసె
భ్రష్టు కంటెను మిరు పరమ పాపకుడు
ధర మీద యుండగా దగరటంబు"

శివాజీ వారి వాదాలను తెలియజేసినట్లు తెలుస్తుంది.
'స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః' అని

గీతా వాక్యాన్ని గమనించవలసిందే. శివార్చనం కావ్యంలో నాయకుడు చారిత్రక పురుషుడు. అతనికి ప్రేరణనిచ్చింది ఆధ్యాత్మిక శక్తి అయిన లలిత. కానీ ఈ కావ్య చరిత పుత్రుడు సామాజికుడు సమకాలిక

సామాజిక స్పృహను అనుభవిస్తాడు. ఇందులో సమకాలీన మత, సాంఘిక, రాజకీయ పరిస్థితులకు జాతీయ స్పృహతో సంఘ సంస్కరణాభిలాషతో రచించబడినవి.

సమకాలీన సామాజిక స్పృహతో రాయబడిన కావ్యాలలో వస్తు కావ్యాలు, రస కావ్యాలు, తాత్త్విక కావ్యాలు మనం పైన చర్చించుకున్నాం. చారిత్రక వస్తు నేపథ్యంతో ఈ రస, వస్తు, తత్త్వ కావ్యాలు నవ్య సంప్రదాయ యుగ చైతన్యానికి స్పందించి ఆవిష్కరించబడినవి. అయితే, నవ్య సంప్రదాయ కాలంలో జాతీయ దృక్పథంతోనూ, సామాజిక దర్శనంతోను చారిత్రక వస్తు నేపథ్యాన్ని కలిగి ఉన్న కావ్యాలు తక్కువ సంఖ్యలో ఏమీ లేవు. ఈ రకమైన కావ్యాలన్నింటిని పరిశీలించి చర్చించడం ఈ శోధోద్దేశం కాదు. కేవలం కొన్ని పేరు పొందిన కావ్యాలని మాత్రం ఇక్కడ చెప్పుకోవడం సమంజసం. ఎందుకంటే ఈ యుగ చైతన్యానికి దోహదం చేసిన రచనలను చర్చించుకోవడం వల్ల నవ్య సంప్రదాయ కావ్య యుగం, దాని వికాసాల దృక్పథంతో పాటు ఈ యుగాన్ని

చారిత్రకంగా గుర్తించినందువల్ల కలిగే మేలు, దాని ఆవశ్యకత తేట తెల్లమవుతాయి. ఈ యుగంలో వెలసిన ఇటువంటి కావ్యాలలో 'సమకాలీనమైన భారతదేశ సాంఘిక స్థితిని గురించి కానీ, తెలుగు గడ్డ భావాభినివేశం కానీ అద్భుతంగా కనపడతాయి. కవి చారిత్రకాంశాలు రాస్తున్నా వర్తమానాన్ని ప్రబోధించి జాతిని చైతన్యవంతులని చేస్తున్నట్లుంటాయి. ఒకటి రెండు కావ్యాలను ఈ రంగంలో 'పరిశీలిద్దాం.

5. కీర్తి తోరణము : 1978.

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి ఆధునిక కవిత్వ కులలో ప్రత్యేకంగా పేర్కొన దగిన వారు. కాకతీయుల కాలం నాటి శిల్ప వృత్తాన్ని తీసుకొని ఆధునిక స్పృహతో ఈ కావ్యాన్ని తెల్గు జాతి అంధుల కందించారు. ఇది ఖండ కావ్య సంపుటి. ఇలాంటి కావ్యాలను గురించి చెప్తూ వేదవ్యాసరావు గారు "పేటస్వింటూ సమకాలీన ప్రభావం కనబడుతుంది" అని చెప్పారు. ఇంద్రగంటి వారు కావ్యారంభంలోనే

"తాతల నేతి మూతి నెఱ
వాసి పసందు బోగొట్టలందునా
ఖ్యాతిని మొత్తుగొల్పు దిగ
ఖాల్ప వెలంగుసు గాని - తోంటి శౌ
ర్యాతి ధయిష్ణ సంస్కృతి న
రమ్ముల ప్రవహింప జాలదన్
గీతముల గట్టి ఆంధ్ర సిత
కీర్తికి తోరణమాల లల్లుమున్." ఐ. 1.

అని అంటారు. వెనుకటి కాలంలో కూరుకొని పోయిన కడల కవిత్వ్యం. పరిరక్షించవలసిన సంప్రదాయాన్ని, సంస్కృతిని ఉజ్జ్వలతో గొప్ప ఆవేశంతో పోరాడుతూ నిలుపుకోవాలనేది కవి ఆకాంక్ష. దాశరథి ఈ కావ్యాన్ని గురించి మాట్లాడుతూ

"మా అన్నగారి కావ్యం కీర్తి తోరణము
చదువుతూ ఉంటే ఓరుగల్లు వెళ్ళొస్తుండాను
అక్కడి వినగలుగుతున్నాను. ఆ సుందర
శిల్పాలను చూడగల్గుతున్నాను. ఈ
కావ్యము ప్రాచీన గాథా బంధురమయ్యి నా నవ్య కావ్యం" [illegible]

"ఖిల వంశముల్ ఖిల హేమములన్ జైనులు పండితుల్ - సమాధిస్థలా
పలికొలుంబక భూస్పర్శల యుద్ధ వ్యాపారముల్ ప్రాభ్దిప
కల తోద్వాటున స్థాయి సత్కృతుల నక్షత్రశాల ఛాయల్, రాక్
చెలి కొంటుం తటు సర్వ పౌర జన తుల్యం గూర్చు ధర్మస్థలై" (పు. 96)

అన్నప్పుడు కాకతీయుల నాటి సాహిత్యం కాకుండ
సాంస్కృతిక అంశాలు కూడా గమనించవచ్చు.

తెలుగుంబెల్లను నెల్లెడన్ విప్రుల శాంతింగూర్చి - వేదాగమ
స్మృతి, సంగీతము, శిల్ప నాట్యములు, దివ్యద్వైత కావ్యాదిక
తతికలన్ బ్రోచి యొక్కట లెసారుగల విద్యాకేంద్ర మున్నట్లుగా
పలుకుల్ దిక్కుల మ్రోగ జేసెను ప్రతాపస్వామి ప్రఖ్యాతుడై."

పై పద్యం ఇప్పటి వరంగల్లులోని విద్యావిద్యాలయంలో
చదివే వారి మనస్సును ఆకట్టుకొంటుంది. కీర్తి తోరణం
లోని 'శివసంకల్పము' అనే ఈ ఖండం అంతా తత్త్వపర
మైన విషయాలను వివరిస్తుంది. 'ఉద్ధార సంకల్పము'
నిర్వహించిన తీరు సామాన్య దృష్టి నుంచి చూస్తే అంతః
సామ్రాజ్య పతనానికి కేవలం కాకతీయ కారణంగా తోస్తుంది.
కాలపురుషుని వల్ల మహా సామ్రాజ్యాలే తిరిగి వస్తాయి

సామాన్య మానవుని స్థితి ఎలా ఉంటుందో అన్న బెంగ కలుగు తుంది.

'చీకటి వెలుగులు' అనే ఖండిక పురుషాకారం వల్ల మాసిపోయిన అదృష్టాన్ని కొంతలో కొంతైనా పునరుద్ధరించు కోవచ్చునని ఆశ కలుగుతుంది. తన పతనానికి కారణం విధి అని బాధపడటానికి కారణం పురుషకారమని వివరించి అనుకుంటారు.

"పారతంత్ర్యమ్ముతో బానిసలైనట్టి
తెలుగు గుండెల లోని దీప్తి గదిపి
ఉనికి ఇద్దరన్న తెంపరు తాను చూసెడు
యువకులను కర్తవ్యయుక్తి గరిపి

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

"ఏ కంఠమ్మున విన (వెలుగు లేక వగలేదే - అట్టి 'జైయాంధ్ర' నా
నైకైక ప్రగుణ మంత్ర - యేయుగ పరతంత్ర్యైక శృంఖల (లి) వి
ద్దా కల్పమ్మున, ప్రాణదానార్థ రక్షా బంధమై యీనాడ
స్త్రీక (పౌ) రాక్రాంత పోరపథము యిందు కస్మే మార్గావతిక్
పై పత్రాంలో కవి ఆంధ్రుల ఐక్యమత్యాన్ని కీర్తిస్తారు. ఆంధ్రులంద(ు)"

రు ఒకమాట, ఒక బాటపై నడవాలనే ఉద్బోధ వర్తమానానికీ చెందింది. ఈ విధంగా శ్రీ(ర) గంటి సోమయాజి గారు కీర్తి తోరణ కావ్యంలో సమకాలీన ఆంధ్రజాతిని ఉద్బోధించారని చెప్పవచ్చు. వీరి 'స్వరాజ్యము' కవిత్వ - ఈ యుగ చైతన్యంలో వెలిసిన ప్రభావమే.

విజయశ్రీ: 1986

ఇతిహాస ప్రసిద్ధమైన కథను తీసుకొని రాసిన కావ్యాలలో 'విజయశ్రీ' ఒకటి. కరుణశ్రీ రచించిన విజయశ్రీ వీరరస ప్రధాన కావ్యం. విశిష్టమైన జాతి శౌర్యాన్ని విలక్షణంగా ఉద్బోధించిన ధ్వని కావ్యం.

"ఒక ప్రక్క స్వాతంత్ర్య కాంక్ష పాయలు ప్రాకుకొని భావితరంతో ముందుకు తోసుకు వస్తుంటే మరొకప్రక్క స్వార్థ పరత్వం పాదాలు నాటే సామ్రాజ్య వృక్షమూలలు కట్టుకొని గోడలు పెట్టుకొని, తలుపులు బిగించుకొని కూర్చుంటుంది" (10)

అనే కవి వాక్యాలు గమనించదగినవి. ఆనాటి సమాజం లోని నిరంకుశత్వం, స్వేచ్ఛావృత్తి ఎలాంటివో కళ్ళముందు మెదులుతాయి.

పాండవులు సంధి కార్యానికి ప్రయత్నిస్తారు. అది విఫల మవుతుంది. పాండవులకు సంధి కిట్టదు. అవమానిత మానస పాంచాలి తన పతులను యుద్ధానికి ఉపాలంభించి పురికొల్పుతుంది. ఇతివృత్తం పౌరాణికం అయినా సమకాలీన పరిస్థితులు ధ్వనింపజేట్లుగా శ్రీకృష్ణార్జునులను నిమిత్తమాత్రంగా చేసి ఈ కవి జాతిని ప్రబోధించడం కనపడుతుంది. కావ్యం ఆద్యంతమూ వీరరసాత్మకమై ఉండి ఏదో రీతిలో భగవద్గీతా తత్త్వం దోబూచులాడుతుంది. ఇది భారత ప్రజల స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొంటున్న-

కాలంలో వెలువడిన కావ్యం. అప్పుడు ఇందులోని పద్యాలు అన్నీ - ఆంధ్రుల హృదయాలని ఒక ఊపు ఊపేశాయి. ఇందులోని భారత కథ ఒకప్పటి భారతానికి సంబంధించింది. వర్తమానం లోని భారత కథ భారత దేశ చరిత్రకు సంబంధించింది. నాటి పోరు రాజ్యానికైతే నేటి పోరు స్వరాజ్యానికి. నాటి పాండవులు పరాయి పాలనలో మగ్గారు. వారి దౌర్జన్యానికి గురయ్యారు. నేటి భారతీయ పౌరులు పరాయి వారి పాలనలో కడగండ్లు ననుభవించారు. నాటి పాండవులు విక్రమించారు. నేటి భారతీయ పౌరులూ విక్రమించారు. ఈ విధంగా ఆద్యంతం నాటి భారత యుద్ధాన్ని, నేటి వర్తమాన భారత దేశ స్థితిని ధ్వన్యాత్మకంగా చెప్పుతూనే ఉంటుంది. విజయశ్రీ ఈ విధంగా ఈ కావ్యం ప్రబోధాత్మకంగా, ఉత్తేజితులను గావిస్తూ కర్తవ్యోన్ముఖులను చేస్తూ ఉంటుంది. ఆంధ్రుల హృదయాలలో ఈ కావ్యం ఎప్పుడూ చిరస్మరణీయంగా ఉంటుందని చెప్పవచ్చు.

ఈ పద్యం చూడండి ఎత్తుగడ లోనే

"అయినది సంధి సంబరము లాయెను భగ్నములై ధరి యింపు దయ్యెన్, అని మొదలవుతుంది. ఇది వర్తమానంలో కృష్ణ రాయబారానికి సంబంధించింది. ఇది ఒకప్పటి కృష్ణునిరాయబారాన్నే తలపింపచేస్తుంది. రాయబారానికి వెళ్లి వచ్చిన శ్రీ కృష్ణుడు పాండవులతో జరిగిన విషయాలను

వివరించే పద్యం కరుణశ్రీ సందర్భోచితంగా రచించారు.

"ఇవ్వనొల్లడయి రాజ్యము ఛేదపుచ్చెడు, గురుండేదో విధిన్ సంధికా
నివ్వనొల్లడు విచిత్ర వర్తనయుం, దేలా విరోధమ్ము పో
నివ్వనొల్లరె: దేటి మీద కర్ణుని మొగమ్మీక్షించి పాండవ్యపో
పొమ్మన్నాడు సుయోధనుండనుగు తమ్ముల్ రొమ్ములుబ్బింపగన్"
→ మంగళాశీచనము : పు. 17. 6

వీరరస ప్రధానమైన ఇతివృత్తం. ఉద్వేగంతో సహజంగా సాగిపోతూ ఉండటం ప్రత్యేకత. రాయబారం విఫలం కావడం, పాండవులకు రాజ్యం దక్కక పోవడంతో పాటు, సుయోధనుడి గర్వానికి ఉగ్ర ప్రాకార్యాలకు ఆగ్రహం కలిగిన కృష్ణుడి చేత ఆ విధంగా పలికించారు కవి.

కర్ణుడు పలికిన పలుకుల్లో కూడా వీరత్వం కనపడుతుంది.

"అంధుడు వృద్ధరాజట; మదాంధుడు వే యువరాజట; రాజసం
బంధుల స్తోత్రబంధులట; ముందిక మార్గమదేల్ల? గాధనా
రాంధతను స్త్రమన్నకుల స్వార్థ పిశాచము గజ్జెకట్టగా
'సంధులు వన్యో' సంధి? కొనసాగు నటుంచు నయ ప్రయత్నముల్"
పు. 28. మంగళాశీచనము

కర్ణుని మనసులోని కోపం పై పద్యంలో ప్రకటిత మయింది.
ద్రౌపది పలుకులు కూడా వీర రస స్ఫూర్తి కాంతి..

"ఖడ్గ జాగ్రముల్ పొంగ ఘూర్ణిల్లమింతురా
ధగ్ శాస్త్రముల్ వంగ తిరోగమింతురో
చరమ్ములన్ దాల్చి పరాక్రమింతురా
కరమ్ములన్ మోడ్చి పరిక్రమింతురో! పు. 22. మ.

ద్రౌపది ఆవేదనలోని ఉద్వేగం ఎలాంటిదో తెలుస్తోంది.

మరో వైపు స్వరాజ్య సాధనకు అవసరమైతే రక్తపాతానికి కూడా వెనుదీయరాదన్న ప్రబోధాన్ని ప్రజలకు అందిస్తాడు కవి. ధర్మరాజుని కవి వర్ణించిన తీరు మహాత్మా గాంధీని తలపిస్తుంది. 'విడిచె పుత్త్రుడవై ధర్మపు కర్మసూక్తి సంశ్లేషము స్వర్తియెల్ల, సహజమ్మగల్ వస్తు భావ ప్రవృత్తుగల్ ప్రాక్తన భూష్య పాపముల్ ఆంగ్లకున్ సుఖదుఃఖ హేతువుల్' అని భారతీయ ప్రజలకు పాఠంగా శాస్త్రిగారు గీతాబోధ కావిస్తారు. యుద్ధ సందర్భాలు సంక్రమించుకొనే సమయంలో పాండవులు 'వందేమాతర' మంటు భక్తి ... మెయి సంభ్రాంతి తీరనట్టు లోనగు. "నిద్రాణావస్థగు జాతికిన్ నవనవోజ్జీవమ్ము నొసంగన్, నిర్భర స్ఫూర్తి స్వతంత్ర భారత పునర్నిర్మాణ కార్యంబు చేయుటే భరత" మనే శ్రీకృష్ణుని ప్రబోధంలోను, అర్జునుడు కృష్ణునితో "ఈ దుర్భరమైన నితాంత నిరంకుశ పరశక్తికి స్వస్తి చెప్పి నవభారత జయ పతాక నెత్తెదన్" అనడంలో భారత స్వాతంత్ర్యోద్యమ కాంక్ష తెలుస్తుంది.

"తన కుమారుల పరతంత్ర దశ తలంచి తల్లి హృదయము పడు బాధ తెలుప" అనడంలో తల్లి కుంతి దేవి కాదు. పరోక్షంగా భారతమాత! కుమారులు పాండవులు కారు. భారతీయులు. ఈ విధంగా కావ్యం అంతా ధ్వన్యాత్మకంగా సాగిపోతూ ఉంటుంది. 'మాతృ సందేశం' అనే శీర్షికలో

"దేవ కళ్యాణ దివ్య సందేశ దీక్ష
నందుకొని స్వేచ్ఛ కొరకు విల్లందుకొనుడు

భారత సంతతి భావి సౌభాగ్యమునకు
సాంగోపాంగత స్వాతంత్ర్య సమర రథము! -- పే. 30

ఇది భారతమాత సందేశంగా కవి రాశారు. 'స్వప్న కోటకు' 'స్వాతంత్ర్య సమర రథము' అనేవి జాతీయోద్యమాన్ని స్ఫురింప చేస్తున్నాయి. స్వాతంత్ర్యోద్యమాన్ని యజ్ఞంతో పోలుస్తారు కవి. ఈ విధంగా ఒకప్రక్క భారతకథ, మరోప్రక్క భారతీయుల కథతో విజయశ్రీ కావ్యాన్ని ద్వ్యర్థి కావ్యంగా తీర్చిదిద్దారు. కరుణశ్రీ. స్వాతంత్ర్య సమర దంభారావాన్ని గొంతెత్తి నడచిన విజయశ్రీ నవ్య సంప్రదాయ యుగ చైతన్యంలో తన పాత్రను సమర్థవంతంగానూ, తనవంతు కర్తవ్యాన్ని సమంజసంగాను నిర్వహించిందని చెప్పవచ్చు. అందుకే విజయశ్రీ కావ్యం సార్వకాలీనతను పొందుతూ పాఠకుల మనసులకు హత్తుకుంటూనే ఉంటుంది. నిరంతరం ఈ కావ్యం చదువరులనలరిస్తూనే ఉంటుంది.

ఇలా అనేక కావ్యాలు ఈ నవ్యసంప్రదాయ కావ్య యుగంలో చోటు చేసుకున్నాయి. జాతీయ భావంతో వచ్చిన కావ్యాలలో వస్తువు చారిత్రకంగా గాని, రాజకీయంగా గాని, వర్తమాన స్థితిగతులని ఆధారంగా చేసుకొని రాయడం కనపడినా, చారిత్రక అంశం మాత్రమే ప్రధాన వస్తువుగా గ్రహించి జాతీయ స్ఫూర్తిని కలిగించిన రచనలతో నవ్య సంప్రదాయోద్యమంలో చేరుతాయని చెప్పవచ్చు. పైన చర్చించుకున్న

కావ్యాలతో పాటు ఈ కావ్య యుగంలో రాయబడిన నవ్య సంప్రదాయ కావ్యాలు 'హంపీ క్షేత్రము' (కవి: సుబ్బారావు) 'స్వాతంత్ర్య విజయము' (శ్రీ పాణ్యం నరస రామయ్య) 'వివేకానంద చరిత్ర' (ఇల్లూరి శివనాగమూర్తి) 'ఆంధ్ర మహా విష్ణువు' (వఝ్ఝల కాళిదాసు) 'పుష్ప తోరణము' (దేవుల పల్లి రామానుజ రావు) 'కుమార సింహ చరిత్ర' (దుర్భాక రాజశేఖర శతావధాని) మొదలైనవి చేరతాయి. ఈ చరిత్ర కావ్యాలు నవ్య సంప్రదాయ కావ్య యుగానికి ఆయువు పట్టే. కావ్య రచన సంప్రదాయమైతే, అభినవ స్వభావాలు కూడిన ఈ చరిత్ర కావ్యాలు 'ఈ పద్ధతు' ఎత్తారుకాలు. (ప్రబోధాత్మకంగా, దేశభక్తి ప్రేరితంగా సామాజిక స్పృహ, వర్తమాన పరిస్థితులను ప్రస్ఫుటంగా పండించుకున్నాయి. ఈ చారిత్రక కావ్యాలు పరంపరంగా వస్తున్న సంస్కృతి పరిరక్షణాలు. జాతీయతా శృంఖలంతోను వచ్చే ఈ రచనలు గమనిస్తే మనకు ఒక విషయం తెలుస్తుంది. ఈ సంప్రదాయంగా వస్తు కొన్ని రీతులు చెక్కు పోలేదని కూడా తెలుస్తున్నాయి. నిరంతరం ప్రవహించే జీవనదిలా ఈ సంప్రదాయ రీతి నిరంతరం ప్రవహిస్తుంది. కాలానుగుణమైన రూపం ధరిస్తుందే తప్ప అసలు తత్త్వాన్ని వదలదు. మారనిది జలం. మారేది జలకణం కాబట్టి సంప్రదాయపరమైన ఈ విశ్వాసాన్ని మోయడం ఎవరి తరమూ కాదు. జాతికి ప్రాణమైన విలువలు పోవడమంటే జాతి నశించడమనే అర్థం. ఏనుగు తన కెత్తిన మట్టి పోసుకున్నట్లుగా సద

కాలేన పైన కొన్ని వర్గాలు అంతర్జాతీయ భావమని ఆవేశంతో గొంతు చించుకుంటున్నాయి. జాతీయ భావమే లేని వీరికి అంతర్జాతీయ భావం వీరికి ఎక్కడ నుంచి వస్తుంది? 'స్వయం తీర్ణః పరాన్ తారయేత్' అంటే గెలిచి ఉన్న గెలవమని' పెద్దలు చెప్పిన మాట ఇలాంటి వారిని గురించే. వీరికి జాతీయ భావమూ లేదు. అంతర్జాతీయ అవగాహన లేదు అని చెప్పవచ్చు. కవిత్వంలో సాంకేతిక స్పృహ సార్థకత తెలుసుకునే ప్రవృత్తి ఇలాంటి విలువలు కాదని కవిత్వానికి గాయాలకు కో. దూరం గాలిలో మేడలు కట్టడం లాంటిది. కాంక్ష భావకవిత్వం నుండి విడివడిన కవిత్వోద్యమం అభ్యుదయ వారి దుర్నీతుల కవిత్వాన్ని తిరస్కరించి నవ్య సంప్రదాయ ప్రవృత్తి కవిత్వంగా ముందుకు సాగి పోయింది. చారిత్రక కావ్యాల తర్వాత చారిత్రక నవలలు కూడా ఈ యుగ సాహిత్యానికి దోహదం చేశాయని చెప్పవచ్చు. చారిత్రక నవలా కారులు ఒకరిద్దరి గురించి చెప్పుకోవడం ఈ అధ్యాయంలో ప్రక్రియా పై విస్తారాన్ని సాధించిందని తెలియచేయడం కోసమే.

## 6. చారిత్రక నవల

నవల రాయటం ఎంత కష్టమో అంత సులభం. అది పాఠకులలో ఉండే నియమ నిబంధనలు లేని నవలా ప్రక్రియ అందరికీ అందు బాటులో ఉంటుంది. అందువల్లనే తెలుగులో నవలా స్వరూపాన్ని గురించి సాగిన సమాలోచనం కంటే నవలా స్వభావాన్ని గురించి చేసిన చర్చ అధికంగా వెలువడింది. పురాణ ప్రక్రియ లాగా నవల మానవ జీవితం లోని ఏ అంశమైనా తనలోకి ఇముడ్చుకొనే విశాల స్వభావం కలది. అయితే నవల ఎంత 'పోర్టబుల్' గా మారినా దాని 'షేప్' మారరకూడ దంటారు. అంటే నవల విజ్ఞాన సర్వస్వం కాదు జీవితానికి ఒక దృక్పథంతో చూస్తున్న కథా పాత్ర వ్యాఖ్యానం. కళా సూత్ర భాష్యం. నవల స్వభావాన్ని బట్టి ప్రక్రియ స్వరూపం రూపొందుతుంది. దీని గురించి విమర్శ చేయవలసి ఉంటుంది. స్వరూపాన్ని గురించి వచ్చిన విమర్శకంటే స్వభావాన్ని గురించే మనకు విమర్శ వచ్చిందని చెప్పవచ్చు. నవల స్వభావాన్ని బహిః స్వభావం, అంతః స్వభావం అని రెండు రకాలుగా పేర్కొవచ్చు. వస్తువు స్వభావాన్ని బట్టి నవలా స్వభావాన్ని విమర్శించే పద్ధతి బహిః స్వభావం లోకి వస్తుంది. సాంఘిక, రాజకీయ చారిత్రక, తాత్త్విక దృష్టి ప్రధానమైన నవలలు బహిః స్వభావాన్ని తెల్పుతాయి. బహిః స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని రాసే రచయిత నవల ద్వారా తాను ఏమి ఆశిస్తున్నాడో, ఎటువంటి పాఠకులను ఉద్దేశించి రచన చేస్తున్నాడో తెలియ జేస్తుంది. అంతః స్వభావాన్ని

దృష్టిలో పెట్టుకొని రాసే రచయిత నవల ఏ దృక్పథంతో, ఏ సాహిత్య దర్శనంతో, ప్రక్రియతో ఏ విధమైన అనుభూతిని, ఏ పద్ధతిలో పాఠకులకు అందించాలని నిర్ణయించుకొంటాడో దానిపైన ఆధారపడి ఉంటుంది. దీనిని అనుశీలించడానికి సాహిత్య దృక్పథం కావాలి.

నవలకు వాస్తవికత, కాల్పనికత, ఊహా కల్పనా సమాహారం, సమాహార స్వభావం అనే నాలుగంశాలు తప్పకుండా ఉండవలసిన మౌలిక లక్షణాలు. సంఘటనల కోసం రచిస్తూ ఉంటే వాస్తవికత ప్రధానం అవుతుంది. కాల్పనిక నైపుణ్యంతో రచిస్తూ ఉంటే రచయిత కాల్పనికతకు ప్రాధాన్యం ఇస్తాడు. ఊహా కల్పనలు అద్భుత సమాహారం కోసం రాసే ఉద్దేశం కావాలి. ప్రయోగ వైచిత్రి కోసం రాస్తూ ఉంటే వివిధ ప్రక్రియా సమాహారం ముందుకు వస్తుంది. ఇందులో వాస్తవికత ప్రతిఫలించే రచన సామాజిక ప్రయోజనానికి అవసరమయింది. ఇది సాహిత్య ప్రయోజనం కూడా తీరుస్తుంది అని చెప్పవచ్చు.

నవలకు కవిత్వ గుణమబ్బడం ఇది ప్రయోగవాదం సాహిత్యంలోని ఒక మహత్తర పరిణామం. తెలుగు సాహిత్యంలో స్వతంత్రంగా ఈ పరిణామం తెచ్చిన ఖ్యాతి విశ్వనాథది, అని 'సుదర్శనం' గారు పేర్కొంటారు.(11) విశ్వనాథ స్వయంగా తన నవలలలో 'ఏకవీర' అత్యుత్తమ కళాఖండంగా పేర్కొంటారు. తర్వాత 'వేయిపడగలు' పేర్కొనడం జరిగింది.(12) ఈ నవలను

రచనా శిల్పాన్ని ఎత్తి చెప్పడం జరిగింది. ఈ శిల్ప సౌందర్యాన్ని విశ్వనాథ నవలలను కావ్యాలుగా చేశాయని చెప్పవచ్చు.

"విశ్వనాథ నవలను కావ్యంగా రూపొందించారు
అది ఆధునిక సాహిత్యానికి కేంద్రమైన నవ్యత. విశ్వ
సాహిత్యంలో తెలుగు నవలకు స్థానం ఏర్పరచిన నవ్యత." (13)

"ఏకవీర నవల చివరి మూడు అధ్యాయాలు
ఉత్తమ కవిత్వం, ఔచిత్యం, మనస్తత్వ
చిత్రణము, శాస్త్ర పరిజ్ఞానము, తాత్త్విక
దృష్టి శ్రుతి - ఇది పరిపుష్టంగా ఉన్న
రచన. ఈ స్థాయిలో వచన కవిత్వం
అసలు ఇంతకంటే కవిత్వాన్ని విశ్వనాథ
తర్వాత వ్రాయలేదంటే అతిశయోక్తి కాదేమో!" (14)

అని సుబ్రహ్మణ్యం గారు 'ఏకవీర' గురించి పై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వారే 'వేయిపడగలు' ను గురించి ఇలా అంటారు.

"వేయి పడగలు నాల్గవ కొత్త కాలంలో వెలువడిన
అభ్యుదయ కవిత్వ శాఖలో ఒక అపూర్వమైన
కావ్యం. దాని వైశిష్ట్యం అది వేయి పేజీల
నవలగా రూపొందటమే తెలుగు దేశంలో
శిథిలపై ఆక్రమణ మహోత్సుకమై ప్రాచ్య నాగరికత
చివరి మెరుగులను చూపిన విశ్వనాథ హృదయం
సంక్షోభించి వెలువడిన సుభిక్ష విశ్వాసమే వేయిపడగలు" (15)

ఈ విధమైన లక్షణాలను గోచరిస్తూనే ఏక
వీరను కావ్యాంగానూ, వేయిపడగలను ఇతిహాసంగానూ
విమర్శించిన విమర్శకులు మనకు కనపడతారు. వేయి
పడగలు నవల, ఇతిహాసం, ఆధునికేతిహాసం, ఇలా
అనేకమంది వేయిపడగలను 'ఆధునికేతిహాసంగా' విమ
ర్శిస్తున్నారు. సంపత్కుమారాచార్యులు గారు ఇలా విమర్శించారు.

'వెయ్యిపడగల 'వ్యాప్తి', మహాకావ్యశైలి, యుద్ధాల వలన
నెరుక సమగ్రమైయుంది......' అంటూ నవలా
గారు భారతమహేతిహాసాన్ని గూర్చి భాషించిన
విధానమంతా శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి
'వేయిపడగలు' కూడా వర్తిస్తుందనేది అధ్యయనానికి
అనుభవానికి అందివచ్చే విషయం 'ఏకవీర' లా
ఉదాత్త స్థాయి నందుకొన్న 'తెలుగు' నవల వేయిపడగలతో
మహాకావ్యత్వాన్ని సమగ్రంగా సాధిస్తూ' ఇతిహాసత్వాన్ని
సంతరించుకొంది. ఇంతగా విస్పష్టమైన రూపరేఖలతో
ఉదాత్తస్ఫూర్తితో అవతరించిన ఆధునిక ఇతిహాసం
మరొకటి కనిపించదు." (14)

నవలా రూపం మీద కావ్య రూపం, ఇతిహాస రూపం కలిపి ప్రయోగి
చిందిన అనుభవం మనకు కలుగుతుంది. ఈ రెండు రూపాలు కలిసి
నవలకి కొత్త ప్రయోగాన్ని అందిస్తున్నాయని చెప్పవచ్చు. ఏదేమైనా
సామాజిక వాస్తవికతను చిత్రించే నవల సాహిత్యంలో వేయిపడగలకు
కూడా సముచిత ప్రాధాన్యాన్ని కల్పించి దృక్పథాన్ని అలవరచుకోవాలి.

మాట. ఈ విధంగా నవల స్వభావాన్ని బట్టి మనకి అనేక విమర్శలు వస్తాయి. ఈ విధమైన విభిన్న స్వభావాన్ని చిత్రించే నవలల్లో చారిత్రక నవలలు నవ్య సంప్రదాయోద్యమంలో పాలు పంచుకున్నాయి. ఈ ఉద్యమానికి చారిత్రకవాదం ఎంత దోహదం చేసిందో చారిత్రక నవల కూడా అంతే చేసింది. ఈ చారిత్రక నవల పేరు రావడానికి ఆధారం చారిత్రక సామగ్రి. చారిత్రక నవలకుండ వలసిన కొన్ని లక్షణాలను గురించి ఇలాగ చెప్తే ఇలా చెప్పుకోవచ్చు.

ఇ. హెచ్. కార్. అనే చారిత్రక తత్త్వవేత్త చరిత్రను గతానికి, వర్తమానానికి మధ్య సాగే అనంతమైన సంభాషణగా అభివర్ణించాడు. వర్తమానంతో ఇలా పోల్చకుండా గత చరిత్రను పరిశీలించడానికి చరిత్రకారులెవ్వరూ ఒప్పుకోరు. చారిత్రక నవలా కారులు కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవడంలో లోపాన్ని చేయరు. వర్తమాన స్పృహతోనే అంటే వర్తమానంలోని సమస్యలను గమనిస్తూనే గత చరిత్రను పరిశీలిస్తాడు. అందువల్లే చారిత్రక నవలాకారుడికి గతం, వర్తమానం రెండింటిని అర్థం చేసుకోవాలంటే వర్తమానం గతాన్ని గురించి. గతం వర్తమానాన్ని గురించి తెలియ జేస్తుందన్న ఇలాంటి ఉండాలి. అదే అవసరం ఎంతగానో ఉపయోగపడతాయి. రెండింటికి ఉన్న సంబంధం నవలాకారుడికి తెలియకపోతే ఇతి వృత్తాన్ని గ్రహించలేడు. ఒక చారిత్రక యుగానికి గురించిన లక్షణాలు అర్థం అవకపోతే చారిత్రక

నవలని ఎలారాయగలరు? అందువల్ల తాను రాయదలచుకున్న చారిత్రక యుగంలోని లక్షణాలు, ఆ నాటి సాంఘిక పరిస్థితులు బాగా స్పష్టంగా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

తెలుగు సాహిత్యంలోని చారిత్రక నవల పుట్టు పూర్వోత్తరాలను గురించి నోరి నరసింహ శాస్త్రి ఇలా తెలియజేసారు.

"In the last decade of the last Century the Historical Novel in Andhra made its first appearance under the inspiration of Todd's Tales of Rajasthan., the Valour and Courage of Rajasthan heroes was the favourite subject of our novelists, poets dramatists for long time. After a few years the exploits of Sivaji began to share with the Rajasthan heroes the favour of Andhra writers But, our writers had no intimate ~~kno~~ knowledge of social and geographical background or the background of the heroes against which their exploits were enacted. As such, the writings were naturally unconvincing except as were heroic incident without a real background' But, towards the end of first

decade of this century, a comprehensive history of Andhra was first attempted and soon other historians gradually revealed the glories of Andhra history. By their labours thereafter Andhra writers began to present Andhra heroes. They were now in an atmosphere familiar to them and their writings began to be more and more convincing". (17)

ఈయన మాటలు చారిత్రక నవలకు ఏ విధంగా వర్తిస్తాయో మిగిలిన కావ్య, నాటక ప్రక్రియలకు కూడా అదే విధంగా వర్తిస్తాయి. నవల కుండవలసిన లక్షణాలలో వాస్తవికతన్నా చారిత్రక స్పృహ నిబద్ధత చారిత్రక నవలలోని మొదటి లక్షణంగా చెప్పుకోవాలి. మిగిలిన మూడు కూడా నవలలో [illegible] ఉంటాయి. అయితే చారిత్రక నవలా వికాసంలో పైన చెప్పుకున్న నాలుగు లక్షణాల ఒక్కొక్క నవలలో ఒక్కొక్క లక్షణం ప్రధాన పాత్ర వహించి ఉండే అవకాశం ఉంది. కల్పనికతకు ప్రాధాన్యమిచ్చిన నవలలు నవ్యసంప్రదాయ యుగంలో వాస్తవికతా లక్షణాలు ఉన్న నవలలు అభ్యుదయ యుగ చైతన్యంతోనూ వెలువడటానికి వీలుంటుందని చెప్పవచ్చు.

తెలుగు సాహిత్యంలో చారిత్రక నవలా ప్రక్రియా వికాసానికి కారకులైన వారు ముగ్గురు. విశ్వనాథ, [illegible], నోరి

వాటిని ముఖ్యంగా పేర్కొనవచ్చు. చారిత్రక నవలా ప్రయోగాలలో ముగ్గురు మూడు దశలకు ప్రాతినిధ్యం వహిస్తారు. స్వతంత్ర చారిత్రక నవలా వికాసంలో విశ్వనాథ ప్రథమ దశకు ప్రతినిధి. ఏకవీర, బద్దన సేనాని, కడిమి చెట్టు ధర్మ చక్రము అనే చారిత్రక నవల్లలో చారిత్రకాంశం కంటే కాల్పనిక యుగ చైతన్యం ఎక్కువ దర్శనమిస్తుంది. ఈ నవలల ప్రకృతి ఇలా తీర్చి దిద్దబడింది. ఇవి రూపంలో కూడా చిన్నగానే ఉంటాయి. విశ్వనాథ చారిత్రక నవలలను గురించి మొదలి నాగభూషణశర్మ గారు ఇలా పేర్కొన్నారు.

"విశ్వనాథ వారి చారిత్రక నవలలలో ఒక విశేషం ఉన్నది. చారిత్రక భ్రాంతి కల్పించటానికి ఇందుక ఎక్కువగా వాడుక పదరు. ఈ చారిత్ర కాలంలో ఉండేది అంటే, ఈ కథలో ఉండే సంఘటనలు పాఠకులను ఆకట్టుకొంటుంది. నవలలోని కథాభాగం పాత్రలలోని వైచిత్రి, సంఘటనలలో బలం ప్రధానంగా ఉంటాయి. వాటి చరిత్రను ఎంతగా అనుసరించవు. ఒక్క ఏకవీరలో మాత్రం ఇందుకు భిన్నంగా కొన్ని చారిత్రక సంఘటనలను కూడా కథకు అనువైన చోటని తెల్పి చరిత్రను నవలలో ముఖ్య భాగంగా నిర్మించారు." (18

విశ్వనాథ వారి రెండవ తెగకు సంబంధించిన నవలలు 'పురాణ వైర గ్రంథమాల' కు చెందినవి. ఇవి పన్నెండు నవలలు. ఇవన్నీ నవ్య సంప్రదాయ యుగంలో ప్రధాన పాత్ర వహించాయి. వీటిని గురించి విశ్వనాథను గురించి చర్చించే అధ్యాయంలో చర్చించడం జరుగుతుంది. విశ్వనాథ ప్రథమ దశలోని నవలలు తప్ప మిగిలిన తెగలకు సంబంధించిన నవలలు రూపంలో పెద్దవి, స్వభావంలో సంక్షిప్తమైనవి. వాటిల్లో కాల్పనికత, సమాహార స్వభావం రెండూ సమానంగా భాసిస్తాయి. చారిత్రక నవలా వికాసంలో ప్రథమ దశకు చెందిన వారైనా పరిణత దశను కూడా ప్రదర్శించారు విశ్వనాథ" [184]

'చారిత్రక నవలల్లో రెండవ దశకు ఉదా: బాపిరాజు గారు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరి నవలల్లో కథాకాలానికి సంబంధించిన వాతావరణం ఎక్కువగా కనపడుతుంది. వీరి పాత్రలన్నీ బాపిరాజు గారి జీవనంలోని ఉండే ఆదర్శవంతంగా జీవిస్తాయి. వీరి నవలల్లో చరిత్రను కళాత్మకంగా తీర్చి దిద్దడం కనపడుతుంది. ఇందుకు ఉదాహరణగా 'గోన గన్నారెడ్డి', హిమబిందు, అడివి శాంతిశ్రీ, మొదలైన వాటిని ఆనాటి కాలాన్ని, పాత్రలను వీరి నవలల్లో ఎక్కువగా కల్పించడం మనకు కనపడుతుంది. ఈ మూడు ఆంధ్ర చరిత్రకు సంబంధించినవే. శాతవాహనులను, కాకతీయులను, ఇక్ష్వాకులను వారి కాలంలో వాతావరణాన్ని సజీవంగా చిత్రించిన నవలలు ఇవి. వాస్తవాలను చారిత్రక

ఉండిపోలేని ఆరాటం బాపిరాజు గారి నవలల్లో మనకు కనపడే విశేషం. ఈ వాస్తవాలను చిత్రించాలనే ఉద్దేశంతో పాటు భవ్యవంతంగా చిత్రించటంలో 'క్లాసిక్' రూపాన్ని సంతరించుకోవటం జరుగుతుంది. అందుకే సుబ్రహ్మణ్యంగారు చారిత్రక నవల బాపిరాజు కాలంలోనే నవ్య సంప్రదాయ మార్గంలో ఆదర్శ రూపం వైపు పయనించడం నేర్చుకొంది అని అంటారు. (97)

నోరి నరసింహ శాస్త్రి గారు ఈ ఆదర్శరూప ప్రయోగాన్ని గమ్యానికి చేర్చారు. ఆయన నవల్లో చారిత్రక వాతావరణంలో జీవిస్తున్న అనుభవాన్ని ఇస్తాయి. చారిత్రక పాత్రలను చారిత్రక సత్యాలుగా కాక ఆంధ్రప్రజల హృదయాలలోనుంచి వెలువడ్డ ప్రతిరూపకాలుగా భావించి అనుభవాన్ని అందించటానికి కృషి చేశారని సుబ్రహ్మణ్యంగారంటారు. (98) వారి 'నారాయణ భట్టు', 'రుద్రమదేవి', 'మల్లారెడ్డి', 'కవిసార్వభౌముడు', 'ధూర్జటి' మొదలైన నవలలు చారిత్రక నవలా ప్రక్రియకు ప్రమాణాలుగా గుర్తించడం జరుగుతోంది. మొత్తం మీద వీరు ముగ్గురూ నవ్య సంప్రదాయ యుగంలో మూడు మార్గాలకు ప్రవర్తకులుగా కనపడతారు. ఈ యుగంలో వచ్చిన నవలల్లో మరొక స్వభావాలు కనిపిస్తాయి. సాంస్కృతిక, మత, తాత్త్వికాంశాలకు చారిత్రకాంశాల కంటే ఎక్కువ చోటిచ్చే స్వభావం. ఈ స్వభావం విశ్వనాథలో ఎక్కువగా కనపడుతుంది. అంటే

ముందు చెప్పినట్లుగా మొదటి దశ నవలల్లో కాల్పనిక యుగ చైతన్యం ఎక్కువగా ద్యోతకం కావడం, తరువాతి రచనల్లో సమకాలీన స్పృహాంశంతో పాటు అంతగా కాల్పనికత ఉన్నట్లుగా వర్ణించుకోవడం జరిగింది. అందువల్ల విశ్వనాథ నవలల్లో ఎక్కువగా చారిత్రకాంశాలు ప్రధాన పాత్ర వహించవు. విశ్వనాథ వారు తెలిపినట్లుగానే సాంఘిక, సాంప్రదాయిక, మత, తాత్త్వికాంశాలు ప్రముఖంగా గోచరిస్తాయి.

రెండవ తెగకు చెందిన నవలల్లో కథా కాలానికి చెందిన జీవిత విశేషాలు, నాటి అవసరాలు ఎక్కువగా చోటు చేసుకుంటాయి. సమకాలీన జీవన విధానాలకు సంబంధించిన భావ సంఘర్షణలు కనపడతాయి, గాంధీయ సిద్ధాంతం, ఆ సిద్ధాంతంతో ఈ సంఘర్షణలకు సమాధానం కోసం చేసే అన్వేషణ కనపడతాయి. ఈ జనకు అడవి బాపిరాజు గారు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరి నవలలు చదువుతూ ఉంటే ఇతివృత్తం కథా కాలానికి చెందినదైనా జీవితాలలో కలిగే సంఘర్షణలకు సమాధానాలు గాంధీయ సిద్ధాంతంలో అన్వేషిస్తున్నట్లుగా గమనించగలం. మూడవ దశలో అంధ్ర వీరుల, కవులను చారిత్రక భూమికలుగా కుదిరినంత వరకు పరిచయం చేయడం జరుగుతుంది. ఈ చారిత్రక పురుషుల జీవిత విశేషాలను వర్తమాన జాతికి ఒక ఉత్తేజాన్ని కలిగించేటట్లుగా చెప్పడం జరుగుతుంది. చరిత్రలో వివరాలు అందక పోతే ఆ ఖాళీలను కాల్పనిక శక్తితో పూరించడం

జరుగుతుంది. ఈ ఖాళీలు కాల్పనిక శక్తితో పూరించుకుని వాస్తవ స్ఫూర్తిని ఉండనివ్వ ప్రయత్నం ఉంటుంది. ఈ దశకు నోరి నరసింహ శాస్త్రి గారు ప్రతీ నిదర్శనం చూపిస్తారు. వీరి నవలల్లో చరిత్ర కందని విషయాలు కవి తన సృజనాత్మక శక్తితో ఆ వివరాలను పూరించడం జరుగుతుంది. ఇవి యదార్థాలు గానే నమ్మించటం ద్యోతకమవుతుంది.

చారిత్రక నవలల్లో 'చంఘీజ్‌ఖాన్' ప్రత్యేకంగా పేర్కోదగినది. దీనిని తెన్నేటి సూరి రచించారు. 'చంఘీజ్‌ఖాన్' నరహంతకుడు కాదని మధ్య ఆసియాను రాజకీయంగా ఐక్యం చేసిన మహా నాయకుడని ఈ నవల నిరూపిస్తుంది. తార్తారుల జీవిత పద్ధతి, మధ్య ఆసియా రాజకీయాలు ఈ నవలలో చిత్రించారు. తెన్నేటి సూరి ఈ నవలని నోరి నరసింహ శాస్త్రి గారు "The only novel to my knowledge in Telugu which went beyond India for its subject is their Genghiskhan of Sri Suri... .... without any doubt it is one of the best historical novels written in modern times." అని ప్రశంసించారు.

కథా ప్రధానకంగా సాగిపోయే నవల కాక కవితా ప్రయోగానికి ప్రాధాన్యం ఇచ్చి నవలకాక ప్రయోజనాన్ని కలిగించిన ఖ్యాతి విశ్వనాథ వారిది. చరిత్ర కాంశాలను సమకాలీన తత్త్వ దర్శనంతో సమాధానాల వెతుక్కోవటం, చారిత్రక

పురుషులకు యదార్థ చిత్రణంతో ఆదర్శ రూపాన్నివ్వటం, నవ్య సంప్రదాయ యుగంలో ఈ కవులు నిర్వహించిన ప్రజ్ఞా విశేషమైన పాత్రగా గుర్తింపవచ్చు[21]. ఈ విధంగా చారిత్రక నవలా ప్రయోగ కర్తలు ఈ కాలంలో ఎంతో మంది కనపడతారు. ధూళిపాళ శ్రీ రామ మూర్తి, వసుంధర, పాటిబండ మాధవశర్మ, కొర్లపాటి శ్రీ రామ మూర్తి నేటి ముదిగొండ శివప్రసాద్ వరకు ఈ చారిత్రక నవలా ప్రయోగ కర్తలు. ఒక విధంగా చెప్పాలంటే చారిత్రక నవలా ప్రయోగం మాత్రమే నేటి వరకు సాగిస్తోంది.

# మూడవ అధ్యాయం - పాద సూచికలు

1. సుబ్రహ్మణ్యం, జి.వి; సాహిత్యంలో చర్చనీయాంశాలు. పు: 506-510
1a. నాగిరెడ్డి, బి; 1967 ఆంధ్ర పురాణం - సమగ్ర పరిశోధన; పు: 21
2. సుబ్రహ్మణ్యం. జి.వి: 1983 అభినవ ఆలోచనం : పు: 155-180
2a. " " "
3. సత్యనారాయణ, విశ్వనాథ; 1943 భారతి (వ్యా)
4. రామమోహనరాయ్, కడియాల; 1982; తెలుగు కవితా వికాసం, పు. 62
5. నారాయణ రావు, చిలుకూరి; శివభారత ఉపోద్ఘాతం చూడు.
6. సత్యనారాయణ, విశ్వనాథ, 1943 (అక్టోబరు) భారతి. (వ్యా)
7. వేంకట శేషశాస్త్రి, గడియారం; శివభారతము, (పీఠిక) xi-xvi
8. రామమోహనరాయ్, కడియాల; 1982; తెలుగులో కవితా వికాసం: పు: 63

9. హనుమచ్ఛాస్త్రి, ఇంద్రగంటి; 1978; [illegible] (పీఠిక) [illegible]
10. [illegible]; 1990; కరుణశ్రీ కవితా సౌరభం; పు. 119
11. సుదర్శనం, ఆర్. ఎస్; 1968; సాహిత్యంలో దృక్పథాలు; పు: 75
12. I think my 'Ekaveera' and 'Veyipadagalu' are artistically complete in 'Veyipadagalu' I wanted to show the good things of a society that is now said to be of no value. In my opinion I am convinced ~~and~~ also of this, the heart that must rule humanity is replaced by the mind. It is a bone for 'Ekaveera' I wanted to show the war that is waged

in the human hearts by the outward circumstances of life. And 'Ekaveera' is artistically my perfectest work in prose.


సత్యనారాయణ : విశ్వనాథ", 1977 ; విమర్శిని ; ప్ర - 76.

13. 'సుదర్శనం', ఆర్. ఎస్.; 1961 ; సాహిత్యంలో దృక్పథాలు; ప్ర: 102

14. " " " " " ప్ర: 53

15. " " " " " ప్ర: 72.

16. 'సంపత్కుమారాచార్య', కోవెల; 1969 ; విశ్వనాథ సాహిత్య వ్యక్తిత్వ వికాసం ; ప్ర : 94

17. 'నరసింహ శాస్త్రి', నోరి ; 1975 ; 'Telugu Novel' ప్ర: 24.

18. నాగభూషణ శర్మ, మొదలి; 1971; తెలుగు నవలా వికాసం 49

18a. సుబ్రహ్మణ్యం, జి.వి. ; 1991 ; సాహిత్యంలో చర్చనీయాంశాలు. ప్ర. 513.

19. సుబ్రహ్మణ్యం ; జి.వి. ; 1991; సాహిత్యంలో చర్చనీయాంశాలు ప్ర: 513.

20. " " " " ప్ర: 514.

21 " " " " " 515

# నవ్య సంప్రదాయోద్యమం

## విశ్వనాథ దర్శనం.

1. నవ్య సంప్రదాయోద్యమ ప్రయోక్తగా విశ్వనాథ:

సాహిత్య రంగంలో ఎప్పుడూ ఒకే ధోరణి ఉండదు. ఉద్యమం ఎంత ఉధృతంగా సాగినా దానికి ఉపశాంతి ఉండక మానదు. అభ్యుదయం ఒకనాటి ఉద్యమానికి ఆ కాలం నాటి వారు పెట్టుకున్న పేరు. ఆ ధోరణి మారితే ఆ పేరు కూడ మారుతుంది. ప్రతి ఉద్యమం, ప్రతి ధోరణి కూడా పరిణమించవలసిందే. అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు ఆధునిక దృక్పథంలో భారతీయాత్మను జాతీయతను, జాతీయ జీవన ధర్మాన్ని ప్రతిపాదించి చెప్పే ప్రయత్నం చేస్తున్నాయి. జాతీయ దృక్పథం కంటే అంతర్జాతీయ దృక్పథం విశాలమైనదన్న వాదన నేడు ప్రపంచంలో వెనుకబట్టింది. ఈ దృక్పథంలో మనం గతాన్ని సమీక్షిస్తున్నాం. మన పురాణాలు, ఇతిహాసాలు, మహాకావ్యాలు మనకెలా వర్తమాన స్ఫూర్తిని కలిగిస్తున్నాయో తిరిగి పరిశీలించటం ప్రారంభించాం. అలా అది మనం వెనక్కి వెళ్ళిపోవటం కాదు, ముందుకు వెళ్ళడానికి కావలసిన శక్తిని గతం నుంచి తీసుకుంటున్నాం. ఇదిగో ఇదే కర్తవ్యాన్ని ఒకప్పుడు విశ్వనాథ వారు ప్రారంభించారు. ఉద్యమాన్ని నడిపారు. విశ్వనాథ కోరినది ఒంటరి పోరాటం కాదు. అనేక మంది విశ్వనాథ మార్గంలో నడిచి సాహిత్యాన్ని ఉద్యమ రూపంలో నడిపారు. అందరికంటే ఎక్కువ ప్రయోగాలు విశ్వనాథ చేశారు. అందుకనే విశ్వనాథ

నవ్య సంప్రదాయవాద్యానికి నాయకుడైనాడు. ఒక ఉద్యమ నాయకుడికి ఉండవలసిన లక్షణాలు విశ్వనాథలో సంపూర్ణంగా ఉన్నాయి. మనం స్థూలంగా ఉద్యమ నాయకుడి లక్షణాలు ఇలా పేర్కొనవచ్చు. ప్రతిరంగం లోను తన ప్రతిభను చూపడం మొదటి లక్షణం. విశ్వనాథ వారు ఖండ కావ్యాలు, మహా కావ్యాలు, లఘు కావ్యాలు, నవలలు, నాటకాలు ఇలా ప్రతి ప్రక్రియలోను తన ప్రతిభను చూపిస్తూ రచనలు సాగించారు. అందరి కంటె విశ్వనాథ ఎక్కువ ప్రయోగాలు చేయడం విశ్వనాథ సృజనాత్మక ప్రతిభకు నిదర్శనం.

వాదాన్ని వివరిస్తూ రచనలు చేయడం, వ్యాఖ్యాన పూర్వకంగా చెప్పడం. 'రసము వేయి రెట్లు గొప్పది. నవకథాకృతిని మించి' అంటూ రసదృష్టికి ప్రాధాన్యం ఇచ్చారు విశ్వనాథ. భారతీయ సాహిత్యదర్శనం, రస దర్శనం భారతీయ ఆధ్యాత్మిక భావాలు, భారతీయతా దృష్టి, భారతీయ దృక్పథం, సామాజిక దృక్పథం, ఆధ్యాత్మిక స్పృహ లాంటివి సాహిత్యానికి అవసరమని విశ్వనాథ భావించారు. ఈ భావంతోనే తను నమ్మిన సిద్ధాంతానికను గుణంగా వాదాన్ని వివరిస్తూ రచనలు చేశారు. కొన్ని నవలల్లో ముఖ్యంగా భారతీయ ధార్మికవ్యవస్థలను పోషించిన వేయిపడగలలో వ్యాఖ్యాన పూర్వకంగా తన అభిప్రాయాలు తెలియ జేశారు. ఒక్క వేయిపడగలలో చాలా

విశ్వనాథ విశ్వరూపం దర్శించడానికి అని చెప్పడంలో అతి శయోక్తి లేదు. ఇది రెండవ లక్షణం.

తన వాదాన్ని అనుసరిస్తూ వచ్చే తోటి కవులకు నిరాశను పోగొడుతూ ఆశని రేకెత్తించడం, ప్రోత్సహిస్తూ రచనలు చేయడం. ఒక వాదాన్ని ఉద్యమంగా నడపగల శక్తి ఒక వ్యక్తితో మాత్రమే సాధ్యమయ్యేది కాదు. అనేకమంది అనుయాయులు ఆ మార్గంలో అవగాహనతో సొంతంగా విరివిగా రచనలు చేయగలగాలి. అక్షరాలా విశ్వనాథ మార్గంలో నడిచిన అనేకమంది అనుయాయులు మనకు సాహిత్య రంగంలో కనపడతారు. ఇదొక లక్షణంగా చెప్పుకో వచ్చు.

ఉద్యమ నాయకుడిగా ఉండవలసిన మరో లక్షణమే ప్రభావ      ప్రసరణ గుణం. ఈ ప్రభావాన్ని ప్రస రింప జేసే గుణం మనకు విశ్వనాథ వారిలో పుష్కలంగా కనపడుతుంది. అనేకమంది విమర్శకులు విశ్వనాథ తమ పైవేసిన ప్రభావాన్ని స్వయంగా చెప్పుకున్నారు కూడా. తన తరువాతి తరం పై ప్రభావాన్ని వేయడమే కాకుండా సమకాలికులపై కూడా తన ప్రభావంతో చైతన్యాన్ని కలి గించగలిగారు విశ్వనాథ. సమకాలికులందరికీ పెద్దదిక్కుగా, అండగా ఉంటూ మహా కార్యాన్ని సాధించారు. ఈ సందర్భంలో మదివేశ్వరరావు గారి మాటలు చూడండి. ఆయన వ్యక్తిత్వాన్ని గురించి ఇలా అన్నారు.

"ఒక మహా కావ్యాన్ని చదువగానే ఒక తృప్తి కలగాలి. ఒక బాధ కలగాలి. అది కేవలం మనస్సును స్పందింప చేయడమే కాదు, జీవితానికి సంబంధించిన తెలివిని పెరియించేది, మనకు అండగా నిలిచేది. భారతం చదివితే అట్టి అనుభవం కల్గుతుంది. కల్పవృక్షం చదివినా అలాంటి అనుభవమే కల్గుతోంది." '

ఈ విధంగా 'కల్పవృక్షం' నవ్య సంప్రదాయోద్యమ యుగంలో ప్రభావాన్ని ప్రసరిస్తూ మహాకావ్యాల అవతరణకు దారి తీసింది. ఈ సందర్భంలో విశ్వనాథ నవ్య సంప్రదాయ మార్గానికి అనేక శక్తులు ఎదురయ్యాయి. వాటి నన్నింటిని ప్రక్కకు త్రోసి తన మార్గాన్ని సాహిత్య రంగంలో సుస్థిరం చేసుకున్నారు. సంప్రదాయ వ్యతిరేకులు విశ్వనాథ సంప్రదాయాన్ని ఎలా విమర్శించారో ముందు అధ్యాయాల్లోనే వర్ణించుకున్నాం. వాటి నన్నింటిని ఎదురీది మరీ విశ్వనాథ విజయం సాధించారని చెప్పవచ్చు. ధార్మికవిలువలను కాపాడాలనే అభిప్రాయంతో విశ్వనాథ అనేక ప్రక్రియలలో తన వాదాన్ని సిద్ధాంతపరంగా చెప్తూ ఉంటే, సమకాలీనంగా సాగిన సంప్రదాయ వ్యతిరేకులు 'స్వేచ్ఛాజీవితాన్ని' 'విశృంఖలత్వాన్ని' పోషిస్తూ రచనలు చేయడం గమనించవచ్చు. ఈ రకమైన రచనలు చేయడంలో 'చలం'ను పేర్కొనాలి. చలం సాహిత్యంలో స్త్రీని గురించిన అభి-

ప్రాయాలు స్త్రీ స్వేచ్ఛకు సంబంధించిన అనేక విషయాలు ఆ కాలంలో ఎంతో సంచలనాన్ని రేపాయి.
అయితే ఆచరణ యోగ్యం కాని వట్టి సిద్ధాంతం ఎంత మందిని ఆకర్షించ గలదు.? ఇలాంటి వాదాలను విశ్వనాథ గమనిస్తూనే తన దృక్పథంలో, తన దర్శనంతో, జీవితాన్ని సంపూర్ణంగా ఆకళింపు చేసుకున్నారు. విశ్వనాథ లోకాన్ని లోకంలోని లోతులని తన దర్శనంతో అర్థం చేసుకున్నారు విశ్వనాథ. అందుకే ఆచరణ యోగ్యమైన సిద్ధాంతాలే విశ్వనాథ ఆదర్శంగా పెట్టు కొన్నారు. అవే సాహిత్యం ఎంతో కాలం బతికి ఉండటానికి అవసరమవుతున్నవని అని భావించారు. సాహిత్యానికి ఒక విధంగా ఆరోగ్యకర వాతావరణాన్ని కల్పించాలని విశ్వనాథుడు గురించి మనం చెప్పు కోవచ్చు. అందుకే విశ్వనాథ సంప్రదాయ నిరాసనాన్ని గమనించడంతో తిరిగి సంప్రదాయ ఔన్నత్యాన్ని ఆధునికులకు అర్థమయ్యే రీతిలో చెప్పడానికి ఉద్యమించారు.

విశ్వనాథ వారు దాదాపు ఒక అర్ధ శతాబ్దం ఆంధ్ర సాహిత్యానికి తన ప్రయోగం చేత ఒక ప్రామాణికత సృష్టించి తన ఆలోచన చేత ఒక క్రొత్త సంప్రదాయాన్ని అనుష్ఠానం చేశారు. తాను జీవిస్తున్న జాతి ఆత్మ ధర్మాన్ని, సమకాలీన సాంఘిక సమస్యలను భారతీయ దృక్పథంతో విశ్లేషణాత్మకంగా చూసే వివేకాన్ని సాహిత్యం ద్వారా సమాజానికి అందించారు. విశ్వనాథ వారు తమ జీవిత

కాలంలో సృష్టించిన సాహిత్యాన్ని పరిశీలిస్తే ఆనాటి తెలుగు సమాజం పొందిన పరిణామాలు, జాతి పొందిన సుఖ దుఃఖాలు, సామాజిక, సాంస్కృతిక జీవిత మథనం అన్నీ మన కళ్ళముందు ప్రత్యక్షమవుతాయి. ప్రపంచ సమస్యలకు పరిష్కారం భారతీయ దర్శనమే ఇవ్వగలుగు తుందన్న ఆత్మ విశ్వాసం కలుగు తుంది.

'ఈ శతాబ్దంలో విభిన్న భావజాలాలకు ప్రాతినిధ్యం వహించే రచయితలు, వారి రచనల ప్రత్యేక ఉద్యమ తరంగాలుగా సాహిత్యంలో కనపడుతూ వున్నాయి. అయితే అది సాహితీ రంగంలోనూ, సామాజిక రంగంలోనూ కూడా మనకు గతం నుంచి వారసత్వంగా సంక్రమిస్తూ వస్తున్న సంప్రదాయపు విలువల స్పృహ, వర్తమానాన్ని విడబాయలేక పోయాయి. అది గమనించ వచ్చు. విశిష్టంగా, జీవనదిలా గతం వర్తమానంలోకి అభినవ రూపంలో అవతరిస్తూ ఆధునికతను సంతరించు కుంటూ వస్తోంది. ఈ శక్తి నవ్య సంప్రదాయ మార్గానిది. ఈ ఉద్యమానికి నాయకుడు విశ్వనాథ. సర్వ ప్రక్రియలలోను సర్వతో ముఖ ప్రతిభను ప్రకటించారు. వీరి సాహిత్యాన్ని మనం నాలుగు దృష్టులతో పరిశీలించవచ్చు. (1) సాంస్కృతిక దృష్టి (2) సామాజిక దృష్టి (3) తాత్త్విక దృష్టి (4) కళాత్మక దృష్టి.

1. సాంస్కృతిక దృష్టి :- ఇతర దేశాల కళా సంస్కృతులు మనకు దగ్గరైన తర్వాత మనకు మన దేశంలో వారసత్వంగా వస్తున్న సాంస్కృతిక విలువలను పునర్విమర్శించుకోవలసి వచ్చింది. వాటి ఫలితాలే మనకు వచ్చిన వివిధ సంస్కరణోద్యమాలు. దేశీయమైన సాంస్కృతిక లక్షణాలను హేతువాద దృష్టితో పరిశీలించాల్సి వచ్చింది. ఆర్య సమాజం, బ్రహ్మ సమాజం, వివేకానంద మొదలైన వారి కృషి ఫలితంగా సంస్కృతి సంబంధమైన మన దృక్పథంలో మార్పులు వచ్చిన మాట నిజం. కానీ ఈ సంస్కరణోద్యమాలేవీ గతాన్ని సమూలంగా విధ్వంసం చేయాలని కోరలేదు. ఒక రకంగా చెప్పాలంటే ఎలా నాశనం చేయాలని ప్రయత్నించిన ఇతర శక్తులను ఎదుర్కొని గతాన్ని వర్తమాన దృష్టికి తగినట్లుగా పరివర్తించే మార్గాన్ని చూపాయి. నవ్య సంప్రదాయానికి ఈ వైఖరి ఒక దృష్టి.

2. సామాజిక దృష్టి :- సామాజికంగా మనం నడిపిన ఉద్యమాలలో ప్రధానమైనది స్వాతంత్ర్యోద్యమం. మన స్వాతంత్ర్యోద్యమం ప్రపంచపు స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. దేశంలో ఉన్న విచ్ఛిన్నకర శక్తులను ఎదుర్కోవడానికి కానీ, పరాయి పాలనను అంతమొందించడానికి కానీ సాయుధ విప్లవమే అనేక దేశాలలో పరిష్కార మార్గంగా కనబడుతుంది. కానీ భారత దేశంలో గాంధీ మార్గానికి చెందిన సత్యాగ్రహోద్యమం సమస్యల పరిష్కారానికి శక్తిమంతమైన

సాధనమైన ఈ శాంతి విప్లవం ప్రపంచమంతటికీ బాట
చూపింది. ఈ రాజకీయ చైతన్యం, ఈ సత్యాగ్రహోద్యమం
ప్రపంచంలోని సైనిక తిరుగుబాట్లు కంటే ప్రజాస్వామ్య
మార్గాలననుసరించింది. ఇది నైతిక దృక్పథం. ప్రజలు భౌతికంగా,
ఆర్థికంగా, నైతికంగా, వైజ్ఞానికంగా, కళాత్మకంగా, ఆధ్యాత్మి
కంగా, వైయక్తికంగా గానీ, సామూహికంగా గానీ వికసించే
ప్రయత్నానికి కావలసిన ప్రభుత్వ వ్యవస్థ దేశానికి అవసరం. ఈ
ప్రగతి సాధించడానికి ఎలాంటి నియంత్రణాలు ప్రజలు సహిం
చకూడదనే స్వేచ్ఛా సూత్రం భారతప్రజలు తమ స్వాతంత్ర్యో
ద్యమం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారు. ప్రపంచానికి నేడు
గాంధేయ వాదం ఏకైక ఆమోదయోగ్యంగా కనపడు
తోంది. సామాజికంగా నవ్య సంప్రదాయానికి ఈ చైతన్యం
మరో దృష్టి.

3. తాత్త్విక దృష్టి:- భారతీయ దర్శనం శాస్త్రీ
యమైనది. తాత్త్వికంగా భారత దేశం ఎప్పుడూ ముందం
జ వేస్తూనే ఉంది. వివేకానందు ప్రపంచానికి చాటినట్లు
గా భారతీయ దర్శనం విశ్వదర్శనం. తనలోని వెలుగును
బయటకు ప్రసరింప చేస్తుంది. అలాగే నాలుగు దిక్కుల నుం
వచ్చే భద్రమైన ఆలోచనలన్నింటిని భారతీయత గ్రహి
స్తుంది. 'కొత్త పాతల మేలు కలయిక క్రొమ్మెరుంగులు
చిమ్మగా' భిన్నత్వంలోకి ప్రయోజన సాఫల్యంగా మార్పుకు
పోయింది. రామకృష్ణ పరమ హంసనుండి రమణ మహర్షి,

వివేకానంద, అరవింద, సత్య సాయి బాబా మొదలైన వారి దర్శనాలన్నీ భారతీయ తాత్త్విక దర్శన శక్తిని ప్రసారించి వికసింప జేశాయని చెప్పవచ్చు. భారతీయ తత్త్వ దర్శనం ప్రధానంగా అద్వైత సంబంధమైనది. ఈ ఆధునిక తాత్త్విక దర్శన, వికాస చైతన్య స్ఫూర్తిని కలిగించేది నవ్య సంప్రదాయంలోని మరో దృష్టి.

4. కళాత్మక దృష్టి :- నవ్య సంప్రదాయం కళా రంగాలలో కూడా ప్రవర్తిల్లింది. చిత్రకళ, శిల్ప, నృత్య, నాట్య నాటక కళలలో నవ్య సంప్రదాయోద్యమాలు భారతీయ కళా వైశిష్ట్యానికి కొత్త అనన్యమైన ప్రయోగ పద్ధతులను ప్రసాదించాయి. అందులో సాహిత్య రంగం ప్రత్యేకంగా చెప్పుకోదగింది. మన తెలుగు సాహిత్యం ఈ దిశగా ఎన్నదగిన శక్తిమంతంగానే పోషించిందని చెప్పుకోవచ్చు. సాహిత్య శక్తి దర్శనం మీద, ప్రయోగం మీద, సామాజిక స్వభావం మీద, సమాజ స్పందన మీద ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. ఈ నాలుగింటి లోను నవ్యతను సాధించింది నవ్య సంప్రదాయోద్యమం.

ఈ నాలుగు రకాలైన చైతన్యాలను శక్తిమంతమైన రీతిలో రూపొందించినవారు నవ్యసంప్రదాయవాదులు. వీరందరికి నాయకుడు విశ్వనాథ అని చెప్పుకోవాలి.

'కవిత్వంలో సాహిత్య దృక్పథం' అనే శీర్షికలో ఈ విషయాన్ని విశ్వనాథవారు 'రసము వేయి రెట్లు గొప్పది' అన్నారు.

నియమాలకు, నిబద్ధతకు కట్టుబడి పోయిన వామ పక్షీయుల విశ్వనాథను సాహిత్యాన్ని వెయ్యేళ్ళ వెనక్కి తోస్తున్న సంప్రదాయ వాదిగా గేలి చేశారు. విచిత్రమేమంటే ప్రపంచ భాషా సాహిత్యాలన్నీ కావ్యాలను తులన పద్ధతిలో పనికివచ్చే సాహిత్య సిద్ధాంతం రస సిద్ధాంతమని ఆయా విమర్శకులు చెప్తున్నారు. ఈ రస భావం విశ్వజనీనంగా అంగీకరించబడింది. సమకాలీన ప్రాచ్య, పాశ్చాత్య, సాహిత్య దార్శనికులు, కవులు, విమర్శకులు అంగీకరిస్తూనే ఉన్నారు. ఇంకా చెప్పాలంటే మన సాహిత్య చర్చ నంతటిని ధ్వని, వక్రోక్తి, ఔచిత్య, గుణ, రీతి, రస సంప్రదాయాల పాశ్చాత్య, సాహిత్య విమర్శా ప్రస్థానాలకు పరోక్ష ప్రేరకాలుగా ఉన్నాయని గుర్తించారు.

ఇదే సమయంలో మరిం మన సాహిత్య సిద్ధాంతాలు పాశ్చాత్యులు విశ్లేషించారు. సంస్కృతంలోని 'కెథార్సిస్' అను భావంలోని 'స్వభావం'కి దగ్గరగా ఉండే కొన్ని కొత్త రూపం లో ఉపయోగిస్తోంది. ఇదే మన నవ్య సంప్రదాయ పండితుల రస దర్శనం. అందుకే కాలంలో తెలుగులో వచ్చిన విశిష్ట గంభీర, విషాదాంత నాటకాలు, చారిత్రక కావ్యాలు, రామాయణ కల్ప వృక్షంలోని శోకాన్ని తెలిపిన 'కావ్యం' పాత్రల రస పోషణ శిల్పాన్ని అర్థం చేసుకొనడానికి కావ్య, ప్రాచ్య, పాశ్చాత్య సిద్ధాంతాల సమన్వయ దృష్టితో నవ్యంగా రూపొందించినవి. వీనికి ప్రతినిధి విశ్వనాథ. నవ్య సంప్రదాయ పండితుల సంప్రదాయ, ... మయం ... సిద్ధాంతీకరణను ... నూతన ...

ప్రస్థానం సాగినప్పుడే జీవితం సమగ్రం, సంపూర్ణం అవు
తుందని భావిస్తారు. రామాయణ కల్పవృక్షం ఈ దర్శనానికి
కళాత్మక విశ్వరూపం.'

'అభ్యుదయ వాదులు కవితకు సంబంధించిన
ప్రక్రియలకు సామాజిక దర్శనం మూలమని వ్యాఖ్యానించే
యత్నం చేశారు. నవలా ప్రక్రియకు ప్రధానమైన సామా
జిక వాస్తవికతను కవితా ప్రక్రియలకు కూడా ఆపాదిం
చాలని ప్రతిపాదించారు. వారి వాదం సాహిత్య జగత్తుకు
పెను సవాలైంది. ఖండించియు సాహిత్య దర్శనానికి ప్రతి
రేకించాడని సూత్రప్రాయ లక్ష్యంగా పెట్టుకొన్నారు. తిరుగుబాటు
తత్వానికి ప్రోగ్రెసివ్ వ్యవస్థను నిర్దిష్టంగా చెప్పి ప్రతి
రేకంగా ఎంచుకొన్నారు. కవిత్వం శిల్ప ప్రాధాన్యతను
చర్చ విలువను, ఉద్యమ ప్రవృత్తిని కూడా గుర్తించాలని వాదించారు.
ఈ ఉద్యమానికి ప్రతిరేకించి సామాజిక చైతన్యానికి దూరంగా
వుండా మార్క్సిస్టు సాహిత్య ప్రక్రియలను చేపట్టి ఎంతో
నవ్యతా నిర్వహించారు నవ్య సంప్రదాయ కవులు. విభిన్న
సామాజిక సాహిత్య ప్రవాహంతో సాగిన నవ్య రసమార్గమని
చెప్పుకొన్నారు. నవ్య సంప్రదాయోద్యమంలోని వైవిధ్యాలు
దృష్టిలు సాహిత్యోద్యమంలా సంగమించాయి. సామాజిక
సమస్యలను చరిత్ర ప్రవాహంతో వ్యక్తీకరిస్తారు, వారు. ఈ
సాహిత్య ప్రవాహంతో సకారాత్మకంగా ప్రతిస్పందించారు ఉద్యమ
విశ్వనాథ వారి నాయకులు. [1.a]

సంప్రదాయంగా మనం అనుసరిస్తున్న రస సిద్ధాంతం నవ్య సంప్రదాయోద్యమంలో మార్పు చెందిందని చెప్పుకున్నాం. ఈ సందర్భంలో పాశ్చాత్య సాహిత్యోద్యమాలను ఒకసారి పరిశీలిద్దాం.

తెలుగులో నవ్య సంప్రదాయోద్యమం సుమారు 1933-34 సంవత్సరాలలో ఆరంభమయిందని చెప్పుకోవడం జరిగింది. అదే కాలంలో మహాకవి, నాటకకర్త, విమర్శకుడు అయిన టి.యస్. ఎలియట్ రాసిన సాహిత్యం రాణనారంభించింది. ఆయన రాసిన "The use of Poetry" and the use of Criticism" అనే వ్యాస సంపుటి అదే కాలంలో వెలువడింది. అదే కాలంలో తెలుగులో రామాయణ కల్పవృక్ష రచన ఆరంభమయింది. ఈ ఇద్దరూ కాల తత్త్వాన్ని బట్టి పుట్టిన వారు కావడం విశేషంగా చెప్పుకోవచ్చు. వారి ఉద్యమాలు యుగోచిత సాహిత్య మార్గాలే.

తెలుగు సాహిత్యంలో విశ్వనాథను ఎలియట్ తో పోల్చి చెప్పడం పరిపాటి. కారణం ఇద్దరిలోను కనపడే సామ్య లక్షణాలెన్నో కావచ్చు! ([illegible] మూర్తి'లా మరి వారు (ప్రభాకర శాస్త్రి గారు ఇద్దరిదీ సాదృశ్యం సమగ్రంగా చర్చించారు. మన కావ్యాన్ని గురించి ఎలియట్ అభిప్రాయం 'ఎలాగా' సమన్వయ పూర్వకంగా ఉంది.

"ఒక దేశపు నాగరికత పరిపాకం చెందినప్పుడు కవి మనస్సు పరిపక్వం చెందినప్పుడు మహా

కర్పూరం అవతరిస్తుంది. 'పరిపాకం' అంటే ఏమిటంటే
పరిపాకం పొందిన వారికి తెలియ చెప్పటం
సాధ్యం కాదు. మనం ఎదిగి పరిపక్వత కలిగి
ఉంటే ఆ లక్షణాన్ని వెంటనే గుర్తిస్తాము.
పరిపక్వమైన భావంతో పాటు పరిపక్వమైన
వేరు భావాలు, వైఖరులు, అలవాట్లు కూడా
ఉంటాయి. ప్రజలలో పర్యవసానం వల్ల
విశ్వాసం బలపడుతుంది. భవిష్యత్తులో
గాంధీలాంటి మహానుభావులు పుడతారు. శక్తికి
ప్రాధాన్యతలను తగ్గించి వేస్తూ ఉంటాయి.
ఇలాంటి పైనా ఉన్న సంప్రదాయాలలో మనకు అభయం
ఉంటాయి. ప్రజాస్వామ్యం పొందిన స్త్రీలకు భయపడి
ఉన్నా, అది స్వంతం కాదు పోయింది. సిద్ధమైన
మనుషుల్ని తీర్చిదిద్దే చరిత్ర, శక్తి గొప్ప
వ్యక్తుల మాత్రమే కాకుండా మనలోని దివ్య
నాగరికత, చరిత్రలను గుర్తించే పరిజ్ఞానం
సంపాదించుకుంది. భారతీయ భావం ఏమిటి కేవల
పక్షం అలవాటయింది ఈ రకంగా ఎదిగిన ప్రజా
కావాలి. ప్రజాస్వామ్యం పొందిన స్త్రీ అంటే
ఇల్లాంటి స్త్రీ తలచిన 'పసుపుగారి'
'ఇది ప్రతిఘటించిన నాడిన భావం' అని చెప్పాడు
ప్రకటించారు 'ఇది-ఈమె స్వాతంత్ర్యం' ప్రశ్నలు

పూర్తిగా వ్యక్తం చేసింది అనగలగాలి."2

విశ్వనాథ మహా కావ్యాన్ని గురించి ఇలా అంటారు.

"కావ్యం శిల్పముతో కూడినది. శిల్ప శక్తి తగ్గని యే కావ్యమైన పరిగ్రాహ్యము కాగునా. పాశ్చాత్య మహా కావ్యములు శిల్ప భారములనుట చేతనా యుక్తులు మత సంప్రదాయంలో విషయములు మనవి కరకాలయినను వాటిని పరిగ్రహించ వచ్చును. కవయితల కారు శిల్ప బుద్ధి తగ్గినచో కావ్యము, కావ్యమగునా. శిల్ప మన్నదెట్టు నొద్దనుండి కావ్య మహత్త్వము గల సార్వత్రికమైన విషయము. ప్రపంచ మెంత మహత్తుమైనదో, ఎంత వివిధమైనదో కవితా విస్తృతి యంతే యనంతమైనది యంత వివిధమైనది."3

మహాకావ్యం గురించిన అభిప్రాయాలు నిర్దిష్టంగానే సర్వ గుణాల్ని తెలియ జేస్తున్నాయి.

"Life as a whole" అనేమాట ఎలియట్ చెప్పిన యేనుక్క సంపూర్ణ మానవ జీవిత దర్శనానికి సార్థకంగా సరిపోతుంది అది భారతీయ జీవన దర్శనం. ధర్మార్థ కామ మోక్షాల ఈ సంపూర్ణ తత్త్వాన్ని సాధించే నాల్గు సమాన సోపానాలు విశ్వనాథ ఈ సంపూర్ణ జీవితాన్ని తమ వేయిపడగలు కల్పవృక్షంలోనే చిత్రీకరించారు. ఇంతేకాదు ఇటువంటి నేమాలు పెయిడలుకొని మహా కావ్యాలగానూ అనుకోవచ్చింగా

'సంపూర్ణ జీవితాన్ని' ఎవు వేయి పడగల్లో, కల్పవృక్షంలో చిత్రీకరించారు. అంతే కాదు, ఆయన నవలలు మొదలుకొని మహా కావ్యాలదాకా అనుస్యూతంగా 'సంపూర్ణ మానవ జీవిత శోభాఖ్యానమే చేయబడింది. అందుకే ఆయన మానవ జీవిత భాష్యకారుడు."4

"విశ్వనాథ glory వైభవాన్ని మాత్రమే చెప్పాడని 'సనాతనవాది' అని. ఇది ఈనాడు ఎంత ఉపయోగపడి ఉండని ఆధునికులు ప్రశ్నిస్తారు. ఎన్నో యుగాలు గడిచినా, ఎన్నో నాగరికతలు మారినా, విశ్వవ్యాప్తంగా ప్రముఖంగా నిలిచేది మానవ స్వభావం నిత్యం 'నిర్గా' టి. యస్. ఎలియట్ పై కూడా యిటువంటి విమర్శని చేయబడింది. ఎలియట్ గతకాలంలో తలదాచుకొనే వాడని వాళ్ళు చెప్పటానికి కారణం ఎలియట్ తాను ఒక చోట చెప్పిన మాటలే. అవి యిలా ఉన్నాయి. "సాహిత్యంలో నాది సాంప్రదాయికమైన మార్గం. రాజకీయంలో రాజ పక్షావలంబిని, మతంలో రోమన్ కాథలిక్‌ని." ఈ మాటలు ఆధునిక కాలానికి ఎబ్బెట్టుగా తోచవని విమర్శకులు."5

సంప్రదాయ మంటే ఏమిటో అని తెలియని వారికి విశ్వనాథ 'సంప్రదాయమంటే' ఏమిటో

తెలియటం కష్టం. ఆయన ఎంతటి సనాతనుడో అంతటి ఆధునికుడు. 'ఉన్నవారు ఈనాడు ఉన్నారు' మరి పై ఉపప్రశ్నకు కారణాలేమిటో తెలియదు? 6 అంటూ ఎలియట్ ను ఉద్దేశించి సంబోధించినవి. వాటికి ఐ.ఎ. రిచర్డ్సు ఇలా సమాధానం. ఇలా చెప్పారు.

"It is quite true that the central process in all Mr. Eliot's best poems is the same; the conjugation of feelings which though superficially opposed....... Mr. Eliot is neither sighing after vanished glories nor holding contemporary experience up to scorn. Both bitterness and desolation are superficial aspects of his poetry." 7

పై మాటల్లో ఎలియట్ ను గురించి చెప్పిన శ్రీశ్రీ రోమను కాలాల వైభవం. విశ్వనాథను గురించి శ్రీశ్రీ 'రామాయణ మహాభారత కాలాల వైభవం' అనే మాటలు అంటే శ్రీశ్రీ వాదం సరిపోతుంది. ఎలియట్ ని, విశ్వనాథను 'ఒకే' మూస లోకి నెట్టి విమర్శిస్తే రిచర్డ్సు చెప్పిన మాటలు ఇద్దరికీ వర్తిస్తాయి. ఎలియట్ రచనలైన 'వేస్ట్ ల్యాండ్' 'ఫోర్ క్వార్టెట్స్' అనే కావ్యాలను పరిశీలిస్తే విశ్వనాథ రచిత పురాణాలు, భావాలు

వాటన్నిట్లో కనిపిస్తాయి. 'వేస్ట్‌ల్యాండ్' బృహదారణ్యకోపనిషత్తుకు దగ్గరగా ఉంటుంది. ఉపనిషద్వాక్యాలతో జీవితానికి ఉత్తమోపాయాలనీ, వాటిని శిరసా వహించాలన్నట్లుగా ఏలియట్ అదే బోధిస్తుంది. కావ్యం అంతా శాంతియుతంగానే ఉండదు వంటి శ్శాంతి శ్శాంతిః తో ముగుస్తుంది. 'ఫోర్ క్వార్టర్స్' లో కూడా గతాన్ని గురించిన సమన్వయం విశ్వనాథ రాసిన 'వేయి పడగలు' అనే నవలతో పోల్చవచ్చని ప్రభాకరం రావు గారు చెప్పారు."[8]

'ఎలియట్ సాహిత్య సృష్టి అంతటిలోనూ ఉత్కృష్టంగా అనుస్యూతంగా చెప్పబడ్డ విషయం ఒకటే. అది మానవ స్వభావాన్ని పవిత్రం చేయడం. ఇది బాహ్య దృష్టికి తెలియదు. ఎలియట్ జీర్ణమై శిథిలమైపోయిన గత వైభవాన్ని తలచుకొని నిట్టూర్పులు విడవడం లేదు. అలాగని సమకాలిక జీవితానుభవాలను హేళనగా చూడటం లేదు. తిరస్కార ప్రశంసలు రెండూ అతని కవితాదృష్టికి బాహ్యమైన విషయాలే. అంటే ఏమిటి? కవిది సమదర్శనం - తుల్యదృష్టి. ఈ మాటలు విశ్వనాథ చెప్పిన 'ఉర్వి లోపల కవి యోగి వంటి వాడు' అనే మాటలతో సంవదిస్తుంది.'[9]

పై మాటలన్నీ తెలుగులో వచ్చి సంప్రదాయ ప్రతినిధిగా విశ్వనాథ పాశ్చాత్య దేశాలలా చెయ్యొచ్చునని ఇదే చేస్తున్న ఎలియట్ వంటి మహా వ్యక్తుల ఆత్మ ప్రయోగాలు

సమాంతరమైన అభిప్రాయాలు సిద్ధాంతాలు కలిగి ఉన్నారన్న విషయం సాహిత్య క్షేత్రంలో స్వీకరించబడిందని ఋజువు చేస్తున్నాయి.

ఈ విధంగా విశ్వనాథ సాహిత్య దర్శనం ఏమిటో మనకు తెలుస్తూ ఉంది. విశ్వనాథ తన సాహిత్యంలో మానవ స్వభావాన్ని గురించి, తన జీవన దర్శనాన్ని దర్శింప చేస్తారు.

2. ఖండకావ్యాలు – విశ్వనాథ:

విశ్వనాథ ప్రథమంలో తన సాహిత్య జీవితాన్ని ప్రారంభించింది ఖండ కావ్యాల తోనే. భారత కవిత్వం రాసి అందులోని లోటుపాట్లను గ్రహించి, భారతీయ ఆధ్యాత్మిక, భారతీయ సాహిత్య దర్శనం, భారతీయ ధార్మిక విలువలను పోషించే లక్ష్యంతో ముందుకు మహాకావ్య ప్రక్రియను చేపట్టి సాగిపోయారు. నవ్య సంప్రదాయవాదానికి నాయకుడుగా సాహిత్య రంగంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. అయితే ప్రారంభంలో జాతీయోద్యమం, రాష్ట్రోద్యమ కాలంచే ప్రభావితులై ఖండకావ్యాలను వెలయించారు. ఇవి ప్రభావాత్మకంగాను, దేశభక్తితో రాష్ట్రాభిమాన కవిత్వాన్ని పాడి స్వాతంత్ర్యోద్యమ గీతాలుగా ఉండేవి. ఇవి భావకవిత్వం కంటే భిన్నమైనవిగా గుర్తించడం జరుగుతోంది. ఎలాగంటే చరిత్రను గురించి అధ్యయనం సాగుతున్న ప్రారంభ దినాలలో వస్తువు సరిగా అందనప్పుడు దానిపై రచన కొంత కావ్య ప్రక్రియలలో ఉండడానికి సహజంగానే అవకాశం ఉండదు. అందువల్లే చారిత్రక కావ్యాల కంటే చారిత్రక ఖండ కావ్యం ముందు వచ్చింది. ప్రబంధ కవిత్వ రూపంలో ఈ విధంగా వెలువడిన ఖండ కావ్యం క్రమంగా నవ్య సంప్రదాయోద్యమ కవుల చేతులలో పడి మహాకావ్య గౌరవంతో చారిత్రక కావ్యంగా పరిణతి చెందింది.

ఆంధ్ర పౌరుషం రాసే నాటికి విశ్వనాథ వారికే

ఇదొప్పై రెండు సంవత్సరాలు. ఇది గ్రహించవలసిన విషయం.

'విదళింప నలుకకు బంగరు(
గోదవరీ తీర మహిత గండ కుంజరములకై
ఖలనాలికి నైజము :
గాఢాలింగన విధికి వయసు కారణమగునే' → భక్త్యనాదవశకాలం.

విశ్వనాథ వారు బాల్యం నుంచే సామాజిక స్పృహ కలిగిన వారని చెప్పటానికి వారు రాసిన ఈ దేశభక్తి మాంక ఖండ కావ్యాలే నిదర్శనాలు. వారు రచించిన 'ఆంధ్ర ప్రశస్తి' ఇక్కడి రీతులలా ప్రశస్తమైనది. వీరి నోటి వెలువడిన కవిత్వం అంతటి చరిత్రకు ప్రాణప్రతిష్ఠ జరిగించిందని ఆచార్య కొండపల్లి లక్ష్మీరంజనం గారు అభిప్రాయపడ్డారు. 'ఆంధ్ర ప్రశస్తి'లో శ్రీకాకుళం రాజధానిగా ఆంధ్ర దేశం పాలించిన ఆంధ్ర విష్ణువు, ఆంధ్ర వింతవాహన సామ్రాజ్య నిర్మాతయైన శాతవాహనుడు ఆంధ్ర చక్రవర్తిగా ప్రసిద్ధికెక్కిన గౌతమీపుత్ర శాతకర్ణి, వేగి క్షేత్రము, ప్రోలరాజు, చంద్రవంక యుద్ధము మొదలైన విషయాలను గురించి రాసిన ఖండకావ్యాల హారం ఆంధ్ర ప్రశస్తి. వేగి క్షేత్రంలోని ప్రతి దేశము పూర్వవైభవ ప్రతీకంగా విశ్వనాథ చెప్పారు.

'ఈ నా పదాంకిత క్షోణి నేలలు ధ
న్యోచనంబులంట శ్యామల వనమా.
ఈ నా ద్రాక్షాలతాంతమైన భూములలోని
నా కార్య ఘనులు దిక్కుల నిక్కగా

ఈ నా శరీర మందివత కించిన గాలి
యెంత ప్రాణమ్మ్ మెదుకొనెనా.
ఈ నా తనువు పూర్ణమైన యాకాశమ్ము
నేత్రము కృపలు తప్పిలుపసిలియు."

అంటూ పురాణైత్యానికి విశ్వనాథ కట్టుబడటం కనపడుతుంది.

"గోదావరీ పావనోదార వాః పూర
మఖిల భారతము మాదన్న నాఁడు
తుంగ భద్రా సముత్తుంగ రంగముల తోడ
కవుల గానము శ్రుతిఁ గలయు నాఁడు
పెన్నేరి సముత్పన్న కైరవదళి
శ్రేణిలో తెన్గు వాసించు నాఁడు
కృష్ణాతరంగ నిర్నిద్ర గానము తోడ
శిల్పమ్ము తొలిపూజ సేయు నాఁడు.
కక్కరజ్ఞాన మెఱుగదా యాంధ్రజాతి?
విపుల కృష్ణానదీ సైకతముల యందు
కోకిలపుఁ బొంటు పిమ్ముగ గాండ్లు కట్టి
నెర్పు కొనబడి పూర్ణిమానిశల యందు." — ఈ — ౨౩.౬.౮

అంటూ విశ్వనాథ ప్రబంధాత్మకమైన సాహిత్యానికి భావకవిత్వానికి ఊపుల రాసి క్రమంగా 'మహాకావ్య నిర్మాణ' లక్ష్యంతో సత్ సంప్రదాయ మార్గం వైపు పయనించి నవీన ప్రయోగాలు చేసి, జాతిని చైతన్యవంతం చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ జన్మ లక్షణం పూర్వజన్మ సంస్కార ఫలిత మని భారతీయులు నమ్ముతారు. జన్మజన్మల అనుభవాలు వాసనలుగా సంక్రమిస్తాయని మన సిద్ధాంతాలు అంగీకరిస్తున్నాయి. పుట్టుగానే తెలిసి పోతుంది ఉల్లిపూవో? మల్లెపూవో? విశ్వనాథ వారు తాను బ్రహ్మశ్రీమయమూర్తి నని చెప్పుకొన్నారు. ఇటువంటి 'బ్రహ్మం' లో కలవాలనే కోరిక, ప్రకృతి అంతా బ్రహ్మమే అనే భావం రెండూ ఉన్నాయి. ఆయన కల్పవృక్షం 'బ్రహ్మం' అయితే ఆయన ఇతర రచనలు ప్రకృతికి సంబంధించినవి. ఇవి ఒకదానిలో ఒకటి వ్యాప్తి చెందినవి, కలిసి పోయినవి. ఈ లక్షణం విశ్వనాథ వారికి పుట్టుకతో వచ్చింది. అందువలనే చిన్నతనం నుంచి ఆయనకు దాగని దేశాభిమానం. దేశం వేరు, మనుషులు వేరు అనుకునే వారు ఉంటూనే ఉన్నారు. 'దేశమంటే మట్టి కాదోయ్' అని పాడుకుంటూనే ఉన్నారు. గురజాడ వారి గేయంలోని అర్థం, పరమార్థం తెలిసిన వారుగా విశ్వనాథ గోచరిస్తారు. అందుకనే ఆయన కలం పట్టిన రోజుల్లోనే ప్రబోధ గేయాలు రాసి తమ దేశభక్తిని చాటుకున్నారు. విశ్వనాథలో దేశభక్తి త్రివేణి సంగమంలా ప్రవహించింది.

1. గురుబుద్ధ ప్రేరేపిత భారతీయ సంప్రదాయాభిమానం అంటే వేదశాస్త్ర, పురాణాలపై గాఢ విశ్వాసం.
2. తండ్రి చేత ప్రోది చేయబడిన భక్త నిష్ఠ అంటే ఆత్మ జ్ఞానం.

3. సమకాలికులైన మిత్రుల సహచర్యం చే ప్రాచీనాంధ్ర భారతీయ చరిత్ర, నాగరికతపై - వాటి విలువల పై ఆసక్తి మెండు. ముద్దు కృష్ణ గారి మాటల్లో చెప్పాలంటే

"కాలాన్ని దాటి ప్రసరించే శేషయ్య చూపులకు
వేగి వంటి క్షేత్రాలు ఎదురువచ్చి ఒక నాటి
తమ వైభవంతో దర్శన మిచ్చి జీవన ప్రాణప్రతిష్ఠ
చేశాయి. ఈయన ఇంద్రుడు, ఇంద్ర జాలంలో
మహా గర్వి. కవిత్వపు పోకడలలో ప్రాచీన
ప్రయోగాలలో గడుసరి." 10

ఈ విధమైన భిన్న కథనాలను చూసి విశ్వనాథ తన దృష్టికి భిన్న కథనాల రీతిని గ్రహించారు. ఫలితంగా తాను చే- [illegible] విన రాని కవితా ప్రక్రియ [illegible] ఉంది. విశ్వనాథ గారికి, భాష్యం అర్థం చేసుకున్నారు. [illegible] గ్రంథాలను చేశారు. [illegible] సృష్టించారు. అందుకే ఆయనలో ఎంతో మేధస్సు నిగూఢమై ఉంటుంది. ఎంతో వైవిధ్యం వస్తుంది. ఈ తెలివిడి తనం మేధా తీక్షణమై ఉంటుంది. ... జీవితాన్ని అర్థం చేసుకున్న తర్వాత వచ్చే తెలివి అది. ఈ నేపథ్యంలో నుండి వచ్చిన ఉక్తి మేధా తీక్షణమై వెళ్ళినప్పుడు తెలివి అవుతుంది. కవికి కలిగే అద్భుతం, ఆనందం అంతస్థులు వేరు. లోకం ఇంత అర్థవంతమైనదా అని ఆశ్చర్యపోతాడు కవి. లోకంలోని వైవిధ్యాలు, వైరుధ్యాలు, వికర్షణలు, ఘర్షణలు ఏవైనా కావ్య వస్తువులు కావచ్చు.

కాబట్టి క్లాసికల్ కవి విలువ నిర్ణయంలోని తన దర్శనంలాగే రూపుదిద్దు కొంటాడు. వాటి కొక అర్థాన్ని ఆరోపించి, దర్శించి ముగ్ధుడవుతాడు. తను దర్శించిన విషయాన్ని 'క్లాసిక్' రూపంలో లోకానికి అందిస్తాడు. ఒక 'క్లాసిక్' సాహిత్య లోకంలో నిలవాలంటే, సార్వకాలీనతను, విశ్వజనీనతను పొందాలంటే ముఖ్యంగా అవసరమయ్యేది ఆ 'క్లాసిక్'లోని వస్తువు అని చెప్పవచ్చు. 'క్లాసిక్' అంటే ఏ విధమైనదో 'హాడ్సన్' గారి మాటల్లో చూద్దాం.

'A classic may be simply defined as a book which has stood the test of time and by its stability and permanence and the universality and persistency of its appeal has given unmistakable assurance of immortal life". ॥

కాలం పెట్టిన పరీక్షకు తట్టుకొన్న గ్రంథము 'క్లాసిక్'. స్థిరత్వము, శాశ్వతప్రవృత్తి, సార్వకాలీనత, సార్వజనీనత, నిలకడ గల రక్తి జనకత అనే తన లక్షణాల ద్వారా అమరత్వాన్ని సాధించిన గ్రంథం 'క్లాసిక్' అనిపించుకుంటుంది. హాడ్సన్ రచనలు, అనేకానేక రచనలలోని భావాన్ని చెప్తూ సెయింటుబూవ్ గారు 'క్లాసిక్స్' గురించి చెప్పిన విషయాలు విశ్వనాథ 'కల్పవృక్షానికి' ఎంతో వర్తిస్తాయని చెప్పవచ్చు. 'క్లాసిక్' గురించి ఆయన అభిప్రాయం మనం ఇలా గ్రహించవచ్చు.

అందరికీ ఎప్పుడూ సంతృప్తి పరిచే మాటలే ఉత్తమ మైనవి. ఆ ఉత్తమమైన గ్రంథంలో పాఠకుల మనోవృత్తులలో, జీవన విధానంలో, ఆశయాలలో, వ్యవహార వ్యవహార ధోరణులలో ఎన్నో లక్షణాలైనా ఉండవచ్చు. అయితే అది అందరికీ ఒకే రకమైన అనుభూతి సందింపగలిగిన గ్రంథము మనోగ్రంథము, అది క్లాసిక్. 'క్లాసిక్' ఆ నాటి నుండి నేటి వరకు ఒక అనుస్యూతమైన ప్రాణకళ ప్రతిష్ఠితమై ఉంది. తాత్కాలిక ప్రయోజనం ఆశించి వ్రాసిన ఏదీ కొంత కాలమైనా పాఠకుల నాల్క మీద మెదలదు గాని మరిచిపోతారు. కేవలం నాటికి ఒకానొక సమయంలో ఉన్న స్థితిని అందుకోవడం మాత్రమే జరుగుతుంది. అయితే అది సార్వకాలీనత పొందలేదు, పద్ధతులలో కాక, విభిన్న వ్యవహారాలలో, అభిరుచులలో ఎన్ని మార్పులు వచ్చినా నాగరికతలు మారిపోయినా వాటిని అధిగమించి తమ జీవశక్తిని నిలుపుకోగల గ్రంథాలే క్లాసిక్స్. ఈ గ్రంథాలను మానవుల నైతిక, ధార్మిక, జీవిత వైఖరులలో నిత్య పరిణామ విలువ లైన పరిస్థితులలో, ఎప్పటికప్పుడు కొత్త కుదుళ్ళు తొడగగల వాయి. ఆ శక్తి ఆ గ్రంథాలకుంటుంది. ఆ గ్రంథాలు తమ యుగానికి పరమార్థాన్ని సందేశాన్ని అందించగలవాయి. ఈ నాటికీ మనకు అటువంటి గ్రంథాలు సందేశాన్ని, పరమార్థాన్ని అందించగలుగుతున్నాయి. అందుకే అవి 'క్లాసిక్స్'

ఉన్నాయి. ఈ 'క్లాసిక్స్' మానవ స్వభావంలోని, సమాజంలో నున్న ధార్మిక, నైతిక, సార్వజనీన అంశ ప్రశ్నలను, దేశకాలాతీతమైన పరిస్థితులు తమ అంతరంగంలో ఆవిష్కరించుకొని ఉంటాయి. ఈ 'క్లాసిక్స్' జీవిత స్వరం. ఇవి కొన్ని కొన్ని చోట్ల దేశకాల పరిమితులకు లోబడిన విషయాలను విశ్లేషించినా, ఆ విశ్లేషణ ఎంతో జాగ్రత్తతోను, ఔచిత్యంతోను, శక్తియుక్తులతోను సాగుతాయి. 'కనుక' ఇవి విశ్వజనీనత్వ సార్వత్రికత్వ గుణములు.

'క్లాసిక్స్' గురించి ప్రతి వ్యక్తికీ అవగాహన ఉండాలని చెప్తూ ఈ దృష్టితో 'విశ్వశ్రేయః కావ్యమని' చెప్పి సమర్థించే లోకం కళా సుషమలో కళకళ లాడాలనే ఆధునిక కవులకు, సాహిత్య ప్రేమికులకు, సాహిత్య జిజ్ఞాసువులకు తప్పనిసరిగా సాహిత్య విద్యార్థులకు 'క్లాసిక్స్' గురించి పరిపూర్ణ పరిజ్ఞానం అవసరమని అంటారు. 'క్లాసిక్స్' లోకానికి ఏ విధంగా ఉపయోగంగా ఉంటుందో 'హడ్సన్' ఇలా తెలియజేశాడు

As I believe, a knowledge of the 'classic' may be of practical help to us. It is then we recognise examples of literary greatness in various forms, and its therefore they admittedly possess a certain rank and

authority, we ought to be able to use them as standards of comparison.....

"What, I mean, and all that I mean by saying that we can use these acknowledged master pieces as standards of comparison is: this; as their qualities are not matters of speculation, but as we believe, of fact - as their greatness has been proved we can by analysis of them discover something at least what constitutes essential, power and beauty in literature, and can utilize the knowledge so gained in a practical way in our examination of the merits and defects of other pieces of literature belonging to the same general class....."

"It is enough for us to know that familiarity with great and good literature will quicken in us an

instinctive feeling for what is great and good, wheresoever new forms it may be embodied...."

హడ్సన్ అభిప్రాయం ప్రకారం విశ్వనాథ 'కల్పవృక్షం' కూడా 'క్లాసిక్' ప్రవృత్తిని నిలుపుకొంది. విశ్వనాథ వారి రామాయణ కల్పవృక్షం అనుస్యూతంగా వస్తున్న తరతరాల భారతీయ సంస్కృతికి సమైక్యమైన సాహితీసంత స్థైన గ్రంథంగా పేరొందిన్ని. భారతీయ సంస్కృతికి ప్రతిబింబం కాబట్టే జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకొంది రామాయణ కల్పవృక్ష మహాకావ్యం. నవ్య 'సంప్రదాయ' సమన్వయానికి' ఆదర్శవంతమై నిలిచింది గ్రంథం.

3. కల్పవృక్షం – విశ్వనాథ సాహిత్య దర్శనం:

ఊర్ధ్వాభిముఖంగా విశ్వనాథ సత్యనారాయణగారు రామాయణ కల్పవృక్షాన్ని రచించారు.

"వ్రాసిన, రామచంద్రు కథ వ్రాసితి వంచు ననింపకే, వృథా
యాసము గాక కల్పు కతి లైహికమా? పరమా? యటంచు నా
జేసిన తండ్రి యాజ్ఞయును జెప్పిన చోటన రించమే నేకళా
నా సకలార్థ వైభవ సనాథము, నాథకథన్ రచించెదన్."

(బాల. అవ. ప. ౭.)
ఉ - 4

కావ్యం ఆవిర్భావానికి హేతువులు ఇక్కడ రెండు రకాలుగా తెలుస్తోంది. (1) తండ్రి ఆజ్ఞ. (2) జీవుని వేదన. మొదటిది బాహిరం. రెండవది అంతరికం. ఇక కావ్యంలోని ప్రధానంగా నిర్దేశింపబడే మహా విషయాన్ని నిర్ణయించడానికి పద్ధతులున్నాయి. (1) ప్రారంభించుట (2) ఉపసంహారం చేయుట. (3) మాటి మాటికి దానినే చెప్పుచుండుట. (4) ఉపకథలు దానిని గురించే సంతరించుట. (5) అది ఒక క్రొత్త విషయము అవడం. దీనిని బట్టి కావ్యంలో ఇష్ట సందర్భం స్థాపింపబడుతోందని అర్థం చేసుకోవచ్చు. కల్పవృక్షం ఈ ధ్యేయాన్నే చెప్తుంది.

"కౌసల్య ముక్తి కాంతా సహానాకార
నల సుమిత్ర యుపాసనా స్వరూప
విజయ రమాకార వినయాంబుధి సుమిత్ర
కైకేయి మధు సాము గానమూర్తి
కౌసల్య నవ శరత్కాల మందాకిని
సీత పుండరీకంబు శ్రీ సుమిత్ర
మందార పుష్పంబు మహిళామణి సుమిత్ర
కైకేయి మనసిల్ల కల్పపొంపు
ధర్మకామంబు లీరెండు దశరథుండు
ముగురు భార్యలందును రసమూర్తులందు
నమృత భావాను భూతి యనశ్వమున సుఖము
తీర్థ భోగ సుఖమ్ము సిద్ధించు గనిరి." - శ్రీ - 2. అ. 6

ఇష్టి ఖండం.

బాల.

కౌసల్యా తత్త్వం మోక్షం వంటిది. నిర్గుణ పదార్థం. అందుకనే ఆమె గర్భం నుంచి శ్రీ రామ చంద్రుడు జన్మించాడు. ఇక్కడ ముక్తి, ఉపాసన, సామ వేదం. ముగ్గురు భార్యలకు మూడు విధాలుగా చెప్ప బడ్డాయి. ఇది ఈ విశిష్టమైన వేద భూమికలోని ఉన్న తత్త్వాన్ని చెప్తుంది. ముక్తి అంటే ఉత్త లక్షణంగా బ్రహ్మ పదార్థం అని అర్థం. దానికి మానవ లోకం ఉపాసన చేత సాధిస్తుంది. వేదాలలో దేవతలు పిలవ బడతారు. ఇన్ని మంత్రాలలో ప్రధానమైంది సామ వేదం.

విశ్వనాథ వారు కల్పవృక్షాన్ని చతుర్విధ పురు షార్థాలను అర్థించి రాశారు.

"ఎందును నేను గాని పశు పుత్రికల సంతతి యందు చూడనే
లేదును ఇద్ర పాపమును గలుపల్లవ తామరలెల్లగా
చిందుపు గూడ డొద్దిగి పెల్లుగ పనిక మోగరాజ! నా
యందున నేను మేలు కొనుటన్నది యున్నె? [illegible]
అని శ్రీ రాముని ప్రవృత్తిని కనుగొంటే నిద్రపోయి మేల్కొన్న విధం[202] మానవుని ఆత్మిక ప్రతీకగా అనిపిస్తుంది. ఈ ఆత్మ ఇక్క డిది కాదు. ప్రతి యుగంలోను ఆత్మ ధర్మం అవిచ్ఛిన్నంగా మానవునిలో స్పందిస్తూనే ఉంటుంది. అది విశ్వజనీనమైంది. దానికి మనం సంప్రదాయమని తోసివేయలేం. ఇలా

జరిగితే మనం ఆత్మను విస్మరించినట్లే. ఆత్మలాగానే ధర్మ
జనితమైన స్పందన కూడా నశించదు. దానిలోని నిన్నటి లక్షణం
వర్తమాన లక్షణం, భవిష్యల్లక్షణం నేటి ధర్మం అభ్యుదయం
అంటే అయితే రేపటి ధర్మానికి సంప్రదాయమే కదా అవు
తుంది. ఈ ప్రకృతి ధర్మంలో నిత్యంగా నిలిచే చైతన్యం
శాశ్వత ధర్మం. శాశ్వత ధర్మాన్ని విశ్వనాథ వారు రామాయణ
కల్పవృక్షం ద్వారా ఆధునిక లోకానికి అందించారని చెప్ప
వచ్చు. సర్వ ధర్మముల సారంగా ఉన్నత సంప్రదాయా
న్నిక్షిప్తం రామాయణ కల్పవృక్షాన్ని రచిస్తున్నామని వారు చెప్ప
టంలోని రహస్యం ఇదేనని భావించవచ్చు.

కల్పవృక్షాన్ని ఆధునిక జీవనంలోని దివ్యాదివ్య దృష్టుల
సంఘర్షణగా చిత్రించారు. విమర్శించారు. విశ్వనాథ వారి
రామాయణాన్ని 'కల్పవృక్షంగా' భావించడమే ఉచితమైన
విషయం. ఎందుకంటే అది మానవ జీవనం అందుకోదగిన
దేనికైనా లక్ష్యమనే ఫలితాన్ని అందివ్వగలుగుతోంది.
మానవుని భౌతిక, మానసిక ఆధ్యాత్మిక వేదనలను ప్రతిఫలిం
ప చేసే ఉత్కృష్టాలంకారాలను సహజంగా ప్రతిఫలించ చేసే
గ్రంథమని గుర్తించాలి. విశ్వనాథ వారు సమకాలీనమైన
సామాజిక స్పృహను కూడా కల్పవృక్షంలో నిర్దిష్ట లక్ష్యంతో
కూర్చి రాశారు. ఇంద్రాది దిక్పాలురు మహా విష్ణువుతో
అవతరించమని చెప్పే వేళ భూ గర్భాంతరంగా సామాజికాల
సరం బాధలు పడింది. పౌరతంత్రంలో దేశమే నేటి దే

మానవుడు ఎంతకాలం అనుభవించ గలడు? దేశ పూర్వ వైభవం అంతా అడుగంటి పోయింది. ఆ స్థితిలో ప్రజ్వరిల్లె ఆత్మాభిమానం ఇకరక మనకు ప్రబలంగా స్ఫురిస్తుంది. ఇది ఒక మనస్సులో ప్రజ్వరిల్లిన ఆవేదనకు, ఆత్మాభిమానానికి సూచనగా గుర్తించవచ్చు. ఆయన చిత్రించిన ఇతి వృత్తంలో జాతీయ జీవన చైతన్యం స్పందించాలి. ఇదే ఆయన లక్ష్యం. కల్పవృక్ష రహస్యం కూడా ఇదే.

విశ్వనాథవారిది కొంత సమ్మోహితమైన ప్రపంచం. ఇందులో ఇతివృత్త కథన రూపమైన మానవ జీవన కథా ప్రస్థానం కొనసాగింది. విశ్వనాథ వారు కల్పవృక్షంలో సిద్ధాంతిక తలంతో పాటు జాతీయ మానవీయ కూడా వేలు కల్పనానికి ఉత్తమమైన కృషి జరిగినట్లు గమనించవచ్చు. జాతీయ భావ సంపదలను ప్రతి తెలుగు వాడి హృదయ క్షేత్రంలోను పండించడమే వారి లక్ష్యం. అసలు గూఢంగా తెలుగు దేశంలో భారతీయ సంస్కృతి నిష్ఠను దేశ హితాన్ని కాంక్షించె మహా మహిమాన్వితమైన రచన కావించారు. [illegible]

. . . 'పరుగెత్తు మన భారత జాతిని చూసి వ్యథ చెంది దాని 'సముద్ధరణకు' నా కలము ఎత్తి పుట్టిన శిష్టమని' ప్రకటించారు. మానవ జాతి అంతరంగాన్ని దాని చుట్టూ ఆవరించి ఉన్న చరాచర జగత్తంతటినీ సాక్షిగా చూడటానికి అనంతమైన విశ్వం కనిపిస్తున్నా అంతర్లీనంగా ఒకే ఆత్మ సర్వత్రా వ్యాపించి ఉంది. కనపడుతున్న

భిన్నత్వం బింబా స్వరూపం ఈ సృష్టిలోని సర్వమూ ఒకదానితో నొకటి ముడిపడి ఉంది. ఇది సనాతన భారతీయ సంస్కృతి లోని ముఖ్య సూత్రం.

"ఆత్మ నిత్యమ్ము కాలా ద్యవస్థి న్నమ్ము
సచ్చిదానంద సందన్మయమ్ము
అద్వితీయమ్మేక మపరిణామ ప్రాప్త
మపరిమేయ మమ్మది యస్య తెలివి"

................................" — అ. 1 ప. 1 :

అంటూ ఆత్మ తత్త్వాన్ని గురించి ప్రారంభంలోనే ఆత్మను గురించి చెప్పారు. 'ఆత్మ' నిత్యం. అంటే సృష్టిం పుట్టేది కాదని అర్థం. ఎన్ని ప్రళయాలు వచ్చినా అది నిత్యం. అదే బ్రహ్మ చైతన్యం. ఇలాంటి 'ఆత్మ' విజ్ఞానాన్ని తెలుగు వారికి అందించే పరమార్థ తత్వంతో 'కల్పవృక్షాన్ని' కల్ప వృక్ష కారుడు ప్రారంభించారని చెప్పవచ్చు.

కోవెల సుప్రసన్నాచార్యులు గారు కల్పవృక్షాన్ని గురించి ఈ విధంగా చెప్పారు.

"ఈ కాలంలో భారతీయ మానవుని నవ్య సంప్రదాయ
కవిత్వం యొక్క, సర్వతో ముఖమైన వ్యక్తీకారం వచ్చిన
ఆధునికేతిహాసం రామాయణ కల్పవృక్షం."

కల్పవృక్షం 'సమకాలీన సంవేదనలతో పాటు సార్వకాలిక సంవేదనలను వ్యక్తం చేసింది. సంప్రదాయంలోని కథాంశాన్ని స్వీకరించింది. త్రికాలాలకు చెందిన మానవీయ చైతన్యాన్ని

ఆవిష్కరించింది. కల్పవృక్షంలో శ్రీ రాముడు 'మనుష్యుడను నేను మనిషి ధర్మంబు నాది' స్పష్టంగా పేర్కొంటాడు. కల్పవృక్షంలో వివాహ వ్యవస్థ సమాజ సుస్థితికి ఎట్లా మూలమౌ దానికి కారణమైన కామం ఎంత విస్తరింప కూడదో నిరూపించ బడింది. శూర్పణఖ, రావణుడు ఈ సిద్ధాంతాలకు ప్రతి నిధులుగా కన్పిస్తారు. కల్పవృక్షం ప్రాచీన వేద విజ్ఞానంతో పాటు పూర్వోత్తర మీమాంసలని, దర్శనాలని, తంత్ర శాస్త్రాన్ని ఇతర ప్రాచీన భారతీయ విజ్ఞానాన్నంతా తనలో పొదివి కొని ఉంది. అలాగే ఆధునిక విజ్ఞాన శాస్త్రం, మనస్తత్వ శాస్త్రం, మృగయాది విద్యల ఇవన్నింటిని తనలో పోసం చేసుకొంది. ఇదే విషయం విశ్వనాథ కూడా తన రచనల గురించి, అందులోని విజ్ఞాన ఖనిని గురించి స్వయంగా చెప్పుకుంటారు కూడా.

కల్పవృక్షం: సృష్టిలో అనాదిగా సాగే దేవాసుర సంఘర్షణ. ఇది ఈ సృష్టిని భౌతికదశ నుంచి దివ్యదశకు పరిణామింప జేయడంలో అడుగడుగునా - దాని క్రమానికి - వేగం పెంచే ప్రధాన సాధనం.

కల్పవృక్షంలోని పాత్రలన్నీ ఈ దిశలను ప్రకాశింప చేస్తూ ఈ కావ్యంలో కనపడతాయి. అంతే కాకుండా పాత్రలలోని దేవాసుర సంపత్తికి అల్లుకుగా ఒక ఆధ్యాత్మిక చైతన్యం గొంతు వినిపిస్తూ ఉంటుంది. కావ్యంలో ఈ వివేచనా శీలం ఆధునిక కాల లక్షణం. ఈ లక్షణమే

ఈ కార్యాన్ని నేటి కావ్యం చేస్తుంది అంటారు సుప్రసన్నగారు.

కల్ప వృక్షంలోని దేవాసుర సంఘర్షణలకు సీతారావణులను ప్రధాన ప్రతీకలుగా నిర్మించటం జరిగింది. దైవం మూలం ప్రకృతి - అవిక్రుతమైనది. సత్త్వమయమయింది. అది తమోమయంగా పరిణమించే సరికి అసురమైంది.

"జనక జాతి శరీరవిగ్రహం భాసుర
కనక ద్రవమాయి యెగసు పంక్తికంధరుండు
రావణుని బోధ దేవ భావాప్తమనిగ
చేతను గదంగు భ్రాంత ధాత్రి తమోజ

చైత్ర ధాత్రికి వచ్చిన ధారణి జాత
చైత్ర భావము కమునని చైత్రరాజు
చైత్ర ధాముని పెకలించి దైవగుణము
తాపముక్షిన్న మనునని ధరణి జాతి

ఆమె ఖండించి తినినైన నసురగుణము
కార్చిలన ద్రాక్షగా పంక్తి కంధరుండు
నశిలమగు నాశనము చేసినైన గాని
దైవ గుణము ప్రతిష్ఠింప జనక జాతి." జటాయుఖండం
ప. 370, 371, 372.
పే. 262.

ఈ విధంగా కల్పవృక్షం విశ్వజనీనంగా ఎదిగి - శాఖోప శాఖలుగా విస్తరించి దేశకాలాలకు అతీతంగా పెరిగింది

అని సుప్రసన్న గారు చక్కగా వివరించారు.

పంచవటిలో రావణ మారీచుల సంభాషణలో మనకు ఈ విషయం తెలుస్తుంది. మారీచుడు పంచవటిని చూసి ఇలా అన్నాడట.

"అయిదు మెట్లు వెళ్లు నైదు ప్రాణములు
నడుమ పర్ణశాల నాథునిలయి
మన్నిట్లు లోతు నాత్మ సాధకునకు
మృత్యువేళ నాగ మించె నట్లు" మారీచవధ ఖండము
ప. 175 ప. 237.

పర్ణశాల చూడగానే మారీచునికి అతని సాధన అంతా గుర్తుకు వస్తుంది. అతనికి పర్ణశాల పరమేశ్వర నిలయమైన హృదయంలా దర్శన మిస్తుందట. కారణం మారీచునికి మృత్యుసమయం సమీపించి అలా అనిపించినదని కవి చెప్పడం మనం గమనించాల్సిన విషయం. ఇక్కడ విశ్వనాథ చెప్ప దలచుకున్న విషయం జీవుని వేదన కూడాం చక్క మాట. మరణ కాలంలో జీవుడు ప్రాణాలన్నింటిని మూట గట్టు కొంటాడు. అప్పుడు ముఖ్యంగా నున్న ప్రాణాల నంటి జీవుడు ఉత్క్రమించడం జరుగుతుంది. అయితే పైన చెప్పిన విషయమంతా సామాన్యమానవుని విషయంలో మాత్రమే ఆ విధంగా జరుగుతుంది. కానీ సాధకుని విషయానికి వస్తే అతని స్థితి వేరుగా ఉంటుంది. అతడు అయిదు ప్రాణాలను హృదయంలోకి ఆకర్షించి లయం చేసుకొంటాడు. హృదయాంతర్వర్తియైన పరమేశ్వరుడిలో

తాను తీసుకున్నాడు. ఈ పర్ణశాల తన హృదయం లాగా ఆ మల్లె తీగెలు తన ప్రాణాలలాగా అతనికి దర్శనమిచ్చాయి అంటే అర్థం రామచంద్రుడు చేసిన ఉపకారం ఏమిటో మారీచునికి ఇప్పుడు అర్థమయిందన్న మాట. తన ఆత్మను తాను ఇప్పుడు వంచించవలసిన పరిస్థితి తెచ్చి పెట్టాడు. తన ఆత్మకు తాను ఉపకారం చేసికొనవలసి వచ్చింది.

ఆనందా నామతే లోకాః అంధేన తమసావృతాః
తాంస్తే ప్రేత్యాభిగచ్ఛంతి యే కే చాత్మహనో జనాః

అని ఉపనిషద్వాక్యం. తన దైన్యం వలన తానాత్మహననానికి పాల్పడవలసి వచ్చింది. అతని దైన్యం అతని జీవన పరిస్థితులకు సంబంధించింది కాదు. ఇది నిజంగా అతనిలోని జీవుని వేదన. ఈ జీవుని వేదన స్వరూపం అతనికి పర్ణశాల చూసినప్పుడే తెలిసింది. ఇంకా అతను ఇలా అంటాడు.

'ఇనకుల తిలకుండెటుల యెద్దెస మద్భయమొందుచుండెనో
నానతి నాడు వాక్కి జనకాజ్ఞల నిత్యముగా వహించుచున్
ఘోర వనాంతరంబుల చరించి రఘుపుంగవుడర్థి భరించు వాడురా
క్షోణికి రాక్షసుల్లయి కులాంగన యాగతి మూర్తిపై చనన్.'

మారీచ వధము.
ప. 236 క్ర. 175-176

'పదమూడేడుల వెల్లువన్ గడపె నప్పా! యెట్టి దేశాటనా
నిదినా గన్నులు మూసికొన్న 'పదకొండేల్ మాసముల్ మాసమ్
శ్రీ 'అయోధ్యాగమనాంతరం బెసగు వారెల్లప్పెన నియుక్తవ
స్త్రైరం తాల వారెవరాను కావెవరో దాక్షిణ్య వారాశి

రాముని గురించిన భావం ఇది మారీచునికి. రాముడంటే అతనికి ప్రేమస్వరూపుడు. ఒక విధంగా శ్రీ రాముడు మారీచునికి ఆత్మ భూతుడన్న మాట. అటువంటి రామునికి అపకారం చేయాలి అంటే మరణ సదృశం తప్పదు. కదా! అదే అతని లోని ఆత్మని వేదన. అతని మాటలు విని రావణుడు వికృతంగా నవ్వి ఇలా అంటాడు

"పరమ భక్తుడవండ పరమేశ్వరుండగా
లేక యేమి నిన్ను వెఱఁ జింప" – ప.24 / పృ.176. మారీచవధఖండము

అని వెటకారంగా అంటాడు. మారీచునికి కోపం వచ్చింది. .. . రావణుని పథకాన్ని విమర్శిస్తాడు. ఇక్కడ రావణుని పథకం విజయవంతమవుతుందన్న భయం మారీచునికి తెలుసు. ఆ భయం మారీచునికి ఉంది. ఉండవచ్చు ఏమి క్రిస్తాడు. పథకం పారక పోతుందని ఆలోచన ఉంటే మారీచుడు విమర్శించవచ్చు విమర్శించాడు కదా! పైగా రావణుడన్న మాటలు తన పథకం తప్పక సాగుతుందని వ్యంగంగా చెప్పినా చెప్పాడు. పథకాన్ని మారీచుడు విమర్శించడానికి కారణం అతని లోని ఆత్మని వేదన. ఆ ఆత్మని వేదనను గుర్తించి రావణుని హృదయంపైనా దెబ్బ కొట్టాడు.

"నా పగయెత్తి కొలనలు నాటిన మట్టి నిమార వేటికిన్
నీ పగ యెత్తి కొటను గుడింపుము ముందఱ వైరమోప్పి
పు. 2. పృ.176 ప. 246.

అని రావణుడు అంటాడు. మారీచుని హృదయం పై గట్టి దెబ్బ కొట్టాడు. దీనితో రావణుని పథకానికి ఒప్పుకొని, తన

దైన్యస్థితికి చింతించాడు. ఈ పధకాన్ని తప్పించాలని అనుకున్నాడు. అయినా అందుకు పరిస్థితి అనుకూలంగా లేదు. మారీచునికి విపరీతమైన కోపం వచ్చింది.

" రామభీత మూలక ఉద్యమ్మున తప్పూప వినిర్గతాశు
భుజంగాన్వయంబునై ప్రాసుకుల్"

"రామ. నారాచాగ్ని లంకాదుర్గ సౌధాగ్రములను దహించును." అంటూ రావణునితో నీ చావు ఎవరూ తప్పించలేదు. అది మాత్రం నిజం అంటూ ఆ నిముషంలోనే లేడి అయిపోయాడు. రావణుడు మారీచుని హృదయంపై దెబ్బకొట్టిన పాత్ర మారీచుడు ఆ నిశ్చయానికి వచ్చేవాడు కాదు. తన శిల్ప నైపుణ్యాన్ని చూపించాడు. అయితే దీని కంతటికీ కారణం అతనిలోని జీవుని వేదనే అని గుర్తించవచ్చు. ఈ విధంగా జీవుని వేదన అంతా విశ్వనాథ వారు కథలో భాగంగా చిత్రించారు. ఇదే ఆయన కథా కథన శిల్పం.

'కవి ప్రతిభలో నుండును గావ్య గతశ
తాంశముల యందు (తొంబది యైన పాళ్ళు
ప్రాజ్ఞ్య పుష్టిస్ఫూర్తితంబున రసము . . . వేయి - పు. 4 ఎవతా
రెట్లు గొప్పది నవ కథాధృతిని మించి' అని విశ్వనాథ

వారంటారు. పది పాళ్ళే కథ. మిగిలిన తొంబది పాళ్ళు కల్పన. కవి కల్పన బట్టే రసముంటుంది. కథని భావించటంలో అతని జీవ సంపుటిలో నున్న సజాతీయ సంస్కారాలను మేలుకొలిపి అతని జీవుని వేదనను ప్రజ్వలితం చేస్తుంది.

ఈ జీవుని వేదన ప్రతిఫలితం కావడమే రసమంటే. ఈ జీవుని వేదన రామాయణంలో అనేక విధాలుగా వ్యక్తమయి కనిపిస్తుంది. విశ్వనాథ ఒక అలంకారం వేసినా, ఒక సమాసం వేసినా, పలుకుబడి, నుడికారం చూపినా ఏ విధమైన నైపుణ్యాన్ని చూపించినా అన్నీ రస సమన్వితంగా చెప్తారు.

"శాంతి పిశాచములనిన కేసరత్నమి వహించి
ప్రాచీపాలి వెల్లగీతల వాయు దించెను
నేడు సాగరుల్ వారలకిదియె ప్రభువుల
ఏమి కథ యేమి చెప్పుడు యేమి సాగు." — బాల. ప. 427 పు. 212

రామలక్ష్మణులకు గంగావతరణ కథను విశ్వామిత్రుడు చెప్తాడు. వారితో పాటు ఈ ఋషులు కూడా ఉంటారు వారితో పాటు ఈ ఋషులు కూడా కథ వింటారు. ప్రొద్దుపోతుంది. అందరూ నిద్ర పోతారు. అరుణోదయం సమయంలో ఋషులు నిద్ర లేస్తారు. అరుణోదయ మంత్రాలు అక్షరాన్ని ఋషులు చూస్తూ ఉంటారు. ఆ సందర్భంలో చెప్పిన పద్యము పైన చెప్పినది. ఇక్కడ ఉపమానం కొత్తగా చెబుతారు. విశ్వనాథ ఇక్కడ మనం అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటంటే గంగావతరణ కథ. వాళ్ళ మనస్సులో తిరుగుతుంది యథాలాపంగా అరుణోదయం వచ్చేసరికి వాళ్ళకి మెలకువ వచ్చింది. అంటే అలవాటువల్ల వారి మనస్సు బహిర్ముఖి మైంది తప్ప నిజంగా వారిని ఆ కథ మనస్సు పట్టి లాగుతూనే ఉంది. ఆ క్షణ కాలం మాత్రమే కళ్ళు తెరిచి బహిర్ము

ఖులయ్యారు ఋషులు. తిరిగి మళ్లీ అంతర్ముఖులవుతారు. ఇక్కడ అంతర్ముఖమైన చేతస్సును ద్వంద్వంలోకి వచ్చి బహిర్ముఖం కావడాన్ని ధ్వనింపచేస్తుంది. 'శాఖామృగాంక' పద్యంలోని అలంకారం.

పాత్రల విషయానికి వస్తే విశ్వనాథ చిత్రించిన రాక్షసులు కేవలం వికారులు, అనాగరికులు కారు. క్రూరులు కూడా కారు. వారికీ నాగరికతా జ్ఞానం ఉంది. రావణుడు బలశాలి. విద్యావేత్త కూడా. ఆంజనేయుని వంటి బలశాలి రావణుడిని మొదట చూసి అతని అనుభవ విశేషంబు చూసి సముద్రపుటొడ్డున నిలుచుండి కెరటములను వెనుకకు త్రిప్పి చల్లు శాంతాత్ముగా దర్శించిన దిశల కమ్ముకొని వచ్చుచుండిన మహా గంగా ప్రవాహంబు వరదల గాంచి మైదానంలోని నెత్తురు దాకల వెళ్లిన వల్ల మహాద్భుత విశ్వ ప్రదర్శంబు గని యెదుటిన ప్రథమాశ్చర్య లేశ యట్లు వేసు కడిగినాడట. ఈ రావణుడికి కూడా జీవన తత్త్వముంది. అది కేవలం ఇంద్రియ భోగాల కూర్చిన భ్రమకు. రావణుని మనసులో అహంకారముంది. తనకు తెలియకుండానే అతనిలోని జీవుడు పరమేశ్వర చైతన్యాన్ని గురించి అన్వేషణ చేస్తున్నాడు. విశ్వనాథ రామాయణంలో ఈ రావణుడు - ఈ మూడు అవస్థలలో ఏక కాలంలో జీవిస్తూ ఉంటాడు. అలాగే శ్రీ రాముడు కూడా త్రిపాద్విభూతి పరిపాలకుడు. మర్యాద పురుషోత్తముడు. 'ఆత్మానం మానుషం మన్యే' అన్న దశరథ పుత్రుడుగా 'అమ్మో దేవముఖ విచిత్రముగు

దుఃఖితుడను మన్నించు' అనిన విరాగ భావనగల, ప్రద్యుమ్నున్ వధించినా విషాదం పొందే ఆత్మగల యోగిగా కనిపిస్తాడు. విశ్వనాథ రామాయణ సృష్టి సర్గతో మొదలైంది. అందు వల్లే తన వరకు ఉన్న వేదవేదాంతాల, అన్ని రకాల మతాల ఆధునిక మానసిక విజ్ఞాన శాస్త్రాల విశ్వనాథులకి తాత్త్విక భూమికను కల్పించాయి. కావ్య శిల్ప నైపుణ్యంతో పాటు ఆధునిక సాహిత్య సంవిధానం లోని మెలకువలు ఈ కల్ప వృక్ష రూపంలోని రామాయణ రచన నిర్మాణానికి తోడ్పడ్డాయని చెప్పవచ్చు. రామాయణ కల్పవృక్షమునకు ఆధునికేతిహాసాన్ని సృష్టించి మహారంభం చేశారు[14] అని అంటారు ప్రసన్న గారు.

విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షంలోని ఆధునిక కాలంలోని నవ్య సాహిత్య ప్రయోగ సిద్ధాంతాలలోని వారు ప్రతిపాదించిన కులపాలికా ప్రణయ తత్త్వానికి వారు రచించిన మహాకావ్య రచన ఇది. ఆధునిక నాగరికత, పాశ్చాత్య సంస్కార సంపద. శిథిలమై భారతీయమైన సంస్కృతి సమస్యలను పునఃపరిశీలన కావిస్తోంది. కాలాను గుణంగా విలువల మారుతూ వస్తున్నాయి. ఎన్ని మార్పులు వచ్చినా వాటికి ప్రాతిపదికగా నిలువ గలిగింది. భారతీయ కుటుంబ జీవితం, స్త్రీ పురుషుల సంబంధం క్రమంగా లోపించి పోతోంది. ధర్మం అర్థ సాధనం అయిపోతుంది. కామమే అన్ని ప్రవృత్తులకు మూలంగా మారి పోతోంది. ఆధునిక కాలంలో జరిగే ఇలాంటి మార్పుల సంఘ వ్యవస్థను, కుటుంబ జీవితాన్ని అర్థ రహితంగా మార్చే ప్రమాదం

ఏర్పడుతోంది. ఆధునిక నాగరికత ఎన్ని వెర్రి తలలు వేసినా భారతీయ కుటుంబ జీవనంలో మాత్రం భగ్నం రాకూడదనే విశ్వాసం విశ్వనాథకు ఉంది. సర్వ ధర్మాలకు మూల భూతమైన ధర్మం కుటుంబ ధర్మం. సీతారాముల ప్రణయం అద్వైత ప్రేమకు చిహ్నం. ఈ అద్వైత తత్త్వాన్ని విశ్వనాథ కల్పవృక్షంలో పొరలలో దారంలా రూపొందించారు. దీనికి రామాయణం కన్నా మరో వస్తువు లేదని భావించడం జరిగింది. అద్వైత ప్రణయానికి అనర్ఘ్య కావ్యాన్నొకదాన్ని రచించి చిహ్నీకరించారు, ఆంధ్రలోకానికి విశ్వనాథ. కల్పవృక్షం సమకాలీన సమస్యలకు ఎంత పరిష్కారమో సార్వకాలీన ప్రయోజనాలకు అంత ప్రామాణిక వ్యాఖ్యానాలు.

జాతి నైతిక, ధార్మిక, వైజ్ఞానిక వికాసాలకు ఆధునికంగా విశ్వనాథ వారు తమ రచనని అందించారు. మరో విధంగా చెప్పాలంటే జాతి జీవచైతన్యానికి జీవకళికే విశ్వనాథ రచన.

వాల్మీకి రామాయణం ఒక కావ్యంగానే కాక ఒక మహా మంత్రంగా, తాత్త్విక దర్శనంగా భారతీయుల చేత భావించబడింది. వాల్మీకి తర్వాత రామాయణాలన్నీ మూలానికి కళాత్మకంగా, తాత్త్వికంగా, వ్యాఖ్యానాన్ని చేస్తూ వచ్చాయి. ఆధ్యాత్మ రామాయణం వంటివి ఆ కోవకు చెందినవే. వాల్మీకి రామాయణం ఎంత లౌకిక ధర్మాన్ని చెప్తుందో, ఆధ్యాత్మిక భావనకంత ఆలంబనాన్ని కల్పిస్తుంది. విశ్వనాథ తమ కల్పవృక్షంలో ఈ సంప్రదాయ ధారను కూడా సమన్వయించడం కనపడుతుంది.

పరంపరంగా వస్తున్న రామకథా స్వరూప తత్త్వాలను సమన్వయం చేసి రసానుగుణంగా కవితా వ్యాఖ్యాన రూపకంగా రామాయణాన్ని సంతరించారు. కొందరు కళా తత్త్వ దృష్టితో చూస్తే రామాయణ కల్పవృక్షం ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకొని వృత్తిందని చెప్పవచ్చు. రోజూ తినుచున్న అన్నము రుచి క్షీరంతో తిన్నట్లుగా, చేసిన సంసారమే నవ్యానుభూతి . . . . కోసం చేసినట్లుగా తాను రామాయణాన్ని రచించినట్లు విశ్వనాథ వారు చెప్పారు. అన్నం కథావస్తువైతే దానికి సమకూర్చిన సమాజానికి అందించటంలో ప్రదర్శించే తాత్త్విక దృష్టి రుచి. తరతరాలుగా వస్తున్న గార్హస్థ్య ధర్మ ప్రవృత్తి సంసారమైతే అందులో ఆధునిక జీవిత వ్యవస్థలో దర్శిస్తున్న ప్రణయ తత్త్వం నవ్యానుభూతి విశేషం.

"తెలిసిన రాముని తెలిపెద నేను ను ..... నా భక్తి రచనల నావిగాన" అని అంటారు విశ్వనాథ. నాగరికత ఎంత పెరుగుతున్నా ఆధునికత ఎంత ఆవరిస్తున్నా ఈ జాతిలో భక్తి చావటం లేదు. అది అలంటిన క్షీరంతో జీవితాన్ని ఆవరిస్తూనే ఉంది. భక్తి దైవాన్ని గాని, పెద్దలను గాని, సిద్ధాంతాలు గాని మానవుడిని, * సమాజాన్ని దేన్ని ఆశ్రయించినా దాన్ని దైవ సమంగా చూసుకొనే ప్రవృత్తి ఈ దేశంలో సంస్కారరూపంగా ఉందన్న విషయం మనకు తెలిసిందే కదా! విశ్వనాథ సమాజంలో బలమైన స్థానంలో ఉన్న ఈ ప్రవృత్తిని పట్టుకొని రామాయణంలో భక్తి ప్రవృత్తిని స్థాపించారు.

# రాముని అవతారానికి ప్రయోజనం రావణ సంహారమే.

"దశరథ ధాత్రీశ గర్భధాత్రి నందనుఁడనై పుట్టి
దశకంధరుని కంఠనాళోదళన కృత్యంబున్ పూర్తి
దశ సహస్రాబ్దములు ధరణి ధర్మ సంధానంబుఁ జేసి
ప్రశమితాసురుఁడనై మను బాహుల మాయింగఁ జేయు" పృ. 92
ప. 10

— బాలకాండ, పద్యం 706

ఇది మహా విష్ణువు ప్రతిజ్ఞ, మహా విష్ణువు దేవతలకిచ్చిన మాట ఇది. ఇదే కావ్యానికి బీజం. రావణ సంహారం దీనికి పతాక సన్నివేశం. కైక రామ పట్టాభిషేకాన్ని భంగపరుస్తుంది. రావణుడు సీతాపహరణం చేస్తాడు. ఒకరు రాజ ధర్మాన్ని, మరొకరు గార్హస్థ్య ధర్మాన్ని ధిక్కరిస్తారు. రెండూ రామ కార్యానికి దోహదాలుగానే నిలుస్తాయి. భరతుడు రాజ ధర్మాన్ని నిలుపుతాడు. హనుమ, సుగ్రీవ, విభీషణాదులు రాముని స్నేహ ధర్మాన్ని రక్షిస్తారు. రాముడు అందరికీ నాయకుడు. రాక్షస పాత్రలలోను, మారీచాదులు, కుంభకర్ణాదులు రామ భక్తిని పరోక్షంగా ప్రదర్శించిన వారే. రావణుడి రాక్షస పాత్రలలో కూడా జీవ సంస్కార ప్రేరితమైన భక్తిని వేదనగా విశ్వనాథ ప్రదర్శించారు. రామాయణ కల్పవృక్షంలో రాముడు ఆదర్శ మానవుడు. జిజ్ఞాసువైన సాత్త్వికమైన కర్మ వీరుడు. రావణుడు ప్రతీకారంతో ప్రభువు నన్వేషించే రాజస భక్తి వీరుడు. సీతాపహరణం అతని అన్వేషణలో సీతారాముల పరస్పరాన్వేషణకు పరి

పూర్ణ జీవన్ముక్తిని తద్వారా పరమార్థాన్ని సాధించారు అద్వైత ప్రేమమూర్తులు. రాధగోపికలాగని జీవుడు శివుని ఉపాసించాడు. అతని తనువు శివుని కామించడం అతని మాటలలోని జీవుని వేదనా, కాముని సాధనా రెండూ కని పిస్తాయి.

"నన్నుఁ గొంచెన వాఁడు పండితుఁడ నంతఁ బోదు వేదార్థముల్
నన్నుఁ గుంతము మించి చెదని నేలంతా! నేను వేదోక్తుల
న్నిన్నిన్ని యటంచు చెప్ప యిదితిన్ వేదార్థమేమందువా
యున్నా! కామము మూఁడ సృష్టి ప్రథమహాయారము కాదే!"

— ప.రా.శ్రీ. సుందరకాండము ప. 9

ఇది ఆహాయారంతో కూడిన కామ ప్రవృత్తిని బహిరంగంగానే వెల్లడి చేస్తున్న విషయం స్పష్టంగా తెలుస్తోంది.

"భాషితమైన యీ సకల వైభవముల్ త్యజియించి యొకనా
తోఁ బనుదెంతు; నేరకన్ దోఁ పని సేమల నిత్యదేవతా
భాషితమూర్తి నేను పదవారికి సేవకుఁడన్ భవాత్మయా
క్షాళిత రంగ నల్లులకు వృద్ధినదా మృగనాభి కల్పుఁడన్"

— ప.రా.శ్రీ — సుందరకాండము ప. 17, 18

'నీ వక్షిల ఖేవాంబారనిధి
నావవు నీ మువ్వు నీళ్ళు నాసాకంత
నౌ వల్లవులుగ నుంటి గద
సావిత్రము నిన్ను తేయుద్దే పట్టింప గదే.'

ప.రా.శ్రీ — సుందరకాండము ప. 95.

"అంబుజ సన్నిభంబు నీ చరణామోహాన పిలువు నంచు నారుపర్వ
ఖి సంబంధి వరంబు పటాతి ముటతి శ్రీ రహస్యమున్"

ఇది పైకి ప్రేమ వాక్యాలుగా కనపడినా జీవుని వేదనని పట్టి ఇస్తున్న వాక్యాలు భక్తి ప్రేరితమైన జీవుని వేదనను మనోరంజకంగా ఈ సుందర కాండలో ప్రకటిస్తున్నాయి ఈ రావణుని వాక్యాలు.

ఆధునిక మానవుడు హేతువాదాన్ని పెంచుకున్నాడు. కానీ అహేతుకమైన ఆందోళన భయంతో అస్వస్థత చెందుతున్నాడు. ఈ ఆందోళనకి, భయానికి కారణాలు వెతుకుతుంటున్నాడు. ఇలా మొత్తం మీద సామాజికంగా, నైతికంగా, మానవుడు దిగజారి పోవడం విశ్వనాథకు బాధ. ఆయన రాజకీయ దాస్యాన్ని కాక, సాంస్కృతిక దాస్యాన్ని కూడా వ్యతిరేకించారు. 'అవిచ్ఛిన్న సంప్రదాయార్థి'గా చెప్పుకొని పెడమార్గంలో పోతున్న భారతీయ సంస్కృతిని ఉద్ధరించుటనే లక్ష్యంగా పెట్టుకొని సాహిత్యాన్ని మహాకావ్యరూపంలో కల్పవృక్షంగా అందించారు. ఆధునిక మానవుని బలహీనతలను, శక్తిని ప్రతిబింబించే మహాకావ్యం కల్పవృక్షం. విశ్వనాథ అర్థ కామాలకు ధర్మం పునాదిగా ఉండాలంటాడు. మానవుడు తనను గురించి, తన అస్తిత్వాన్ని గురించి ఆలోచించాలి. భౌతిక, మానసిక, ఆలోచనాత్మక, ఆధ్యాత్మిక జీవితాలకు సామరస్యాన్ని సాధించవలసిన అవసరాన్ని విశ్వనాథ గుర్తించారు. దానిని దర్శించారు. అదే వారి జీవన దర్శనం. మానవుడు పంచభూతాత్మకమైన లోకాన్ని జయించడం లక్ష్యంగా పెట్టుకోకూడదు. దానితో

స్నేహ భావాన్ని సంగ్రహించాలి కాని జయించాలని అనుకో కూడదు. [illegible] అయోమయకన్య అమరాంగం గొప్పదని కల్పవృక్షం తెలియ జేస్తుంది.

రామాయణ కల్పవృక్షం లోని పాత్రల లోని దైవ భక్తిని గురించి సుప్రసన్న గారు ఇలా చెప్తారు. సర్వ జీవులు మనసులో పరమేశ్వరాన్వేషణ చేస్తూనే ఉంటారు. ఈ దైవభక్తి అంతర్వాహితమై ఉంటుంది. పైకి మాత్రం కేవలం చైతన్య ప్రవృత్తిలా కనిపిస్తుంది. ఈ అంతర్వాహిత్వాలను విశ్వనాథ తన రచనలో ఏక కాలంలో స్ఫురింప చేస్తాడు. ఈ విషయం 'కామపూర్ణ' అన్న పద్యం లోని చక్కగా వర్ణించడం జరిగింది. ప్రాకృతమైన దైత్య ప్రకృతి వ్యంగ్యమైనది దైవీ భావన. రావణుని సంభాషణలో ఈ లక్షణం మనకు కన పడుతూనే ఉంటుంది. దైత్య ప్రవృత్తి గల ఈ నాయకుడు సీతాదేవితో మాట్లాడేటప్పుడు ఆమె పట్ల శృంగారం మాత్రమే కాకుండా, ఆమె జగన్మాతగానూ, తాను భక్తుని గాను భావించి భక్తి ప్రదర్శనం చేటట్లు రచన కనిపిస్తుంది. తాత్వికంగా ఇది రామాయణ కథ. రామరావణ సంగ్రామము. ఆధ్యాత్మికంగా ఈశ్వరాభిముఖమైన జీవుని వేదన, దైవీ శక్తుల, అసుర శక్తుల సంఘర్షణ అని విశ్వనాథ పేర్కొంటాడు. అసురశక్తులకు రావణుడు మూలం. సీతాదేవి శక్తి స్వరూపిణి. ఆమె దైవీ శక్తులను ప్రతిష్ఠించాలని సంకల్పంతో లంకకు వచ్చింది. ఈ రెండు శక్తుల సంఘర్షణలో దైవీ శక్తుల విజయమే

కల్పవృక్షంలోని ఇతివృత్తం. భౌతిక, మానసిక, ఆత్మిక భూమికల్లో సంఘర్షణాలను అవిరుద్ధంగా, సమన్వితంగా ప్రకాశింప చేశారు. సార్వకాలికమైన అసుర దైవీ శక్తుల సంఘర్షణాలను వ్యాఖ్యానించారు. అందుకనే కల్పవృక్షం వర్తమాన పరిధిని అతిక్రమించిన ఇతిహాసంగా సృష్టించారు అనుప్రసన్న గారు వివరించారు.[15]

కల్పవృక్షానికి నాయకుడైన శ్రీరాముడు జ్ఞానపథ విహారి. ఆయనది సనాతన ధర్మం, ఆ ధర్మాన్ని కల్పవృక్షం ప్రతిపాదిస్తోంది. ధర్మం అంటే ఏమిటి? ధరించునది కాబట్టి ధర్మం అని చెప్పుకోవచ్చు. ధర్మమే ప్రజలను నిలిపి ఉంచుతుంది. 'ధర్మోధారయతే ప్రజా:' ఏది సంఘాన్ని కట్టుబాటులో ఉంచుతుందో అదే ధర్మం. వైదిక పరమైన నిర్వచనం కణాద మహర్షి తన వైశేషిక ధర్మ సూత్రాలలో 'యతోభ్యుదయ నిశ్రేయస సిద్ధి స ధర్మః' దేని వలన ఇహలోక పరలోక సుఖాలనూ, మోక్షం లభిస్తుందో అదే ధర్మం అన్నారు. కాబట్టి సంఘాన్ని కట్టుబాట్లలో ఉంచే ధర్మాన్ని విశ్వనాథ కోరుకొన్నారు. నేడు నాగరికతకున్న ప్రాధాన్యం సంస్కృతికి లేదు. ఆడంబరానికున్న ఆధిక్యం స్థిరచిత్తానికి లేదు. దీని వలన దేశంలో సామరస్యం నశించింది. జాతుల్లో ఐకమత్యం పోయింది. ఈ పరిస్థితికి ప్రధాన కారణమైన విలువలని మార్పులని విశ్వనాథ ఆశించి ఉండడంలో తప్పేమి లేదు. ధర్మం అనేది మానవ కళ్యాణానికి మార్గం

కావాలి. రాముడికి రాజ్యం కన్నా తండ్రి మాటను పాటించట
మే ముఖ్యం. ధర్మశీలి ముఖ్యమైన లక్ష్యం ఆదరణీయం.
ఇలాంటి ధర్మాన్ని ఆచరించడం ఎలా సాధ్యమవుతుంది?
మానవుడు జ్ఞాన పథ విహారి కావాలి. ధర్మాన్ని గురించి
చెప్తూ విశ్వామిత్రుడి పాత్రను కల్పవృక్షంలో విశ్వనాథ
చక్కగా పోషించారు. ఇందులో సనాతన రస సంప్రదాయ
మే కాక పాశ్చాత్య రస సిద్ధాంతాన్ని కూడా జోడించి
ఈ పాత్రను తీర్చి దిద్దడంలో మెలకువ చూపిస్తారు.
ఇలాంటి మెళకువలలో భారతీయ రస సంప్రదాయాన్ని
పరిపుష్టం చేసి విశ్వనాథ తన కల్పవృక్షానికి నవ్యసంప్ర
దాయ రీతులను తెచ్చిపెట్టడమే కాకుండా దానికి
శిఖరాయమానంగా నిర్వర్తించారని చెప్పవచ్చు.

'Nemesis' అనే మాట పాశ్చాత్య విషాద నాటక
సంప్రదాయానికి సంబంధించింది. అది విధి వైపరీత్యం కాదు.
విధి మనల్ని వెన్నంటి తరమడం. అయితే విశ్వామిత్రుడి విషయా
నికి వస్తే విధే అతన్ని వెన్నంటి తరిమింది. విశ్వామిత్రుడి
మనసులో వసిష్ఠుని కొడుకులకు అన్యాయం చేశానన్న భయం
ఉంది. తనపై కూడా కొంత కోపం ఉంది. నిగ్రహం లేక
పోయిందన్న ఒక భయం ఉండడంతో ఇలా ఆలోచిస్తాడు.
తనకు వసిష్ఠుడంటే కోపం, పగ. అయితే కొడుకులపై
తన పగను తీర్చుకోవాలను కోవడం వారిని శపించడం
చేస్తాడు. ఇదే ఆయన మనసులోని బెంగ. అదే మనసు

వేధిస్తూ ఉండాలి. ఇక్కడ శిక్ష బలీయంగా ఉండి అవకాశం కోసం ఎదురు చూస్తూ ఉంది. ఇక్కడ శిక్ష మనస్సే. మనస్సులో పశ్చాత్తాప భావం ఉంది మనసుని స్థిరంగా ఉంచుకోలేక పోతాడు. పశ్చాత్తాప భావంతో ఉన్న మనస్సు అవకాశం రాగానే శునశ్శేఫుని పై కరుణ కలుగుతుంది. అంతే అవకాశం రాగానే తనలోని బాధను శునశ్శేఫుని పై కరుణగా ప్రసరించి వసిష్ఠుని కొడుకులను శపించినందుకు తనను తాను శిక్షించుకొని ఫలితాన్ని అనుభవించాడు. ఈ విధమైన విషాదాంతాన్ని విశ్వనాథ విశ్వామిత్రుడి పాత్రలో చక్కగా పోషించారు.

విశ్వనాథ రామాయణం లోని పాత్రలు, వారి జీవితాలు అన్నీ పూర్ణంగా కనిపిస్తవి. ఆ పాత్రల జీవితాలు నిరాశ, నిస్పృహలు కలిగించవు. వ్యక్తి జీవలక్షణాన్ని అనుసరించే ప్రవర్తనా విధానం ఉంటుంది. అందుకే 'Character is fate' అని అంటారు. దీనికి వారే నిదర్శనం. రావణుడు, జటాయువు, హనుమంతుడు, గుహుడు అందరూ ఈ స్వభావానికి చెందిన వారే. వారి జీవితాలు నిజంగానే సార్థకమయ్యాయి. అయితే పాశ్చాత్య సాహిత్యం లోని విషాదాంత కావ్యాలలో కూడా ప్రవర్తనా విధానం జీవలక్షణం మీదే ఆధారపడి ఉంటుంది. కథ చివరకు వచ్చేసరికి 'జీవితం ఎంత వ్యర్థమయి పోయిందే!' అని అనిపిస్తుంది. ఇందులో ఒక విధమైన నిరాశ నిస్పృహ: రెండు కలగలిసి ఉంటాయని చెప్పవచ్చు. ఇక్కడ పాశ్చాత్య

విషాదాంత విషయాలకి, విశ్వనాథ కావ్యంలోని ఈ విషాద సంఘటనలకి ఏమీ భేదం లేదు. విశ్వనాథ పాత్రలు కూడా జీవలక్షణాన్ని అనుసరించే ప్రవర్తనా విధానం ఉన్నప్పటికీ జీవితం వ్యర్థమయి పోయిందని అనిపించదు. ఉదాహరణకు వాటిని చూస్తే మనకు అర్థం అవుతుంది.

"ప్రాణి పాలించెను దారఁ బోవద్దు. పోడిమి చతిన
నేనె వత్సృతి సంస్మృతి మోహ సాగర సీమ బంధు!
నా నిండు కోరిక పండినది నీవు సారాబ ముక్తి!"

కిష్కింధ: గజపుష్టి: 200

ఇలాంటి వాటి జీవితం వ్యర్థమయిందని ఎలా చెప్పగలం? వాటి జన్మము కూడ సార్థకమే అయింది. అటువంటి కథను చదివినప్పుడు నిరాశ నిస్పృహలు కలగవు. ఈ విధంగా నిరాశ చెందకుండా కథ నడపడం మన పద్ధతి. "అతిప్రాచీన సంప్రదాయార్థినై" "సర్వధర్మముల జాలింపుగ" అని రామాయణాన్ని విశ్వనాథ రాస్తాననడంలో ఇదో అర్థం ఇమిడి ఉందని చెప్పవచ్చు.[159]

విశ్వనాథ పాత్రలు ఒక మూసలో ఇమిడి పోయేటటువంటివి కావు. ఎందుకంటే ఆ పాత్రలన్నీ నిజంగా జీవించే మనుషుల లాంటి వాళ్ళు. మనిషి ఒక మూసలో ఇమడనట్టే ఆ పాత్రలన్నీ కూడా ఒక మూసలో ఇమడవన్నమాట. ఒక్కొక్క లక్షణానికి ప్రతీకగా ఒక మనిషిని సృష్టించడం అన్నది సామాన్య విషయమేమీ కాదు. అయితే

వివిధ దృష్టులతో మనిషిని చూస్తే వివిధ పరిస్థితులలో అతని ప్రవర్తనా విధానంలో ఎంతో వైవిధ్యం ఉండటం సహజం. అలాంటప్పుడు ఆ పరిస్థితులకు వ్యక్తి అతనిలో ఆవిష్కరింపబడే స్వభావం ఒక్కొక్కప్పుడు పొత్తు కుదురకుండా ఉండే అవకాశాలున్నాయి. ఇలాంటి మార్పులతో కనపడే మనిషి స్వభావాన్ని అర్థం చేసుకోవడం ఎంతో కష్టం. ఇలా అర్థం చేసుకోవడానికి ఎంతో నిశితమైన చూపు, సూక్ష్మ వివేచన కావాలి. ఈ చూపు, వివేచనతో పాత్రలను తీర్చి దిద్దడానికి ప్రతిభ కావాలి. ఆ ప్రతిభ అసాధారణమై ఉండాలి కూడా. ఇంకా కోమలంగా చమత్కారంగా నిర్మించేనేర్పు కావాలి. ఈ ప్రతిభ చమత్కారాలతోనూ మానవ హృదయాం విపులంగా అనే లక్షణాలతో కావ్యంలోని లోతుల్ని చూడ గలగాలి. ఆ విధమైన లోతుల్ని విశ్వనాథ కిష్కింధ కాండలో చిత్రించారు అని చెప్పవచ్చు.

రామునిలోని నారాయణ తేజం ఉంది. ఆ తేజం రాము నికి నివురు గప్పిన నిప్పులా స్ఫురిస్తుంది. ఋషులు, భక్తులు ఆ నివురును తొలగద్రోస్తూ జ్యోతిని చూస్తుంటారు. పాఠకులు రామునితో తాదాత్మ్యం చెందితే ఒక రకంగాను భక్తులతో తాదాత్మ్యం చెందితే మరో విధంగాను రసస్ఫూర్తి కలుగు తున్నట్లుగా అనిపిస్తుంది. ఒకటి ధర్మవీరం మరొకటి భక్తి భావం.

ఈ రెండింటి మధ్య విశ్వనాథ వారి జీవుని పోరాటం సార్థకంగా అనిపిస్తుంది.

'అమ్మా! దేవాములకన్ విచిత్రమగు దుఃఖంబు మర్త్యంబుదా
మామున్నంతన జీవి పొందనగు బాధావస్థలెల్ చెప్ప న
న్నమ్మా? యొక్కొక జీవి యొక్కొక విధంబై యుండు దుఃఖమ్ములా
న్నమ్మా! రాజయి కాననంబున ఋషి భాగ్యోదయమ్మో చెప్పగన్.

రాముడు కౌసల్యతో అన్న మాటలు ఇవి. అంటే విశ్వనాథ కల్పించిన మాటలివి, జీవితాన్ని నిండుగా జీవిస్తూ అందులోని జీవచైతన్యాన్ని, సంసారసారాన్ని, తాత్త్విక తాత్పర్యాన్ని దర్శించిన వారు విశ్వనాథ. ఈ విషయాన్ని చెప్తూ సుబ్రహ్మణ్యం గారు ఇలా చెప్పారు. విశ్వనాథ ఆత్మతృప్తి కోసం రాసిన కావ్యం కల్పవృక్షం. ఆ లోతులను విశ్వనాథ చూపిస్తాడు, రాముని లోని అన్వేషణ విశ్వనాథ. భక్తులలోని అన్వేషణ విశ్వనాథ. రామునిది ఆత్మాన్వేషణ, భక్తులది పరమాత్మాన్వేషణ - అది కావ్యంలో రసధ్వనిస్తుంది; సందేశంలోని సాముఖ్య మార్గాన్ని కాంతా సమ్మితంగా బోధించింది. రసలోకంలో రాముడు వీరుడు, జ్ఞానలోకంలో రాముడు వేత్తుడు.

'సద్యో నిర్గతమైన సర్వకవితా సంభారముల్ నీకునై
వేర్వేరం బిచ్చితి రామచంద్ర! ప్రభువా! విశ్వేశ్వరుండానవో
యాద్యంబై యను జీవలక్షణము సంసారంబు గావించితో
హృద్యంబై యను నీదు తేజమును సారింపంగదే గుండియన్

విశ్వనాథ జీవలక్షణం కల్పవృక్ష సృష్టికి ప్రత్యేకతాన్ని కల్పించింది. ఆయనలో కోరుకున్న జీవలక్షణ సంసారం ఆయనకు సాక్షాత్

బ్రహ్మ సిద్ధిని కల్పించింది. (15B)

విశ్వనాథ వారు పెద్దగా వాల్మీకి కాల జోలికి పోలేదు. ఆయనకు వాల్మీకి చెప్పిన కథా వస్తువు చాలు. ఆయన తన అద్వైత భావనను వాల్మీకి రచనకు జోడించారు. అంతే కాదు. సమకాలీన సామాజిక స్పందన కూడా కల్పవృక్షంలో కనపడుతుంది. అధ్యాత్మరామాయణ ప్రభావం విశ్వనాథ వారిపై బాగానే పని చేసింది. వాల్మీకి రామాయణంలోని వృత్తాంతాలను వీరు పరిగ్రహించారు, వాటిని మళ్ళీ ఒక్కొక్క కాండను అయిదు ఖండాలుగా చేసుకొని రచన సాగించారు. ప్రతి కాండము మధురమే. ఆద్యంతాల భేదాలు ఇక్కడ ఖండాలకు కాని విశ్వనాథ కాండలకు సంబంధించింది కాదు. యుగయుగాన ఆనందాన్ని పంచిపెడుతూ 'సద్యః పర నిర్వృతి' నిచ్చే వారి కల్పవృక్షాన్ని పరమాదరంతో పరిశీలిద్దాం.

## బాల కాండ

కల్పవృక్షంలో బాల కాండ రామ కథా తరువునకు బీజం లాంటిది. నాటకంలో ముఖ సంధి నిర్వహణ ఎంత ముఖ్యమో కావ్యంలో ఆదిపర్వ నిర్వహణం అంతే ముఖ్యం. కుమార జననానికి తల్లిదండ్రుల ఇచ్ఛా శక్తి మూలం. దశరథుడికి సంతానం కలుగలేదు. ఎన్ని ఉంటే మాత్రం ఏం లాభం? దశరథుని పుత్రేచ్ఛ భార్యా కన్నులలోని విషాద రేఖలను చూసి వేదనగా మారుతుంది. సంతాన కాంక్షతో పరవశించే ప్రకృతి (లోకం) దృశ్యాలు దశరథుడి చిత్తాన్ని ఆకర్షించాయి.

రగులుతుంది. సంతాన కాముల దురదృష్టాన్ని

"ఆత్మజుఁడన్న తీయందనం బెఱుఁగని
చిత్తంబు లూరుపు చేరుకట్టె
ప్రియ సుతుఁడన్న బొమ్మిత్తి బొడని కన్ను
అది యప్రసన్న సాంధ్యంపు గుండెల్లు
కొడుకన్న చిన్నారి పడవ చేరని వాని
బ్రతుకు ఝంఝా మారుత ప్రళయ వీథి
కామరాజేష్టి కర్మముఁ గాంచ కోరని
కల్పద్రు పున్నరకంపు త్రోవ.

తనయుఁడన్న స్వర్గ తత్త్వం బెఱుంగని
జీవి మాయలోన జిక్కుకొన్న
యట్టి వ్యర్థు, వానికైనఁ గాదు పున్నాం
ఖలు నశించు దారి వెలుఁగు లేక. — అ. 37, ఛ. 7.

పై పద్యం చదువుతుంటే కాళిదాసు గుర్తుకు వస్తాడు. రఘువంశపు రాజుల తత్త్వాన్ని వివరిస్తూ "ప్రజాయై గృహమేధినాం" అన్నట్లుంది. సంతానం కొరకు మాత్రమే పురుషుడు గృహస్థుడు కావాలి. కేవలం రతి కాదు తృప్తి కోసం కాదు. అసలు ధర్మం బ్రహ్మచర్య గృహ మేధి యగుట లోక ధర్మం. 'ప్రజా తంతుం మా వ్యవచ్ఛేత్సీః' అని వేదధర్మం. ఆ ధర్మం నుంచి లోకం అధర్మ మార్గాన్ని ప్రయాణం చేస్తున్నది విశ్వనాథ వారి భావం.

దశరథుడు ఇష్టి నారంభించ సంకల్పించి వశిష్ఠ

చూస్తాడు. 'క్రతువుయత్న మెంత దూరము వచ్చెనో చూడ వెళ్లెనన్న వచ్చి వందించి కాకోల' అన్నట్లు కనపడతాడట చంద్రుడు. ఋష్యశృంగుడిని ప్రతిబింబించడానికి సంకల్పించి నప్పుడు మరల చంద్రుణ్ణి చూస్తారు. 'ఒనర కారాధించి యటువ్వెల తొట్టెబోరు బొండు బెత్తిన దసిపారు త్రోవ' కనపడతాడు. ఇదంత రామ భావనకు చిహ్నాలు. రాముడు జన్మించిన తర్వాత దశరథుడు చంద్రుణ్ణి మళ్లీ చూస్తాడు.

'రాజు పూర్ణమైనంత లోన - నిద్ర సమాధి
గతుని వారి(బూను శేఖరుని తండి
గతుని మరి(కొంకు పూను నా కాంతి తోళ
ముల విభేదంబు చేయక మోస పోవ' - బా.రా. ప్ర.241 ప.117

ఇక్కడ చంద్రుణ్ణి ప్రతీకగా వాడారు విశ్వనాథ. రాముడు పుట్టేవరకు రామ భావము రసహీనము అయింది. రాముడు పుట్టిన తర్వాత చంద్రుని నుంచి రామ చంద్రుని వైపు కేంద్రాన్ని మార్చుకుంటుంది. దీనిని విశ్వనాథ తన శిల్ప నైపుణ్యంతో సూచించారు.

ఋష్యశృంగుడి ఘట్టాన్ని విశ్వనాథ మొక్కువగా నిర్వహించాడు. విశ్వనాథ మనిషిలో శృంగారం ఎంత సహజంగా మొలకెత్తుతుందో లోకానికి కొంత వెలిగా ఉన్న లోకంలో ప్రవేశపెట్టబడిన మనిషి సంసారించగల వాడైతే దేవుడి వైపు అయిపోకుండా లోకాన్ని ఎలా తిరిగి వచనంతో చూడగలిగాడో వివరించి చూపాడు.

వేశ్యలవల్ల ఋష్యశృంగునికి మనో వైకృతి కలుగలేదు. అతనిలో అప్పుడు మన్మథుడు తొంగి చూడలేదు. పైగా అతన్ని సొంతకు కాంభోజపు పనిమిటి అని వాళ్ళు మరింత జాగ్రత్తగా చూశారు. పుర ప్రవేశం చేయడం తోటే అతనికి అన్నీ తెలిసి పోయాయి. అయినా ఆధ్యాత్మ భావానికి లౌకిక స్పర్శ రాలేదు. లౌకికాన్ని తెలిసినా ఆధ్యాత్మ భావం పోలేదు. ఋష్యశృంగుడు లౌకికాన్నెరిగిన ఆధ్యాత్మ విదుడయ్యాడు. ఋష్యశృంగుడి పాత్ర కల్పవృక్షంలో ఇలా ప్రకాశవంతంగా తీర్చి దిద్దబడింది. ఋష్యశృంగుడు చేసిన యజ్ఞం విశ్వనాథ ఆంధ్ర దేశంలో జరిగినట్లుగా వర్ణించడం కనబడుతుంది.

" చలియెంత ప్రొద్దు వేళను జల్లు చల్లిన
జిలుకలో వచ్చి తీసెదరు తలుపు
మతిచెడి తీర్థమ్ములను గొంచు వచ్చెదరె మన
బిడ్డకి మజ్జిగ తెచ్చియిత్తు
తరుగుల నిదురింతు మన్నచో దాముని
క్రిందు మంచము ప్రక్క వేసియిత్తు
తప్పు ! పిల్లలకు వేళ తప్పు భోజనమున
కన వండి పెట్టుదు రప్పు డప్పుడె
ఈ పురంబున పురుషులు సంగనలుపు
దమ ధరాపతి యజ్ఞ విధాన వేళ
దాము గేస్తులై వచ్చు నందరును దమకె
యతిథులన్నట్లు గౌరవ మాచరింప !

దాహం వేసిగిన వారికి మజ్జిగ ఇవ్వడం, పెద్దలు రాగానే మంచం

వేసి శిక్షించబడం లాంటివి. విశ్వనాథ వారి కాలంలోని సమకాలీన ఆచారాలు. కవి సమాజం నుంచి పారిపోయి రచించలేరు. అందులోను విశ్వనాథ విభిన్న సంప్రదాయాల్ని, కాబట్టి వారి రచనలలో సమకాలీన సామాజిక ఆచారాలు, సంస్కృతి సంబంధమైనవి చోటు చేసుకుంటూనే ఉంటాయి.

అహల్య వృత్తాంతాన్ని వాల్మీకి ననుసరించి రచించిన వారెవ్వరూ లేరు. అందరివలెనే విశ్వనాథ కూడా అహల్యాశిలాకృతి పొందినట్లు చెప్పారు. కాని విశ్వనాథ వారికిది ఒక విచిత్రం చేశారు. నిజంగా ఇది విచిత్రమే. శాప విమోచనాన్ని విశ్వనాథ చెప్పిన తీరు ఇలా ఉంది చూడండి.

"ఎప్పుడు నీరు మోహా మరి యెల్లను విప్పునో, రామచంద్రుడై
యప్పుడు వచ్చు స్వామి యని యోగమునియేగి హేమాచలంబునన్
అప్పగనై యహల్య తన జాతి తనమ్ము గాలంబు స్వామికై
యిప్పటి కింత యుండెను సుమీ! యని గాథిసుతుడు చెప్పినన్."

(అహల్యాకాండం. పు. 229. ప. 54)

రాముడి పాదధూళి సోకి అహల్య స్త్రీ రూపం దాల్చింది. అని అందరూ చెప్పడం జరిగింది! విశ్వనాథ వారు కూడా అదే విధంగా చెప్పారు. చెప్పడంలోనే కొత్త రీతి కనుపడుతుంది. శ్రీ రామచంద్రుడు తపోవన ప్రవేశం చేసినప్పుడు అహల్యా శాపం తొలగుతుందని అన్నీ చోట్లా చెప్పబడి ఉంది. విశ్వనాథ కూడా అలాగే చెప్పారు. కాని ఆ చెప్పడంలోనే భేదం ఉంది.

రాముని ఆగమనం

అహల్యకు శాపవిమోచన కాలంగా: ఇతరులు

చెప్పారు కానీ అతాల్లా మనసులోని మోహం విచ్చినప్పుడు రామ చంద్రుడు వన ప్రవేశం చేస్తాడని చెప్పడంలోనే ఉంది ఈ విచిత్రం.

విశ్వామిత్రుడు తపస్సు చేసుకుంటున్నాడు. మేనక వచ్చింది వశమయి పోయాడు. తర్వాత తప్పు తెలుసుకున్నాడు. మేనకను వదలి మళ్ళీ తపస్సుకు కూర్చున్నాడు. తర్వాత మళ్ళీ రంభ వస్తుంది. ఒకప్పుడు మేనక ద్వారా విశ్వామిత్రుడికి తగిలిన దెబ్బ సామాన్యమైంది కాదు. తర్వాత విశ్వామిత్రుడు అలాంటి దెబ్బలకు వశం కాని బలం సంపాదించాడు. మేనకను పంపేటప్పుడు వెనకాల నాటక మాడుతున్న ఇంద్రుడికి కబురు చేస్తాడు 'ఏనయనన్ గాంచు మము కోసి వేసితి వలెన్ బాష్పాము కింకెవ్వని' అని ఇంద్రునితో సవాలు చేస్తాడు. ఇంద్రుడు ఇలాంటి రకమైన దెబ్బ కొట్టడానికి పూనుకుంటాడు. విశ్వామిత్రుడు పొరపాటు పడ్డాడు. మేనక లాగానే రంభ వచ్చింది. వెనుకటి మాదిరిగానే ఇంద్రుడు తనను దెబ్బ కొడుతున్నాడని అనుకున్నాడు. విశ్వామిత్రుడికి ఈ విషయం తెలిసినట్లుంది. తెలిసినట్లూ ఉంది. చమత్కారమేమిటంటే విశ్వామిత్రుడు తపస్సు కాబట్టి ఇంద్రుడు కొట్టిన దెబ్బ ఎటువంటిదో లోపల తెలియకుండా తెలుసుకున్నాడు.

"కామ క్రోధములన్ జయింపగను సంకల్పించి కాయంబునా
నా మార్గంబుల కోప పెట్టుకొను వాం నాయందు వైరంబుగా
ఏమో పొందెను వేమి యాడెదవు, నీ యొల్లన్ ఘటాటోపములన్
గోమెరన్ బక్కటాల యేళ్ళ శిలనై నిర్వ్యాజ వైయంపనన్"

ధనుస్సు ఖండము. ప.233

కామాన్ని జయించాడు తప్ప క్రోధాన్ని విశ్వామిత్రుడు జయించలేదు. అందుకే ఇంద్రుడు ఈ మాట క్రోధాన్ని జయించి చెప్పాడు, కాని దానిని తెలియకుండానే విశ్వామిత్రుడు చెప్తున్నాడు. ఎందుకంటే సంకల్పంతో దాని జయం కాదా ఉన్నతి. ఇది విశ్వనాథ వారి పద్యరచన విధానం అంతా మేలిమి బంగారం కదా!

ధనుర్భంగ ఘట్టంలో రాముడు సీతను చూచిన విధానం విశ్వనాథ ఎంతో చక్కగా వర్ణించారు. రాముడు ధనువు వద్దకు వస్తాడు. భవనంపై అంతస్తులో స్త్రీల కదలిక కనపడుతుందిట. అప్పుడు రాముడు తల ఎత్తుతాడు. సీత ముఖబింబం రాముడికి దర్శనమవుతుంది. ఈ ప్రథమ వీక్షణంలోనే జన్మాంతర వాసనా ప్రేరితమయిన ప్రణయం కలిగినట్లు వర్ణిస్తారు విశ్వనాథ. "అతని దృష్టికి జానకి ఆగలేదు; అతని దృష్టికి శివధనుస్సు ఆగలేదు. సీత ప్రాంజిద వెన్నగా శిరసు వంచె; వెలుగు గడ వోలె నడిమికి విలంగె ధనువు" అని అంటారు విశ్వనాథ. ఈ ధనుర్భంగ ఘట్టం ఎంతో గంభీరంగా రచించారు విశ్వనాథ. సీతారాముల ప్రథమ వీక్షణం శ్రీరాముని హృదయంలో కలిగిన శృంగారభావం సుందరంగా వర్ణించారు. విశ్వనాథ ప్రణయ సిద్ధాంతానికి సీతారాముల శృంగార భావం ప్రాతిపదిక, జీవ సంసార చైతన్య ప్రతీకగా గుర్తించవచ్చు.

'సీతయు రామచంద్రుడును జీవములందు యుగాలుగల్గుమత్
నాతియు బూరుషుండగ ననంతర దంపతి భావయామనా

కాంతత సంస్కృతి ప్రథమములైనట్లు లాత్మ( దలంచుచుండురా సీ-
తకు. రామచంద్రునకు( శీలములంతటి ప్రేమ యెట్టిదో! ఋ. 34
6. 178

అని సీతారాముల అద్వైత ప్రేమను అమోఘంగా చిత్రించారు, రామాయణ కథార్థ శక్తి కోసం, ప్రయోజనం కోసం రాముడిలో అంతర్వైరాగ్యస్ఫూర్తి కల్పించారు విశ్వనాథ.

రామ వివాహ ఘట్టంలో దశరథుడు పెళ్లి మాటలు మొదలు పెట్టగానే మేఘాలురుముతాయి. పక్షులు పలవరిస్తాయి. ఈ శకున మేమిటని ఈ దశరథ మహారాజు మునులను ప్రశ్నిస్తాడు. అప్పుడు మునులు ఇలా సమాధానం చెప్తారు. ముందు కొంత సక్రమంగా లేక పోయినా తరువాత అన్నీ సర్దుకు పోతాయి. భయం లేదని అంటారు. 'మొదట కొంత వక్రత యైనను, ఋజుగతి కల్లి ననుసరించి వచ్చు, ప్రళయ మల్లు వచ్చు( బై( రేఖ [illegible], నెరయ్యు భీతి' - అని సమాధానం ఇస్తారు. దానికి ఫలితంగా పరశురామ గర్వభంగ సన్నివేశం కల్గుతుంది.

## అయోధ్యా కాండ:

రామాయణం ఆదికావ్యమని భారతీయ సాహిత్య వేత్తల అభిప్రాయం. ఆది కాలాన్ని బట్టి మాత్రమే ఆది కావ్యం కాదు. "క్షణే క్షణే యన్నవతాముపైతి తదేవ రూపం రమణీయతాయాః" అనే లక్షణాన్ని సారం ఆది కావ్యంగానే పిలుచుకోవచ్చు. అంటే రామాయణం సాన పెట్టిన జాతి రత్నమే. ఈ రామాయణ కథను ఎవరి భాషల్లో వారు రాసుకునేటప్పుడు మూలకథకు భంగం కాకుండా మెరుగులు దిద్దుకోవాలి. అంటే విశ్వనాథ రామాయణ కల్పవృక్షం మూలకథా భంగం కలుగకుండా మెరుగులు తీర్చి దిద్దారన్నమాట. మూలకథా భంగం చేయాలని విశ్వనాథ కోరిక కాదు. విశ్వనాథ చెప్పదలచుకున్న, ఇవ్వదలచుకొన్న సందేశానికి కథా వస్తువుగా రామాయణం ఉపయోగపడింది. జాతిరత్నాన్ని సాన పెట్టినప్పుడు రత్నానికి మెరుగు రావాలి కాని రత్న స్వరూపం మారిపోకూడదు కదా! ఆ విధంగా మూల ఘట్టాలను విశ్వనాథ మార్పు చేయలేదు. అయోధ్యా కాండంలో కూడా విశ్వనాథ పెద్ద మార్పుల చేయకుండా రచించారు. చేసిన మార్పు లేమున్నా అవి మూలకథను పుష్టిని చేకూర్చేవి అని చెప్పవచ్చు.

సుమంత్రుడు సీతారామ లక్ష్మణులను అడవిలో దింపి అయోధ్యకు తిరిగి వస్తాడు. దశరథుడితో ఇలా అంటాడు:

'ఓ మహారాజ! నీ యిల్లాళ్ళకే, నీళ్ళలో!
కెలువులందున నాకేమి చేరు తోచు.
భూలోక మఘవ! నీ వేలలో, బాలలో,
తోటలందున నాకేమి తోట తోచు.

పృథ్వీశ! నీ రాజ్య వీథిలో వీథిలో!
పురము నందున నాకిఁక ప్రయుగు వాదు
ప్రభూ! మీరు చన నసివాళ్ళలో పల్లెలో(
బ్రతుకు చేసేదు నాకిఁక పశువు వోలె.

చిన్న కోడలి తోడ రాముని వదిలి
వచ్చి యున్నట్టి నాదు దౌర్భాగ్యముఖము
పరిమార్చింతువా! నాదు సేవకత పొందె(
పృథ్వీపతి! యెంతగా ప్రేమించినావు!" → సు. రా. 30
పు. - 177, ౧
ప. 95

ఇక్కడ రాముడు తన రాజ్యాన్ని వర్ణించినట్లు కనపడు తుంది. మరో వైపు సుమంత్రుని దుఃఖ భావాన్ని చిత్రించ చేసినట్లుంటుంది వైరుధ్యం. అంటే ఒక దానికి మరొకటి వ్యతిరేకం. ఆ వ్యంగ్యాన్ని తెలుసు కోవడమే కవితా సౌందర్యం తెలియటం. సుమంత్రుని వ్యాక్యంలో ఉన్నది భావప్రధానమైన రచన. అందు వల్ల శబ్దం భావానికి ఒదిగి పోయి సౌందర్యాన్ని ప్రదర్శిస్తుంది.

వేటకు పోయిన దశరథుడు ముని బాలుని చంపుతాడు. ఈ సందర్భములో విశ్వనాథ
"పుణ్యము పాపమౌను సుఖమౌ మఱి దుఃఖమౌ మంచి చెడ్డయౌ
మున్నె( ఘటిల్లినట్టిది ప్రభుస్థితి(గాంచిననైన కర్మమున్
వెన్నున వచ్చునే పాలుగ( బెట్టుగ సంస్థితిలక్ష్మణాదులు;
ఇన్నిటి బాలతో( దను భవిష్యము మోపెడి లక్షణంబుగా'

హిందూ మతం కర్మ సిద్ధాంతం మీద ఆధారపడి ఉంది. ప్రతి జీవికీ కలిగే సుఖ దుఃఖాలన్నీ కర్మాధీనాలు. జీవకోటి తాను చేసిన మంచి లేదా చెడు పనుల ఫలితాన్ని పొంది తీరుతాడు. ఆ జీవి చేసిన మంచి పనుల గానీ, చెడు పనులు గానీ బుద్ధిపూర్వకంగా చేసినా, అబుద్ధి పూర్వకంగా చేసినా కర్మఫలాలను జీవం మాత్రం భరించక తప్పదు. ఇదే మన భారతీయ సిద్ధాంతం. ఈ కార్యకారణాలకు గల అవినాభావ సంబంధాన్ని హిందూమతం ఎక్కువగా నమ్ముతుంది. హిందూ మతంతో సరిసాటియైన మోక్షమార్గ బద్ధమైన మతమేదీ లేదు. ఆ మోక్షము పొందడానికి సుజ్ఞానం చాలా అవసరం.

దశరథుడు రామునికి పట్టాభిషేకం చేయడానికి నిశ్చయిస్తాడు. ఆ విషయం జనకునికి గానీ కైకేయి రాజునకు గాని కబురు పెట్టలేదు. ఈ విషయం వినిన ప్రతి వారికిని సంతోషాలు కలుగుతూనే ఉన్నాయి. విశ్వనాథ ఇక్కడ చక్కటి కల్పన చేశారు. శ్రీ రామచంద్రునికి వైరాగ్య భావము ఏర్పడింది. కానీ ఆ విషయం దశరథునికి తెలిసే సరికి చాలా కాలం పట్టింది. వెంటనే రామునికి పట్టాభిషేకం చేయాలని దశరథుని మనస్సు తొందర పడింది. ఆ తొందర పడు తనాన్ని విశ్వనాథ సమర్థిస్తారు. ఆ సమర్థింపు లోకంలోని గృహస్థుల ప్రభావం ఎట్లా ఉంటుందో ఇలా వివరించారు.

బ్రహ్మచారియైన సుతుండు విరాగియైన
జనకుఁ డూహించు సుతు గృహస్థునిఁ జేయనట్లుఁ
దా గృహస్థుండె సుతుఁడు విరాగియైనఁ
దండ్రి వ్యవహార మతనికి దాల్పఁ జేయు". అ. 5. [illegible] ప. 3. [illegible]

లోకంలో బ్రహ్మచారి అయిన పుత్రుడు విరాగిగా కనిపించినట్లయితే తండ్రి అతనికి వివాహం చేయ సంకల్పిస్తాడు. వివాహితుడైన పుత్రుడు విరాగి అయితే ఇంటి బాధ్యత తను అప్పగిస్తాడు. ఇది అంతా సహజసిద్ధమైన విషయం. ఇక్కడ విశ్వనాథ చమత్కారం చేశారు. శ్రీరాముడు పరమేశ్వరుడు. వైరాగ్యమతని సహజ లక్షణం. మానవుడిగా అవతారాలు ఎత్తినా అప్పుడప్పుడు శ్రీరామచంద్రుడు తన భగవల్లక్షణాలను వ్యక్తీకరించాడు. అంటే శ్రీరాముడు తన సహజ స్థితిని పొందాడు. అక్కడ దశరథుడు తనయుడిని తనయుడిగానే భావించాడు. అందువల్ల తండ్రిగా సహజసిద్ధంగా ఆలోచించి రాముడికి రాజు చేయాలని సంకల్పిస్తాడు. తండ్రి లోకంలో తన కుమారుడు గృహస్థుడై తన కీర్తిని సంపాదించి, వంశోద్ధారకుడు కావాలని కోరుకుంటాడు. తన పుత్రుడు విరాగిగా ఉంటే ఎవరికీ తెలియపర్చాలని అసలు అనుకోడు కదా! దశరథుడు వారి అభిప్రాయాలను తెలిసికొన దలచి మిగిలిన రాజులను పిలిచి కైకేయ రాజును, జనకుడిని ఆహ్వానించలేదు. కారణం వారు ఆత్మ బంధువులలోని వారే కదా! వారి ఎదురుగా శ్రీరాముడికి వైరాగ్యభావం పడటం ఇష్టంలేదు. అంతే

కాకుండా శ్రీ రాముడికి వైరాగ్య భావాన్ని విశ్వ వెంటనే దశరథుడికి కలిగిన భీతి నిజంగాని అరణ్యానికి వెళ్ళ వలసి వస్తుందా ఎంత దుఃఖిస్తాడో తెలిసి కొనడానికి కూడా ఈ కల్పన దోహదం చేసిందని చెప్పవచ్చు.

రాముడు వనవాసానికి బయలు దేరాడు. సీత రథం మీద కూర్చుంది. రథం మీద కూర్చున్న సీతను వర్ణిస్తూ విశ్వనాథ రాసిన పద్యం చూడండి.

"త్రయ్యర్ధమున స్ఫురితాను దాత్తములతో
విలసించెడు సుదాత్త విభక్తి వలె
సత్కార భోగుగా సంసేవితంబైన
దీన శమయోగుగా దీక్ష వలె
నీ శాగ్ర మార్గాయు మెఱుపెక్కి బట్టిన
ప్రాచీ నిశా కాంతి భరము వోలె
నాది వరాహ దంష్ట్రాగ్ర శోభాకా ఘ
టాగ్ర భూషిత వసుంధరయు బోలె
స్ఫోరిత నారద తుంబురు ఋషి విపంచి
కా సమాభిషేచిత సామగాన విద్య
వోలె శ్రీ జానకీదేవి వాలిచె నంత
ప్రభాత వేళ సుమంత్రానీత రథము మీద."

అయోధ్యా : ప్రస్థాన : ఖం. ప. 114

ఇక్కడ రాముడు వట్టి రాముడే కాదు. లక్ష్మణుడు కేవలం సౌమిత్రి కాడు. జానకి కేవలం సీత కాదు. వీరు వేదాంత సత్త్వ

స్మృతిమూల సంస్కృతమైన వేదవిద్యా మూర్తి గల్గిన గుణత్రయం. వారు తొలి స్వరూపులు. వారిలో ఒకరు ఆదివరాహ మూర్తి. ఒకరు ఆదిశేషుడు. ఆమె వసుంధర. ఆమె సామగాన విద్య. అన్నిటా సుమంత్రునేత రథము మీద ఉంది. అందువల్ల వారు కేవలం సీతారామ లక్ష్మణులు మాత్రమే కారు అని ధ్వనిస్తోంది. ఇందులో అక్షరరమ్యత ఉన్నా అది అందానికి దోహదం చేయటం లేదు. శిల్పం కూడా సమృద్ధిగా ఉండడంతో ఆ శిల్ప వైచిత్ర్యంతో అందులో ఉన్న అర్థమే కాకుండా కొత్త అర్థాలను స్ఫురింపజేస్తూ ధ్వని కావ్యంగా గుర్తింపబడుతోందని కూడా చెప్పుకోవచ్చు. ఈ పద్యంలో వర్ణింపబడిన సీత వట్టి సీత మాత్రమే కాదు. లక్ష్మీ దేవి, భూదేవి, ఆమె వెలుగు, వెన్నెల కూడా, ఆమె వేదవిద్య, యోగముద్ర ఇవన్నీ కలబోసిన శక్తి. ఆమె రథం మీద పోతుంటే ఆమెతో పాటు ఆ కళలన్నీ పోతున్నాయి. రథం వెనుక జనం కూడా పోవద్దని గోల చేయటం కనబడుతుంది.

"రథము మెరుగులపై సుమంత్రా! సుమంత్రా!
తోలకొని పోకుమోయి పంతాల పట్టి"
పతియు నాల్గింటిలో సుంత భాగమైన
వింత నెమ్మదిగా చెలి పోనీగాదు. అ.ప్ర.-283

ఇలా రమణీయంగా ఉండే రచన ఒక పద్యానికి మాత్రమే పరిమితం కాదు. కావ్యం అంతా అంతర్వాహినిగా రమణీయత్వం ఉంటుంది. విశ్వనాథ కావ్యం నిండా మనకు ఈ రమణీయత్వం శిల్పం కనబడుతూనే ఉంటాయి.

రాముడు అరణ్య వాసానికి బయలుదేరాడు. గుహుడు నావను తీసుకొని వచ్చాడు. గుహుడు మాట్లాడటంలోనే వాడు ఆటవికుడు అని మనకు తెలియాలి. దీని కోసం కవి ఎన్నుకొని పదాలలో కంటే పదాల కూర్పు వల్ల కలిగే నాద విన్యాసం వల్ల వాని ఆటవిక లక్షణాలు బయట పడాలి.

"అట్లు కనంగ గూఢ యుడు నంతట దవ్వునయందు నెట్టసై
తట్టున బోయి పట్టి నవ తామర నేత్రుగా! నాదు పట్టె, మ
మ్మిట్టుల దాట వేయుమని యేలికమా గుహుడంచు
గాయుమా
పట్టున రేయు కండివరి, ప్రాక్తుతి బొడ్డులు దెప్ప గ్రత్తిక" (మొ.రా. అ. 5.12 పు. 155)

ఈ పద్యంలో 'ట' కారం ఆటవికుడికి పట్టు ఇస్తోంది. కూయి, కోల అనే శబ్దాలు ఆటవిక శబ్దాలు. పద్యంలో దేశ్య పదాలు 'ట' కార శబ్దం, కూయి, కూత శబ్దాల వల్ల కలిగిన ఆ భూమికకు పట్టు ఇస్తున్నాయి అని చెప్పవచ్చు.

"మా బంగారు నావకై ఇవల నారమా! పోటుగా జేసితిన్
మా బాణంబులు విల్లు తొసికొని నారమా రండు! రండి!" (రం. ద్వి. 5. 15)

గుహుడు ఈ మాటలనగానే రాముడు నవ్వినాయిట్లాడు. బంగారపు నావకి గాడు ఏమిటో. అప్పుడు గుహుడు తిరిగి ఇలా అన్నాడట.

"నవ్వె నాటవికుండు, నవ్వను జానకి
యంతదెజూచి, 'మేము యిమ్ము వీర!
భూరములోన వసుపు మూకల నవ్విన' దంచు
చిట్టకములు గాంగ గెలంగి వెలంగి." (రంగా. ద్వి. 155)

ఇక్కడ గమనించవలసింది మనం ఇది. మొదటి పద్యంలో అటవికుల యాస అతని లక్షణాన్ని తెలియజేస్తుంది. రెండవ పద్యంలో వారి నాగరికతను గమనిస్తాం. మూడవ పద్యంలో అటవికుని సంస్కారం బయట పడుతోంది. దీనిని సాధించటానికి విశ్వనాథ పెద్ద కష్టమేమీ పడలేదు. సాధారణ శబ్దాల కూర్పే సరి పోయింది. క్రమంగా అటవికులలో కలిగే ఈ మార్పు మీదే మన మనసు పోతుంది కాని ఆ పద్య సార విన్యాసం ఇక్కడ ప్రాధాన్యాన్ని పొందలేదు. కవిలోని ఈ సునిశిత పరిశీలనా దృష్టికి మనం ఆశ్చర్య చకితులమౌతాం మన దంలో శిల్పప్రమేయమేమీ లేదు.

కవిత్వంలో శబ్దపరిధిని దాటి, అర్థపరిధిలోకి అడుగు పెట్టే సరికి అదొక కొత్త ప్రపంచంలా కనిపిస్తుంది. దాని క్లిష్టతను అందుకోవాలన్న భావుకుడి వేదనలో కవిత్వం ఉంది. ఎత్తులు సాధించినా, అందుకోవడానికి అశక్తుడైన భావుకుడి ఆక్రందనా ఇలాంటి తత్వంలోనే సాహిత్య విద్య ఇమిడి ఉంది.

"గిరుల కాంతి స్ఫుటల్ వెలుగోళములకు(
బయనము( జేయు నక్షముల్ పట్టునట్లు
రావ దేవిడీలందు వార్తలను జేర
ప్రభువు ప్రభుత్వను మధ్య నక్షములు పట్టు." ఆ.భా.పం.

పై పద్యం వ్రాసిన కవి రాయగలడా! లేదు. ఆధునిక కవికి మాత్రమే ఇలాంటి పద్యం రాయగల శక్తి ఉంటుంది. ఎందుకంటే, ఇందులోని భావం చెప్పడానికి కవి వాడిన ఉపమానం

ఆధునిక మైనది. ఆధునిక స్పృహ ఉన్న కవి మాత్రమే రాయ
గలిగే పద్యాన్ని. ఆధునిక మైన ఈ ఉపమానం వల్ల కవి ఎంతో
సాధించారని చెప్పవచ్చు. ఇరవయ్యొవ శతాబ్దంలో పెరిగిన ఈ
ఆధునిక విజ్ఞానం సాంకర్యం వల్ల ఏ మూలలున్న
విషయమైనా క్షణాల మీద అందుకోగల అవకాశం ఉంది. అయి
తే ఈ కథలోని అంశాలు కూడా క్షణాల మీద వార్తారూపంలో
ప్రయాణం చేస్తాయని అనుకుంటారేమో అలా కాదు అని
చెప్తున్నారు విశ్వనాథ.

నాటికి నేటికి విశ్వాంతరాళంలోని ఒక గోళపు కాంతి మరో గోళానికి ప్రయాణం చేయడానికి పట్టే వ్యవధి కొన్ని క్షణాల నుంచి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. అలాగే అప్పుడు కొన్ని వార్తలు కూడా క్షణాల మీద వ్యాపించేవి. కాని ఒక రోజు నుంచి మరో రోజుకు వార్తలందటానికి చాలకాలం పట్టేదట. ఈ విషయం మొదటి అయోధ్యాకాండ అంతా నడుస్తుంది. ఒకరికొకరికి రాముని వైరాగ్యం సంగతి తెలియడం వెంటనే జరగలేదు చాలా కాలం పట్టింది. రాముడికి తన పట్టాభిషేకం సంగతి కూడా సుమంత్రుడు వచ్చి చెప్పి దశరథుని దగ్గరకు తీసుకెళ్ళే వరకు తెలియ లేదుట. అలాగే కౌసల్యకు రాజ సభలో జరిగే కోలాహలం రాముడే వచ్చి చెప్పేవరకు తెలియ లేదుట. కైకకు కూడా రామ పట్టాభిషేక వార్త మంధర వచ్చి చెప్పేవరకు స్పష్టంగా తెలియ లేదు. ఒక రాజ్యంలోనైనా ఒకరికొకరికి విషయాలు తెలియ

దానికి ఇంతకాలం పడుతూ ఉంటే ఒక రాజ్యం నుంచి మరో రాజ్యానికి వార్తలు ఎంత తొందరగా చేరగలవు? అందుకే కైకేయ రాజధానిలో ఉన్న భరతుని దగ్గరకు వెళ్ళి చెప్పే వరకు భరతుడికి కూడా రామ పట్టాభిషేక వార్త అందలేదుట. ముందుగా తెలిస్తే కథే లేదు కదా! ఇలా కాలవ్యవధి ఈ కాండలో ప్రధాన పాత్ర వహించింది. ఒకరికొకరికి విషయాలు అందడానికి ఒకరి గురించి మరొకరికి తెలియడానికి కాలం పట్టింది. దాని ప్రభావం వారి మీద ఎంతో పని చేసింది. విచిత్రమేమంటే కొన్ని వార్తలు ఆలస్యంగానే అందుతున్నా కొన్ని వార్తలు అసలు అందనే అందవేం. ఇక్కడ అలా కొన్ని వార్తలు అందక పోవడం కూడా జరిగింది. రామునిలోని వైరాగ్యభావం ఉదయించిందన్న సంగతి దశరథుడికి అందడానికి కాలం పట్టింది. అయితే దేవతలు రాముడిని రాజ్యం వలదన్న విషయం మాత్రం దశరథుడికి తెలియనే లేదు. అలాగే రాముని "ఇక్ష్వాకుసంతతే, దేవతల బయిసాక్షి తొక్కడానికే కైకేయి వరాలు కోరిందన్న వార్త లోకానికి తెలియనే తెలియ లేదుట. ఇదే విచిత్రం.

అరణ్యకాండం:

విశ్వనాథ 'అవిచ్ఛిన్న సంప్రదాయార్థి' అన్న మాట మాత్రం నిజమే. అయినా సంప్రదాయంలో నుండి ఒక అడుగు ముందుకు వేసే లక్షణం విశ్వనాథలో ఎప్పుడూ ఉంది. సాహిత్య సంప్రదాయానికి తలవంచినట్లు కనపడుతూనే ఉన్నా కొత్త సంప్రదాయ సృష్టిని చేసే ద్రష్ట అవడమూ ఇతనిలో కనపడుతుంది. కథ రామకథే అయినా ఇందులోని మలుపులన్నీ కొత్తవి. పాత్రలు పాతవే. ఆ పాత్రల లోతులను ప్రదర్శించే విధానంలో విశ్వనాథ తన కొత్తదనాన్ని చూపిస్తూ తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకున్నారు. ఈ అరణ్యకాండ గురించి మండేశ్వరరావు గారు ఇలా అంటారు.

> అరణ్యకాండ మొత్తం శిల్ప శతపేటం, సుందర పవిత్ర భావ భాసురము. కథా కథన శిల్పానేక మార్గాక్షిభిరామము, అప్రత్యాక్షరాంచితము."16

పై దృష్టితో అరణ్యకాండను పరిశీలించాలంటారు.

విశ్వనాథ వాల్మీకిని ప్రవేశపెట్టిన తీరు ప్రతిభావంతమైంది. వాల్మీకి రామాయణంలో నిజరూపంతో వచ్చినట్లుగా ఉంది. విశ్వనాథ రూపాన్ని మార్చి వేస్తారు. ఇందులో వాల్మీకి ప్రతిభ వ్యక్తం అవుతుంది. విశ్వనాథ లోని వైచిత్రి అంతా మన అంచనాలను తలక్రిందులు చేసేది అయి ఉంటుంది.

విశ్వనాథ శూర్పణఖను వర్ణించిన విధానం బాగుంది.

శూర్పణఖ కోరిన రూపాన్ని ధరించగలదు, అందుకే రాముని పంచవటికి అందంగా సింగారించుకొని వచ్చినదన్న విషయం మనకు తెలుసు కదా! ఆమె అందాన్ని విశ్వనాథ ఇలా వర్ణిస్తారు!

"వలసి మన్మథరాజు పట్టాభిషించిన
యౌవనశ్రీకి రూపమందె యనగ
విరియబూచిన తీవ, పైజ్యన విలసిన
దెను రావణి మూర్తి తనరె ననగ
శివదృగగ్ని నివేల నవ మన్మథ శరీర
వహ్నియట్లె యాకృతి నొందె ననగ
మనసిజ దహన సంభవ రతీ బాష్పసం
తాప మోహావేశంబు పూనె ననగ
సర్వమును గూడియే యిట్టులయ్యె నాకొ
యనగ లావన సమాజ దర్శన సమగ్ర
దక్షయుత సంస్కృతి స్మృతిదా చలువల మగనా
నానాకారనాక కామిని కానుపించె." — పంచవటీ ఖండము ప.29, వ.89.

శూర్పణఖ ఒక రూపాన్ని ధరించింది. ఇది పంచభూతాత్మకం అన్నమాట. పంచభూతాలుగా చెప్పుకొన్నా వన్నీ ఆమెలోని సమాన నిష్పత్తిలో ఉన్నాయన్నమాట. అందుకే సుందర రూపాన్ని ధరించగలిగింది. ఈ పంచభూతాలుగా చెప్పుకొనే ఆకాశం, నీరు, నిప్పు, భూమి, గాలి వీటిని తీసుకొని ఉపమానాలుగా చేసి శూర్పణఖ రూపాన్ని విశ్వనాథ వర్ణించడం అద్భుతమైన విషయం, క్రొత్తదనమైంది కూడా.

శూర్పణఖలోని రూపంలో ఆకారం మన్మథుడు అవతరించినట్లుందిట. ఇక్కడ మన్మథుడు సుందర రూపానికి ప్రతీక. అయితే అవనిలోని కామం దానికి వికృతమైంది. ఇది దారిద్ర్యానికి సంకేతం అన్న మాట. అలాగే ఆమెలోని కామం ఫెళ్లున విల్లు విరిగినట్లు అశుభ సూచకంగా విశ్వనాథ వర్ణించారు. ఆమెలోని కాంతిమంతమైన తేజస్సు శివుని కంటి మంటతో దగ్ధమయ్యే నవ మన్మథ శరీర శిఖగా ఉందిట. ఆమె లోని నీరు రతీదేవి బాష్ప సంతాపం దేహంగా రూపు కట్టిందట. ఇలా ఆమెలోని పంచ.,  ' భూతాత్మకాల అన్నీ అశుభ సూచకాలుగా కూడి శూర్పణఖ రూపం తయారయిందని విశ్వనాథ వర్ణిస్తారు. ఇలా విశ్వనాథను మనం కొంతవరకో ఊహించగలుగుతాం. మన ఊహలను మించి విశ్వనాథ ఊహ ఉంటుంది. అది ఔచిత్యానికి పరమావధిగా ఉంటుంది. ఇలా తప్ప మరో విధానం లేదు అని అనిపించే స్థాయికి విశ్వనాథ మనల్ని తీసుకు వెళతారనడంలో అతిశయోక్తి కనపడదు.

సీతాపహరణంలో సాయం చేయమని రావణుడు మారీచుణ్ణి అడుగుతాడు. రావణుడు తన పన్నాగాన్ని మారీచుడికి ఇలా అని వర్ణిస్తాడు. (వివరిస్తాడు) మారీచుడికి అనుమానం వేస్తుంది. అప్పుడు నీ వెన్నో పన్నాగాలు చెప్తున్నావు. అందులో ఏ ఒక్కటి సవ్యంగా జరుగక పోయినా నీ పన్నాగం అంతా ఫలించదు. ఇవన్నీ వరుసగా జరగాలి అని అంటాడు. అప్పుడు రావణుడు మారీచునితో

'ఎప్పుడు రాగలండు సుపార్శ్వుడ నీ తెలివెల్ల నేమయ్యె
య్యె విడియు విల్లు సాగునన నేటికి సాగును రాదిలక్
క్షణముల విల్లు సాగుటకు (ఖాలము గావున సాగసాగునం
చని పథకంబు నెత్తితము యాగతి నెత్తి నయత్తి సాగెదుక్.
→ విరాటపర్వము ప. 76.2

తన పథకం సాగేటుందుకు అవసరమయిన లక్షణాలు దానిలో ఉన్నాయట. అది ఏమిటో రాముడు చెప్పుతాడు. 'సమాగ్రపాత్రికి నీ తెలివెల్ల ఏమ ఐయింది? అని ప్రశ్నస్తాడు. ఆ పథకంలో సాగేది లక్షణాలు ఉన్నాయంటే ఆ పథకం వారు నెరవేర్చారని. ఆ నెరవేర్పుటానికి కావలసిన, పథకాన్ని కొనసాగించే లక్షణాలున్నాయి, అన్నమాట ఆ పథకంలో. అంటే ఈ పథకాన్ని వారు అమలు పరచడానికి వారికి మరెవరి అవసరము లేదు. స్వభావ సిద్ధంగా వారే అమలు చేసుకోగలరు అని ధ్వని. ఎందుకంటే 'మాయలేడి'ని చూసి సీత సంబరపడుతుంది. సహజంగా దానిని స్వంతం చేసుకోవాలని కోరిక స్త్రీ స్వభావాను సారం పుడుతుంది. పురుష 'స్వభావాన్ని బట్టి సీత కోరికను రాముడూ తీరుస్తాడు కదా! మరి భార్యా భర్తల మధ్యనున్న ఈ విషయాన్ని లక్ష్మణుడు ఖాళ్ళం కల్పించుకోవలసిన అవసరం ఎంతమాత్రమూ లేదు. రాముడు ధర్మ వీరుడే కదా! అవసరమయినచోట తన ధర్మవీరత్వాన్ని ప్రదర్శిస్తాడు కాని అన్నిచోట్ల ప్రదర్శించడు. ఇక్కడ పిచ్చిక మీద బ్రహ్మాస్త్రం వేయవలసిన సందర్భం కాదిది. కాబట్టి ఈ పథకం నిశ్చితంగా సాగి తీరుతుంది.

అని రావణుడు మారీచునితో అంటాడు. ఇలా మానవ స్వభావాన్ని, భార్యా భర్తల మధ్య ఉన్న సున్నితమైన వ్యవహారాన్ని లోక సహజంగా గుర్తించి ఆ సహజత్వాన్ని కల్పవృక్షంలో ప్రదర్శించినారు విశ్వనాథ. లోక సహజమైన విషయాలు గుర్తించక పోతే విశ్వనాథ కల్పవృక్షం మరోలా ఉండేది. అందుకే కల్పవృక్షం లౌకిక కావ్యంగా గుర్తించడంలో తప్పేమీ లేదు.

రావణుడు మహా శూరుడు. విద్యావేత్త. పండితుడు. రావణుడు సీతను అపహరించాలనే ఆలోచన ఎందుకు వచ్చింది.? దీనికంతటకు కారణం దుర్మార్గుల భావనలే. అకంపనుడు రావణుని వద్దకు వచ్చి ఖరదూషణాదుల సంహార విషయం అంతా చెప్తాడు. అది విని రావణునికి కోపం వస్తుంది. ఆ కోపంతోనే రాముడి మీదకు పోవటానికి సిద్ధపడతాడు. అప్పుడు రావణునికి రాముని పరాక్రమం అకంపనుడు వర్ణించి చెప్పి రాముని ఎదిరించడం కష్టమని చెప్పి సీతాదేవి అతని ప్రాణ రహస్యం అని చెప్తాడు. ఆ సందర్భంలో సీతాదేవి సౌందర్యాన్ని రావణునికి ఎరుక చేసిన వాడు అకంపనుడు. అక్కడ సత్యనారాయణ గారు "అసిన ఏక వస్తు వికారంబులైన భయ మోహంబుల గ్రాహ్యి రావణుండు" అని రాశారు. అవే పై ప్రశ్నలకు సమాధానం. ఇది రామకథ నంతా తెలియ జేసే ఘట్టం కూడా. రావణునికి రాముని పరాక్రమం వినిన వెంటనే ఒకవైపు భయం, సీతాదేవి సౌందర్యం వినిన

వెంటనే మరో వైపు మోహం కలిగాయి. ఈ రెండూ ఏకవస్తు వికారాలు అన్న మాట. ఈ ఏకవస్తు వన్నది అజ్ఞానానికి సంబంధించింది. ఇందులోని ఆవరణము, విక్షేపము అనే రెండు శక్తులున్నాయి. ఆవరణం లేకుండా విక్షేపముండదు. అందుచేత విక్షేపము చెప్పితే ఆవరణాన్ని గురించి చెప్పినట్లే అవుతుంది కదా! ఈ భయ, , మోహా ముల విక్షేపాలు. వాటి శూరత్వం, పాండిత్యం మరుగుపడి పోయాయన్న మాట. దానితో రాముని ధర్మబలం పోయి పశుత్వం మిగిలి పోయింది. రావణుని లోని అధర్మాచరణం నిరూపించకుండా అతనికి జయించే విషయమై మహర్షులు ఈ ఆలోచన పన్నారని సమాధానంగా చెప్పారు విశ్వనాథ.

రావణుడు సీతను అపహరించుకొని పోతున్నాడు. జటాయువు చూసింది. రావణాసురుణ్ణి ఎదుర్కొంటుంది. వారిద్దరికీ ద్వంద్వ యుద్ధం సాగింది. ఆ ఎడంలో సీత కొంత దూరం వెళ్ళి ఒక పుట్టను మాటు చేసుకొని నిలబడిందిట. రావణుడు జటాయువుని చంపి ఆమె వెంట బడ్డాడు.

"మృగ సర్పా లగ్ని పర్వర శిమవలె
కేచుమనె సీత నాకు సంకోచ భుజగి
మొర్రులిడ్డెద్ద, ఓరి ఖరాగ్ర, శిరసు
నాకశిలాస్థలి వేసి కొట్టుకొని చచ్చె."

ఇది జానకికి వచ్చిన మూర్ఛ కాదు. సత్త్వానికి వచ్చినమూర్ఛ! సత్త్వము తమస్సు చేత నాక్రాంతమై పోయింది. ఇది సీతను

కల్పిన భంగపాటు మాత్రము కాదు.

"ఇంతతము స్వామిత్వము గల్గన్
శాంతము సత్త్వము సాంగులు యున్నన్!
యింత తలంచిన నేమను గాని
యింతుల కానె యొకింతలు చూడక."

అది వైష్ణవ పరాశక్తి అనుకొంటున్నారిట. సనాతనులు, త్రయీ దేవతలు, సప్తర్షి సంఘాలు – ఎవ్వరికీ కనపడటం లేదు. అయినా అందరూ మౌనంగా పోయి చూస్తున్నారు ఊరికనగా సీతను కల్పిన ఆవరను 'సప్తమం మహాభూత ప్రకృతియు (ప్రకృతి) చైతన్యాభిముఖంగా వేయి చెవులు, వేయి నోళ్ళుగా అంతరిక్షంలో సర్వ ఋషిలోకం దేవతలు నిరీక్షిస్తే అయి నాలుకతో కంఠం పోయినట్లు చూస్తున్నట్లుంటుంది'. సీతాపహరణ విషయం జగత్తును అంతగా కదలించి వేసిందన్న మాట. లంక కొన్నైనా గొల్లుమనేటట్లుగా ఉంది. అయినా ఆ రావణున్ని ఎవరూ పల్లెత్తి ఒక్క మాట మాట్లాడ లేక పోయారు. అయితే అంత విపత్కర పరిస్థితిలోనూ సీతాదేవికి ప్రాణ త్యాగం చేయాలన్న ఆలోచన లేక అధైర్య పడలేదు. కారణం ఆమె ప్రకృతి; రాముడు పురుషుడు. ప్రకృతి పురుషుల ఐక్యం నుండే వారి స్థితికి రావణుడే కాదు, మరెవరూ కూడా ఏమీ చేయలేరన్నది ఆమెలోని ధైర్యంగా రూపు గట్టిందని చెప్పవచ్చు.

అరణ్యకాండలో ముఖ్యంగా చెప్పుకొనా ప్రత్యేక

పాత్ర శబరి పాత్ర. అన్నీ కథల తీరు వేరు. శబరి కథ తీరు వేరు. శబరి రాముని చూసి

"ఏమి ఇచ్చేది, పూలు తెచ్చితిని స్వామి
పెళ్లు కలవని పండ్లు తెచ్చితిని స్వామి
పతను నగుటను నేను వచ్చితిని స్వామి
చిత్తమునందున మోహం చేసితిని స్వామి" - ఆ. 342
పు. 321

అన్య పద్యం శబరి కథకు ప్రాణం.

నే పూలు తేలేదు నే పండ్లు తేలేదు
ఏలా మనోజ్ఞ రాలేదు నేను
కొత్తగా చిత్తు మాని కొండ చాటికి
రాలేదు బుద్ధి దారా ప్రసన్న
పరిచారి కార్య స్వభావము నాకు మరియాద
తెలియనట్లు లేదు చిత్త జన్మ
అలయగస్త్యాది మహాత్ముల వనముల
ఫలములే రుచి కాదు ప్రాణనాథ.

నాదు ప్రాణములను నీకు మాదు కర్తై
నాకు నీవలు యిటు వచ్చినావు స్వామి
ముక్తి చెల్లింతు స్వీకరింపుము ప్రియారాధ
నా మనసు మల్లె కాంచన భూషణమా." - పే. 34
పు. 322
34

అని పలికినది. ప్రాణనాథ, ప్రియారాధ అంటూ పలు పులతో శబరి రాముడిని పిలిచింది. అయితే ఈ పాట

పిలుపులను రాముడు అంగీకరించాడట. ప్రాణనాథ! పండ్లారగింపు చేసి శబరి రాముడిని కోరింది. అప్పుడు నీవు తిని రుచిగా ఉన్నవి చెప్పక పోతే నేనెలా తింటానని ప్రశ్నించాడు రాముడు. అప్పుడు శబరి "స్వామీ! ప్రతి వృక్షమందున ప్రథమమందున ప్రథమమందు నేను రుచి చూచియే తెచ్చినా"నని సమాధానమిచ్చింది. అప్పుడు రాముడు చిరునవ్వుతో సౌమిత్రి వైపు చూశాడట. రాముడు ఒకొక్క ఫలమే ఒకొక్క పరివర్తను ఫలము చేసి ఉన్నాడట. శబరి ఈ పరివర్తలు మాతంగ మహర్షికి చూపినది. చివరి ఫలం "పతితగంగ గోదావన్నె వరించి నవ ప్రత్యక్షాత్మ వేలవైన మన నివృత తాంబరసముల ఒప్పిన వానికట." ఈ మాటలు వింటూండగ "బంధుర శబరీనత ..ంభోజమ్ముల నతను విధాత్ములు ఫలించె రామయన మందెన్" ఈ మాటే ఈ కథలోని రహస్యం. ఆ రహస్యాన్ని దృష్టిలో ఉంచుకొని విశ్వనాథ కథ నలా నడిపారు. కథకు ప్రాణంగా ఉండే దల్లా విశ్వనాథకు తెలుసు. అది పట్టుకొని కథ రాయడం లోనే ఉంది శిల్పవైభవమంతా. తన శిల్ప వైభవాన్ని ప్రతి కాండలోను విశ్వనాథ చక్కగా ప్రదర్శించారు. అది విశ్వనాథకు మొదటి నుంచి వచ్చిన విద్య. ప్రతి రంగంలోనూ ఈ వైభవాన్ని ప్రదర్శించారు. అందుకే విశ్వనాథ మహాకవి అయ్యారు. మహా కావ్యాన్ని రాయగలిగారు. ఇలా పాత్రలలోని జీవలక్షణాన్ని పట్టుకొని కథను నడిపితేను విశ్వనాథుల వంటి వారికే సాధ్యమవుతుంది.

## కిష్కింధకాండ:

'విశ్వనాథ కిష్కింధకాండ కోమల పదముత్పలపద్యం. రమ్య భావ రస సామగ్రి సమగ్రం.' ఒక మహా కావ్యాన్ని ఉత్తమ కావ్యంగా రూపొందించుకొన్న మహాకవి తన రచనా శిల్పాన్ని కావ్యం అంతా చూపించగలుగుతాడు. వాక్యాలలో, శబ్దాలలో, రచనలో రస ధ్వనులని చూపుతాడు. కిష్కింధ కాండలో కూడా ఇవన్నీ ఉన్నాయి.

విశ్వనాథలోని ప్రథమ లక్షణం మానవుని మీద ఆయనకున్న అపారమైన నమ్మకం. అందుకే విశ్వనాథ పాత్రలు దుష్టపాత్రలుగా ఉండవు. ఆయన ఆ విధంగా తీర్చి దిద్దలేరు కూడా. ప్రతి మనిషిలో ఏదో ఒక తపన తపన, ఆవేదన ఉంటాయి. అవే మానవుని ఆశయాల కోసం పరుగు తీయిస్తూ ఉంటాయి. నిరంతరం మనిషి దేనికోసమో అన్వేషణ చేస్తూనే ఉంటాడు. ఆవేదన పడుతూ ఉంటాడు. ఆవేదనలో మానవత్వం ఉంటుంది. ఆ మానవత్వమే మనిషిని మంచివాణ్ణి చేస్తుంది. మానవులందరూ ఒకే అంతస్తులో కనపడరు. ఒక్కొక్కరు ఒక్కొక్క ఆశయంతో, లక్ష్యసిద్ధితో ఉంటారు. ఆ ఆశయ సాధన కోసం, లక్ష్యసిద్ధి కోసం ఆ మార్గం వైపు ఎంతో నమ్మకంతో పోతూ ఉంటారు. రామాయణంలో అలాంటి పాత్రలే గుహుడు, హనుమంతుడు, భరతుడు మొదలైన వారు. లక్ష్యసిద్ధి కోసం గాయపడిన వాడైనా సుగ్రీవుడు తన పరిస్థితిని మరగ

వస్తు కుంటాడు. ఆ సమయంలో మోహాలలో మునిగి ఉన్న సుగ్రీవుడిని లక్ష్మణుడు వచ్చి హెచ్చరిస్తాడు.

"పరమ శివుని కోప వహ్నిం బుష్ప శరుండు
భస్మమైన వార్త వచ్చి నదియు
ఇంద్రు నంతిపురము నెల్లయ్యెనో యట్లు నియమః
లయ్యె వానరేశు నంతి పురము" వ. 369, 2

సుగ్రీవుడు చెడ్డవాడు కాడు. వెంటనే చైతన్యవంతు డయ్యాడు. తన రాజరికానికి గుర్తుగా వాలి ఇచ్చిన మెడలోని బంగారు గొలుసుని తెంచి వేశాడు.

"క్షితినాథుండను గాదు రాఘవుని దాసేయుండ నాథారుణీ
సుత కన్నీరుచిన దాక భారుణే సుతన్ సూరుండు రాముండు
క్షితి నన్నంతటి దాక భోగము విసర్జింతుం లెదెక్ బాకి
పతి దుఃఖించిరి యెట్టిదో తెలియవచ్చా! నీకు నాకుక్ ఖలక్
వి.ర. - వ. 406. 2

విశ్వనాథ కల్ప వృక్షంలోని ప్రతి పాత్ర అర్థవంతమైన జీవితాన్ని గడుపుతుంది. సార్థకతని పొందుతుంది. ఆ పాత్రలను అర్థవంతంగా తీర్చి దిద్దటాలను కోవడంలోనే ఉంది. విశ్వనాథ స్వభావం. మనిషి అర్థవంతమైన జీవితం గడపాలనే విశ్వనాథ భావిస్తారు. అది ఆయనలోని స్వభావం. విశ్వనాథ ఆశావాది. (Optimist.)

పాత్రల ప్రవర్తనా విధానం అర్థవంతంగా తీర్చి దిద్దడం విశ్వనాథ పాత్ర చిత్రణా విధానంలోని నైపుణ్యం. పాత్ర ఎటువంటిదో ఆ పాత్రను లక్షణాలను బట్టి

ప్రవర్తనా విధానం ఉంటుంది. రాముడు సుగ్రీవునితో స్నేహం చేయాలను కోవడానికి కారణాలూ సుగ్రీవునిలో రాముడితో స్నేహం చేయగల లక్షణాలున్నాయి. వాలి, సుగ్రీవ విగ్రహాలు భోగ విలాసులు, సుగ్రీవునితో రాజు కుండ వలసిన లక్షణాలున్నాయి. వాటిలో సేనాధిపతి లక్షణాలు కనపడతాయి ఇక్కడ ముఖ్య విషయం రాముడు రాజు కాబట్టి రాజయోగ్య లక్షణాలున్న సుగ్రీవునితో స్నేహం చేశాడు. అతనిని సాయం కోరాడు.

కిష్కింధా ఖండంలో ఒకచోట ఇలా చెప్తారు.

"ఏ నొక పెద్ద పర్వతము నెవ్వఁడు నెత్తగలేడు నన్మనాన్
దానవుఁడైన నొక్కఁడు: యదార్థము! దానిని మోయుచుండియున్
బూని కదల్పలేఁ: రాముఁడు బుద్ధి బలంబున తేఁపసుల్పగా!
మానవ జాతి సూక్ష్మమతి, మాధవుఁడి వ్వలనె జయించెడున్"

మానవుని మీద విశ్వనాథకు ఎంత ప్రత్యయముందో. నేటి మానవుని గురించి, సూక్ష్మమతి అయిన మానవుడు సాధించిన ఉన్నత శక్తి సామర్థ్యాలంటే విశ్వనాథకు ఆశ్చర్యం కాదా.

"నా జీవమున్ బలంబును మనస్సున కందవు సర్వభూమిభృ
ద్రాజులఁ బెల్లగించి విసరంగను జాలుదు దిక్చయంబులన్
భ్రాజిత వార్ధి తాన్వయి భరమ్మును జిమ్ముదు ధారుణీస్థలిన్
నా జనియించుఁ జేయు గళ వాదము చేత దినల్ చలింపగన్"

6. 7. – ప. 326. 4

ఇది నేటి మానవునికి అన్వయించే చక్కని పద్యం. మనిషికి గాంభీర్యం, గాంభీర్యమంతం పౌరుషం ఉండాలి, పౌరుషమెంత

ఉందో అంత విజ్ఞానము ఉండాలి, విజ్ఞానంతో పాటు అంత మెత్తని హృదయం కూడా ఉండాలి. అలా మనిషికి ఉండాలి అని విశ్వనాథ కోరుకుంటూ ఉన్నమాట. మానవత్వాన్ని, మానవ హృదయాన్ని గురించి ఇంత చక్కగా అభిప్రాయాలం చుకొని, అలాంటి మానవత్వ విలువన్న మనుషులే లోక కళ్యాణానికి కారకులవుతారని విశ్వనాథ భావన, అలా ఉండాలి అని విశ్వనాథ సందేశం. అది ఆదేశంగా కూడా మనం భావించుకోవాలి.

కిష్కింధ కాండ ఆయిదారు నెలల కాలంలో వ్యాపించి ఉన్న కథ. అందువల్ల ఋతు వర్ణనలు ఎక్కువగా చోటు చేసుకున్నాయి. విశ్వనాథ చేసిన ఋతు వర్ణనలు, పద్య శిల్పంలో రస సృష్టిని మేళవించి చేయటం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఒక ఉదాహరణ చూడండి

సుగ్రీవుడు పట్టాభిషిక్తుడు అయ్యాడు. అసలు సుగ్రీవుడు భోగశాలి. పదవి భోగంలో పడి రాముడినే మరిచాడు సుగ్రీవుడు. వర్షఋతువు వచ్చింది ఇంతలో. ఇక్కడే విశ్వనాథ తన చమత్కారాన్ని చూపారు. సహజ సుందరమైన విశ్వనాథ భావనలన్నీ ఇక్కడే ప్రకటితమయ్యాయా అనిపించేటట్లుంది. ఇక్కడ కవి చూపిన భావన నిజంగా ఎంతో ముగ్ధమనోహరంగా ఉంది. ఇక్కడే కవి ప్రతిభ కూడా కనపడుతుంది. చమత్కారం తేటతెల్లమవుతుంది. రస దృష్టితో చూడక పోయినా రసాన్ని పద్య శిల్పంతో మేళవించి శిలలను కూడా చిగు

లింప చేసే ప్రతిభను ప్రకటించారు విశ్వనాథ. ఇది ఆయన సర్వంతో ముఖ ప్రతిభకు తార్కాణం.

"ఒక ముఖ్ము గిరి శృంగని కటమ్ము నిడి పోవు
క్షోణీ ధరేంద్రుని కంఠ(గ్ర)గి నల్లు
ఒక ముఖ్ము గిరి పాదనికటాన జీరాడు
మస్లింప ప్రార్థింయు మన్న యట్లు
ఒక ముఖ్ము గిరి మహోత్కటిస్థ మూగాడు
సంభోగ శృంగార చరిత యట్లు
ఒక ముఖ్ము గిరిపంచ మూరక తిరుగుని
రాక్కృత ఆస సల్లాడునట్లు
తానా యేదారి కేకసారి కానుపించు
నవ మనోజ్ఞాండు దక్షిణ నాయకుండు
ముఖ్ము కన్య తిట్లాంచుల యుఖ్యారంటె
పరమ శృంగార మూర్తియే ప్రప్రణిబుడు". – ని:

రామాయణం పాత చింత కాయి పచ్చడి. అన్నే పెద్ద పీ: వారు పారాయణం చేసే భాగోతమని ఇతీవల ప్రచారం చేయడం ఆధునికులలో ఎక్కువ అయింది. ఇరవయ్యో శతాబ్దంలోకి రామాయణాన్ని వెనక్కి తీసుకు వెళ్ళాలని ఆయాంచ పడుతున్నారని అనే పెద్ద వాళ్ళూరు ఉన్నారు, కాలం చెల్లి పోయిన ఈ కవిత్వం బతికేది కాదు. అది ఎప్పుడో మళ్ళిపోయిందని నిర్ణయాలు చేసుకున్న వాళ్ళూ ఉన్నారు. ఈ నిర్ణయాలు చేసిన, చేసుకుంటున్న వారి కోవకు చెందిన రచనలు పట్టుమని

పాతికేళ్ళన్నా నిండకుండా కనుమూసాయన్న విషయం అందరికీ తెలుసు. పాతిక శతాబ్దాలు కాదు. వెయ్యి ముప్ఫయి శతాబ్దాలు దాటినా రామాయణం బతికే ఉంది. మరి ముప్ఫయి సహస్రాబ్దాలు బతుకుతుందని చెపితే అది అత్యాయుష్మంగా చెప్పుకున్నట్లే. సర్వ కాలాలకు, సర్వ దేశాలకు అవసరమయింది రామాయణం. విచిత్రమేమంటే వాల్మీకి తన కాలానికి అనుగుణంగా ఆనాటి సమాజానికి అనుకూలంగా రామాయణం రాస్తే ఆధునిక వాల్మీకి విశ్వనాథ ఈ కాలానికి అనుగుణంగా, ఈ సమాజానికి అనుగుణంగా మానవీయ దృక్పథంతో నాగరికతా ప్రామాణాలతో పరిభారతీక దృష్టితో దిగజారిపోతున్న సమాజాన్ని ఉద్ధరించడం కోసమే విశ్వనాథ కల్పవృక్షాన్ని రాశారు. సత్య దృష్టితో, వాస్తవ దృష్టితో చూస్తే అడుగడుగునా గోచరించే సత్యమిది. ఒక ఆధునిక కవి అన్నట్లుగా 'దీపానికి వెలుగున్నంత దూరంలోనే ఉంది వెలుతురు చాలటం లేదని' నిందించే వారిని చూసి జాలిపడటం కన్నా చేయగలి- గిందేమీ లేదు. సంప్రదాయతత్వంతో చదివితే విశ్వనాథ కల్పవృక్షం ఆధునిక సమాజం అవసరాలు తీర్చడానికి రూపొందించబడ్డ మహోత్కృష్ట గ్రంథంగా గమనించవచ్చు. అదే నవ్య సంప్రదాయ సాహిత్య దృష్టి. నవ్య సాహిత్య కవితోద్యమంలా హిమాలయం అంత ఎత్తుకు ఎదిగిపోయే మహాకావ్యాన్ని రాశారు విశ్వనాథ. అందుకే మహాకావ్యేతిహాసం విశ్వనాథ కల్పవృక్షం.

# సుందరకాండ:

సుందరకాండకే కాదు. రామాయణం మొత్తానికే ప్రత్యక్షంగా చెప్పుకోదగింది. హనుమంతుడు లంకలో సీతను చూడడం, ఆమెకు రాముడి సందేశాన్ని అందజేయడం ఇదంతా జరగాలంటే హనుమంతుడు రాముడి దూత అని సీతాదేవి నమ్మడం మీద ఆధారపడి ఉంది. ఈ విశ్వాసం కుదరడానికి అన్నీ అడ్డంకులే. వచ్చిన వాడు కోతి. భీకరాకారంగా ఉన్నాడు. రాముడికి ఈ వానరమే కాక వేరే దూతలు దొరకలేదా? వట్టి సామాన్యమైన కోతి సముద్రాన్ని దాటి ఉంటుందా? ఇతడు రాముడిని స్తుతిస్తున్నాడు. నమ్మవచ్చా! నమ్మకూడదా? రావణుడు ఎంతకైనా తెగిస్తాడు. ఆనాడు రావణుడు సన్యాసి వేషంలో వచ్చాడు. నేడు భిక్షువు. సీత పడిన అవస్థలలో నిజంగా ఆ సమయంలో రాముడే వచ్చినా కూడా నమ్మే పరిస్థితి లేదు. అలాంటి పరిస్థితిలో రామదూతని నేనేనని నమ్మించడం ఎలా? ఇలా హనుమంతుడు ఆలోచిస్తాంటాడు నిజంగా అదొక పెద్ద సమస్యే కదా! ఇలాంటి పరిస్థితిలో హనుమంతుడికి ఒక ఆశవుంది. భర్త శౌర్య విషయంలో సీతకు నమ్మకముంది. దానివల్ల రామసేవకుడొకడు రావచ్చునని అనుకొంటూ, వాని రాకకోసం ఎదురుచూస్తూ ఉంటుంది. అయితే ఈ చిన్న ఆశతో సీతను సమీపిస్తే అదే తప్పవుతుంది. హఠాత్తుగా

సీతాదేవి ఎదుట హనుమంతుడు ప్రత్యక్షమయితే ఆమె హడలి పోవచ్చు కూడా! ఫలితంగా ఆమెను నమ్మించడం మరింత కష్ట సాధ్యమవుతుంది. అందుచేత హనుమంతుడు ఒక పథకాన్ని ఏర్పరుచుకొన్నాడు. మంచి విషయాలను వినడానికి సాధుజనం ఉత్సాహం చూపడం లోక సహజం. రాఘవుల చరితం మంచి విషయం. దానిని వింటే సీతకు విమలత్వం సిద్ధిస్తుంది.. అని హనుమంతుడు మైథిలీ ప్రాకృతంలోనే మధురంగా వినిపిస్తాడు.

ఇక రాముభూత నా హనుమంతుడిని సీత నమ్మలేదు. ఆమె మనస్సులో ఏర్పడిన అనుమానాలు విశ్వనాథ చక్కగా ప్రకటించారు. మనస్తత్వ చిత్రణాను శిలనంగా విశ్వనాథ ఆమెను చిత్రించారు. ఆమె నమ్ముతుంది. మళ్ళీ అనుమానంతో నమ్మక ఏదో చెడు కల అనుకొంటుంది. అయినా హనుమంతుడు. పాడే ఆ రాఘవచరితం లోని భావాలు తనకు ఇష్టమయినవి అని అనుకొంటుంది. అది కోతుల రాజ్యం కాదు. కోర్కెల వల్ల మనస్సు ఎన్నో కోతులనైనా పుట్టించగలదు. ఇలా పరిపరి విధాల ఆలోచిస్తుంది సీత మనసు. గాలిలాగ వచ్చినట్లు సీతాదేవి ఎదుట అంజనేయుడు నిలబడి ఆమెను ఎవరవని ప్రశ్నిస్తాడు. ఆ ప్రశ్నలో ఎంతో వినయ భావం ప్రకటిత మవుతుంది. అయినా సీతకు నమ్మకం కుదర లేదు. ఇలా అంటుంది ఆమె హనుమంతుడితో.

"నీవు నిజం బుద్ధిం గపివో
నా! వంచనఁ గొలఁది వచ్చినావా కపివై
నీవు భయంకర మూర్తివి
నీ వాంఛిత మెత్తుఁ దనము నెగఁడుక గానవే". — సుం.కాం. స. 49, శ్లో.

అనగానే హనుమంతుడు కన్నీరు కారుస్తాడు. 'నేను కపినే' అని చెప్పుకుంటాడు. మళ్ళీ ఇలా అంటాడు. ఆ యొకమాట చెప్పఁగద వమ్మ మహిత రఘురాము భార్యవేనా? అప్పుడు సీతకు కొంత నమ్మకం ఏర్పడుతుంది. అయినా పూర్తిగా నమ్మకల్గు కనిపించదు. హనుమంతుని వైపు ఆమె చూసిన చూపు ఇంకా అనుమానంగానే చూపింది. చూపి ఇలా ప్రశ్నిస్తుంది. ఈ ప్రశ్న నిజంగా హనుమంతుడి గుండె లోతులను త్రవ్వేటట్లుంది.

"అవు నేను రాము భార్యనె,
యవు రాఘవ ధర్మపత్నినే మన, యూహా
పి పనితే నాపన వాసికు
ల వధువు, నా ధర్మవీరులలనను వింటో.
"మరిరి యేమి కావలయును?" సుం.కాం. స. 104, శ్లో. 15)

పై పద్యాలలో సీతాదేవి అడిగి అడిగి పలికే మాటలు ఎంతో గొప్పగా ఉన్నాయి. ఎక్కడ నమ్మినట్లుగా కనపడదు. ఆమె నిజంగా పడిన అనుభవాల వల్ల ఎవరిని అంత సులు భంగా నమ్మదు. అది ఆమె నిశ్చయం. తర్వాత క్రమంగా సీతా దేవిని నమ్మించడానికి హనుమంతుడు తన శక్తినంతా

ఉపయోగించి నమ్మిస్తాడు.

లంకలో ఉన్న సీతను చూస్తే రామచంద్రుడు గుర్తుకు వస్తాడు.

"ఆకృతి రామచంద్ర విరహాకృతి కన్గొను తీరు స్వామి చా
పాకృతి కన్గలన్ బ్రభు కృపాకృతి కైశికమందు రామదీ
వాకృతి సర్వదేహముల యందున రాఘవ వంశమౌళి ధ
ర్మాకృతి కూరుచున్న విధమంతయు స్వామి ప్రతిజ్ఞ మూర్తియై."
వి.రా.క. సు. 924, 115, ప.1

ఉన్నవటు. సీత రావణుడితో తనకు, రాముడికి గల బంధాన్ని ఎంత స్పష్టంగా చెప్పాలో అంతగానూ చెప్పింది. భర్త నదులు తాను ప్రవాహం, అతను ఆకాశం, తాను మబ్బు గీత, అతను ఇంద్రుడయితే ఆమె హవిస్సు. అతడు దైవం, తానేమో భక్తురాలు. ఇలా ఎంత చెప్పినా రావణుడికి అర్థం కాదు. వారి ఎడబాటు సంధార్యమైంది కాదు. అది లోకానికి ప్రళయమే. అది సీతకు తెలుసు. అందులో లంకలో ఉన్న రాక్షస స్త్రీలతో "నే నున్నచో శ్రీ రాముడొకడె దనుజ సంహారము చేయును. నేను లేనిచో నతండు త్రి జగత్సంహారము చేయునని భయంగా ఉందని అంటుంది. పంచ భూతాలు తమ గుణాలని వదిలివేసినా సీతా రాములు మాత్రం భార్యా, భర్తలుగానే ఉంటారు. వారిని విడదీయడం ఎవరి తరం కాదు. వారి ఆత్మ లున్నంత వరకు వారే భార్యా భర్తలు.

"ఆత్మ నిత్యమ్ముగాంగ మన్న నీ నాశ్య
నాత్మ చైతన్య! వంత మైనన్ నీ నాశ్య

నాత్మ సకలాన బోధించి వచ్చే నాళ్ళు
నతఁడు పతి నేను భార్యనై యుసురు లార !" పరిణతి పే. 123, 4.

ఇలా అనుస్యూతంగా వచ్చే శాంతిప్రవృత్తిని ప్రమాణంగా కల్పవృక్షం కల్పించిందని చెప్పవచ్చు. అంటే వారిద్దరూ విడిపోవటమంటూ జరిగితే లోకంలోని సంసార వృక్షం వేరి పెల్లగింప బడి యుంటుందన్న అర్థంలోనే సీతాదేవి ఇంకా ఇలా వివరిస్తుంది.

"నేను సువర్ణుల నానత వైరిరా
ముందు మార్తాండ దేవుండు తాను
నేను మహా భాగనైన శచీదేవి
నతఁడు సురాసురాంతఁ డమరరాజు
నే నరుంధతి ధరాజని వశిష్ఠుండు
నే నాయనయు రోహిణీ వశుఁడు
పతి తాను శంఖ సంఖ్యఁడు లోపాముద్ర
మహిళాళి గత్రి రామణిని నేను
అతఁడు వ్యాసమునుండును సుకన్య నగుదు నేను
దేహా దేహాంతరంబులఁ దిరుగుచుండు
యంతరిక్ష మహాజ్యోతి రాత్మతులగ.
నవని భాగ మహాజ్యోతి రాత్మతులగ." పరిణతి పే. 114, 115 . 26

దాంపత్య భావ మన్న దానికి పరమమైన స్థితిని సీతారాముల అవినా స్థితి తెలియ జేస్తుంది.

సీతాదేవి ముఖాన్ని ఆధ్యాత్మిక నేపథ్యంలో

వర్ణింప చేయడానికి విశ్వనాథ ప్రయత్నిస్తారు.

"ఈ యమ ముఖాబ్జములనని
వో యూర్ధ్వాత్మక మహస్సులుదిత జ్యోత్స్నా
(శ్రా)యముగ సుఖికి వచ్చుదు
నీ యమ భావకియె సంశయోత్తర ఫణితిక." పరంజ్యోతి. ప.50, ప్ర.7

అసలు మైథిలి కన్యలలోని వేదాంతార్థాలయిటే ఉంటాయని షాంపిత్రునితో రాముడన్నట్లు చెప్తారు విశ్వనాథ. ఈ కల్పన విశ్వనాథది.

'అన్నా మైథిలి లాంటి బిడ్డలకు వేదాంతార్థ సంస్కారభా
వోన్నత్యంబు ఘటించి రక్తమున నైశ్వాస్యంబు లల్లుండు నా
యా నర్తకైన, దుర్మార్గా నయన సాహిత్యంబులో లోతులం
గన్నావా! యొక యుర్వీ భావ కనుల కంటి ప్రభావములా!' సంధ్యా.సౌ., ప్ర. 320 ప.22

మిథిలా సర్వేశ్వరుల ఆడబిడ్డల కన్యలలోని వేదాంతార్థ సంస్కారాలుంటాయని విశ్వనాథే వర్ణించడం గొప్ప విషయం.

హనుమంతుడు సీతను అశోక వనంలో చూడగానే హనుమంతునిలో కలిగిన భావన ఇది. సీతాదేవి, రాముడు అద్వైత మూర్తులు, సీతను తెలుసుకోకపోతే రాముణ్ణి పూర్తిగా తెలుసుకున్నట్లు కాదు. అలా ఆ భావనని విశ్వనాథ ఆంజనేయునికి కల్పించడంలో ఔచిత్యాన్ని కల్పించారని చెప్పవచ్చు. కారణం ఆంజనేయుడు పరమ జ్ఞాని. అతని ఆ భావన ద్వారంలోనే విశ్వనాథ తన ప్రతిపాదనను సమర్థవంతంగా నిర్వహించారు అని గుర్తించవచ్చు.

"చేతమునందు పూర్వమున శ్రీ రఘురాము నెఱింగి నల్లుగా
నేతల దొసనొరసి స్పృశియుచు గాంచిన యంత సర్వము
విస్మృతముగా గనుండెనను సంగతి నాకె యెఱంగ నచ్చెడున్
సీత నెఱుంగ కుండ రఘుశేఖరుడర్థము కాడు పూర్తిగా" ప.రా. ప. 68 ప. 5

ఇలా సీత లేనిదే రాముడు లేడు. రాముడు లేనిదే సీతలేదు. పరస్పర భావం ఏకత్వానికి (అంబిభేదయుక్తికి) గలిగింది. సీతను చూడగానే, కిష్కింధలోనే రామునితో పరిచయం ఏర్పడింది. హనుమంతునికి రాముని విరహ తీవ్రతని, రాముని ప్రతిజ్ఞని హనుమంతుడు ప్రత్యక్షంగా చూశాడు. సాకారమైన ఆ దీక్ష మంగళ స్వరూపుడైన రాముణ్ణి అప్పుడే మనస్సులో, కన్నులలో నింపుకున్నాడు. ఆ అనుభూతితోనే, ఆ సంస్కార విశేషంతోనే సీతాదేవిని దర్శించాడు హనుమంతుడు. సీతలో రాముడిని చూడగలిగాడు, సీతా రాముడిగా భావించాడు.

"ఆకృతి రామచంద్ర విరహాకృతి, కన్నుల తీరు స్వామి వా
హాకృతి కన్నులన్ బ్రభు కృపాకృతి కైశికమందు రామదో
హాకృతి సర్వదేహమున యందున రాఘవ వంశ వైభవ
ధర్మాకృతి కూరుచున్న విధమంతయు స్వామి ప్రతిజ్ఞ మూర్తియై". ప.రా. 134. 92..

రాఘవ వంశ వైభవ ధర్మాకృతి సీత దాంపత్య ధర్మానికి, రాజ ధర్మానికి కూడా ఆమె సర్వదా తన వంతు కర్తవ్యంగా స్వీకరించింది. రాముని ధర్మమే సీత. (ఈ పద్యం సందర్భాన్ని బట్టి రెండవసారి ఉదహరించాము)

ఇలా దాంపత్య ధర్మానికి ప్రతీకలుగా విశ్వనాథ సీతారాములను చిత్రించారు. కుల పాలికా ప్రణయ తత్త్వాన్ని ఇద్దరిలో పోషించారు. రామాయణ కల్పవృక్షంలోని మొదటి నుంచి చివర్లనంతా వ్యక్తమైనది ఈ కులపాలికా ప్రణయమే.

# యుద్ధకాండ:

ఐహికంగా 'పరమోదారమయిన మానవ జీవన మార్గ విధానం, పరవిషయికంగా 'సత్పదార్థ నిరూపకం', మరో వైపు తండ్రి ఆజ్ఞ కలిసి 'జీవుని వేదన' తారకంగా విశ్వనాథ ప్రారంభించారు ఈ కావ్యాన్ని. జీవుని వేదన గురించి సంపత్కుమారాచార్యుల గారి వివేచన.

"ఈ జీవుని వేదన అన్నది అటు సర్వ సారస్వత శాస్త్ర తాత్పర్యాన్ని, ఇటు జీవలోక మౌలిక తత్త్వాన్ని సమన్వయించుకొన్న మహాకవి; మహాశిల్పి యొక్క నైజ లక్షణం. ఈ రెండూ ఏకమై సార్థకత సకలరస వైభవ సనాథమై, శ్రీమద్రామాయణ కల్పవృక్షం అనూన ప్రతిభార్ణవోత్తీర్ణమయిన మహా కావ్యంగా అవతరించింది." 17

రామాయణ కల్పవృక్షం ఈ యుద్ధకాండతోనే సమగ్రత్వాన్ని పొందిందని చెప్పవచ్చు. వాల్మీకి అవతారికా సర్గల్లో "రఘువర చరితం మునిప్రణీతం, దశశిర సత్త్వ వధం నిశామయధ్వం" అనీ, "కావ్యం రామాయణం కృత్స్నం సీతాయాశ్చరితం మహత్" అనీ చెప్పబడింది. నిజానికిది సీతాచరితం. రఘువర చరితం రెండూ వేరువేరు కావు. రెండూ ఒకటే. రెండుగా కనపడినా ఒకటి లేనిదే మరో చరిత లేదు. సీతారాములు ఒకరికొకరు కావడం అందుకు కారణంగా చెప్పుకోవచ్చు. వారిద్దరూ ఒకటే వెలుగు.

" ఇరువురము నొకటై మెలగున
వెరి సగమున, నిది వెలుగు శివుడొకరుండే
పురుషుడ వౌ నైతివి, నే
గరితనుగా నైతి .........."

ఏ కాండలో ఆ కాండకు ఒక్కొక్క విషయం పేటికగా ఉంటుంది. ఉదా- సుందర కాండలో ఖండ శిక్ష జనకు కాలం పేటిక. అలాగే యుద్ధకాండలో పేటిక రావణుని మనస్సంక్షోభం. పేటికపైనే తిరిగి ఖండాలుగా విశ్వనాథ విభజించారు. పేటిక సాధారణంగా సంశయ ఖండాన్ని యుద్ధకాండలో మొదటగా విభజించారు. ఈ సంశయం రావణునికి రాముని విషయంలో కలిగింది. రావణుడు ప్రవేశించినప్పటి నుండి యుద్ధకాండలో చిత్రమైన మలుపులతో, చక్కని కథకు, శిల్పానేక మార్గాలలో నడిపించని చెప్పవచ్చు.

రావణ కథానంతరం సీతను పిలిపిస్తాడు రాముడు. ఆమెను ఎన్నో మాటలన్నాడు. కాని అగ్ని ప్రవేశం చేయమని అనలేదు. కాని సీత అగ్నిప్రవేశమే చేసింది. రాముని మాటలతో బాధ పడిన సీత ప్రాణత్యాగం చేయదలిస్తే అగ్ని ప్రవేశమే చేయనవసరం లేదు. మరో విధంగానైనా చేయడానికి అవకాశం ఉందికదా? దానికి కారణం ఇది. ఇంద్రజిత్తుడు రామలక్ష్మణులను నాగ పాశంతో బంధిస్తాడు. తర్వాత రావణుడు వెళ్ళి రాముడు, లక్ష్మణుడు మరణించినట్లు చెప్తాడు. సీత

నమ్మడు. రావణుడు ఆమె నమ్మకానికి ఆశ్చర్యపోతాడు. ఇలా అనుకొంటాడు. అతని యందు ఈమెకు గల ప్రత్యయము లోఁతునకు సముద్రముల చాలవు, ఎత్తునకు పర్వతముల చాలవు, వేగమునకు నదులు చాలవు. ఇంత ప్రత్యయము విన్నభీకరింపు శివుఁడొక్కఁడౌ దయ చూడవలెనని వెళ్ళిపోగా, త్రిజట వచ్చి రామలక్ష్మణుల స్వస్థత విషయం చెప్పుతుంది. అప్పుడు సీత

"ఇది యొక మ్రొక్కు మ్రొక్కెదన, యెవ్వరు నెప్పుడుగాని మ్రొక్కిన ట్టిదియుచి, నేను స్వామి పోగడికము పెన్నుముదారు సాక్షిత్తె హరలఁగఁ గొండ్లి యొడితిమి, మోహాన రూప్రుఁడు కోపుఁడంతు: పద యిది దాఁటునన్ ద్రిపురవంచ్యున కార్యాతి కాయు నగ్నికిన్ నాకీయిమాఁ గలిగించిన రావణుని గుండ్రుగాం స్వీకరించి యాతనికి నమస్కరింపెద —"
సం.కాం. 20 ఖండ్ర్యము ప. 62,

అని మ్రొక్కుకుంటుంది. రాముడు మరణిస్తే నాకు అగ్నిప్రవేశం తప్పదు. అటువంటి నాకు నమ్మకు కూర్చు స్వామి అని అంటుంది. ఈ అగ్నిప్రవేశం అనే మాట సీతను ఎరుక చేసింది రాముడే. అందుకే రాముని మాటలకు ఆమె అగ్నిప్రవేశం చేసింది. తన మ్రొక్కు తీర్చుకుంది.

యుద్ధ వర్ణనలో కూడా విశ్వనాథ తన నేర్పు చూపిస్తారు. యుద్ధ వర్ణన రస వికృతం కాకుండా విశ్వనాథ వర్ణించారు. ఇదొ నిశితమయిన శిల్పం. శాంతరసాన్ని మించకుండా యుద్ధ తీవ్రతను ప్రకటించడంలో విశ్వనాథ తగిన మెళకువలు

వ్యవహరించారని చెప్పుకోవాలి. రామరావణ యుద్ధ సమయంలో

"రామచంద్రుని శరీరమును కుష్ఠము వలె
వ్యాపతి తెగులు వరదాల కొట్టె,
రామచంద్రుని శరీరమును మిన్నను ర
క్షః కు వేముడు వాడి కాళ్ళ దింపె.
రాకాసి రాము పర్వత సానువుల నెత్తు
రేగు వాగుల ప్రవహింప జేసె,
అసురుడు రాగ నిర్భ్రగ్న శిరా విరిపా
గ వృథా స్వేదోదకములు చింపె,
రావణుడు ప్రచండ సంగ్రామ వేల
తన మహా శక్తి రూపంబు దాల్చినట్లు
మర్త్య జాతిని నిల్వనీకుండ జేసె –

ఇంతవరకు రావణుని విజృంభణం రాముడిని నిల్వనీయకుండా చేసింది. కానీ 'రామచంద్రుడు నిలిచెను రఘువంశము! అనటంతో విజృంభణ ఒక్క-సారిగా చల్లబడినట్లుయుంది. ఇలా ...శమాన్ని మించకుండా ఇంకొ రస వైష్ణవం కాకుండా విశ్వనాథ యుద్ధకాండను నిర్వహించారు.

## 4. కల్పవృక్షం – రస విమర్శ:

'ప్రాగ్వ్యక్త పశ్చిమ వ్యక్తంబున రసము

వెయ్యిరెట్లు గొప్పది నవకథాకృతిని మించిన 'రామాయణ కల్పవృక్షం'. నూతన కథ సృష్టి కన్నా రసపోషణే గొప్పదని చెప్పుకోవడం వల్ల విశ్వనాథ వారు తమ కల్పవృక్ష కావ్యాన్ని రస దృక్పథంతో రాయ తలపెట్టారు. రసానందమంటే వాల్మీకి దృష్టిలో శోకంగాను, కాళిదాసు భావంలో పర్యుత్సుకత్వంగాను భవభూతి దృష్టిలో కరుణంగాను కనపడుతుంది. ఏదైనా 'జీవుని వేదన' అన్వయింపదు. జీవుని వేదన ఆనంద రసానుభవమే బ్రహ్మ, ఆనందం, రాముడు ఈ మూడూ ఒకటే. అయితే విశ్వనాథ వారు కావ్యముఖంగా ఆవిష్కరించిన రస స్వరూపం ఎలాంటిది? అని పరిశీలించాల్సిన అవసరం ఉంది. వాల్మీకి రామాయణం కరుణ రస ప్రధానం అని ఆనందవర్ధనాదులు చెప్పారు. అభినవ గుప్తుడు రామాయణంలో ఉన్నది శాంత రసమని చెప్పారు. "మహాభారతస్యాపి శాంత రస సాంగత్వం పూర్వ సూరభిరేవ' (వక్రోక్తి జీవితం) నిరూపితం అని చెప్పబడి ఉంది. విశ్వనాథ కూడా ఇలాగే భావించారని అనుకోవచ్చు. ఆత్మ నిత్యమని కాలాన్నావరించినదేమో 'రామా విశ్వనాథ కథారంభం చేసి యుద్ధకాండ చివరి రాముణ్ణి బ్రహ్మ వస్తువుగా వర్ణించటంతో కల్పవృక్షం ముగుస్తుంది. కల్పవృక్షంలో ఉత్తరకాండ రాయలేదు విశ్వనాథ.

విశ్వనాథ సత్యనారాయణ గారు కల్పవృక్షాన్ని

శాంతరస ప్రధానంగా రాయడానికి ప్రయత్నించి కృతకృత్యులయ్యారని పోల్లెపల్లి సీతారామరావు గారు అంటారు.[18] ఎమ్. ఆర్. అప్పారావు గారు రామాయణ కల్పవృక్షం భక్తి రస భరితం అంటారు.[19]

పతిత రామునితో తాదాత్మ్యం చెందితే ధర్మపరం. భక్తితో తాదాత్మ్యం చెందితే భక్తి భావం. ఈ రెండింటిలోని మధ్యలో విశ్వనాథ వారి జీవుని వేదన వారధిగా కల్పవృక్ష రచనలో సాక్షాత్కరిస్తుందని జి.వి. సుబ్రహ్మణ్యం గారు అంటారు.[20]

అయితే విశ్వనాథ వారు కల్పవృక్షాన్ని శాంతరస ప్రధానంగానే రాశారన్నది ఎక్కువగా ప్రచారం పొందింది. కావ్యంలో కరుణం నిర్వేదం ఎక్కువగా చోటు చేసుకుంటుంది. తాత్విక చింతనకు దారి తీస్తుంది. విశ్వనాథవారు తన కావ్యంలో ఆత్మ పదార్థం స్థాపించబడిందని, అద్వైతం నిరూపించ బడిందని చెప్పుకున్నారు. అందువల్ల విశ్వనాథ తన కావ్యంలోని అంగిరసంగా మన్నది శాంతమే అని అంగీకరించినట్లు అనిపిస్తుంది. భక్తిరసం శాస్త్ర రీత్యా అంగీకరించ బడింది కాదు. భాగవతంలాంటి గ్రంథాలు చదివినప్పుడు శాంతమైన భక్తి భావం పొందుతాము. దీనిలో భక్తోపదేశమే కాదు గాని ఈ భక్తిరసంగా ఆనందంగా అనుభవించగల్గటం అనేది భక్తుడికి సాధ్యమా? సహృదయుడికి సాధ్యమా! అది అలా చూస్తే, భక్తుడికి సాధ్యమయినంతగా సహృదయుడికి సాధ్యం కాదు. అందువల్ల భక్తిరస వాదం

సాహిత్య శాస్త్రంలోనే నిలబడేది కాదని డా॥ నరేంద్ర గారి రస సిద్ధాంతం చదివితే తెలుస్తుంది.[21] డా॥ ధూళిపాళ్ల శ్రీ రామమూర్తి గారు మధ్య మార్గంగా ఈ విషయాన్ని వివరించారు. 'శాంత రసమని ఆలంకారికులన్నదానినే భక్తులు భక్తి రసమని పిలుతురనవలెను.[22] అని చెప్పి భక్తి శాంతములకు అనుభవ దశలో భేదం లేదని చెప్తారు. భగవత్తత్వాన్ని చింతన చేయటం వల్ల స్వ. స్వరూపం దర్శనము, ఆత్మ జ్ఞానం కలుగుతుంది. అదే శాంత స్థితి. రామాయణం లోని పాత్రలన్నీ రామ దర్శనానుభవాన్ని వాత్సల్య, దాస్య, సఖ్య, వైర, మధుర అలానే ఏమైన ఆలోచనా విధానంతో సాధించుకున్నట్లు కల్పవృక్షం తెలుపుతుంది.

డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం గారు ధర్మవీరం రసానాం రసః అని వీర రస స్థాపనం చేశారు. మూడు దశాబ్దాల క్రిందటి ఈ వీరరస ప్రతిపాదనం ఆటు, పోటులకు తట్టుకొని రస జగత్తులో తన స్థానాన్ని పదిలపరుచుకొంది. కల్పవృక్షం రచనం నాటికి 'నవ్య సంప్రదాయోద్యమ భాగంగా స్థాపించబడిన ఈ వీరరస సిద్ధాంతం ప్రచారంలో లేదు. కాబట్టి ఈ దృష్టితో కల్పవృక్షాన్ని పరిశీలించవలసిన అవసరం ఉంది. డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం గారు నవ్యసంప్రదాయోద్యమ లక్ష్యమైన వీరరసలక్షణాన్ని అనుసరించి రామాయణ కల్పవృక్షంలో ధర్మవీర మేటుకు తుందని చెప్పి ఉన్నారు.

నేను నన్నయ సంప్రదాయ యుగ చైతన్యోత్కృష్ట రస
దర్శనంగా మార్చుకొని 'ధర్మవీర ఏవ రసానాం
రసః" అని ప్రతిష్ఠాపించాడు. నన్నయ సంప్ర
దాయోద్యమానికి ఈ నవ్యరస సిద్ధాంతం
విజయకేతనం"[23]

కాబట్టి నాలుగు విధాలుగా చెప్పుకోబడుతున్న రామాయణ కల్పవృక్షంలోని రసాన్ని గురించి పరిశోధించి సిద్ధాంతం చేయవలసిన అవసరం ఉందని మాత్రం గుర్తించాలి.

ఆధునిక ప్రక్రియా వైవిధ్యంతో కల్పవృక్షాన్ని చదవాలి. శిల్పానేక మార్గాలను దృష్టిలో పెట్టుకొని చదవాలి. ఈ శిల్పకాంతి ప్రసారం కావ్యం నిండా వ్యాపించి కావ్యానందాన్ని ఇవ్వడానికి దోహదం చేస్తుంది.

విశ్వనాథకు ఆధునిక మానవుడంటే ఎంతో విశ్వాసముంది. శాస్త్ర విజ్ఞానంతో మానవుడు ఎంత ఎత్తుకు ఎదిగాడో విశ్వనాథకు బాగా తెలుసు. అందుకే మాధవుడే మానవుడుగా జన్మించడానికి ఇష్టపడతాడని అంటారు. నిజంగా మానవుడంటే అంత విశ్వాసం ఉంది విశ్వనాథకు. అందుకనే త్రిలోకాలకు, దేవతలను, అసురుల్ని జయించిన మానవుడే! అని విశ్వనాథ గొప్పగా భావిస్తారు. మానవుడు స్వాజ్ఞానపరిమితి కావడం వల్ల అతను సంపాదించిన విజ్ఞానం అంతా దుర్వినియోగం చేయకుండా ధర్మబద్ధంగా ఉపయోగిం

ము కోపాలను కుంటాడు. అప్పుడే శాంతి సౌఖ్యం రెండూ లోకానికి లక్ష్యమవుతాయి అని అంటారు. రాముడు, హను మంతుడు తమ శక్తి నంతటినీ ధారపోశారు.. ఆధునిక మానవుడు ఎన్ని సాధించినా అతను సంశయగ్రస్తుడని విశ్వనాథుల అభిమానం. ఈ ప్రపంచాన్నే గుప్పిట్లో పెట్టు కున్నాను అనుకునే రావణాసురుడికి నిజంగా మనస్సుకు శాంతి లేదు. అతను తపస్సు చేత ఆకర్షింప బడ్డాడు. పెదవుల నాలుకు బానిస అయ్యాడు. తన శక్తిని, క్షుద్ర శక్తులను రావణాసురుడు నమ్మాడు. అంతటి వాడు సంశ యంతో కుతకుత లాడాడు. కారణం అతనిలోని నాస్తిక భావమే అని విశ్లేషించారు విశ్వనాథ. చివరికి రావణా సురుడి మరణమే అతని సంశయాన్ని తీర్చగలిగింది. కాబట్టి అన్నిటికీ ఆధునిక మానవుడు జయిస్తున్నాడు. అయినా శాంతి లేదు. కారణం అతని లోని నాస్తిక భావమే అని విశ్లే షించారు విశ్వనాథ. చివరికి రావణాసురుడి మరణమే అతని సంశయాన్ని తీర్చ గలిగింది. కాబట్టి అన్నిటిని ఆధునిక మానవుడు జయిస్తున్నాడు. అయినా శాంతి లేదు. కారణం సంశయమే. ఈ సంశయాన్ని దూరం చేసు కోవడం వల్ల లౌకిక మైన, పారలౌకికమైన ముక్తి దొరుకుతుందని విశ్వనాథ భావిస్తారు. ఈ విధమైన సామాజిక మైన స్పృహతో, మహా కావ్యాన్ని రాసి విశ్వనాథ సాహిత్య రంగంలో తన స్థానాన్ని నిలబెట్టుకుంటూ నాయకుడిగా ముందుకు సాగి పోయారని చెప్పవచ్చు.

లోకంలో మనుషులు తమ సంతానానికి పేరు పెట్టు కుంటూ ఉంటారు. అందంగా ఉండాలనో లేదా ఆదర్శంగా ఉండాలనో పేర్లు పెట్టుకోవడం పరిపాటి. పేర్లు పెట్టు కొనేటప్పుడుండే ఉత్సాహం తర్వాత పెంపకంలో కూడా ఉండడ మనేది చాల అరుదైన విషయం. అలా పెంచుకుంటూ పోయే ఓపిక చాలా కొంతమందికి ఉంటుంది. అందువల్లే పేర్లన్నీ 'నేతి బీరకాయ' సామెతని గుర్తుకు తెస్తున్నాయి. విశ్వనాథ సత్యనారాయణ గారి పేరు పెద్దలనుంచి సంక్రమించింది. సంప్రదాయంగా వచ్చింది ఇంటి పేరు విశ్వనాథ అని. విచిత్రమేమంటే ఇంటి పేరు కూడా ఈయన పేరుగానే పరిగణనలోకి వచ్చింది. ఏదో ఒక మహత్తర కార్యం చేసి ఆయన విశ్వనాథుడయ్యాడు. తలిదండ్రులు పెట్టిన పేరు సత్యనారాయణ. ఈయన చెప్పదలచుకొన్నది 'సత్యార్థం' గురించే. రాముడి పాత్రకి రామాయణంలో 'ఆత్మానం మానుషం మన్యే' అన్నప్పటికీ దైవత్వమే స్పష్టంగా పోషింపబడింది!. 'అహం వేద్మి' అని విశ్వామిత్రుడు అంటూనే 'నాకూ తెలుసు' అని ఆ సత్యపదార్థాన్ని పోషించడానికి ప్రయత్నించారు సత్యనారాయణ గారు. 'అసతో మా సద్గమయ' అనే వేదార్థాన్ని ఆధునికం చేసి సమాజ పరంగా సామాజిక స్పృహతో సంఘపరం చేసి రచనలు గావించారు విశ్వనాథ. ఆయన తన మహాకావ్యానికి 'కల్పవృక్షమని' పేరు పెట్టు కొన్నారు. సమాజంలో ప్రధానంగా పోషకులు, అపోషకులు అని మనం

ప్రజల్ని మేలు కొలిపి చూడవచ్చు. లౌకికులు కల్పవృక్షంలోని ఇతి వృత్తాన్ని చదివి తమ మనస్సులలోంచి భోగేచ్ఛలకు పయనింప జారుతూ ఉంటే అలౌకికులు పరమార్థ తత్త్వాన్ని తెలుసుకొని మృత్యువు నుండి అమృతం లోకి ప్రస్థానాన్ని సాగిస్తారు. కల్పవృక్షం అంటే అదే అర్థం. కోరుకున్నది ఇస్తుంది అది. కోరేవారికి మనసుని బట్టి, తాహతుని బట్టి. కల్పవృక్షం చదివిన వారెవ్వరూ నిరాశ పడాల్సిన అవసరం లేదు. రామాయణ కథ ఎన్నో కల్పాల నుంచి జరుగుతూ ఉందని అనే వాళ్ళున్నారు. అంటే కల్పానికి ఒక రామాయణం అన్న మాట. కల్పవృక్షం అంటే అది కాదు విశ్వనాథ వారు రాసిన రామాయణం కల్పవృక్షం. దీనికి రెండో గతి లేదు సార్థకమైంది. మహా కావ్యం సార్థకమైంది. అంటే అది ఇచ్చే విలువలు శాశ్వతమైన విశ్వమాటలు. ఇంత అర్థంతో రాయబడింది ఈ మహా కావ్యం. దానికి పేరు పెట్టడం జరిగింది. ఇదే విశ్వనాథ సాహిత్య దర్శనం. మరో విధంగా చెప్పాలంటే విశ్వనాథ వారి విశ్వ దర్శనమే కల్పవృక్షం!

5. నాటకం — విశ్వనాథ:

విశ్వనాథ తాను అవిచ్ఛిన్న సంప్రదాయార్థిని అని చెప్పుకున్నారు. ఈయనలో సంప్రదాయం విచ్ఛిన్నం కాక నిలిచి ఉందని ఒక భావన. జీవనదిలా అవిచ్ఛిన్నంగా ప్రవహించే సంప్రదాయం ఈయనలో ప్రవహిస్తోందని మరో భావన. పరంపరాగతంగా వస్తున్న సంప్రదాయం ఈయన లోనిదని నవ్య సంప్రదాయ వాదులు నమ్ముతున్నారు. ఇది వట్టి నమ్మకమే కాదు గ్రహించవలసిన విషయమే. 'రసము వేయి రెట్లు గొప్పది' అని విశ్వనాథ వారు స్వయంగా చెప్పుకున్నారు. అలా అయినా కూడా తరాల నుండీ వచ్చే రససిద్ధాంత లక్షణాలనే విశ్వనాథ వారు అనుసరించిన వారు కారు. పాశ్చాత్య సాహిత్య రంగంలోని రస సిద్ధాంత లక్షణాలను తమకు వారసత్వంగా వచ్చిన భారతీయ రససిద్ధాంతానికి జోడించుకొని నవ్య సంప్రదాయ శైలిని అలవర్చుకొన్నారు.

మొదటి రోజుల్లో ఆంగ్లేయ భాషలోని విషాద నాటకాలను మనవారు తెలుగులోకి అనువదించారు. ఇతి వృత్తం విదేశీయం కాబట్టి ఈ నాటకాలు ప్రక్రియాగౌరవాన్ని పొందాయే తప్ప ప్రజాదరణకు నోచుకోలేదు. తర్వాత మనవారు దేశీయమైన వస్తువును గ్రహించి విషాదాంత నాటకాలు రాశారు. ధర్మవరం రామకృష్ణమాచార్యుల వారి 'విషాద సారంగధర' ను ఈ సందర్భంలో

మనం స్మరించుకోవాలి. ఇది సముచితం కూడా. పాశ్చాత్య నాటకానికి వస్తువు ముఖ్యం. తర్వాతే ఆ పాత్ర స్వభావం, విషాద లక్షణం ప్రాధాన్యాన్ని వహిస్తాయి. ఒక విధంగా పాశ్చాత్య విషాదాంత నాటకానికి వస్తువు ఆత్మగా భావించవచ్చు. అరిస్టాటిల్ ఈ విషయాన్ని చెప్పుతాడు.

"The plot is the first principle and as it were, the soul of tragedy, character holds the second place" 24.

ఇతివృత్తంలోని అంగ నిర్మాణం సమైక్యతా సూత్రం పాటించాలి. ఈ విషయాన్ని అరిస్టాటిల్ పేర్కొంటాడు. పాశ్చాత్యుల ఇతివృత్తం సంఘర్షణలలో నుంచి పుడుతుంది.

"The plot, being an imitation of an action must imitate one action and the whole, the structural union of the parts being such that if any one of them is a displaced or removed, the whole will be disjointed and disturbed." 25

వస్తువు అంటే వట్టి కథ మాత్రమే కాదు. విషాదప్రభావం తరగలు కట్టే పరిణామం కోసం. వస్తువు విషాద రూపక స్వభావాన్ని ముద్రించుకొని ఉండాలి. కథ విషాదాంత నిర్మాణానికి అనువుగా సాగాలి. పాశ్చాత్య విమర్శకులైన అరిస్టాటిల్, బుచర్ విషాదాంత రూపకాల గురించి తమ

విషాదాంతాలను ఇలా వ్యక్తం చేశాడు. అరిస్టాటిల్ ఇలా అంటాడు.

"Tragedy, then, is an imitation of a single unified action. that is serious, complete probable (we might say "plausible" now a days) and of a certain magnitude, concerning the fall of a man whose character is good. (Though not pure - eminently just or virtuous), appropriate believable and consistant, whose misfortune is brought about not by vice or depravity but by some error or frailty, in language embellished with each kind of artistic ornament, the several kind being found in seperate parts of the play, in the form of an action, not of narrative, with incidents arrousing pity and fear where with to accomplish the katharsis of these emotions."

హెగెల్ తన విషాదాంతాన్ని ఇలా వ్యక్తం చేశాడు.

"Tragedy in its pure Idea, shows us a mortal will engaged in an engaged

Struggle with destiny whether that destiny be represented by the forkes with in or without mind, The conflict reaches its tragic issue when the individual perishes, but through his ruin the disturbed order of the word is restored and the moral forkes reassert them sway."

మొరాంటెన్ ఇలా అన్నారు.

"A work of art is tragic if it Substainfiled : Cannends. our good will is impelled in a given world by a purpose, or undertakes an action of a Kertain Seriousness and magnitude ; and by that very purpose or action Subject to that same given world necessarily and inevitably meets with grave spiritual or physical Suffering".

పై అభిప్రాయాల ప్రకారం విషాద లక్షణాలను ఇలా పేర్కోవచ్చు.

1. గంభీరంగానూ, స్వయం సంపూర్ణంగా, సమగ్రంగా నియత పరిణామాన్నికై కార్యాచరణాన్ని కలిగి ఉండాలి
2. మంచివాడు, యోగ్యుడు, విశిష్ట వ్యక్తులు, సద్గుణుడయిన

ఒక మనిషి ప్రమాదానికి గాని, ఇంద్రియ సుఖలాలసత్వానికి గాని బలవౌతున్నట్లై ఒక దురదృష్టకరమైన అవస్థకు గురి కావాలి.

3. నాటకంలోని అనేక భాగాలు వివిధ కళాత్మక భాషాలంకారాలతో అలంకరించబడి ఉండాలి.

4. నాటక రచన కథనాత్మకంగా గాక క్రియాత్మకమై ఉండాలి.

5. శోక, భయాలను విశేషంగా కలిగించే సన్నివేశాలుండాలి.

6. విషాదాంత రూపకంలోని ప్రధాన పాత్ర విధితో సమరానికి తలపడినట్లుండాలి. అది వస్తుగతమైన సమాజ శక్తుల చేతనైనా సృష్టించబడవచ్చు. ఊహాంతలవని తలంపుగా అది కలిగినట్లు చిత్రించబడవచ్చు.

7. విషాద నాయకుడు చివరకు మరణిస్తాడు. కాని అతని మరణం వల్ల నీరు కలక దేరినట్లు అంతవరకు ఉన్న సంక్షోభం చల్లారుతుంది; నైతిక శక్తులు విజయాన్ని సాధిస్తాయి.

8. విషాద నాటకం లోని ప్రధాన పాత్ర సామాజికుల సానుభూతిని పొందగలిగి ఉండాలి. అతను ఒక ప్రయోజనాన్ని సాధించుటకు గాని, ఒక కార్యాన్ని ఆరంభించడానికి కాని గంభీరమైన నియత పరిణామాత్మకమై ఉండే వాతావరణంలో స్వయంగా తాను తోసి

వేయబడతారు. అతడు లక్షించిన ప్రయోజనం లేక ప్రారంభించిన వ్యథకో, భౌతికమైన బాధకో అత్యంత ఆవశ్యంగా గురిచేసి తీరాలి. స్థూలంగా ఇది పాశ్చాత్యుల విషాదాంత నాటక లక్షణాలు[26].

భారతీయులది రసదృష్టి. పాశ్చాత్యులది 'కెథార్సిస్' పోషించే ప్రవృత్తి. ఈ రెండింటికి మౌలికమైన భేదాలున్నాయి. మనది రసదృష్టి. అంటే సజాతీయ, విజాతీయ భావ సంఘర్షణలో నుంచి పుట్టి అంతర్వేదనను సృష్టించి చివరకు ఆనంద బిందువులో లయింపచేసే స్థాయీభావ పోషణం ప్రధానంగా సాగేది. పాశ్చాత్యులది పరస్పర విరుద్ధ భావసంఘర్షణలనుండి అంతర్వేదనను పొందించి ప్రక్షాళనం చేసే ప్రవృత్తి 'కెథార్సిస్'. నాటక యుగంలో చివర కొసమెరుపులా మెరిసింది విశ్వనాథ వారి నర్తనశాల. కీచక వృత్తాంతాన్ని విషాదాంత నాటకోచితంగా మలచుకోవడంలో గొప్ప ప్రతిభ కనబర్చారు. నవ్యసంప్రదాయ మార్గంలో సాగిన నాటకంగా నర్తనశాలను మనం గుర్తించవచ్చు. ఈ నాటకానికి భారతీయ నాటక సంప్రదాయం తోను, పాశ్చాత్యుల లక్షణమైనటువంటి విషాదాంత నాటక సంప్రదాయం తోను విమర్శలు సాహిత్యరంగంలో వచ్చాయి.

తేట ముఖాలుగా చెప్పుకోవాలి. విశ్వనాథ వారిలోని కొత్తను ఆవిష్కరించే దృక్పథం ఆయన రాసిన 'నర్తనశాల'ను చదివితే అర్థం అవుతుంది. ఆయన కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలం చదువుకున్న వారే.

'సరసిజమును విద్ధం శైవలేనాపి రమ్యం' బురద లోనుంచి వచ్చినా తామరపుష్పం పరిగ్రహణీయమేనని ఆయనకు తెలుసు. అంతేకాదు పాశ్చాత్య సాహిత్యం ఆంధ్ర భాషను వేయింతలుగా వికసింప చేయడానికి తోడ్పడింది. ఆ సంగతి విశ్వనాథకు తెలుసు. విదేశీయులైనంత మాత్రాన ప్రతిదాన్ని ద్వేషించే కాలంలో విశ్వనాథ పుట్టలేదు. పాశ్చాత్య సంస్కృతి సంప్రదాయాలలో నుంచి మనం రక్షణ పొందుకుంటున్న కాలంలో పుట్టిన వారు విశ్వనాథ. అంతేకాదు ఆ కొత్త పరిగ్రహణాలలో దిట్ట అనిపించుకున్నారని చెబితే తప్పేమీ లేదు. ఈయన సాహిత్యం అంతా ప్రాచ్య పాశ్చాత్య సాహిత్య సిద్ధాంతాల సమ్మేళనంగా గోచరిస్తుంది. అందువలనే 'కీచకుడి' పాత్రను తీసుకుని ఒక విషాద నాటకం రాయాలని తలచారు. ఈయన రాసినవే మరి మూడు నాటకాలు అనార్కలి, వేనరాజు, త్రిశూలం అని కూడా ఈ దృక్పథంతోనే రాశారు. నర్తనశాలను గురించి చెప్పాలంటే సుబ్రహ్మణ్యం గారి మాటల ప్రకారం 'అపూర్వమైన బంగారు అచ్చు.

'వేనరాజు' గురించి జొన్నలగడ్డ సత్యనారాయణ

గారు విమర్శించారు. వారి విమర్శను టి. యస్. చౌదరి గారు విమర్శిస్తూ ఇలా అన్నారు.

జొన్నలగడ్డ సత్యనారాయణ గారి విమర్శన పెడత్రోవ పట్టింది అంటూ

"ఆంగ్ల బెంగాలీ భాషల లోని నాటకములను లక్ష్యములుగా తీసికొని వేనరాజును విమర్శించినారు, మన భాషలోని నాటకము నొకదానిని విమర్శించుచు దానిని ఆంగ్ల బెంగాలీ భాషల లోని నాటకములలో పోల్చి వానివలె ఇది లేదనుట భావ్యము కాదు." 27

పాశ్చాత్య నాటక లక్షణాలతో పోల్చి చెప్పడం, అలా లేదని విమర్శించడం కాదు మనం చేయవలసిన పని. నవ్య సంప్రదాయ పద్ధతిలో పోయేటందుకు అనూచానంగా వస్తున్న భారతీయ మార్గంలో పయనించిన విశ్వనాథను గుర్తించవలసిన అంశంలో ప్రధాన లక్షణం ఈ పాశ్చాత్య నాటకాల లక్షణ స్వీకరణం. సంప్రదాయకవి, ఆధునికతను వ్యతిరేకించినవాడు, అభివృద్ధిని కాంక్షించనివాడు అని ఇలాంటి అనేక విమర్శలను గమనించాలి మనం. భారతీయ సంప్రదాయ మార్గంలోనూ నడిచిన విశ్వనాథ పాశ్చాత్య నాటక లక్షణాన్ని ఎందుకు అనుసరించాడని ప్రశ్న వేసుకోవాలి. విశ్వనాథ పాశ్చాత్యులకు, వారి సిద్ధాంత విషయాలకు వ్యతిరేకి కాదని మనకు వారి నాటకాలు పరిశీలిస్తే తెలుస్తుంది. ప్రతీ రచయిత రచన రూపని

ఎన్నో దృక్పథాలతో రాయొచ్చు. ఆ దృక్పథాలను పరిశీలించి విమర్శించి ఆ రచన ప్రతిభ ఎలాంటిదో నిరూపించాల్సిన అవసరం విమర్శకులది. ఏ కోణంతో పరిశీలిస్తే ఆ యా లక్షణాలు దొరకడం అన్నది అన్ని రచనలలోనూ కనపడే విషయం కాదు. ఇక్కడ విశ్వనాథ వారి సాహిత్య విషయం వేరు. ఏ దృష్టితో చూస్తే ఆ దృష్టి కనపడుతుంది. చూసే వారి దృష్టిని బట్టి ఆ రచన అంచనా వేయడం జరుగుతుంది. అందులోనే ప్రతి విమర్శలు ఉండవచ్చు. అనుకూల విమర్శలు ఉండవచ్చు. అది వేరే విషయం. ఇక్కడ విశ్వనాథ సాహిత్యంలో కనపడే అనేక సాహిత్య లక్షణాలు, విజ్ఞానం ఆయన ప్రతిభకు నిదర్శనాలు. ఈ దృష్టితో విశ్వనాథ నాటకాలలో పాశ్చాత్య లక్షణాలు కూడా ఉన్నాయని, అది విశ్వనాథ చక్కగా పోషించారని మనం చెప్పుకోవలసిన విషయం. విశ్వనాథ వారి నాటకాలు నవ్యసంప్రదాయ ధ్రామానికి, ఉత్తమ సోపానాలు. కాబట్టి ప్రతి సోపానాన్ని గుర్తించి పరిశీలించి చెప్పవలసి వస్తే ఈ వ్యాస పరిధి పెరుగుతుంది కాబట్టి కేవలం నర్తనశాలలో విశ్వనాథ విషాదాంత లక్షణాన్ని ఎలా సంతరించి చూపారో స్థూలంగా పరిశీలిద్దాం.

నర్తనశాల మహాభారతం లోని విరాటపర్వంలో కీచక వధ ఘట్టం. దానిని విశ్వనాథ వారు మూలంలో

ఉన్నట్లుగానే గ్రహిస్తే విషాదాంత వస్తువు కాదు. దుష్టు
డైన ప్రతినాయక వధకు సంబంధించిన కథ అవుతుంది.
అందువలన విశ్వనాథ వారు ఇతివృత్తాన్ని ప్రయోగానికి
అనువుగా మార్చుకున్నారు. ఆ మార్పువల్ల విషాద నాటక
శిల్పం నర్తనశాల నాటకానికి బాగా పట్టింది.

భారతంలో కీచకుడు కామాంధుడై సైరంధ్రిని
పొందటానికి ప్రయత్నించే దుర్మార్గం పాత్రైన నీచుడు.
విశ్వనాథ వారు ఈ వృత్తాంతాన్ని ఇలాగే గ్రహించలేదు.
అలా తీసుకుంటే కీచకుడు దుర్మార్గ పాత్ర అవుతాడు.
అప్పుడు నాయక పతనం గాని దానివల్ల రావలసిన
'కథార్సిస్' సహృదయుడు అనుభవించడం గాని జరగదు.
అందువల్ల కీచక వృత్తాంతాన్ని ఏక పక్షంగా స్వతంత్రప్రతి
పత్తి కలిగిన కార్యాకరణ సంబంధమైన నాటకేతివృత్తంగా
గ్రహించారు. అప్పుడు నాటక కార్యానికి కీచకుడు ఆరంభిం
చిన వాడవుతాడు. చివరకు తన విషాదాంతానికి తానే
కారకుడవుతాడు. ఈ దృష్టితో చూస్తే నాటక కార్యం కీచక
పాత్రాశ్రితం. అప్పుడు కీచకుడు దుష్టపాత్ర కావడానికి
వీలులేదు. ఏదో ఒక దౌర్బల్యంతో (A Flaw in his character)
లేదా విధి ప్రేరణ చేత (Fatality) నో తనకు తాను విషాదాంతం
పొందే మార్గాన్ని అనుసరించే సామాజికులలో సానుభూతిని
(Pity and Fear) పొందే అంతర్వేదనకు గురి అయి భావాలు
కల్పించాలి. విశ్వనాథ చేసింది అదే!

నర్తన శాలలో తొమ్మిది అంకాలున్నాయి. దేశీయా చారంగా ఇందులో నాంది ప్రస్తావనలు ఉన్నాయి. ప్రథమాంకంలో కీచకుడు ద్రౌపదిని చూసి మోహ విభ్రాంతుడు అవుతాడు. ద్వితీయాంకంలో అక్క చెలికత్తె సహాయంతో సైరంధ్రిని గురించి విషయ గ్రహణం చేయడం, తమ్ముడైన కీచకుని అక్క సుదేష్ణ వారించడం జరుగుతుంది. మూడవ అంకంలో కీచకుడు ధర్మ కర్మ సంఘర్షణలో పడతాడు. కీచకుని మోహావేశం వల్ల తప్పని పరిస్థితి ఏర్పడి సైరంధ్రి కీచకుని మందిరానికి మధువు తేవడానికి పోతుంది. కీచకుని దౌష్ట్యానికి గురి అయిన సైరంధ్రి బజారున పడటంతో చతుర్థాంకం ముగుస్తుంది. సైరంధ్రి వెంట పడుతున్న కీచకునితో పంచమాంకం ఆరంభమవుతుంది. విషయం ఉత్తర      . దాకా, కంకభట్టు దాకా పోతుంది. నాకు కావలసిన గంధర్వులు నన్ను కాపాడుకో పోయారా అని సైరంధ్రిని అవమానించడంతో ఈ అంకం ముగుస్తుంది. ఆరవ అంకంలో కీచకుని అంతస్సంఘర్షణ చిత్రణం ప్రధానం. ధర్మానికి, కామానికి నడుమ అతనిలో ఘర్షణ మొదలు అవుతుంది. సప్తమాంకం      గంధర్వులు నగరంలో ప్రవేశించడంతో ఏర్పడిన ప్రజల భయాందోళనలతో మొదలవుతుంది. పాండవుల నిర్ణయం తెలుసుకున్న ద్రౌపది కీచకుడిని నర్తనశాలకు రమ్మని చెబుతుంది. అష్టమాంకంలో కీచకుని అంతస్సంఘర్షణ అమోఘంగా చిత్రించబడింది. సైరంధ్రి ద్రౌపదీమానని

అనుమానం. ద్రౌపదే అయితే సంకేత స్థలానికి రమ్మని పిలుస్తుందా? ఇది ఒక మథన, భీము ఎవరైనా కానీ, సంకేత స్థలానికి రమ్మని పిలవడంలో మోసం ఉందేమో? ద్రౌపది అయితే మోసం ఉండదవచ్చు. ద్రౌపది కాకపోతే మోసం ఉండక పోవచ్చు. అనుకున్న ప్రకారం నర్తనశాలకు పోవడమా? మానుకోవడమా? (to be or not to be) ఇలా సంఘర్షణకు లోనవుతాడు. సైరంధ్రి అయితే పోవడంలో నష్టం లేదు. ద్రౌపదే గనక అయితే పోవడంలో ఇబ్బంది ఉంది. తీరా అక్కడికి వెళితే ఎదురయ్యేది ప్రళయమా? ప్రణయమా? ఇలాంటి సందేహాలతో కొట్టుమిట్టాడుతూ ఉంటాడు. ఒకరైతే ఒకటి, మరొకరైతే ఇంకొకటి ఎదురవుతాయి. అని తెలుస్తూనే ఉంది. ఇలాంటి ప్రశ్నలు కీచకుని అంతరంగంలో సంఘర్షణను సృష్టిస్తాయి. చివరకు పోవడానికే నిశ్చయించుకుంటాడు. తొమ్మిదవ అంకంలో కీచకుడు, భీముడు తలపడతారు. కీచక వధ అయినట్లు వ్యంగ్యంగా నాటకాంతం సూచిస్తుంది. మరణాన్ని రంగస్థలం మీద చూపడం భారతీయ సంప్రదాయానికి విరుద్ధ లక్షణం. బహుశః విశ్వనాథ అందుకే దీనిని నివారించి ఉంటారు. సూత్రధారుడు అమంగళ నివారణార్థం భరత వాక్యం పాడడంతో నాటకం పరిసమాప్తి మవుతుంది. ఇందులో అంశాలన్నీ విశ్వనాథ కల్పించుకున్నవే. భారత కథను పాశ్చాత్య నాటక లక్షణాలను సమన్వయించి విషాదాంత నాటకంగా చిత్రించారు. విషాదాంత నాటకం అయితే

ఇతిహాస కథను సత్యనిష్ఠతో నిర్వహించటం కాదు. ఇతిహాస వస్తువును విషాదాంత నాటక వస్తువుగా మలుచుకోవాలి. విశ్వనాథ ఈ కథా సూత్రాన్ని పాటించి ఉత్తమ విషాదాంత నాటక కర్త అయ్యాడు.

"మహా నాటకములందు work of Nemesis కు తప్పని సరియైన స్థానమున్నది. ఘోర ఝంఝూనిలము వీచి ఆగిన పిదప "అమ్మయ్య!" అనుకొందుము. కారు మెఱుపుల్ మెరిసి ఉఱుమిన పిదప విసల విశాల విహాయసము చూచి ఆనందింతుము, గాఢాంధకార మధ్యస్థమైన పిదప ప్రభాకర మరీచికా కాంచి సంతసపడుదుము. ఆ విహారము లేకున్న నీ యానందమునకు పుట్టుక యేలేదు. ఆ యరిష్టము లేకున్న నీ హాయికి జన్మము లేదు తీవ్ర 'సంఘర్షణాకాలానంతర మందే 'Nemesis' గోచరించును. విజయలక్ష్మి తన పతాకమెత్తును" 28

అని సత్యనారాయణ మూర్తి గారు ఈ విషాదాంత నాటక లక్షణా అనుభవాన్ని చెప్పారు.

ఈ నర్తనశాల నాటకాన్ని భారత కథ ఎరుగని వారు ఎక్కువగా ఆనందించడానికి అవకాశాలున్నాయి. భారత కథ తెలిసిన వారందరికీ కీచకుడు దుష్ట పాత్రగా తెలుసు. వర్తమాన కాలంలో దుర్మార్గులను, కామాంధులను చూచి నప్పుడు వాడికి మనం 'కీచకుడు' అనో 'రావణాసురుడు' అనో ప్రతీకలుగా

నాటకం ముగిసింది. అలాంటప్పుడు కీచకుడిని విషాదాంత కథానాయకుడిగా విశ్వనాథ వారు మనోజ్ఞంగా ప్రతిభావంతంగా తీర్చిదిద్దారని అంగీకరించవచ్చు. ప్రాచీన రససిద్ధాంతంలో మార్పు నంగీకరించి పాశ్చాత్య రససిద్ధాంతం లోని 'కెథార్సిస్' ను గ్రహించి నవ్య సంప్రదాయ రీతిలో విషాదాంత నాటకం రాశాడని మనం గ్రహించవచ్చు.

ఈ నాటకంలో భారతీయ నాటక లక్షణాలన్నీ లక్షణంగా ఉన్నాయి. వాటిని డా॥ పి. యస్. ఆర్ అప్పారావు గారు అనుశీలించారు, వారి సిద్ధాంత వ్యాసంలో. భారతీయ సంప్రదాయ నాటకంలో పాశ్చాత్య విషాద నాటక స్వరూప స్వభావాలను సమన్వయించి ఒక నవ్య భారతీయ నాటక మార్గాన్వేదకు. రసపోషణా విధానాన్ని ప్రయోగించి విశ్వనాథ కృతకృత్యులైనారు. విశ్వనాథ ప్రసిద్ధ నాటకాలన్నీ ఈ నవ్య లక్షణ లక్షితాలైన విషాదాంత నాటకాలే. ఇవన్నీ నవ్య సంప్రదాయోద్యమ నాయకుడైన విశ్వనాథ ప్రయోగించిన అపూర్వ రూపక రచనలు. నవ్య సంప్రదాయోద్యమ కీర్తి పతాకలు

# నవల - విశ్వనాథ జీవన దర్శనం

320

వేయిపడగలు - విశ్వనాథ

నవ్య సంప్రదాయం పరిణామాన్ని అంగీకరిస్తుంది.
మానవ జాతి చరిత్రలో క్రమానుగతికంగా వస్తున్న పురోగతిని నవ్య సంప్రదాయం గ్రహిస్తుంది దర్శిస్తుంది. పరిణామ రూపమైన పురోగతిని ఎదుర్కొని అడ్డుకొనే శక్తి ఎవరికీ లేదు. శాశ్వతమైన కొన్ని విలువలతో పురోగతిని తెలియజేస్తాయి. పురోగతిని ఎదుర్కొనే వారిని మానవ జాతి ఎదుర్కొంటుంది. మానవ విలువలను నాశనం చేసే ఎటువంటి శక్తులైనా నాశనం చేయడానికి ప్రయత్నించిన వ్యక్తులనైనా గుర్తించి వారిని శిక్షించి సమగ్ర మానవ విముక్తి వైపు తీర్చిదిద్దేది మానవ అంతశ్శక్తి. ధర్మార్థ కామ మోక్షాల వైపు మానవుని వికసింపచేస్తూ, పురోగమింప చేస్తూ వ్యక్తి నుండి సాంఘిక శక్తిగా మారే విధానాన్ని తెలియజేసే సాధనం సాహిత్యం. ఈ సాహిత్య దర్శనంలో నవ్య సంప్రదాయ కవి జీవన దర్శనము ఉంటుంది. జీవనదర్శనంలో చతుర్విధ పురుషార్థాల సారం, లోకంలో సహజమైన విషయాలు అన్నీ నవ్య సంప్రదాయ కవి దర్శిస్తాడు. ప్రతి విషయాన్ని సునిశితంగా తన జీవన దర్శక వివేకంతో విమర్శిస్తాడు. నవ్య సంప్రదాయ యుగానికి నాయకుడుగా చెప్పుకొంటున్న విశ్వనాథ అరవై నవలలు దాకా రాశారు. ఈయన రాసిన నవలలో చారిత్రక నవలలు, సాంఘిక నవలలు, రాజకీయ నవలలు, రాజచరిత్ర నవలలు, సామాజిక నవలలు ఒకటేమిటి అనేక ప్రక్రియలలో

ప్రయోగాలు . . . . చేశారు. ఈయన నవలలన్నింటిలోను ముఖ్యమైంది వేయిపడగలు. ఇందులో ధార్మిక లక్షణాలు పోషింపబడ్డాయి. భారతీయమైన జీవన విలువలని పుష్కలంగా పోషించిన నవల ఇది. నవలాకారుని వ్యక్తి పరంగా విమర్శకుల చేత గుర్తింపబడింది. వేయిపడగలు ఒక విధంగా జీవన విలువల ప్రతి ఫలనమే.

"విశ్వనాథ వారి వేయిపడగలు ఒక యపూర్వ సృష్టి. అది మన ప్రభావము చేత తెలుగు వారి కొరకే వచ్చినది . . . . . ప్రాచీన నవీన సమాజములకు వేయిపడగలొక లంకె. ఆ గ్రంథార్థం చదవదగినది కాదు వర్ణింపదగినది. ప్రేమింపదగినది కాదు. పూజింపదగినది"[33] అని పుట్టపర్తి వారు అంటారు.

"వేయిపడగలు మహా గ్రంథము. తెలుగు సాంఘిక జీవితమునకు వ్యాఖ్యానము"[34] అని శివశర్మ అంటారు.

"మన దేశాన్ని ఆసేతు శీతాచలం సమైక్యం చేసింది మన ప్రాచీన వేద సత్యం మాత్రమే. భావ సమైక్యత మాత్రమే. ఈ దేశానికి పూర్వం రాజకీయ సమైక్యత లేక పోవచ్చు. పరిపాలనా సమైక్యతా లేకపోవచ్చు కాని ఈ దేశాన్ని మొత్తంగా ఏకంగా ఉంచగలిగింది ఈ వేద సత్యమే. బ్రిటీషు వారు వచ్చాకే మనకీ సమైక్యతా వచ్చిందను కోవటం పొరపాటు. వారు ఇక్కడి సాంస్కృతిక సమైక్యత సడలించడానికి, విచ్ఛిన్నం చేయటానికి

ప్రయత్నించారు. కొంత కల్చరల్, ఇంపీరియలిజమ్
మనపై రుద్దటానికి ప్రయత్నించారు, విశ్వనాథ సత్యనారాయణ
గారు తిరుగుబాటు చేసింది దీని మీదనే. ఆయన
కాంగ్రెసులో చేరి జైళ్ళకు పోలేదు, రాజకీయాల్లో పాల్గొనలేదు.
కానీ రాజకీయ రంగానికి దీటుగా సాంస్కృతిక రంగంలో
ఆయన ఈ కల్చరల్ ఇంపీరియలిజానికి విరుద్ధంగా
పోరాడినారు. మా కల్చర్ ను మా మీద రుద్దకండి
మా ధర్మం, మా సంస్కృతి మాది. "స్వధర్మే నిధనం శ్రేయః"
సత్యనారాయణ గారి సర్వ సాహిత్యానికి, ఆయన భావనను
ఈ అంశంతో మనం చూసుకోవచ్చు." 35

నరసింహారావు గారు చెప్పినట్లుగా విశ్వనాథ లక్ష్యమే అది,
అక్షరాలా విశ్వనాథ లక్ష్యాన్ని నరసింహారావు గారు తన మాటల్లో
చక్కగా రూపు కల్పించగలిగారు. విశ్వనాథ వేయిపడగలలో
విశ్వనాథ వారు చెప్పింది, ఇచ్చిన సందేశం అదే, భారతీయ విలువలని
మర్చిపోవద్దు. వాటిని పరిరక్షించవలసింది భారతీయ లోకానిది
మరెవరూ కాదు. భారతీయ సంప్రదాయ విలువలని నిలబెట్టు
కుంటూ అవసరమైతే ఆ విలువలకు మరిన్ని కొత్త విలువలు, ఇంకా
అవసరమైతే తగిన విలువలున్న పాశ్చాత్య విలువల చేర్చుకోండి.
అంతే కానీ పునాదిని మాత్రం కూల్చి పని చేయకండి, అదే
సందేశం ఇవ్వడం విశ్వనాథ లక్ష్యం. ఈ నవలలో ఈ
విలువలను విశ్వనాథ వేయిపడగలలో సంఘం గురించి,
నీతి, నియమాలు, సమాజం, దోపిడీ వ్యవస్థ, ఆర్థిక విషయాలు

సామాజిక విషయాలు, ధార్మిక విషయాలు అన్నీ చర్చించారు. వారి జీవన దర్శనం అంతా వేయిపడగలలో ప్రతిఫలిస్తుంది.

సమన్వయ సూత్రం పైన, సహకార భూమిక పైన నిర్మితమయిన మన వ్యవస్థలు విచ్ఛిన్నమవడానికి కారణం ఆంగ్లేయులే. మన దేశంలో ఆంగ్లేయులు అన్నిరంగాలలోను మార్పులు చేశారు. ఫలితంగా మన జీవన మూల్యాలు దెబ్బ తిన్నాయి. సమాజం అజ్ఞానంతో వారి దోపిడికి కూడా గురయింది. జీవన విలువలు పోయాయి. కేవలం ఆచారాలు మిగిలి పోయాయి. ఈ పరిస్థితి గమనించి మన దేశం లోని సాంస్కృతిక విలువలను మూలమల్పం చేయాలని భావన ఒకవైపు బయలు దేరింది. అదే సమయంలో పునరుజ్జీవనం మొదలైంది. ఈ పునరుజ్జీవనం క్రమంగా లుప్తమై పోతున్న జాతి జీవన విలువలను తిరిగి పునరుజ్జీవింప చేయాలని సంకల్పించింది.

1874 సం॥లో కందుకూరి వీరేశలింగం 'వివేక వర్ధని' పత్రికను స్థాపించారు. ఆ పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు,

"నా యుద్దేశములు భాషాభివృద్ధియు, దేశాభివృద్ధియు ముఖ్యముగా రెండు. భాషాభివృద్ధి మార్గము తెలుగులో మృదువైన సులభశైలిని, సలక్షణమైన వచన రచన చేయుట, దేశాభివృద్ధి మార్గము జనులకు గల

దురాచారుల దుర్వర్తనము బాపియు వృద్ధి, పక్షములను జూపియు వారినరికి నీతిమంతులనుగా జేసి దేశమున్నత స్థితికి తెచ్చుటకయు, విద్యా విషయములను, నానా విషయముల కృషి చేయుటలయు నవియేకాక ఒక్క రాజ్యాంగ విషయముల యందే పనిచేయుట నా యుద్దేశము కాదు.........దేశ విషయములలో జనులు నీతిమంత కులాచారాదులయిన సమాస్తాంగముల యందును సమానంగా సభ్యున్నతి నొందుట యే వృద్ధి[36] అని చెప్పారు. ఈయన సంఘ సంస్కర్త కావడంతో ఒకవైపు దేశాభివృద్ధికి పాటుపడుతూ, మరోవైపు స్త్రీ పునర్వివాహాలు, సహపంక్తి భోజనాలు, వితంతు శరణాలయాలు వంటి సంఘ సంస్కరణ పనులు చేస్తూ వాటికై ధారపోశారు తన జీవితాన్ని.

కందుకూరితో పాటు సంస్కరణోద్యమంలో కృషి చేసిన వ్యక్తి చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు. ఈయన సంస్కరణాలతో పాటు జాతీయ భావనకు కూడా పాటు పడ్డారు. ఈయనలో మనకు కనపడే భారతీ సామరస్యం, చిలకమర్తి జాతీయ భావంతో రాసిన పద్యాలు అందరికీ తెలుసు. ఈయన బిపిన్ చంద్రపాల్ సభలకి వెళ్ళి ఉపన్యాసాలు ఇవ్వడం, మహాపురుషుల జీవితాలు రాయడం ఇవన్నీ జాతీయ భావంతో, జాతీయ చైతన్య స్ఫూర్తితో రాసినవే. ఇది లక్షణం ఉన్న వాటిలోను కనపడుతుంది. జాతీయ భావ స్ఫూర్తితోనే రచనలు చేశారు. ఈయన జైలుకు కూడా వెళ్ళి వచ్చారు.

కందుకూరి, చిలకమర్తుల కాలంలోనే తిరుపతి వేంకట

కవులు అవధాన ప్రక్రియలతోను, వారి పాండిత్య ప్రయోగం వంటి నాటకాలతోను సమాజంలో కొత్త ఊపును తీసుకు వచ్చారు. వ్యావహారిక భాషను సమాజానికి అభివృద్ధిలో తగినంత కృషి చేశారు. భాషకు, సాహిత్యానికి వారు ఎంతో సేవ చేశారు. వారి వ్యక్తిత్వాన్ని సాహిత్య రంగంలో నిలబెట్టుకున్నారు. తరువాత వేదం వేంకట రామ శాస్త్రి గారు, పానుగంటి వారు కూడా ఈ సాహిత్య రంగంలో తమ ప్రత్యేకతను నిలుపుకుంటూ ఆంగ్లేయ విధానాలకు వ్యతిరేకంగా రచనలు చేశారు. 1887-1896 మధ్య కాలంలో గురజాడ వారి 'కన్యాశుల్కం' బయలు వెడలింది. ఇది సాంఘిక సంస్కరణలను ఆశిస్తూ రాసింది. వంగదేశ విభజనతో భారత దేశంలో వందేమాతరోద్యమం, ఆంధ్రోద్యమం ఇలాంటి ఉద్యమాల ప్రభావం సాహిత్య రంగం మీద బాగానే పని చేసింది. రాయప్రోలు, విశ్వనాథ, పింగళి, కాటూరి మొదలైన వారంతా దేశభక్తి కవిత్వాలు రాశారు. అప్పట్లో దీనికి ఎక్కువగా భావకవిత్వం కూడా కొంత ప్రేరేపించింది.

రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో వచ్చిన మార్పులు, సమాజంలో జాతి జీవన మూల్యాల అంతర్ధానం గమనించి విశ్వనాథ వేయిపడగలు రాశారు. ఆయన వేయిపడగలలో నశించిపోయే భారతీయ విలువలను బతికించుకోవాలని సందేశం మనకు అడుగడుగునా కనపడుతుంది. ఆ సందర్భంలో విశ్వనాథ ఆధునికంగా సమా

జీవితంలో వచ్చే ప్రతి మార్పుని విమర్శించారు. ఆ మార్పులు పాత వాటిలో పోల్చి చెప్పారు. సత్యాన్ని గ్రహించమని సందేశాన్నిచ్చారు. గ్రామ వ్యవస్థ నుంచి – విద్యా విధానం వరకు ప్రతి సామాజిక సమస్యలను తన జీవన దర్శన వివేకంతో విమర్శించారు. అందుకే విశ్వసార్థ సామాజిక స్పృహతో, సమకాలీన దర్శనాలతోనే సాహిత్యాన్ని ఆధునిక రూపంలో నడిపారు. నవ్య సంప్రదాయోద్యమానికి నాయకులయ్యారు. ఈ సందర్భంలో సమకాలీనంగా సాగే చలం నవలలను కూడా పరిశీలించాలి. చలం 'సంస్కారాలలో ముఖ్యమైంది స్త్రీ సంస్కరణం. చలం ఇచ్చే సందేశం స్త్రీ స్థితిగతులను బాగు చేయాలని; 'సంప్రదాయాల నుండి స్త్రీ విముక్తులని చేసి, వారికి స్వేచ్ఛ నివ్వాలని ఆశించారు. స్త్రీ స్వేచ్ఛ కోసం, స్త్రీ గురించి ఆలోచించిన వారు చలం ఒక్కరే. ఆయనకి అనుయాయులు కూడా లేరు. చలం పద్ధతిలో స్త్రీని 'సమాజ వ్యవస్థ నుంచి బయటకు వచ్చేయమని అంటారు చలం భాష' . ప్రకారం 'తెంచి పారేయ్యాలని' మాత్రమే ఆయన అభిప్రాయం. ఆయన రాసిన ప్రతి నవలలోను స్త్రీ స్వేచ్ఛగా తాను వచ్చిన చోటును, వచ్చిన వారి దగ్గరి ఉండమని బోధిస్తారు. సమాజం లోని కట్టు బాట్లు స్త్రీని బానిసగా చేస్తున్నవని వారి అభిప్రాయం. ఈ అభిప్రాయం వారికి తన అక్కగారి పరిస్థితి చూసి ఏర్పడినట్లుగా ఊహించుకోవచ్చు. అయితే స్త్రీ గురించి ఆలోచించిన చలం పరిష్కార మార్గాలని చూపలేక వాటిని మరణాలకి అంకితం చేశారు.

ధర్మానికి లొంగి ఉండాలని చలం భావించలేదు. ధర్మం వ్యక్తి వికాసానికి తోడ్పడాలి అని వారి భావం. అలా తోడ్పడని ధర్మం చలం దృష్టిలో ఆచరణీయం కాలేదు. సమాజ ధర్మాన్ని కాదని వచ్చిన వారి నవలల్లోని పాత్రలన్నీ మరణానికి చేరుకున్నాయి కదా! సమకాలీనంగా సాగిన విశ్వనాథ నవలలు చలానికి వ్యతిరేకంగా సాగాయి. ధార్మిక విలువలను చతుర్విధ పురుషార్థాలను ఆసరగా చేసుకొని వేయిపడగలు ఆవిర్భవించింది. విశ్వనాథ సమకాలీనంగా సాగిన చలం నవలలను గమనించక పోలేదు. చలం నవలలు ఆ సమయంలో క్రొత్త ఊపు ఊపుతున్నాయని గుర్తించక పోలేదు. గుర్తించి చలం సందేశంలోని లోపాన్ని గమనించి తన సిద్ధాంతాన్ని స్వయంగా సృష్టించుకొని తన మార్గంలో సాగి పోయారు. విశ్వనాథ నవలలలో చాలా భాగం చలం నవలలలో వ్యతిరేక భావాలను పోషించడం కనపడుతుంది. తెలుగు రాజు, చెలియలి కట్ట, ఏకవీర ఇవన్నీ ఉదాహరణలే. సమాజ ధర్మాన్ని కాదన్న పాత్రలకి పతనం మరణమే. అని చిత్రించి చూపారు విశ్వనాథ. ఈ నేపథ్యంలో విశ్వనాథ 'వేయి పడగలు'లో సాధించిన జాతి జీవన విలువలను పరిశీలిద్దాం.

'వేయిపడగలపాము విప్పారుకొని వచ్చి కాలంచుకొన్నది కలలోన రాజును' అనే పాటతో వేయి పడగలు మొదలవుతుంది' వేయి పడగల పాము రాజును కలలో కాటు వేసింది. అంటే రాజు చెడిపోయాడు. అయితే చనిపోలేదు. ఆ భావాన్ని

రంగారావు ఇలా వ్యక్తం చేస్తారు నవలలో

"నన్నది వేయి తలలతో వేయి నోళ్ల (గాటు వేసెను అబ్బా! నా శరీరమున దాని కాటు తగలని తావేలేదు". (పు. 6)

ధర్మారావుని మొట్ట మొదటి సారిగా గిరికా చూస్తుంది. ధర్మారావు తో "ఏమిట్లు చూచెదవు? రాజు చెడి పోయినాడు. వేయి శిరసుల నాగు రాజును గుడిలో ప్రతిష్ఠించెనది." (పు:42)

ఇక్కడ రాజు, కల, వేయి పడగల పాము, వేయి నోళ్ల కాటు వేయటం ఇవన్నీ ప్రతీక విషయాలు. సుబ్బన్న పేట అనేది ఒక ఊరు. కూడా కాదు, అది దేశానికంతటికీ చిహ్నం. చాలామంది వేయి పడగలు జమీందారీ పతనాన్ని సమర్థించిన పుస్తకమని అనుకొంటారు. దానికి వివరంగా విశ్వనాథ వేయి పడగల అంతరార్థంలో ఇలా చెప్పటం జరిగింది." చాలామంది పుస్తకంలో ఉన్న జమీందారు, జమీందారీ యని, అది జమీందారీ విధానాన్ని సమర్థిస్తున్న పుస్తకమని అనుకోవటం జరిగింది. ఇక్కడి జమీందారీ రాజ్య స్థానీయము. రాజనగా, ఒక వ్యక్తి రాజు కాదు. దేశాన్ని పాలించే వారందరూ కలిసి ఒక రాజు. ఒక రాజో రాజ్యం చేసినప్పుడు కూడా ఆ రాజు ఒక్కడే చేయలేడు. దేశం మొత్తం మీద కొన్ని వేలమంది రాజు ననుసరించేవాళ్లు ఉంటే, వాళ్ల ద్వారా రాజు పాలించాడు."[37] అని ఇక్కడ 'జమీందారు' పాలక వర్గానికి ప్రతీకగా రచయిత చెప్పారు. వేయి పడగల పాము కాలానికి ప్రతీక. ఆ పాము కాటు వేయటం కాలంలో వస్తున్న

మార్పుకు ప్రతీక. రాజు చెడిపోయాడు అంటే రాజ్య వ్యవస్థ చెడిపోయిందని సూచన. ఇలా ప్రతీకలతో విశ్వనాథ వేయి పడగలలోని పాత్రలని సృష్టించారు. ప్రతి పాత్ర ఒక వ్యవస్థకు ప్రతి రూపం. ఈ నవలలో మూడు తరాల రాజులు కనిపిస్తారు. కృష్ణమ రాయుడు, రంగారావు, హరప్ప. వీరు ముగ్గురూ కృష్ణమ రాయుడు కలుషితం కాని రాజ్య వ్యవస్థకు చిహ్నం. ఆ రాజు పాలించేటప్పుడు ధర్మ బద్ధంగా అన్నీ సాగేవి. రంగారావు చెడిపోయిన వ్యవస్థకు చిహ్నం. ఇతడు పాశ్చాత్య ప్రభావానికి లోనై భారతీయతను మరుగున పడిపోవడం కనపడుతుంది. హరప్ప రంగారావు కొడుకు. మళ్ళీ పూర్తి వ్యతిరేకంగా జాతీయ ధర్మాన్ని మూటకట్టుకొని సృష్టించబడ్డ పాత్ర. జాతీయ చైతన్యానికి హరప్ప చిహ్నం. సుబ్బన్న పేట భారత దేశానికి చిహ్నం. ఆ ఊరిలో జరిగే మార్పులన్నీ భారత దేశంలో జరిగే మార్పులు. సమకాలీనంగా దేశంలో వచ్చే మార్పులకును ఆ మార్పుల వల్ల జరిగే మంచి చెడ్డలను విశ్వనాథ తన దర్శనంలో విమర్శించారు. చక్కగా విశ్లేషించారు.

భారత దేశంలో మతం, దానిని తిరస్కరించడం జరుగుతుందని విశ్వనాథ విమర్శించారు. దానికి ఉదాహరణంగా రంగారావుని కనిపిస్తాడు. రంగారావు హిందూ మతాన్ని-కాదని ఆంగ్లేయ స్త్రీని వివాహము చేసుకుంటాడు. అంటే రంగారావు భారతీయ జీవన విధానాన్ని కాదన్నాడన్న మాట. ఆ విధంగా జీవన విధానంలో మార్పులు వస్తున్నాయి అని

స్పష్టం చేశారు. సనాతన ధర్మాన్ని కాదని రంగారావు చివరకు పశ్చాత్తాప పడడంతో విశ్వనాథ ధర్మానికి ఎంతటి ప్రాధాన్యాన్ని ఇచ్చారో తెలుస్తుంది. రాజ వ్యవస్థలో ఉండే వైదిక సూత్రమే మారడంతో పరిపాలనా పద్ధతులే మారిపోయాయి. జీవితాన్ని గురించి ఆలోచించే విధానంలోను మార్పుల ఆ వచ్చాయనంటారు. అవి ఎలా వచ్చాయో చూపించారు విశ్వనాథ. అసలు భారత దేశంలో మతం అంటే వేరు. పాశ్చాత్య దేశాలలో మతానికి, భారత దేశంలో ఉండే మతానికి అర్థం వేరు. మనకు మతం అంటే మానవుడు ప్రకృతికి బద్ధుడు. ఆ ప్రకృతి పద్ధతి ధర్మం, అంటే మతమే ధర్మం. ధర్మమే మతం. ధర్మమే జీవితాన్ని చైతన్యవంతం చేయగలదని నమ్ముతాం. మతం అన్నది ఒకరు సృష్టించినది కాదు. నాగరికత చరిత్రకు అందిన కాలం నుంచీ ఈ మతం వ్యాప్తిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. అందుకే సనాతన ధర్మాన్ని సమకాలీనంగా వచ్చే మార్పులతో సమన్వయం చేసుకుంటూ భారతీయతా ముద్రతో సాగిపోవాలని విశ్వనాథ అభిప్రాయం. అటువంటి ముద్రతో సాగిన సాహిత్యం సార్వకాలీనతను, విశ్వజనీనతను పొందుతుందనడంలో సందేహం లేదు.

సంప్రదాయం సమాజంలో దెబ్బతిన్న విధానాన్ని విశ్వనాథ విమర్శించారు. కృష్ణమ నాయకుని కాలం వరకు రాజ వ్యవస్థలో సంప్రదాయం బాగా ఉంది. లేని కాలంలో ధర్మారావు దివాను. కృష్ణమ నాయకుని కాలం వరకు ధర్మారావు

వంశస్థులే దివానులుగా పని చేశారు. అంటే అంత వరకూ ధర్మబద్ధంగా ఉండే వ్యవస్థను వారు కొనసాగించారన్నమాట. రంగారావు పాలనలోకి వచ్చాక ఆ వ్యవస్థను మార్పు చేశారు. ధర్మారావు వంశస్థులను దివానులుగా పని చేయనివ్వలేదు. నాగేశ్వరరావు దివానుగా నియమింపబడ్డాడు. అంటే అనూచానంగా వస్తున్న ఒక సంప్రదాయం, ఒక పరంపర దెబ్బతింది. భారతదేశంలో ధర్మం ఒక తాత్విక భూమికగా నిలబడింది. అలాంటి తాత్విక పద్ధతి ఆధారంగా పరిపాలించటం, ధర్మారావును దివానుగా నియమించటం జరగలేదు. రంగారావుకి హిందూ మతమంటే సదభిప్రాయం లేదు. విదేశీ ప్రభావాలకు లోనై ఆ సంప్రదాయాలు, సంస్కృతులు కోరుకునే విధానంలో రాజ్య వ్యవస్థను మార్పు చేశారు. రాజ్యంలోని ప్రజలందరూ ఆ మార్పులు ఎంతో వృద్ధిని చేస్తాయని ఎదురు చూశారు. ఈ విషయాన్ని విశ్వనాథ ఇలా చెప్పారు.

ఆయన ఇంగ్లీషు విద్యలో పట్టభద్రుడు. ఆధునికమైన సంస్కారము కల వారగుట చేత వారి పరిపాలనము రాజ్యమునందు చాల మార్పులు కలుగునని ప్రజాక్షేమము వృద్ధి పొందునని లోకము కను యుండెను. పూర్వ మార్గము లన్నియు మంచివి కావు. పాశ్చాత్య దర్శనములతో సాగింపని యే కార్యమైనను నభివృద్ధి సూచకమని సర్వత్ర యభిప్రాయములు గోచరించెను. (పు: 58)

బ్రాహ్మణ కులాన్ని గురించి విశ్వనాథ ఇలా విమర్శిస్తారు. ఇలా ఆయన విమర్శించడానికి కారణం రాజకీయంగా వచ్చిన మార్పుల

జమీందారీ వ్యవస్థలో అన్ని కులాల వారు తమ పద్ధతిని వదలి వేస్తున్నారని భావిస్తారు. ఈ కులాలు తిరిగి వారి మార్గంలోకి రాలేనంతగా మారిపోతున్నాయని అంటారు విశ్వనాథ. ధర్మారావు చేత ఇలా చెప్పిస్తారు విశ్వనాథ. "ఈ కాలపు బ్రాహ్మణులకు చెప్పవలెను. వేదముల బ్రాహ్మణేతరోద్రేకములనకు నీ బ్రాహ్మణుల దుర్వృత్తియే సగము హేతువు.. ధర్మశాస్త్రములు పోవునది యొక మార్గమున, ఈ బ్రాహ్మణులు పోవునది వేఱొక మార్గమున, వీరి యందు దయాదాక్షిణ్యాదుల చేసి తోవ.... పెట్టినవారో పెండ్లి పెట్టుకున్న సిద్ధము. ఇది ఈ బ్రాహ్మణ వృత్తుల నడత. పదిది యేండ్లు వచ్చి పెండ్లి చేసికొను వాడు, స్త్రీ యందును, దమ యందును గల దుర్నీతి గొప్పదియగా దాను కొను వారు, తన యందు బ్రాహ్మణ్యము లేదు. పదుండి పాత కొంపలో భోజనము చేసినాడు. పంచములను ముట్టుకున్నాడు. గూడెము వారితో కలిసి యున్నాడు, అది వానికి వెలితి. కొడుకు కొత్త ఇంగ్లీషు చదివించిన ప్రవర్తనలు, సాంఘికాచారములను వదులుపం చేయు...... బ్రాహ్మణ జాతి యంతయు నశించి పోయినది. అధికారమును, ధనమును ఆరాధించుచురో కాని మత ధర్మములు విలువ (ప్రాకుల) కొన వలయునని యాసయే లేకినది లేదు." (పు: 492-93) ధర్మ శాస్త్ర బద్ధంగా నడిచే వారు కరువై పోతున్నారని విశ్వనాథ భావించడం స్పష్టంగా కనపడుతున్న విషయం.

సుబ్బన్న పేట గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు రూపు మారి పోయింది. అది రంగారావు అధికారంలోకి

ఈ మార్పులన్నీ రంగారావు చేసినవే. విద్యా విధానంలో మార్పులు వచ్చాయి. ప్రాచీన విద్యలకు నిలయంగా గ్రామంగా ఉండేటప్పుడు చిన్న 'సుబ్బన్న' పేటలో ఇంగ్లీషు చదువులు చెప్పే కళాశాలలు రావడంతో ప్రాచీన విద్యల చదువుకునే వారు కరువయ్యారు. ప్రాచీన విద్యలు ఉండేటప్పుడు అన్ని వర్ణాల మధ్య సఖ్యత ఉండేది. పట్టణంగా మారిపోయిన తర్వాత సఖ్యత కరువయింది. కుళాయిల రావడంతో బావులు పోయాయి. వీధి దీపాలు వచ్చాయి. ఇలా 'సుబ్బన్న పేట' రూపే మారిపోయింది.

కృష్ణమ నాయుని కాలంలో సెకండరీ స్కూలు పెట్టాలని ప్రయత్నించారు. కృష్ణమ నాయుడు దానిని వ్యతిరేకించాడు. రంగారావు సెకండరీ స్కూలు పెట్టిస్తాడు. ఆంగ్ల కళాశాలలు స్థాపిస్తాడు. రంగారావు దేశీయ విద్యా సంస్కృతులను ఆదరించలేదు. ప్రోత్సహించలేదు. పట్టాభిషేక సమయంలో రంగారావు దేశీయ విద్యా సాంస్కృతిక ప్రదర్శనలను ఎవరిని పిలవలేదు. విదేశీ కళలైన సర్కసు వారిని, మ్యాజిక్కు వారిని, నాటక సమాజాలను పిలిపించాడు. 'రత్నగిరి' ని పిలవలేదు, ఆమెను అవమానించి పంపుతాడు. దేశీయ సాంస్కృతిక వ్యవస్థలపై రంగారావు అయిష్టతను రత్నగిరిని అవమానించినప్పుడే గ్రహించవచ్చు. ఈ విధంగా విశ్వనాథ అభిప్రాయాలను ఎలా గ్రహించాలో లో వీరభద్రయ్యగారు ఇలా అంటారు.

"విశ్వనాథది ప్రధానంగా గ్రామీణ సంస్కృతి, ఆ సంస్కృతిలోని ప్రధానాంశాల ఎలా ప్రయోజకకరాలో

ఆయనకు తెలుసును. ఆ రోజు రోజుకీ నశిస్తుంటే గ్రామాలు
వెల్లా దిక్కు లేకుండా పోతున్నారో కూడా ఆయనకు తెలుసును.
ఇది ప్రధానికగా విశ్వనాథ గారి నవలలో చిత్రించి ప్రతిఫలించిన
విధ్వంసాన్ని అంచనా కట్టారు. ఈ నాటికి మన గ్రామంలో
అధికంగా ఉన్నది గ్రామాలే. అవన్నీ సుబ్బన్నపేట లాగా రోజు
రోజుకీ పట్టణ నాగరికతలోని భ్రష్టాంగాలన్నీ తమలోకి
దించుకొన్నవి. కొన్ని రంగాల్లో జరగ కూడని నష్టం జరగనే
జరిగింది. — ఇవాళ తెలుగు దేశంలో తోలు బొమ్మలాటం
చూపే వాళ్ళే లేరు. డాన్సర్లు కళాకారుల్లాగా రవీంద్ర భారతిలో
ప్రదర్శన ఇస్తే ఆ 'వాదాశికళను' ఆసక్తితో నాగరికుల చూడడం
జ్రి వస్తుంది. గొల్లె పోట్లెళ్ళనీ, ఎలుగు బంట్లనీ ఆడించటం పోయే
పోవు. దొమ్మరి వాళ్ళ విద్య ఆ రూపంలో పోనే పోయి. సర్కస్
బదులు ఇది నశించింది. కాలం గడవగా గడవగా సర్కస్‌లూ
నశించాయి. ఇవాళ మన సాంస్కృతిక జీవితంలో ఒక శూన్య
స్థితి వచ్చింది. వేయి పడగలు రచనా వేళ – సనాతన కళలూ,
విద్యా నశించిపోవడం ప్రారంభిస్తున్న వేళ ఇవాళ కొత్తవి నిలదొక్కుకో
లేక, పాతవి ఏమిటో తెలియని దుర్దినం. ఈ విచిత్ర వేళలో
యాభై ఏళ్ళు గడిచినా కూడా వేయిపడగలు నవల తెలుగు
పాఠకుడికీ, భారత పౌరుడికీ ఇవ్వగలిగిన ప్రేరణ అమోఘ
మైంది. విద్యా విషయంలో, వృత్తి విషయంలో, కళల
విషయంలో దేశం మళ్ళీ ఒక సమగ్రమైన విధానాన్ని
ఏర్పరచుకోవడంలో వేయిపడగలు నవల అందించగలిగిన

సాహిత్యం ఎక్కువగానే ఉంటుంది."38 అంటూ వేయి పడగల ఇప్పటి సందేశాన్ని గమనించాలంటారు.

విశ్వనాథ వేయి పడగలలో విద్యా విధానాన్ని గురించి విమర్శించారు. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'మెకాలే' వచ్చి భారత దేశంలో విద్యా విధానంలో మార్పులు తీసుకువచ్చాడు. ఆ మార్పుల వల్ల విద్యా విధానాన్ని గుర్తించిన వేగంగానే లభించని మార్పులు వచ్చాయి. ఇది గమనించి విశ్వనాథ పూర్వవిద్య అంటే ఏమిటో? ఏ విధంగా ఉండేదో విమర్శిస్తారు. "విద్య ప్రధానముగా రెండు విధములు. ఒకటి వృత్తి విద్య, రెండవది జ్ఞానము కొరకు చదువు విద్య. ఇవి రెండును కలుపరాదు. ఇప్పటి కొంత కాలములో మన దోషము వానిని రెంటిని కలుపుటయే. వృత్తి విద్య జీవనాధారమైనది. జ్ఞానము కొరకైన విద్య మానవ హృదయమునకు సంస్కారము తెచ్చుట కేర్పడినది." (పు: 485-486) అంటారు.

ఇక్కడ వృత్తి విద్య జీవనాధారమైంది. ప్రాచీన కులవృత్తులను వృద్ధిలోకి తేవాలని విశ్వనాథ అభిప్రాయం కాదు. సాంకేతిక విద్యలనే విశ్వనాథ వృత్తి విద్యగా పేర్కొన్నారు. జ్ఞాన విద్య మనిషి హృదయంలోని సంస్కారాన్ని మేలుకొలుపుతుంది. జీవితాన్ని అర్థవంతమైన ప్రయోజనాన్ని జ్ఞానవిద్య అందజేయ గలుగుతుంది. విద్య జాతీయమై మన దేశకాల పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానం మార్చుకోవాలంటారు. విద్య చిన్నతనంలో మాతృభాషలోనే నేర్పాలని కూడా అంటారు.

ఇంగ్లీ పాఠశాలలు వచ్చి చిన్న పిల్లల మనస్సులో అర్థంకాని విధంగా చదువులు నేర్పుతున్నారని అది తగదని అంటారు. అందువలన - విశ్వనాథకు ఇంగ్లీషు భాష అంటే అయిష్టత అనుకునే వారున్నారు. విశ్వనాథ అభిప్రాయం అదికాదు. ఆయన వేయిపడగలలో ఇలా అంటారు.

ధర్మారావు: "కుమారస్వామీ!" ఏమిటది యని యడిగెను.
కుమారస్వామి: "అయ్యా ఇంగ్లీషు చెప్పుచున్నా" ననెను.
ధర్మారావు: పిల్లలకు! పసితనమున నింగ్లీషు చెప్పరాదు. వారికి లోక జ్ఞానము కలుగుట - బుద్ధి వికసించుట మాతృభాషలోనే జరుగవలయును. పిల్లవాండ్ల మనస్సు పరభాషయే చిన్నప్పటి నుండి నేర్పినచో పరభాషా సంప్రదాయములకు యలవాటు పడును. మనకు వారి భాషయే రావలయును గాని, వారి సంప్రదాయము రానక్కరలేదు....." (పు: 875)

విశ్వనాథ అభిప్రాయం అది. పసితనంలో పరభాష గురించి అర్థం చేసుకోవడం కష్టమని, కొంత బుద్ధి వికసించిన తరువాత వారికి ఏ భాష అయినా త్వరగా నేర్చుకోగలరని విశ్వనాథ భావిస్తారు. ఈ విధంగా విశ్వనాథ విద్యా విధానం గురించి ఒక్క వేయిపడగలు కాదు. అనేక నవలలో విమర్శిస్తూనే ఉంటారు. అందుకే ముఖ్య-మైనవి చెలియలికట్ట, పరీక్ష మొదలైనవి పేర్కొ-వచ్చు. విద్యా వ్యవస్థ మీద విశ్వనాథకు నిశ్చితమైన అభిప్రాయాలున్నట్లు తెలుస్తుంది. అది సమాజానికి ఉపయోగకరమైన వాంఛాపరమైనది

కల్పించేవే. అంతేకాక జాతీయ కళాశాలల గురించి ఆ కళాశాలలలోని విద్యాబోధన గురించి చాలా చోట్ల తెలియపరచగలవు విమర్శనాత్మకం కనపడుతుంది. విశ్వనాథ నవలలను గురించి మనం గమనించవలసిన విషయం ఏమిటంటే, ఈ నవలలో ఒక జీవ సంబంధమైన విమర్శ చేస్తున్నప్పుడు, అవి నవలలో తన అభిప్రాయాలతో కూడిన ఒక పాత్రను కల్పిస్తారు. ఆ పాత్ర ద్వారా సందేశాన్నివ్వడానికి ప్రయత్నిస్తారు. ఆ పాత్ర ద్వారా సమాజం, ముఖ్య వర్గాల మనుషులు మారిన విధానాన్ని చూపిస్తారు. వేయిపడగలలో మూడవ తరం పాత్రైన 'హారప్ప' పాశ్చాత్య విధానంతో పాటు, ప్రాచీన విద్యను కూడా అభ్యసిస్తారు. ప్రాచీన విద్యలలోని జ్ఞానాన్ని సంపాదించిన హారప్ప రంగారావులో చైతన్యాన్ని కలిగించి మారుస్తారు.

రంగారావు అధికారంలోకి రాగానే దివాను పూర్వుడు, పన్నులు విధించడం చేస్తాడు. సుబ్బన్న పేటకు దగ్గరగా ఉన్న జమీందారు భూముల్లో పుల్లలేరుకొనే వారిపై పన్నులు విధిస్తాడు. జనుల అడవుల నుంచి, చెట్ల నుంచి పుల్లలను ఏరుకోనీయకుండా చేస్తాడు. పేదప్రజలు ఘోషిస్తారు, శిస్తులు ఎంతో కఠినంగా వసూలు చేయడంతో ప్రజలు ఇక్కట్ల పాలయ్యారు. రంగారావు రాజ్యాన్ని స్వంత ఆస్తిగా భావించడం కనిపిస్తుంది. పన్నులు వసూలు చేయడంలో కొంత కనికరము చూపాలని విశ్వనాథ అభిప్రాయపడతారు. పన్నుల విధానం అంతా ఆంగ్లేయుల వల్ల వచ్చినది. విదేశీ విధానాలను

అనుసరించిన రంగారావు దోపిడీ విధానాన్ని మాత్రమే విశ్వనాథ వ్యతిరేకిస్తారు. ప్రజలను పీడించి, వసూలు చేసిన ధనం ప్రజా సంక్షేమానికి వినియోగించక తన వ్యక్తిగతానికి ఉపయోగించు కోవడాన్ని విశ్వనాథ ఎంత మాత్రం సమర్థించలేరు. రంగారావు దోపిడీ విధానంతో కోటలో జరిగిన మార్పుల చెప్పారు విశ్వనాథ. "తాతా ఐయిరన్ వర్క్సులో నుండి వేయి రూపాయల కొక యినుప తలుపు తెప్పించి అమర్చించిరి. దానితో (కోటకు (గోట యాకృతి పోయి యొకపెద్ద ధనవంతుని యింటి ఆకారము పడినది." (పు: 203)

కృష్ణమ నాయుడి పరిపాలనా కాలంలో దేశీయ విద్యా సాంస్కృతిక వ్యవస్థలను ఆదరించి పోషించి, రక్షించాడు. దానికి వ్యతిరేకంగా రంగారావు రాజ్యాన్ని పరిపాలిస్తారు. సుబ్బన్న పేటలో కృష్ణమ నాయుడు తోలుబొమ్మలవారిని వీధి నాటకాల వారిని, దొమ్మరివారిని, గంగిరెద్దువారిని ఇలా అందరినీ పోషిస్తాడు, వారందరిని రంగారావు అసలు దరి చేర నీయలేదు. కృష్ణమ నాయుడి కాలంలో కోటలో చెల్లిన, జంతువులని పోషించేవాడు. అది అంటే కారుణ్య భావం కృష్ణమ నాయుడికి రంగారావు అన్నిటిని తెగతెంపుకుంటాడు. కోటలో లక్ష్మీస్వామి అనే ఏనుగు ఉండేది. రంగారావు పాలనలో అది మరణించింది. కేవలం ధనం, భోగం, స్వార్థము కలసి రంగారావుని పాలించ చేశాయి. అంతవరకూ ఎన్నికలే లేని సుబ్బన్న పేటలో రంగారావు వచ్చి సుబ్బన్న పేటను

ముస్లిం పాలిటీగా పార్టీ ఎన్నికలు నిర్వహిస్తాడు. ఆ పోటీలో ఒకరితో ఒకరికి పోట్లాటలు జరిగాయి. శాంతి లేకుండా పోయింది సుబ్బన్నపేటలో ముస్లిం పా.లిటీ ప్రభావంతో కుటుంబాలు, వర్ణ బాంధవ్యాలు నశించి పోయాయి, వీధి-దీపాలు వర్ణ లాంతర్లు మూలపడ్డాయి. నీరు కూడా డబ్బిచ్చి కొనుక్కో వలసిన పరిస్థితి ఏర్పడింది. ఆధునిక నాగరికత ప్రభావంతో మానవుడు అస్వతంత్రుడు అవుతున్నాడు అని విశ్వనాథ విమర్శించారు తప్ప ఆధునిక భారీ పరిశ్రమలను, సాంకేతిక విద్యను కాదన లేదు. The Phone, The Train, The Plain ........ లకు వ్యతిరేకి కాదని చెప్తారు.

విశ్వనాథ దర్శించిన మరో దర్శనం గ్రామవ్యవస్థ. గ్రామ వ్యవస్థ గురించి అనేక నవలలలో విమర్శించారు వేయి పడగల లో కూడా సుబ్బన్నపేటలో జీవన విధానాన్ని విమర్శించారు. భారత దేశంలో వర్ణ వ్యవస్థ ద్వారా ఏ గ్రామానికి ఆ గ్రామం స్వయం పోషక శక్తిని సాధించింది. వర్ణ వ్యవస్థే గ్రామ వ్యవస్థగా ఉండేది. స్వతంత్ర విధానాలతో ఉండే గ్రామం ఎలా చెడిపోయిందో సుబ్బన్నపేటలో జరిగిన ఆధునిక మార్పులే ఉదాహరణగా విశ్వనాథ విమర్శించారు, దోపిడీ విధానానికి, భూస్వామ్య విధానానికి గురికాని సుబ్బన్నపేటలోని ప్రజల సుఖ సంతోషాలకు మూలమైన విధానాన్ని విశ్వనాథ కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. గ్రామ వ్యవస్థలో విస్తృతంగా మార్పులు వచ్చాయి. స్వయంపోషక వ్యవస్థ కూలిపోయింది. కులవృత్తులు నాశనమై పోయాయి.

ఆంగ్ల విద్యా విధానాలలో సమస్త జీవన విధానంలోనూ మార్పులు వచ్చాయి. సమిష్టి జీవనమే దెబ్బ తింది. జీవితాన్ని గురించి అవగాహనలో మార్పులు వచ్చాయి. ఈ మార్పులన్నీ విశ్వనాథ వేయి పడగలలో అనేక పాత్రలను సృష్టించి చూపించారు. రంగారావు, రామేశ్వరం, నాగేశ్వరరావు, రాధాకృష్ణ, చంద్రారెడ్డి, రంగయ్య, రంగమ్మ మొదలైన పాత్రలలో ఈ లక్షణాలన్నీ కనిపిస్తాయి.

ఆధునిక కాలంలో జీవితానికి సంబంధించిన ప్రతి ముఖ్య విషయం ఆర్థిక వ్యవస్థ, ఆధునిక కాలంలో ఆర్థిక వ్యవస్థ ఎన్నో మార్పులకు గురి అయింది. పూర్వ కాలంలో ఆర్థిక సమస్య అనేదే లేదు. పరస్పరం వస్తు మార్పిడి ద్వారా తమకు కావలసినది సమకూర్చుకొనేవారు. కాలక్రమంగా ఆధునిక కాలంలో వస్తు మార్పిడి మరుగున పడి పోయింది. నాణేలు వ్యవహారంలోకి వచ్చాయి. ఫలితంగా అన్ని వ్యవస్థలలోనూ మార్పుల వచ్చాయి. ధనాశ, దోపిడీ విధానం ఎక్కడ చూసినా ఇదే ఎక్కువయి పోయాయి. పెట్టుబడి దారీ వ్యవస్థ పేదవాని జీవితాలలో ముఖ్యమైన మార్పుల తీసుకొని వచ్చింది. ఈ వ్యవస్థ వల్లే దోపిడీ విధానం అంటే తక్కువ ధరకి కొనడం, ఎక్కువ ధరకు అమ్మడం ఫలితంగా దేశం సంక్షోభం (దరిద్రం)కి గురైంది. విదేశాల నుండి అవసరమైనవి దిగుమతులు చేసుకొనే పరిస్థితులు కూడా ఎదురయ్యాయి. మనిషికి నిత్యావసరాలు. కూడు, గుడ్డ. ఈ రెండూ మనం భౌతికంగా నింపి

సాధించుకోగలం కదా? మన దేశ వైశాల్యం లెక్క చూసుకుంటే సంతృప్తికరమైన జీవితాన్ని గడిపే సుభిక్ష వాతావరణం మనకుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ, తీసుకు వచ్చిన పరి:.. మా: వ్యవస్థలలో మార్పులని తీసుకు వచ్చాయి. ఆ మార్పులకి ఆర్థిక వ్యవస్థ గురైన విధానాన్ని వేయిపడగలలో విశ్వనాథ నిశితంగా విమర్శించారు. చూడండి.

"పది యెకరముల పొలములు కలవాడు కొనవలసిన వస్తువేమిటి? రయితు మదమెక్కియున్న పొలమంతయు వరి పండించి ధనాశా గ్రస్తుడైనాడు. కాని పూర్వము నానారకముల పండించుకొనుచున్నను.....కందులు, పెసలు, మినుములు, శెనగలు ఉల్లి కూరలు, మిరప వాము, ధనియాలు, మిరియాలు, పొలములలో పండించరానిదేది? మనిషికి గావలసినది కలదే! కట్టు గుడ్డయు, తిన గూడును. ఇవి రెండును నేల నుండి తెచ్చుకొనవచ్చును. ఎన్ని రకములైన పంటలు పండించుకొనవచ్చును. మన మన్నిటి బదులు వరి యొక్కటియే పండించుకొనుచున్నాము. తక్కిన వానికి దరిద్రుల మగుచున్నాము. రయితైనవాడు ఉప్పు తప్ప యేమియు గొనకూడదు. ఆ యుప్పునకు తప్పక వచ్చునది కనుక. ఆ కోత మాత్రము తప్పించుకొనలేదు. కాని తెలివి తెచ్చుకొన్నవారు

తెలుగు రైతు దాకపోవుట యెందులకు? పురాతన ప్రతిభయు కానిచో దేశమును దారిద్ర్యము భరించ నక్కఱలేదు. తన దేశ వైశాల్యమును బట్టి దగిన పంటలు లెక్క చూచి కొనిన తరువాత బరదేశము మీద యుద్ధమునకుఁ గాని భిక్షమునకు గాని పోవుట యెందులకు- వచ్చు రాబడికి, చేసికొను వ్యయమునకుఁ జక్కగా సరిపుచ్చు కొన్నచో వ్యక్తి కేమి? దేశమున కేమి? జాతి కేమి? దారిద్ర్యము లేదు, దురాశ లేదు, అనవసరముగా వస్తువుల ధరలు పెంచి, యక్కఱలేని నాగరికముల కల్పించి వాని ధరలతోఁ దోపులు తెచ్చి యార్థిక శాస్త్రమని నాశనములను గూర్చిన శాస్త్రమని మధ్యకల్పన లక్కఱలేదు. తెలుగు రైతు చచ్చిపోవుచున్నాడు. దేవమాతృకలు దేశమున నశించినప్పుడే, సర్వము వరి పైరయినప్పుడే రైతు యొక్క యారోగ్యమును, వాని సంపదయు, వాని మనశ్శాంతియు జచ్చినవి, వాడును నితర దేశప్ర రైతు వలనే - 'ధనము ధన' మని యంగలార్చు చున్నాడు. హా హా! కమ్యూనిస్టులకు యొకటి కొంత చేపట్టికిఁ బెరుగు గాక, మనుష్యులకు ధనతృష్ణ ఎట్లు తీరును?" (పు: 840)

ఇలా విశ్వనాథ ఆర్థిక సమస్యలని పలుచోట్ల విమర్శించారు. దోపిడి వ్యవస్థను నిరాకరించారు. ధనాన్ని సక్రమ పద్ధతిలో వినియోగించుకోవటం అవసరమంటారు. అప్పుడే నిగమంతుల

చేసుకునే అవసరం ఎందుకు వస్తుందని ప్రశ్నిస్తారు. ఇలా రైతుల గురించి పెట్టుబడిదారీ వ్యవస్థ గురించి అవగాహనతో వర్ణించి పరిష్కార మార్గాలని చూపెట్టారు విశ్వనాథ.

ఇంకా విశ్వనాథ వేయిపడగలలో వర్ణించిన జీవన దర్శనంలో భారతీయ కుటుంబ జీవన విధానం. విశ్వనాథ గార్హస్థ ధర్మాన్ని సమర్థిస్తారు. భారతీయ జీవన విధానానికి సంబంధమైన, సార్వకాలికమైన ధర్మం ఈ దాంపత్య ధర్మం. వేయిపడగల నవలలోనే కాదు వారి నవలలన్నింటిలోనూ ఈ దాంపత్య ధర్మాన్ని సమర్థించడం గమనించవచ్చు. వారి నవలలన్నింటిలోనూ అంతర్లీనంగా దాంపత్య ధర్మ ఔన్నత్యం సాగి వస్తూనే ఉంటుంది. ప్రతి నవలలోనూ, మహాకావ్యంలోనూ విశ్వనాథ తన ప్రత్యేక సిద్ధాంతంగా దాంపత్య ధర్మాన్ని సృష్టించుకొన్నారు. పోషించారు. చివరి! దీనికి కారణం దాంపత్యం లౌకికంగా, సమకాలీనంగా సాగి వచ్చే బలం సాహిత్యానికి తిరుగులేని కారణమ్ము. వారి సందేశం గ్రహించవలసింది, పాటించవలసింది కాని తోసివేయాల్సిన అవసరం ఎంతమాత్రమూ లేదు. వేయిపడగలలో ఈ దాంపత్య ధర్మం సార్వకాలీనతను పొంది ఉంటుందనే సత్యాన్ని విశ్వనాథ సమాజానికి అందించారు. దాంపత్య ధర్మాన్ని గురించి, వివాహ వ్యవస్థను గురించి ప్రతి నవలలోను విశ్వనాథ వర్ణిస్తారు. తన అభిప్రాయాలను వాదంగా వ్యక్తీకరిస్తారు. భారతీయ వివాహ వ్యవస్థలోని విశిష్టతను విశ్వనాథ తన వివేకంతో, వర్ణించారు. వివాహ వ్యవస్థా ధర్మాన్ని కాదని

వెళ్ళిపోయే రత్నావళి పాత్ర 'చెలియలి కట్ట'లా ఏ విధంగా చిత్రించబడ్డదో తెలియని విషయం కాదు, వేయి పడగలలోని 'రంగారావు' పాత్ర కూడా ఇందుకు ఉదాహరణే. దాంపత్య ధర్మాన్ని గురించి విశ్వనాథ అభిప్రాయాన్ని తెలిపే మకుటాయమైన వాక్యాలు వేయిపడగలు చివరలోనివి. ఎంతో మంది విమర్శకుల ఉదాహరించినవి. వాటిని ఇక్కడ చెప్పడం కాదు.

అరుంధతి:- "నేను మిగిలితిని"

ధర్మారావు:- "అవును నీవు మిగిలితివి
ఇది నా జాతి శక్తి, నా యదృష్టము,
నీవు మిగిలితివి".

ఇక్కడ మనం గమనించవలసింది భారతీయ జీవన ధర్మాన్ని పై వాక్యాలు ఎలా సమర్థిస్తున్నాయన్నది మాత్రమే.. పెద్ద అరుంధతి చిన్న అరుంధతితో ప్రవేశించినదా! ధర్మారావు రెండవ వివాహం - ఇందులోని వయోభేదం లాంటివి చర్చనీయాంశాలు కావు. ధర్మారావు పాత్ర చిత్రణలోని లోపాలు, వాటిని సమర్థించే సన్నివేశాలు విమర్శకుల విమర్శించారు. ధర్మారావు కథలో నాయకుడు. అయితే ధర్మారావు నాయకుడే హరోదాల ఆవరణలో యింకా, చిత్రం ఏ ఖడ్గ వీరుని వీరభద్రయ్య గారు పాడిస్తారు.[39]

పై వాక్యాలలో మనం గమనించవలసినది విశ్వనాథ ఆశించిన ధర్మాన్ని, విశ్వనాథ ఆశించిన సమాజాన్ని ఇది

అందించే సందేశాన్ని. అది ఏ పాత్రలో ఇమ్మిన స్వీకార యో
గ్యమే. ఆ పాత్ర నాయికకే అవసరం లేదు అని భావించడంలో
అనౌచిత్యం లేదు. వేయి పడగలలో 'ధర్మారావు' పాత్ర ద్వారా కవి
సందేశాన్నిస్తారు. 'చెలియలికట్ట'లో రత్నావళి భర్త ద్వారా వివాహ
వ్యవస్థ ధర్మాన్ని కాపాడుకోవాలని సందేశాన్నిస్తారు. ఇలా అనేక
నవలలలో విశ్వనాథ తన అభిప్రాయాలకు అనుగుణంగా ఒక
పాత్ర చిత్రణ చేసుకుంటారే తప్ప ఆ పాత్రే ప్రధాన పాత్రగా
భావించాలని ఎక్కడ ఉంది.? అలాగే ధర్మారావు పాత్రని నాయక
పాత్రగా సృష్టించడంలో విశ్వనాథ లోపం చేశారేమో కాని ఆ
పాత్ర సందేశంలో గొప్పదనాన్ని, .. విశిష్టతను గుర్తించు
కోవాలి. నాయక పాత్ర ఆవరణ యోగ్యమా! కాదా! అని పరి
శీలించవలసిన అవసరం ఈ వ్యాసోద్దేశంగా భావించడం జరగ
లేదు. అది వేరే విషయంగా భావించి వీరభద్రయ్య గారికి
గౌతమ రావు గారిచ్చిన సమాధానం విశ్వనాథ వేయి పడగలలోని
చివరి వాక్యాలకి సమాధానంగా భావిస్తున్నాను.

"వేయిపడగల్లో నాకు చాలా కష్టం కలిగించిన విషయం
అరుంధతి చేత మరణం. చివరకు అరుంధతే మిగిలి
ఉంటుంది. నేను మిగిలితేను అన్న అరుంధతి నవలను
ముగింపుకు ప్రగాఢమైన శక్తిని తెచ్చిపెట్టింది. ఆ శక్తి
కొరకు మొదట అరుంధతి మరణం అవసరం
లేనే లేదు. నశించుచున్న జాతి యొక్క చివరి మెరుపులు
అరుంధతిలో కలిసి చూడుచున్నాము. ఆమె మిగులుగా

నిజముగా నాశాంతి శక్తి, నా యదృష్టము ......
ధర్మారావు తొలుతి ఆచరణా సూత్రంపై వీరు చేసిన
విమర్శ సరికాదు. ఎందుకు సరి కాదనగా ఆ గ్రంథములో
ఆ పాత్ర ఆచరణాన్ని ఉద్దేశింపబడిన పాత్ర కాదు
బాణావతిలో 'సేను' వంటి పాత్ర ధర్మారావు".[40]....

అదే విధంగా 'ఏకవీర' నవలలో ఒక చిన్న పాత్ర ద్వారా విశ్వనాథ సందేశాన్నిస్తారు. 'అరంజే పిలుంబు' అన్న అమృతం మాట విశ్వనాథ ఉద్దేశాన్ని, ఇచ్చే సందేశాన్ని పట్టి ఇస్తుంది. మరి ఈ అమృతం పాత్ర ప్రధాన పాత్ర కాక పోయినా పాఠకులకు సందేశాన్నివ్వడానికి పనికి వచ్చిందా లేదా అన్నదే ప్రశ్న. పాఠకుల చూపు తప్పించుకు పోలేని చిన్న పాత్ర అది. వేయి పడగలలోని ప్రధాన పాత్రలు గిరిక, పసిరిక, మంగమ్మ.

గిరిక దేవదాసి. ఈ నవలలో గిరిక పాత్ర లేకపోతే నవలకి ఈ గొప్పతనం వచ్చేది కాదని వీరభద్రయ్యగారి అభిప్రాయం(41) ధర్మారావు పాండిత్యం బయట పడడానికి ఆలయ నృత్య సంప్రదాయం గొప్పతనం బయట పడడానికి మాత్రమే గిరిక పాత్ర సృష్టించబడలేదు. విశ్వనాథ వారి రసప్రాధాన్యాన్ని, రస సిద్ధాంతం మీద ఆయనకున్న పాండిత్యాన్ని కావ్యానికి రసమే ప్రాణం. అన్న విషయాలని స్పష్టం చేయడానికి ఉపయోగ పడతాయి. ఆ విషయాలన్నీ ఒక జీవితంగా సృజించి అందులో పాఠకుల్ని జీవింపచేయగలిగారు విశ్వనాథ. దేవదాసి భోగం వాళ్ళ కులానికి చెందింది. సాధారణంగా

వారిని అంతా ఆదరణ దృష్టితోనే చూస్తారు. కానీ వారప్పు దేవదాసికి నమస్కరించడంలో కారణం గిరికలోని ఉన్నత స్థాయిలో వున్న రసానుభూతే. సుబ్బన్నపేట గ్రామదశ నుంచి పట్టణంగా మారి పోతున్న సమయంలో ఎన్నో మార్పులు వచ్చాయి. అనేక మంది వచ్చి స్థిర పడ్డారు. ఎవరూ గిరిక మీద అగౌరవాన్ని ప్రదర్శించలేదు. ప్రాంత సంస్కృతి నాగరికతలు రోజు రోజుకి నశించి పోతున్న వాటికి ప్రాతినిధ్యం వహించే పాత్రగా సృష్టించబడింది. విశ్వనాథ వారి నవలలో, ఇలాగే వారప్పు, ధర్మారావు మొదలైన పాత్రల మీద కూడా ప్రజలు తమ అగౌరవాన్ని ప్రకటించలేదు. దానికి కారణం వారి విద్య, ఆచరణ మీద వున్న గౌరవమే అని చెప్పుకోవాలి. వేయిపడగలలోని ప్రబోధాలు, సిద్ధాంతాలు, జీవిత చిత్రణలూ గిరికాదేవి పాత్ర ఇలా సృష్టించక పోతే కల్హార రాత్రంలో విస్తారవంతంగా ఉండేవని వీరభద్రయ్యా గారంటారు".42

ఈ నవలలో మరో గొప్ప పాత్ర పసరిక. దీనిని విశ్వనాథ ప్రతీకాత్మకంగా చిత్రించారు. ఈ భూమిని నమ్ముకునే కాపు బిడ్డ ఈ భారతీయ సంస్కృతికి, దేవరాలకి దూరంపోయి విదేశాలను అనుసరిస్తే కలిగే ఫలితాన్ని పసరిక చివరి సన్నివేశంలో తెలిపారు విశ్వనాథ. మెట్ట భూములు మాగాణి భూములుగా మార్చుకొంటున్న కాలం. ఫలితంగా దేశంలోని జీవితావసరాలన్నీ మారుతాయి అని విశ్వనాథ నమ్ముతారు, అందుకే ఆ మార్పుని విశ్వనాథ సమర్థించరు. మెట్ట అంటే:

బాగా ఉన్నప్పటి పసరిక పాత్ర గొప్పది. మెట్ట పంటను మాగాణిగా మార్చుకొని రైతులు వ్యవసాయం చేసుకుంటున్న ప్పుడు పసరిక పాత్రను తొలగించి వేశారు.

మంగమ్మ పాత్రని కూడా విశ్వనాథ సందేశంగానే చిత్రించారు. ధనాశను గుర్తి రామేశ్వరం తో కలిసి పాపం చేస్తుంది. అందుకే విశ్వనాథ 'మంగమ్మ పాత్ర ' . అర్థాంత రంగానే ముగించివేశారు. వివాహ వ్యవస్థను కాదని అధర్మ పద్ధతిలో మంగమ్మ సాగి పోయింది. అందుకే విశ్వనాథ పశ్చా త్తాపంతో అయినా మామూలు జీవితాన్ని గడిపేటట్లు చిత్రిం చలేదు. మంగమ్మను హత్యా చేయించారు. ఎప్పుడో పాపం చేసింది కాబట్టి దానికి ప్రాయశ్చిత్తం లేదని అది శాంతుల సమ్మతమని భావిస్తారు విశ్వనాథ. నీతి నియమాల కాపాడాలని విశ్వనాథ తన అభిప్రాయానుసారం 'మంగమ్మ' పాత్రను ప్రతీకగా తీసుకొని ఆ విలువలని కాపాడనందుకు మార్గం మరణమే అని భావించారు.

వేయి పడగలలో వ్యవస్థల చెడిపోవడం చిత్రించారు. అవి తిరిగి ఎలా పునర్నిర్మించుకోవాలో సమాధానాలు కూడా సూచించారు విశ్వనాథ. ఆ సమాధానాలు ప్రత్యక్షంగా వెదికితే దొరకవు. నవల ఆద్యంతాలనుంచి అంతర్గతంగా ఆ రేఖ కని పిస్తూ ఉంటుందని గమనించాలి. ఇది నవల కాబట్టి తన పరిధికి లోబడి నశించిపోయే విలువల పునర్నిర్మాణాలని కథాంతర్గ తంగా సూచిస్తూ ఉంటుంది. ఇందులో గతంలోని [illegible]

సూత్రాలు సూచించబడ్డాయి. కాని వ్యవస్థల రూపాలు స్పష్ట పరచడం జరగలేదు. జాతి జీవన విలువలను, పారలౌకిక సూత్రాలను పునరుజ్జీవింప చేయాలని విశ్వనాథ అభిప్రాయం కాని జీర్ణ వ్యవస్థలను, ఆ విలువలను కాపాడాలని కాదు విశ్వనాథ జీవన దర్శనం లోని సందేశం. ఆధునిక మార్పులకులోనైన సమాజం ఏ రూపంలోకి మారిపోతుందో తెలియని పరిస్థితిలో భారతీయ ధార్మిక విలువలు పునాదిగా, ఆధునిక మార్పులను చేసుకోవలసిన అవసరాన్ని తెలియ జేశారు వేయిపడగలలో. విశ్వనాథ అప్పుడే సమన్వయాత్మకంగా నిర్మించుకొన్న సంప్రదాయ విలువల జాతి అభ్యుదయానికి, శ్రేయస్సుకు కారణమవుతాయని వేయిపడగలలో విశ్వనాథ ఇచ్చిన సందేశం. అందుకే సామాజిక సంక్లిష్టతా స్థితికి ఆధార భూతమయిన కుటుంబ వ్యవస్థను, వివాహ వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తూ వచ్చిన పారిశ్రామిక నాగరికతల వల్ల సంక్రమించే అనర్థాలను నిర్ద్వంద్వంగా వేయిపడగలు ఖండించింది. ఆధునిక ఇతిహాసంగా గుర్తింపబడింది. వేయి పడగలను గురించిన వీర భద్రయ్యగారి వాక్యాలతో ఈ అధ్యాయం ముగిస్తున్నాను.

"సమకాలీన జాతీయ చైతన్యాన్ని పరిస్పందింప
జేయుట మన దాకిటి మాత్రమే ఇతిహాసానికి
చాలదు. అంత మాత్రమే అయితే, అది
కేవలం పరిమితమైన కాల పరిధికి మాత్రమే
ప్రాతినిధ్యం వహించ గలుగుతుంది, కాని ఇతి

హాస పరిధికి ఇంతమాత్రమే కాదు. అది
సార్వకాలీన మయింది. సార్వదేశిక మయింది.
దాని నేపథ్యం విశ్వం. అందుకే ఇతిహాసంలో
ప్రసక్తమయ్యే అంశాలు, సన్నివేశాలు, పాత్రలూ
సామాన్య పరిధికి చెందిన రచనల్లో కన్నా ఎన్నో
రెట్లు ఎక్కువగా ఉంటాయి. చెట్లూ-చేమలూ,
పక్షులూ-కొండలూ, ఏనుగులూ-కోతులూ,
భావాలు కూడా పాత్రలుగా రూపు దిద్దుకొంటాయి.
దివ్య-రాక్షస భావ సంఘర్షణలూ, మానవీయ
మైన రకరకాల అంతరాలు ఇతిహాసంలో
అతి సహజంగా ప్రవర్తిస్తూ ఉంటాయి. కొన్నెన్నో
సంహరించుకుంటాయి. మరి, ఇన్నిన్ని ఉన్నా
దేని వ్యక్తిత్వం దానిదే. దేని పరమార్థం దానిదే.
అయితే ఇంతటి వైవిధ్యాన్నీ, సమాకలనం
చేస్తూ, సాధారణీకరిస్తూ అనుబంధింప జేసే
ఏకతా సూత్రం ఆద్యంతమూ అనుస్యూత
మవుతూ ఉంటుంది. విస్తృతమైన ఏ మహేతి
హాసాన్ని అవగాహన చేసుకొన్నా ఈ అంశం
సంవ్యక్త మవుతుంది. 'వేయిపడగలు' ఇందుకు
ఆధునిక మైన సాక్ష్యం." 43

# నవల - విశ్వనాథ జీవనదర్శనం

నవ్య సంప్రదాయ వాదానికి సాహిత్య దర్శనమే కాదు. జీవన దర్శనం కూడా ఉంది. రెండూ అవినాభావ సంబంధం కలవి. జీవన దర్శనం సాహిత్య దర్శనంలోని ఒక భాగం. జీవన దర్శనం విశ్వనాథ సాహిత్యంలో సందేశం ప్రతిఫలించింది. నవల, నాటకం, కవిత్వం మొదలైన ప్రక్రియలకు వస్తువును ఎన్నుకోవడంలో ప్రేరణగా ఏర్పడింది. ప్రక్రియా సృష్టి వెనక ప్రేరణగా ఉపయోగపడింది విశ్వనాథ జీవన దర్శనం. ఈ నేపథ్యంతో విశ్వనాథ నవలలను పరిశీలించవలసిన అవసరం ఉంది.

ఒకడు తన మిత్రునితో ఇలా అంటున్నాడు. "నేను ఇవ్వాళ ఒక అమ్మాయిని చూశాను. ఆమె కళ్ళు బాగున్నాయి. ముక్కు బాగుంది. కను బొమలు బాగున్నాయి. ఆమె శరీరం ఎంతో మెరిసి పోతుంది. మొహం ఎంతో బాగుంది అంటూ ఇంకా ఏవో చెప్ప బోతున్నాడు. ఇంతలో ఆమె రంభలా ఉంది అన్నాడు. ఆ మాటలు వింటున్న వ్యక్తి, వర్ణించి చెప్తున్న వ్యక్తి ఒక్కసారి అన్నీ సరిగ్గా చెప్పావు అన్నాడట. అంటే మనం ఇక్కడ రంభని ప్రతీకగా వాడుకున్నామన్న సంగతి ఇట్టే తెలిసి పోతూ ఉంది. అలాగే దుర్యోధనుడిని, రావణాసురుడిని మనం ప్రతీకగా చెప్పుకుంటున్నాం. వీడెవడురా 'సైంధవుడి' లాగా మధ్యలో వస్తున్నాడు. అని అంటూ ఉంటాం.

అలంకార శాస్త్రం సామెతలలాగే సృష్టి పండితు

ల్లోకి పోయింది. తర్వాత రోజుల్లో పండితులు పామరుడికి అర్థం కానంత సూక్ష్మ వివేచనం లోకి తీసుకు వెళ్ళారు. అది వేరే సంగతి. ఇలాగే ప్రకృతిలో ఉండే పక్షులను, జంతువులను కూడా ప్రతీకలుగా వాడుకుంటూ ఉంటాం. ఉదాహరణకు భాగవతంలో గజేంద్రమోక్షం ఉంది. ఏనుగు మొసలి పట్టుకోవటం, విష్ణువు వచ్చి రక్షించటం. కానీ ఆధ్యాత్మికంగా ఆలోచిస్తే ఇక్కడ ఏనుగు రజోగుణానికి, మొసలి తమోగుణానికి ఉదాహరణ.

విశ్వనాథ అవిచ్ఛిన్న సంప్రదాయార్థి. ఆయన స్పష్టంగా ఆ విషయం చెప్పుకున్నారు. ఆయన జీవుని వేదన తోడుకాగా కల్పవృక్షాన్ని రాశారు. ఆయన నవలలలో కూడా ఈ వేదన సందేశంగా ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. పాశ్చాత్య నాగరికతా వ్యామోహంలో పడిన తన సమకాలీన సమాజం పతనమవుతున్న తీరును చూసి విశ్వనాథ బాధపడ్డారు. నాస్తిక భావం, వ్యాపించి ప్రజల హృదయాలను కలుషితం

చేస్తోంది. భౌతిక సంపద ఎంత ఉన్నా శాంతి సౌఖ్యం లేకుండా పోయింది. దాహం గొన్న మనిషి ఎండ మావుల వెంట పడినట్లుగా లౌకిక జీవితంలోని మానవుడు నిరాశోపహతుడవుతున్నాడు. మళ్లీ సమాజాన్ని ఈ విపత్తు నుండి రక్షించుకోనే బాధ్యత తన భుజాల కెత్తుకున్నారు విశ్వనాథ. ఈ ఉద్దేశంతోనే పురాణ వైర గ్రంథమాలగా పన్నెండు నవలలు రాశారు విశ్వనాథ. విశ్వనాథ జీవన ధర్మాన్ని గ్రహించని కొందరు విమర్శకులు పురాణ వైర గ్రంథమాల పేరుతో విశ్వనాథ నవలా ప్రక్రియను దుర్వినియోగం చేశారని, అవి నవలలు కావు, చరిత్రలు కావని విమర్శించారు ఇది శోచనీయం.

సుబ్రహ్మణ్యం గారు 'పురాణ వైర గ్రంథమాల' నవలను గురించి చెప్తూ నవ్య సంప్రదాయ యుగ చైతన్యంతో రాసిన బృహత్ నవలా ప్రక్రియలు. వాటిని ఒకొక్క నవలగా చదువుకోవచ్చు, ఒకొక్క గ్రంథ మాలలోని వెలువడిన నవలలన్నీ ఒక సంపుటంగా పరిగణించవచ్చని రాశారు. ఒకొక్క నవలా చదివితే ఒకొక్క చారిత్రక నవలా ప్రయోగం. అన్నీ కలిపి చదువుకుంటే ఇతిహాసిక సంహిత అని అంటారు.[29] విశ్వనాథ పురాణవైర గ్రంథమాల పేరుతో రాసినవి, నేపాళ దేశ చరిత్రకు సంబంధించిన నవలలు. ఈ నవ్య సంప్రదాయోద్యమంలోని పాలుపంచుకొన్నాయి. ఈయన రాసిన ఈ చారిత్రక నవలలో ఈ యుగ చైతన్యాన్ని కలిగి ఉంటాయి. ఈ పురాణ వైర గ్రంథ మాలలో

రచించిన ప్రసిద్ధ నవలలు (1) భగవంతుని మీద పగ (2) నాస్తిక ధూమము (3) ధూమరేఖ (4) ప్రతిజ్ఞ (5) చంద్రగుప్తుని స్వప్నము (6) నందోరాజ భవిష్యతి (7) అశ్వమేధము (8) నివేదిత (9) హెలీనా (10) వేదవతి (11) నాగసేనుడు (12) అమృతవల్లి. నేపాల్ చరిత్రకు సంబంధించిన నవలలు (1) దిండుకింద పోకచెక్క (2) చిట్లీ చిట్లని గాజులు (3) సౌదామిని (4) బూంత మేఘుడు (5) లలితా పట్టపురాణి (6) దంతపు దువ్వెన మొ॥వి ఈ మార్గంలోకి వస్తాయని సుబ్రహ్మణ్యంగారు చెప్పారు.

పురాణ వైర గ్రంథమాలలోని ప్రధానవస్తువు మన సంస్కృతి, నాగరికతలకు తెలిసో, తెలియక పాశ్చాత్యులు రాసిన పాఠాలలోని అవకతవకలను చేసిన వ్యాఘాతాన్ని చూపించి సరిదిద్దడానికి చేసిన ప్రయత్నం అందువల్ల ఈ నవలల్లో ప్రధానంగా ఆయన సిద్ధాంతం, తర్వాత శిల్పం గురించి గమనించాలి.

నేపాల్ దేశ చరిత్ర నవలలో సనాతన ధర్మానికి తదితర మతాలకు జరిగిన సంఘర్షణలకు నిలయమైంది. అలాంటి పరిస్థితులలో హిందూ ధర్మం వేరూని నిల్చి దాని విశిష్టతను లోకానికి ఏ విధంగా చాటాలా అన్న లక్ష్యంతో రాశారని చెప్పవచ్చు.

విశ్వనాథ పురాణ వైర గ్రంథమాలను గురించి ఇలా చెప్తే 'సైంధవ' పాత్రని ముందు చెప్పుకోవాలి. భారతంలోని 'సైంధవ' పాత్ర విశ్వనాథకు మనో గోచరమైంది. 'సైంధవుడు'

కోర్కెలు తీరని వాడు. మోహాంధుడైన వాడు వాడి వేడుకలు లేకుండా చెల్లెలైన ద్రౌపదిని కాంక్షించిన వాడు విఫలుడయ్యాడు. అణగారిన కోర్కెలున్నవాడు తీరని మోహావేశంతో ఓడిపోయిన వాడు. పగ, ద్వేషం, మోసం ముప్పిరిగొన్నవాడు. దుర్మార్గానికి, రాక్షసత్వానికి, నాస్తికత్వానికి ఈ 'జయద్రథుడో' ప్రారూపం (Archetype) ఇతడి చర్యలు ఎంత నీచమైనవో, ఎంత దుర్మార్గమైనవో, ఎంతటి చెడ్డ సంబంధాలో, మానవుడిని సన్మార్గం నుంచి ఎంతగా ఎంతలా పతనం చేస్తాయో చెప్పి ప్రజలని అప్రమత్తుల్ని చేయాలని దుర్మార్గానికి విముఖులుగా చేయాలని సన్మార్గానుగాములుగా తీర్చి దిద్దాలని విశ్వనాథ అభిప్రాయం. ఇది వారి సంకల్పం. అందుకే జయద్రథుడి పాత్ర ప్రతి నవలలోనూ ప్రధాన పాత్ర వహిస్తుంది. అందుకే ఇది అనుస్యూత లక్షణాన్ని కలిగి ఉన్నాయని చెప్పవచ్చు.

విశ్వనాథ తన నవలల్లో జాతీయ వ్యవస్థాధర్మాన్ని, దాని వైశిష్ట్యాన్ని సామాజికులకు నొక్కి చెప్పకుండా వెనుకాడలేదు. సుమారు అరవై నవలలు రాసిన విశ్వనాథ వారి ఏ ఒక నవలలోనైనా మనో విశ్లేషణాన్ని చేయకుండా ఉండలేదు. ఈ ప్రవృత్తులని మనస్తత్వ వైవిధ్యమంతా విశ్వనాథ నవలల్లో మనం దర్శించవచ్చు.

తెలుగు సాహిత్యంలో ప్రతీకలను, ఉపగూహాలనూ ప్రతిభావంతంగా చిత్రించిన వారిలో విశ్వనాథ ప్రథమస్థానాన్ని

వహిస్తారు. ప్రాగ్రూపాలు (Archetypes) ఈ నాటికి చరిత్రను
కాక ఒక జాతి ప్రారంభం నుంచీ కాని, పరంపరంగా వచ్చే
మానవ పరిణామ రూపమైన సంస్కృతిని గాఢ కలిగి ఉంట
వచ్చు. ప్రాచీన మానవ సంస్కారాల కాలం గడుస్తున్న
కొద్దీ మరుగున పడిపోతున్నప్పటికీ, అవి కొత్త కొత్త రూపాల్లో
మానవుని చర్యల ద్వారా బయటపడుతూ ఉంటాయి. ఈ విధంగా
బయటపడ్డ ప్రాచీన సంస్కారాలని ప్రాగ్రూపాలు అనవచ్చు
మహాకవి అయినవాడే అలాంటి దర్శనాన్ని దర్శించగల
డనవచ్చు. విశ్వనాథ జీవనదర్శనము పు.8. ఈ పురాణ
వైర గ్రంథమాలలో ప్రాగ్రూపతత్త్వం బాగా కనిపిస్తుందనుకు.
న్న సంప్రదాయోద్యమంలోని గొప్ప ప్రక్రియగా పేర్కొనవచ్చు.
ఈ పన్నెండు నవలల్లోను మానవ స్వభావంలోని ప్రాగ్రూప
ప్రవర్తన మనకి కనపడుతుంది. భారత యుద్ధం తర్వాత
మగధ రాజ్యాన్ని జనమేజయ మహారాజు పాలించిన కాలం
నుంచే శాతవాహన చక్రవర్తి కాలం వరకూ అంటే సుమారు
నాలుగు వేల సంవత్సరాలు మగధ రాజ్యాన్ని పాలించిన
రాజులను, ఆ కాలపు మానవ జీవిత విధానాన్ని తీసుకొని
రాయడం ఈ పన్నెండు నవలల్లోను మనకు కనిపించే విష
యం. మానవ జాతి ప్రారంభం నుంచీ స్త్రీ - పురుషులలో
విరుద్ధంగా కొనసాగి వస్తున్న ఆటవిక పెంపు మనస్తత్త్వం,
విశృంఖల కామేచ్ఛ, అధికార వ్యామోహం, వ్యవస్థా ధర్మ
వ్యతిరేకత, సంప్రదాయ నిరసనం, ఇ.గ, ప్రతీకారేచ్ఛ.

హింసాబుద్ధి మొదలైన తామస, రాక్షస భావాలు నిరంతరం ఎలా తలెత్తాయి, వాటిని అణచి వేయడానికి సత్వగుణ సంపన్నులైన వారు చేసిన కృషి ఏమిటో అన్న విషయాల ఈ నవలల్లో వర్ణించారు విశ్వనాథ. ఈ నవలలన్నింటిలోను 'జయద్రథు'ని పాత్ర సృష్టి అద్భుతమైంది, సంక్లిష్టమైంది. అని చెప్పవచ్చు. ఒక జాతి గుంపు మనస్తత్వం ఇప్పటికీ అనేక పద్ధతులలో కనపడుతూనే ఉంటుంది. దానిని సాంఘిక శాస్త్రజ్ఞుల నిరూపించారు కూడా. మెకీవర (Machiver) చార్లెస్ (Charles) అనే శాస్త్రవేత్తలు గుంపు మనస్తత్వం గురించి ఇలా వివరించారు.

> "His devotion to the 'we' easily becomes dislike or hastility to the 'they'. His pride in the 'we' is fastared by his Concept for the 'they'. Theus group prejudice is developed on every scale of belonging from the family to the nation and perhaps to the race - the 'race' we belong to"[30]

పురాణ వైర గ్రంథ మాలలోని కథలు వేరువేరుగా ఉన్నా అన్ని నవలలలోను జయద్రథుని పాత్ర ప్రధాన వాహికగా సాగిందని ముందే చెప్పుకున్నాం. ఈ జయద్రథుడు వైదిక మతానికి, భగవత్తత్వానికి ప్రతికూలంగా చిత్రించబడ్డాడు. పైగా, ప్రతీకారానికి ప్రతిరూప ప్రతీక ఈ జయ

ద్రథుడి పాత్ర.

'నాస్తిక ధూమం' లో రాణి వింతప్రకృతి కలది. ఆమె భర్తను సకల భారత సమ్రాట్టును చేస్తానంటాడు జయద్రథుడు. అందుకని అతనికి ఉంపుడుకత్తెగా మారిపోతుంది. ఆమె కూతురిపైన జయద్రథుడి కన్ను పడి ఆమెను చెర గొల్పడానికి ప్రయత్నించినప్పుడు ఆమె మొగ్గుతుంటుంది. జయద్రథుడిని శక్తిహీనుడిగా చేస్తుంది చివరకు మహేశ్వరి. ఈ నవలలో జయద్రథుడు దేవతలా అంటున్న మాటలలో తన మనస్తత్వాన్ని తెలియ చేయడం కనపడుతుంది. ప్రారంభం లోనే జయద్రథుడి పాత్ర ఇలా పరిచయం చేయబడుతోంది.

"శ్రీముండీ చాముండీ! నిన్నెందుకో యింత కాలము నుండి కొలుచుచున్నాను. నీకు బుద్ధి లేదే. నిన్ను దేవతవని కొలిచిన వాడు పశువు. వాడు రెండు కాళ్ళ పశువు. నేను వారిలా నెత్తిసరుకునే"....
నేనెవరను కున్నావే. నేను రావణాసురుడి యవతారమునే, వానికిని బూర్యపు వాడనే"....

అంటూ తాను రావణాసురుడిగా ప్రకటించుకొంటాడు. ఈ మాటలలోనే అతనిలోని ఆటవిక ఘుంద్ర మనస్తత్వం తెలుస్తోంది. ఇతడు చెడ్డ మార్గాలని అనుసరించి, తన కోర్కెలను సిద్ధింప చేసుకోవడానికి మంత్ర తంత్రాలను, దేవీ ఉపాసనలను ఇంద్రజాల విద్యలు నేర్చుకుంటాడు. భౌతిక విషయాల కోసం అర్రులు చాచేవాడు. పశువులతో

సమానమని మంత్ర శాస్త్రం చెబుతుంది. ఆ విధంగా జయద్రథుడు మనుష్యుడిగా గుర్తించబడుతున్నాడు. తాను నిక రాజకీయ శత్రువులను కూడ గెల్చుకొనిన మానవుడి పగకు ప్రతీకగా మారుతాడు. సృష్టి నుండి మానవుడు పగను సాధిస్తూనే ఉన్నాడు. ఆ పగ అజ్ఞానంతో కూడినదనీ, దేవతలు రాక్షసులపైన, మంచి వారిపై చెడ్డవారు తీర్చుకొనే పగ ఎలాంటిదో ఈ కథ నిరూపిస్తుంది. అందుకే విశ్వనాథ వారు 'భగవంతుని మీద పగ' అనే పేరుతోనే ఈ పురాణ వైర గ్రంథమాలను ప్రారంభించారు అని చెప్పవచ్చు.31

ప్రతి నవలలోను ఈ పాత్ర రాజ్యాన్ని తన కథను గుదాంగా చెప్పు చేతలలో ఉంచుకోవాలని ప్రయత్నం చేయడం కనపడుతుంది. తన ప్రతిజ్ఞ కోసం బలిదానం చేయగల తీవ్ర మనస్తత్వం కలవాడు జయద్రథుడు. రాజ్యాలను కూలగొట్టడం, స్త్రీలను హింసించడం, పగ, ప్రతీకారాలు, రాజ్యకాంక్ష, స్త్రీ లోలత్వం ఇలా సకల దుర్గుణాలకి జయద్రథుడే ఉదాహరణ. మంత్ర తంత్రాల, క్షుద్ర విద్యలలోను శిక్షితుడై నైపుణ్యంతోనూ తన పగను తీర్చుకుంటూ ఉంటాడు.

'ధర్మ రేఖ' నవలలో శిశునాగుడు కాశీరాజు. మగధ రాజులు కూతురైన వేదమతికి పినతండ్రి. పినతండ్రితో అక్రమ సంబంధం ఏర్పడింది వేదమతికి. వావి వరుసల లేని వారుగా వీరు కనిపిస్తారు. శిశునాగుడి విడిచి తప్పని సరి పరిస్థితిలో మగధకు పోతుంది. జయ

ద్రుహుడు శిశునాగుని ప్రేరేపిస్తాడు. అతనిని నమ్మి మగధ రాజ్యంపై దండెత్తుతాడు. వేదమరీచి నవలాంతంలో మరణిస్తుంది. వేదమరీచి, శిశునాగుడు జంతు కామానికి ప్రతీకలు. వారికి పెండ్లి వరసలు అవసరం లేదు. హిందూ సంప్రదాయ ప్రకారం వారి సంబంధం అంగీకరించని విషయం. అందుకే వారు ప్రతినాయకులుగా చిత్రించబడ్డారు.

అశ్వమేధంలో బృహద్రథుడు మౌర్యరాజు. దుర్గుణాలకు లోనై రాజ్యాన్ని పట్టించుకోడు. అతని సేనాపతి పుష్యమిత్రుని చేతిలో రాజు మరణిస్తాడు. సేనాపతి మేనల్లుడు యవనుల చేత అవమానింప బడతాడు. యవనులు పుష్యమిత్రుని అశ్వాన్ని వధిస్తారు. ఆ పగతో పుష్యమిత్రుని మేనల్లుడు పగతో యవనుల సామ్రాజ్యాన్ని జయిస్తాడు. తన మేనమామతో అశ్వమేధ యాగం చేయించి రాజవడానికి సాయపడతాడు. ఎక్కడైనా గెలుపు మనస్తత్వానికి ఇతని పాత్ర ప్రతిరూపం.

'పులిముగ్గు'లో సుశర్మ మహారాజు జంతు లక్షణాలకు ప్రతిరూపం. సుశర్మకు కలిగిన వింత కోర్కె భార్యను పులిగా చేసి ఆ స్థితిలో ఆమెతో కామించాలని అనుకుంటాడు. ఈ నవలలో క్షుద్ర విద్యలను గురించి విశ్వనాథ వివరిస్తారు. ఇందులో కూడా జయద్రథుడి పాత్ర ముఖ్యమైనది. ఆదిమ కాలం నుంచీ మనుష్యులలో మంత్ర తంత్రాలపైనా, బలిదానం, పూజలు, శకునాల, క్షుద్ర విద్యలు ఇలాంటి వాటి

గురించి నమ్మకం ఉండటాని ఉంది. ఈ విషయాన్ని 'ఫ్రేజర్' తన 'గోల్డెన్ బౌ' గ్రంథంలో వివరించారు. ప్రామాణిక హిందువుల గ్రంథాలలో కూడా మానవులు మంత్ర తంత్ర విద్యలతో ఇతర పారలౌకిక శక్తులను ఎలా వశం చేసుకున్నారో వర్ణించడం జరిగింది. కాని దైవ శక్తుల ముందు అల్పశక్తులు పనిచేయలేవు. భౌతికేతర శక్తుల ముందు భౌతిక శక్తులు నిలబడలేవు. భౌతిక శక్తి కలిగిన వారిలో అసుర శక్తి పని చేస్తూ ఉంటుంది. జయద్రథుడు అసుర శక్తికి ప్రతిరూపంగా చెప్పుకోవచ్చని శివరావు గారు వివరించారు.

శివరావు గారు ఈ ప్రతిరూప తత్త్వాన్ని వివరిస్తూ ఇలా అంటారు.

"శాంతిపర్వాన్ని పాటించే కవులు గాని, రచయితలు గాని మానవ మనో చిత్రాలలో ప్రతిగ్రస్తులయి ఉంటారు, విశ్వనాథ సత్యనారాయణ గారి రచనలలో ఈ విషయం ప్రధానంగా కనిపిస్తుంది. మానవ జీవన చిత్రణకూ, లోక చిత్రణకూ పురాణ వైర గ్రంథమాలలో తగినంత అవకాశము తీసికొనబడింది. పురాణేతిహాసాలలోని సృష్టి విషయాలు రాజ వంశాల చరిత్ర, దేవాసుర సంఘర్షణ, మానవ, మానసిక ప్రవృత్తి, మత విశ్వాసాలు, ప్రతిరూప ఆలోచనలు తెలుగు నవలల్లోకెల్లా అధిక పరిమాణములో పురాణ వైర గ్రంథ మాలలో గలవు. మగధను కేంద్రంగా చేసికొని యావద్భారతదేశం, అఫ్ఘనిస్థాన్, బెలూచిస్తాన్, నేపాల్ సింహళము, చైనాల మొదలగు దేశాలలోని సుమారు నాలుగు

వేల 'సంవత్సరాల కాల పరిధిలో మానవ మనో
భావాలు ఈ నవలలలో ప్రతిఫలింప బడ్డాయి. సాహిత్యంలో
కథలు ప్రాముఖ్య స్థానము గలవు. మానవ జీవితానికి
సంబంధించిన అంతా కథలలో వస్తుంది. సమాజ చరిత్ర
కూడా కథలలో ఉంటుంది. మానవులు వివిధ జాతులుగా
చీలిపోయినా శతాబ్దాల తరబడి వారి ప్రాగ్రూప
ఆలోచనలు తిరిగి తిరిగి ఎట్టుల తలెత్తినవో
చర్చించాలంటే విస్తృత కాల పరిధి కలిగిన
సమాజ చరిత్ర అనేక భిన్న మనస్తత్త్వాలతో కూడిన
పాత్రలూ, విస్తృత కథా వస్తువుండవలె. పురాణ
వైర గ్రంథమాల కొక్కదానికే ఇట్టి అవకాశము
లభించింది. సమాజ వ్యవస్థకు మూలమైన
స్త్రీ పుం సంయోగ మందలి వైపరీత్యాలు, సృష్టిమూలాల
లక్షణమైన దేవాసుర సంఘర్షణాలలోని తత్త్వము ఈ
నవలలలో చాలా శక్తివంతముగా చూపింప బడినది.
ఈ విధంగా పురాణ వైర గ్రంథమాల నిర్మాణవిధానం
చేత, కథా సంవిధానం చేత, చిత్రవిచిత్రాలైన మనో
లక్షణాలు గలిగిన సంక్లిష్ట పాత్ర నిర్మాణం చేతా,
ప్రాగ్రూప లక్షణ వివరణల చేత, తెలుగు సాహిత్యంలో
ఒక విశిష్ట స్థానాన్నాక్రమించింది." 32

ఈ పురాణ వైర గ్రంథ మాలలో 'చంద్రగుప్తుని స్వప్నము',
'అశ్వమేధము', 'నాగ సేతువు', 'హెలీనా', 'వేదవతి', 'నివేదిత',

నవలలలో గుంపు మనస్తత్వం వర్ణించబడింది. యువకులు, వృద్ధులు కిరాయిమూకలను ఎలా హింసించారన్నది వివరించబడింది. ఈ నవలలలో గ్రూపు మనస్తత్వానికి ఈ నవలలు గొప్ప ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ విధమైన మనస్తత్వ చిత్రణ పటిమతో సాగిన ఈ నవలలు ఈ ఉద్యమ యుగంలో ప్రధానంగా మానవప్రజ్ఞ సన్మార్గంలో నడిపేందుకు, ఆ విధమైన చైతన్యాన్ని కలిగించేందుకు దోహదం చేశాయని చెప్పవచ్చు. అందుకే విశ్వనాథ వారి చారిత్రక నవలలో ఇది ప్రత్యేక మార్గానికి చెందినది. విశ్వనాథ సత్యనారాయణగారు అనేక గ్రంథాలను రాశారు. దేనికదే ప్రత్యేకతను సంతరించుకున్నాయి. విలక్షణంగా కనిపించేలా ప్రదర్శించడమే విశ్వనాథ ప్రవృత్తి. ఎక్కడికక్కడే కొత్తగా కనపడుతూ ఉంటాయి.

ఒక క్రొత్త గ్రంథాన్ని మొదలు పెట్టారంటే ఆయనే చెప్పినట్లు

1. మతుల సృష్టి యొనర్చు మహిత ప్రాభవశీల బ్రహ్మ
   దేవుని యూహ వంటివాం(డు)."

అందుకే విశ్వనాథ ఈ నవ్య సంప్రదాయ యుగంలో అవతరించిన గొప్ప సాహితీ స్రష్ట. నవలలను సైతం కావ్యాలలా సృష్టించిన మహాకవి. విశ్వసాహిత్య తెలుగు నవలకు స్థాన మేర్పరచిన ఈ 'నవ్యతా గుణం ఆయన సాహితీ సమున్నతిలో ఏ కొంచెం!' ఈయన

నవలా విధి లక్షణంలో ధ్రువతార. ... నవ్య సంప్రదాయ వాదుల లక్షణాలకి 'వేయిపడగలు' మంచి ఉదాహరణ. విశ్వనాథ వేయి పడగలు సృష్టించింది చతుర్విధ పురుషార్థ సాధనకే. విశ్వనాథ వర్ణించిన తన జీవన దర్శనం వేయి పడగలలో ఏ విధంగా ప్రకటితమైందో, నవ్య సంప్రదాయ యుగంలో 'పురాణ వైర గ్రంథమా' లని కొన్ని నవలను గురించి పైన చర్చించడం జరిగింది.

7. విమర్శ — విశ్వనాథ

"ప్రాణానికి ఏ రూపం కావాలో, ఏ రూపం సరిపోతుందో
ప్రాణమే నిర్ణయించుకుంటుంది.
శరీరం ముందుగా ఏర్పడి దాన్లో ప్రాణం దూరి కూర్చోదు
నా కవిత్వంలో నేను దొరుకుతాను."

అని 'అమృతం కురిసిన రాత్రి'లో తిలక్ అంటాడు. విమర్శకు సరిగ్గా పై వాక్యాలు అన్వయిస్తాయి.

విశ్వనాథ ఎప్పుడో కవిత్వం రాసిపోతే దానికిప్పుడు నవ్య సంప్రదాయ కవిత్వం అని పేరు పెట్టడమేమిటి? అని వాళ్ళన్నారు. శరీరం ఏర్పడకుండానే ప్రాణం ముందు ఏర్పడుతుంది. అని తిలక్ చెప్పింది అక్షరాల సత్యమే. విమర్శ ముందు ఏర్పడి తర్వాత సాహిత్య సృష్టి ఏర్పడదు. మనకింకా బాగా అర్థం అవ్వాలంటే ఇంకా పుట్టని పిల్లవాడికి పేరు ఎలా పెడతాం? అలాగే కవిత్వం ముందు పుడుతుంది. తర్వాత దానికి పేరు పెడతాం. ఒక ప్రతిభాశాలి కొత్త ఆలోచనలతో ఉన్న భావాంబరాన్ని చెల్లుకొని రచన చేస్తాడు. తర్వాత దానిని గుర్తించి ఉదాహరణంగా మనం చెప్పుకుంటాం. విశ్వనాథ నవ్య సాహిత్య ప్రక్రియలన్నింటిని చేపట్టి నిర్వహించినవారే! అందులో మేటి అనిపించుకున్నవారో సంప్రదాయం, నవ్యప్రయోగానికి ఎంత శక్తినిస్తుందో ప్రపంచానికి చూపించిన ప్రతిభాశాలి, ప్రజ్ఞావంతుల విశ్వనాథ.

కవులు ఎవరు రాసినా వారి ధోరణుల గాని, ఉద్యమాలు గాని క్రమంగా కాలాని ప్రజలలో ప్రచారం పొందుతున్న

తర్వాత వారి ప్రయోగాలను గురించి, ప్రక్రియలను గురించి విమర్శలు శాస్త్రీయంగా అను శీలిస్తాయి. అంటే ఒక కవి చేసిన పనిని గురించి సంపూర్ణ అవగాహన ఏర్పడాలి అంటే విమర్శ ఒక సాధనంగా ఉపయోగ పడుతుంది.

'సాహిత్య వికాస చరిత్ర పరిశీలిస్తే మనకు విమర్శను గురించి ఒక విషయం తెలుస్తుంది. సాహిత్యాలకు ఒక కొత్త ధోరణిని మోసుకు వచ్చే ప్రక్రియలు కావ్యాలు, నాటకాలు, నవలలు, లాటి సృజనాత్మక ప్రక్రియలు. సృజనాత్మక ప్రక్రియలలోనే కొత్త ప్రయోగాలు రావడం మొదలవుతాయి. ఈ ప్రయోగాల వెనుక విమర్శ కూడా ఉంటుంది. ఆ విమర్శ కళాప్రయోగంలో దాగికొని ఉంటుంది. విశ్వనాథ విషయంలోను అదేవిధంగా జరిగింది. ముందు వారి ప్రయోగాలు వాటి ననుసరించి విమర్శలు వచ్చాయి. అవి శాస్త్రీయంగా అనుశీలించాయి. విమర్శ ప్రక్రియగా నేటి తరం వారు గుర్తిస్తున్నారు. ఈ ప్రక్రియకు ఒక స్వతంత్ర జీవితం, ప్రయోగ ప్రతిష్ఠ, వికాస విధానం ఉంటాయి. ఈ మూడు లక్షణాలు విమర్శకు ఏర్పడాలి అంటే దర్శన శక్తి కావాలి. నవ్య సంప్రదాయోద్యమ యుగంలో విమర్శ రస దర్శనం మూలంగా తన వ్యక్తిత్వాన్ని ఆధిక్యతను ఉద్యమ శక్తిని నిరూపించుకుంది. ఆధునిక కాలంలో రసదృష్టిలో కొత్త దనం, కొత్త పరార్థం నవ్య సంప్రదాయోద్యమ స్ఫూర్తితో వచ్చిందే. ఈ ఉద్యమ యుగంలో పాల్గొన్న విమర్శకులందరూ రసాభిముఖంగానే సాగిపోయారు. రస దృష్టితోనే విమర్శను వెలయించారు. నవ్య సంప్రదాయోద్యమం

లోని విమర్శ పాశ్చాత్య నాటక లక్షణమైన 'కెథార్సిస్'ను సంతరించుకుని ఉన్న విధానాన్ని నిరూపించింది. భారతీయ రస సిద్ధాంతాల - పాశ్చాత్య సాహిత్య సిద్ధాంతాల పైన ప్రభావం వేసిందని అంటారు విమర్శకులు.

నవ్య సంప్రదాయోద్యమంలో విశ్వనాథ భారతీయ రసవాదాన్ని, పాశ్చాత్యుల కెథార్సిస్ ను సమన్వయిస్తూ, కరుణ రసమూలమైన ఆధునిక రస తత్త్వాన్ని లౌకిక స్థాయి నుండి ఆధ్యాత్మిక స్థాయి వరకు విశ్వనాథ వ్యాఖ్యానించి, విమర్శించడం కనపడుతుంది. తాత్త్విక దృష్టితో నవ్య సంప్రదాయోద్యమానికి దార్శనిక శక్తిని సంపాదించి పెట్టారనవచ్చు

విశ్వనాథ విమర్శలో కూడా ప్రాచీనపూర్వకవులనే అనుసరించ లేదు. సాహిత్యంలో పాశ్చాత్య లక్షణమైన 'కెథార్సిస్' ను ఏ విధంగా స్వీకరించారో విమర్శలో కూడా తత్త్వ దర్శనంలో ఒకటైన Transcendentalism అనే విధానాన్ని విమర్శరంగంలో తీసుకు వచ్చారు. దీని భారతీయ దృష్టితో వ్యక్తీకరించి శిల్పానుశీలన విమర్శగా వెలుగులోకి తెచ్చారు.

సమన్వయాత్మక విమర్శ కూడా 1965 నుంచి 1970 వరకూ వెలువడింది. ఈ రకమైన విమర్శలో పాశ్చాత్య విమర్శ పద్ధతులు, ప్రమాణాలు, ప్రక్రియలు, తెలుసు వాటి తెలియజేస్తూ వాటిని దేశీయమైన వాటితో సమన్వయిస్తూ విమర్శించి చూపారు. ఆంధ్ర సాహిత్యంలో వాటి ప్రయోగా

ప్రతిపత్తిని ఎలా సాధించుకోవాలో వివరించారు. తత్త్వదర్శన విమర్శనకి, సమన్వయ విమర్శకు అనుశీలనాత్మక విమర్శ మధ్యావర్తిగా ఉనికి చూపుతుంది. అనుశీలనాత్మక విమర్శలో విమర్శకుడు అనుశీలించే విషయం అంటే ఒక కావ్యం గానీ, నవలగానీ ఏదైనా ఆకళ్ళం ఉండాన్ని చదివిన అనుభవాన్ని పొందుతాడు. పాఠకుడు. పుట్టపర్తి, పింగళి, కాటూరి, జి.వి. కృష్ణారావు, పాటిబండ మాధవ శర్మ, గిడుగు సీతాపతి, గుంటూరు శేషేంద్ర శర్మ, యస్వీ జోగారావు మొదలైన వారు ఈ కోవలోకి వస్తారు. వీరిలో కొందరు అనుభవ సృష్టికి ప్రాముఖ్యాన్నిస్తే మరికొందరు తర్క సృష్టికి ప్రాముఖ్యాన్నిచ్చారని చెప్పవచ్చు.

దార్శనిక విమర్శలోనూ, శిల్పానుశీల విమర్శలోనూ విశ్వనాథ ప్రామాణికతను పొందారు. రాళ్ళపల్లి, దువ్వూరి కూడా ఈ మార్గంలో విమర్శించి పేరు పొందిన వారే. సమన్వయ విమర్శలో డా॥ సి. నారాయణరెడ్డి గారి సిద్ధాంత వ్యాసం ఎంతో ప్రభావాన్ని వేసింది. భావకవితా యుగంలో వెలువడిన వివిధ ప్రయోగాలను నిర్వహించడంలో యుగకర్తలుగా నిర్ణయించడంలో ఈయన సమన్వయ దృక్పథాన్ని చూపించారు. నవ్యసంప్రదాయ మార్గంలో నడిచిన విమర్శకులపై ఈ ప్రభావం వేసిందని చెప్పవచ్చు. ఆర్. యస్. సుదర్శనం గారు కూడా సమన్వయ విమర్శకులే. ఈ సమన్వయ దృక్పథం నవ్యసంప్రదాయోద్యమ లక్ష్యానికి ముఖ్యాంశం. సుదర్శనం గారు రసాన్ని గురించి

ఇలా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

"నా మటుకు నాకు రసము అంటే 'unity of mood' అని అన్వయించుకోవచ్చునేమో అని తోస్తుంది. ఒక తీవ్రమైన మనః స్థితిని నాలో కలిగించగలిగిన రచనని, రచనా భాగాన్ని కూడా వాక్యాన్ని రసవంతమైందిగా చెప్పవచ్చు. ఇక్కడ మనః స్థితి అంటే ఒక హృదయానుభూతే కాదు. దానికి అనుబంధమైన మేధాగతమైన విశేష భావస్ఫురణ కూడా అని ఉద్దేశం."[43] ఇది ఆధునిక విమర్శకు ఉండవలసిన సజీవ లక్షణం. నవ్య సంప్రదాయ క్రమ చైతన్యానికి ఇది ఆధునిక స్ఫూర్తిగా కూడా గుర్తించవచ్చు.

'అంటే నవ్య సంప్రదాయోద్యమ కాలంలోని విమర్శ (1948-63 వరకు) శిల్పానుశీల యుగంగాను, (1963-70 వరకు) సమన్వయ యుగంగాను సాగిందని గ్రహించవచ్చు. అంటే మొదటి పదిహేనేళ్లు అనుశీలనని, మరో పదిహేనేళ్లు ఆలోచనని ఆదరించిందని చెప్పవచ్చు. శక్తి వివేచన అనే విమర్శ పద్ధతి ఒకటి ఉంది. ఈ విమర్శలో కొంత ఆత్మీయత కనపడుతుంది. అయినా విలువలని తెలుసుకొని సాహిత్యాన్ని వివేచించి, ప్రయోగాలను, గుణగణాలను, సత్యాసత్యాలను నిరూపించి, ప్రక్రియ స్వరూప స్వభావాలని పరిశీలించి ప్రకటించడం పరిపూరించడం ఈ శక్తి వివేచనా విమర్శలో కనపడుతుంది. ఈ రకమైన విమర్శల నవ్య సంప్రదాయోద్యమంలోని అనుశీలన, సమన్వయాత్మక విమర్శలను ఒక స్థితిని కల్పించాయని చెప్పవచ్చు. అయితే

ఈ రకమైన విమర్శలు మన సాహిత్యరంగంలో ఎంతో మంది చేశారు. వీరంతా కూడా గతాన్ని శాస్త్రీయంగా కాక, కొత్త ఊహలను పైకి తీసి మరలిపోయారు. వీరిలో తిరిగి రెండు తరాలు కనపడుతున్నాయి. (1935-1975) సుమారు ఈ రకం విమర్శ నలభై సంవత్సరాల పైగా సాగింది.

మొదటి తరంలో వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, గుర్రం వెంకట సుబ్బయ్య, ఖండవల్లి లక్ష్మీరంజనం, నోరి నరసింహ శాస్త్రి, కందుకూరి ఈశ్వర దత్తు, దివాకర్ల వెంకటావధాని, ఖురాళపాటి శ్రీరామమూర్తి మొదలైన వారు ముఖ్యులు. వీరు ప్రక్రియలోని వస్తువును, రచనా శిల్పానికి ప్రాముఖ్యం ఇచ్చారు. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, శ్రీవాత్సవ, తూమాటి దొ. ప్ర, రావూరి దొరస్వామి, శ్రీ పేరాల గోపాల కృష్ణమూర్తి, వడ్లమూడి గోపాల కృష్ణయ్య, కొర్లపాటి శ్రీరామమూర్తి, బాలాంత్రపు రజనీకాంతరావు, నాయని కృష్ణకుమారి, సుర సరస్వతి, పండ తుమాటి, వడలి మందేశ్వరరావు, పర్వతనేని తిరుమల రావు, ముక్కామల కోటేశ్వరరావు, కేతవరపు రామకోటి శాస్త్రి, ఇ.వి. సుబ్రహ్మణ్యం మొదలైన వారు రెండవ తరంలోకి వస్తారు. వీరు ప్రక్రియని, ప్రయోగ వైలక్షణ్యాన్ని నిశితంగా పరిశీలించేవారు. అయితే రెండు తరాల వారికి క్లాసికే రూపమే ప్రమాణం.

నన్నయ సంప్రదాయోద్యమ విమర్శలో విశ్లేషణాత్మక విమర్శ ఒక పద్ధతి. ఈ పద్ధతిలో దివాకర్ల వారిని ముందు పేర్కొనాలి. వీరు తెలుగు ప్రక్రియలో ఆంధ్ర వేమనలో ఈ విమర్శ

స్వభావాన్ని ప్రతిపాదించారు. ఏ అంశం గురించి అయినా అవధాని గారు ఉపన్యసిస్తే వారి విశ్లేషణ శ్రోతలకు విశేషాన్నిచ్చేది. ఆసక్తిని పెంచేది, ఈ కోవకు నిడదవోలు వెంకటరావు, మరుపూరు కోదండరామిరెడ్డి, ఎల్లా సుబ్బయ్య, ఖాద్రపల్లి పురుషోత్తం, యశోదారెడ్డి మొదలైన వారు వస్తారు.

అలాగే వర్ణనాత్మక విమర్శలో మల్లాది సూర్యనారాయణ శాస్త్రి, కురుగంటి సీతారామయ్య, దీవులపల్లి రామానుజరావు ఇలా ఎంతో మంది ఉన్నారు.

సాహిత్యోద్యమంలో విమర్శ శక్తివంతమైన సాధనంగా మాత్రమే కాక 'స్ఫూర్తివంతమైన ప్రక్రియగా కూడా పాలుపంచుకొంటుంది. అందువల్ల సాహిత్యోద్యమమైన నవ్యసంప్రదాయోద్యమంలో సాహిత్య విమర్శ సమగ్ర వికాసాన్ని పొందుతూ ఉద్యమ చైతన్యాన్ని పరిపోషించింది.'

ఈ విధంగా నవ్య సంప్రదాయోద్యమంలో నైన పేర్కొన్న విమర్శ విధానాలన్నీ శక్తివంతంగా పనిచేసి ప్రక్రియా విధానాన్ని ఈ ఉద్యమం సాధించిందని ఋజువు చేస్తున్నాయి'.[44]

ఈ నేపథ్యంలో విశ్వనాథను శిల్పానుశీల మార్గానికి చెందిన వాడిగా విశ్వనాథను విమర్శకుల నిరూపించడం జరిగింది.

"ఆంధ్ర సాహిత్య విమర్శ ప్రస్థానంలో విశ్వనాథ వారిది శిల్పమార్గం. దానికి ఆయన మార్గదర్శి. మహర్షి"[45]

వారిలో విశ్వనాథ ఎంతటి కవియో అంతటి విమర్శకుడు'[46]
అని అన్నారు. ఒక వైపు 'కవి సమ్రాట్'గా, మరో వైపు
'విమర్శ చక్రవర్తి'గా గుర్తింపు పొందారు. ఆయన కవిత్వంలో,
నవలల్లో కొత్త పోకడలకు పోవడానికి కారణం వారి విమర్శక
పరిజ్ఞానమే.

కావ్యానుశీలనం చేయుటమే కాదు. సాహిత్య విమర్శ
ధ్యేయం కావ్యాస్వాదానికి అనువైన అభిరుచిని నిర్దేశించాలి.
దాని సంప్రదాయాన్ని నిరూపించాలి. అంతేకాదు ఆ ప్రక్రి
యలో ఆదర్శ రూపాన్ని లేదా సమగ్ర రూపాన్ని (దాని-క్లాసిక్
అంటాం) సందర్శింప చేయాలి. విశ్వనాథ సాహిత్య విమర్శ
కుడుగా ఈ లక్షణాలను సాధించే విమర్శ వెలయించాడు.
ప్రతి ప్రామాణిక ప్రక్రియలోనూ పరమ ప్రామాణికమైనది
క్లాసిక్ అనబడుతుంది. అది దాని ప్రామాణిక రూపం లేదా
సమగ్ర రూపం లేదా ఆదర్శ రూపం. దానిని గుర్తించి దర్శనం
ఇచ్చే విమర్శకుడు దాన్ని ప్రమాణంగా భావించి సాహిత్యపు
విలువలని నిర్దేశిస్తాడు. ఇలా నిరూపించే ప్రస్థానాన్ని
విశ్వనాథ శిల్ప మార్గమన్నాడు. ఈ దృష్టిలో చూస్తే సమకాలిక
సాహిత్యలోకంలో ప్రక్రియ సమగ్ర రూప సంభావన
స్పృహను సంతరించిన విశ్వనాథ సాహిత్య విమర్శకులలో
'నియోక్లాసిక్' వాద ప్రస్తారం సాగించినాడనడం సత్యదూరం కాదు.'[47]

శిల్పానుశీలన విమర్శ విధానాన్ని పెంచిన విశ్వ
నాథ శిల్పాన్ని గురించి ఇలా అభిప్రాయం వ్యక్తం చేశారు.

"కావ్యము శిల్పముతో కూడినది. శిల్పశక్తి తగ్గని
యే కావ్యమైనా (బహిర్గ్రాహ్యము యగును. పాశ్చాత్య
మహాకావ్యములు శిల్ప భూయములగుట చేతనే
యిప్పటి మత సంప్రదాయాంధ విషయములు
మనవి కాక పోయినను వానిని బహిర్గ్రహించుచున్నాము.
రచయితలకు శిల్పదృష్టి తగ్గనిచో కావ్యము
కావ్యమగును. శిల్ప మక్షరము నొక్కటి యుండి
కావ్య మహార్ఘాంత మనుస్యూతమైన విషయము.
ప్రపంచమెంత మనంతమైనదో, ఎంత వివిధ
మైనదో కవితా విద్య యెంత యనంతమైనది,
యెంత వివిధమైనదని"[48] అంటారు.

విశ్వనాథ కావ్య శిల్ప సమీక్ష కవిహృదయాను
శీలనం చేస్తుంది. కావ్య పరమార్థాన్ని వివేచిస్తుంది. విమ
ర్శలో విశ్వనాథ సహృదయ ప్రామాణికత ప్రమాణ బద్ధమైన
వారి అనుశీలనం పరిణతను రమింపజేస్తుంది. వారి అను
శీలనం విశ్వజనీనతను సంతరించుకొంది. ఫలితంగా పాఠకుని
విమర్శకుని లాగానే ఆలోచింపజేస్తూ కావ్యానందాన్ని అలౌ
కికానుభూతంగా అనుభవింపజేస్తుంది. కవిత్వానికి ఋజువుల
ఏక వాక్యతని పరిచయం చేసినారు విశ్వనాథ.

విశ్వనాథ వారి విమర్శ గ్రంథాలు ప్రధానంగా ఇవి:-

1. నన్నయ గారి ప్రసన్న కథా కలితార్థయుక్తి. (2) అల్లసాని
వాని అల్లిక జిగిబిగి (3) ఒకడు నాచన సోమన (4) కావ్యపరీమళము

(5) సాహిత్య సురభి (6) విశ్వనాథ సాహిత్యోపన్యాసములు (7) శాకుంతలము యొక్క అభిజ్ఞానత. (8) కావ్యానందం. (9) కల్పవృక్ష రహస్యములు (10) నా రాముడు (11) What is Ramayana to me ? ఇవి కాక ఎన్నో వ్యాసాలు, పీఠికలు, ఉపన్యాసాలు ఎన్నో .........

"విశ్వనాథ విమర్శన శీలనం ప్రతిభ దీప్తి వంటిది. దానికి దిశ లెన్నో. లెక్కపెట్టడం కష్టం. కాని, తెలుగు సాహిత్య విమర్శ ప్రస్థానంలో తన యోగాన్ని కల్పించి తరువాత నిర్మించుకొన్న మహా మనీషి ఆయన. ప్రతి కవికి ఒక ప్రత్యేక ప్రతిపత్తి ఉన్నదని ప్రతిపాదించిన ప్రతిభా పక్షపాతి ఆయన, ఒక్కొక్క ప్రయోగానికి ఒక్కొక్క అను శీలన మార్గం ఉన్నదని వివేచించిన వివేక మూర్తి ఆయన, తానెంత శిష్టసాంప్రదాయికుడైనా, కావ్యాను శీలనంలో తాను సౌందర్యారాధకుడుగా మారి ప్రాచ్య పాశ్చాత్య ప్రమాణాలను సమన్వయాత్మకమైనది సాధక ప్రయోగాన్ని అను శీలనంలో ఉన్మీలింప చేసిన ప్రౌఢ ప్రయోగ కుశలుడాయన. చిత్రానుశీలన ప్రక్రియను ప్రతీకాత్మక విమర్శను, తులనాత్మక వృత్తిని మానసిక స్వభావ విమర్శను, రసపోషణా ప్రవృత్తిని వర్ణనాత్మక లక్షణ గ్రంథ నిర్మాణ కౌశలాన్ని, ఇలా ఎంతో వైవిధ్యభరిత ప్రక్రియను పరిణత రూపాన్ని కల్పించి తన వ్యక్తిత్వాన్ని విమర్శక లోకంలో సమున్నత స్థానంగా స్థాపించుకొన్న 'విమర్శక చక్రవర్తి' విశ్వనాథ."[49]

విమర్శకుడిగా నవ్య సంప్రదాయోద్యమ యుగంలో విశ్వనాథ ప్రక్రియా వైవిధ్యాన్ని సాధించారు. నవలలు, నాటకాలు, కావ్యాలు, విమర్శలు ఇలా విశ్వనాథ సాహిత్యం మహా సముద్రం. ఎంత చెప్పినా విశ్వనాథ సాహిత్యంలో ఇంకా ఏదో మిగిలి పోతూనే ఉంటుంది. సాహిత్య విమర్శకుల ఎంతమంది కలిసినా మహాసముద్రాన్ని మొత్తం పైకి తీసుకు రాలేక పోతున్నారు. అంటే విశ్వనాథ సాహిత్యానికి ఎన్ని కొత్త విషయాలు, కొత్త సమన్వయాలు ఇస్తూనే ఉన్నారు. అయితే ఎంత తోడుకున్నా తరిగి ఊరుతూనే ఉంటుంది. ఊట బావిలాగా, వారి సాహిత్యం ఎప్పుడు చూసినా, ఎన్నిమార్లు చూసినా కొత్త లక్షణాలు బయట పడుతూనే ఉంటాయి. దీనికి కారణం సార్వకాలికత, విశ్వజనీత అనే లక్షణాలని కలిగి ఉండడం. ఈ లక్షణాల వల్లే భారతీయ విలువల నేపథ్యంగా విశ్వనాథ నవ్య సంప్రదాయోద్యమానికి నాయకులయ్యారు. ఒక నాయకుడిగా ఉండవలసిన లక్షణాలను మనం విశ్వనాథను గురించి ఈ అధ్యాయం ప్రారంభంలో చర్చించుకోవడం జరిగింది. ప్రక్రియా వైవిధ్యాన్ని సాధించడం మొదటి లక్షణం. ఈ వైవిధ్యాన్ని చూపడం కోసమే విశ్వనాథ ప్రక్రియ లన్నింటిని చర్చించడం జరిగింది. అయితే నాయకుడిగా నిరూపిస్తూ కొత్త సమన్వయాన్ని ఇవ్వడానికి ఈ వ్యాసంలో ప్రయత్నించాను. కాబట్టి ఈ వ్యాసోద్దేశం విశ్వనాథ ప్రక్రియా వైవిధ్యాన్ని

సాధించారని చెప్పడం. సర్వతోముఖమైన విశ్వనాథ వారి ప్రతిభ విమర్శ ప్రక్రియలో కూడా ఈ నవ్య సంప్రదాయోద్ధృతు దృష్టి ఉందని స్థాలీపులాకంగా మాత్రమే పరిచయం చేశాను, నవ్య సంప్రదాయోద్ధృతు విమర్శలో విశ్వనాథ వింగడించిన విధానాన్ని స్పృశించి, వారి విమర్శాగ్రంథాలను ఈ దృష్టితో సమన్వయించే వీలుందని పరిచయం చేశాను. వారి సాహిత్య ప్రక్రియలన్నీ ఒక ఎత్తైతే విమర్శ ఒక్కటి మరో ఎత్తు. లోనారసి చూస్తే మరో సిద్ధాంత గ్రంథమే అవుతుంది.

ఇక నవ్య సంప్రదాయోద్ధృతు యుగానికి నాయకులుగా ఉండవలసిన లక్షణం అనుయాయులుండడం, ఆ నాయకుడి ప్రభావం ప్రసరించడం. విశ్వనాథ మార్గంలో అనుసరించిన వారు సాహిత్య రంగంలో మనకు ఎంతో మంది కనపడుతున్నారు, కావ్యాల విషయానికి సంబంధించి సమకాలీనంగా శాంతియోద్ధృతు స్పృహతో స్పందించి రాసిన కవులందరూ విశ్వనాథ మార్గాన్ని అనుసరించిన వారే! అలాగే నవలల విషయంలో కూడా విశ్వనాథ వారి ప్రభావం ఎంతో మంది పైన పడింది. ధూళిపాళ శ్రీరామమూర్తి గారు, పాటిబండ మాధవ శర్మ గారు, కొర్లపాటి శ్రీరామమూర్తి, మల్లాది వసుంధర మొదలైన వారిపై విశ్వనాథ ప్రభావం ఎంతో ఉంది.

ఇక విమర్శకరంగంలో విశ్వనాథ ప్రభావం విశ్వనాథకు అభిమానులు చాలా మంది ఉన్నారు. ఒక విధంగా చెప్పాలంటే విశ్వనాథ వారి సాహిత్యాన్ని గురించి విమర్శించిన ప్రతి వారిపైన విశ్వనాథ ప్రభావం కనిపిస్తూనే ఉంటుంది. మరో విధంగా చెప్పాలంటే వారి శిష్యులైన ప్రసిద్ధ విమర్శకులందరిపైనా కవి ప్రభావం ఉందనడంలో అతిశయోక్తి లేదు.

పదకొండవ శతాబ్దం నుంచీ కావ్యాలు రాయబడుతూనే ఉన్నాయి. విశ్వనాథ వరకు కావ్యాలు రాయబడుతూనే ఉన్నాయి. విశ్వనాథ మహాకావ్యం రాశాడు. తేడా ఏం ఉంది? అదేది వాదం. పలుకు మాత్రమే చూడగలిగే వారికి ధ్వని దాకా పోలేరు. అలాగే విశ్వనాథ రాసిన రచనల్లో ఉండే తేడా గ్రహించాలి అంటే మనసుండాలి. ప్రేమ ఉండాలి. అప్పుడు విశ్వనాథుడు విశ్వనాథుడుగా గోచరిస్తారు. భారతీయ

దర్శనాల లో నుంచో, పురాణాల లో నుంచో చారిత్ర
కాంశాల లో నుంచో విషయాన్ని గ్రహించినా దాన్ని
చెప్పేటప్పుడు వర్తమానానికి అన్వయించకుండా, సమ
కాలీన స్పృహం లేకుండా రాసింది ఏదీ లేదు. సంప్ర
దాయం లో నుంచి వస్తువుని తీసుకొని బంగారపు
ముద్దలో నుండి ఆ భరణాలు చేసుకొన్నట్లుగా ప్రతి
విషయాన్ని ఏరుపరిచేటట్లు స్పృశించి నవ నవోన్మేషను
తన రచనలకు చేకూర్చుకున్నారు. విశ్వనాథ. భౌతిక
దృష్టితో వ్యవహరించి సమాజం శాంతి కోసం అల
మటిస్తూ ఉంటే వారికి సన్మార్గం చూపించారు. కావ్యం
రాసినా, నవల రాసినా సమగ్రమైన మానవ జీవితాన్ని
చిత్రించారు. సమగ్రమైన శాంతిని సమాజానికి
అందించారు. ఆ మార్గాలు మనం తెలుసుకోకపోతే
ఆ మార్గాన మనం పయనించక పోతే జీవిత రహస్యా
లను తెలుసుకోలేం. ఆనంద సిద్ధిని పొందలేం. వర్త
మాన సంఘం ఈ వారసత్వాన్ని మోసుకొని మరో
మహోజ్జ్వల వికాసం వైపు నడుచుకుంటూ పోవాల్సిన
ఆవశ్యకత ఈ సంఘానికి ఉన్నది. అవిచ్ఛిన్నంగా ప్రవ
హించే ఈ సంప్రదాయ స్రోతస్సుని గతికి మరో
మహోజ్జ్వల దశ తీసుకు రావలసిన అవసరం నేటి
యువత పైన ఉందని చెప్పాలి. పైపై మెరుగులకు
అసమగ్రమైన భ్రాంతులకు తృప్తి చెందిన ఇదే సర్వస్వం

అనుకుంటే జాతి వెనుక పడిపోతుంది. అందువల్ల సాహిత్య రంగంలో మరో ప్రస్థాన దిశగా నేటి యువత సాగిపోవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

# నవ్య సంప్రదాయోద్యమం – విశ్వనాథ దర్శనం.


1. మండేశ్వర రావు, వడలి సాహిత్యం – విమర్శ : పు: 150.
1.a. సుబ్రహ్మణ్య శాస్త్రి, ఇ.వి. సాహిత్యంలో చర్చనీయాంశాలు
2. వివియట్, టి.యస్. 1965 భారతి (వ్యాస) పు: 502
[illegible]
3. సారస్వత మహాసభ రజతోత్సవం, ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక – 1945.
4. ప్రభాకర రావు, ముదిగొండ 1976; శాస్త్రీయ మయ మూర్తి ; పు: 169
5. " " 1976 " ; పు: 170
6. " " " : పు: 171
7. " " " : పు: 171
8. " " " : పు: 174
9. " " " : పు: 172.
10. ముద్దుకృష్ణ, 1987; వైతాళికులు : పు: —
11. జోగారావు, యస్వీ, 1982 సాహిత్యావలోకనం : పు: 39
12. " " " " : పు: 41
13. సుప్రసన్న, కోవెల 1987. ఓ.స.ఫ్లో : పు: 82
14 " " 1983; సహృదయ చర్చ : పు: 197-198
15. " " " " : పు: 201-202
15 a. మల్లేశ్వరరావు, వడలి 1985; ఇది కల్పవృక్షం : పు: 126
16. మండేశ్వర రావు, వడలి 1985; ఇదికల్పవృక్షం : పు: 126
17. సంపత్కుమారాచార్య : కోవెల, 1982; విశ్వనాథ శారద . పు: 244
18, మైథిలి – I పు: 27
15.B. విశ్వనాథ శారద I. పు. 215, 311, 312.

19. మైథిలి – I – పు: 46
20. సుబ్రహ్మణ్యం, జి.వి. 1989 అభినవలోచనం : పు: —
21. నగేంద్ర : 1985, రససిద్ధాంతం (తె.అ) : పు: 292-294
22. శ్రీమదాంధ్ర మహాభాగవతానుశీలనము: పరీధాశి, శిష్యుక-
పు: 528-529
23. సుబ్రహ్మణ్యం, జి.వి. 1990, సాహిత్యంలో వర్ణనీయాంశాల పు: 526.
24. కమల, ఆర్; 1989 సిద్ధాంత వ్యాసం (వ్రా. ప్రతి) కేంద్రీయ విశ్వవిద్యాలయం.
25. " " " "
26. " " " "

206-209 వరకు పై సిద్ధాంత వ్యాసంనుండి గ్రహించి రాశాను.

27. శారద. జి. యస్. 1935, భారతి (వ్యా) వేసవి వినుకళ్ళు.
28. సత్యనారాయణ మూర్తి, జొన్నలగడ్డ, 1935 భారతి మే.
29. సుబ్రహ్మణ్యం, జి.వి. 1990 సాహిత్యంలో వర్ణనీయాంశాల. పు: 513.
30. శివరావు, బాలమిత్ర; విశ్వనాథ హారతి II, పు: 60
31. " " " పు: 61
32. " " " పు: 63.
33. రాఘవన్, కే.వి. (ఉపా), 1989; వేయిపడగలు, సమకాలీనత-సార్వకాలీనత : పు:
34 " " " "
35. " " " "
36. వీరేశలింగం, కందుకూరి స్వీయ చరిత్ర సంగ్రహము : పు: 21
37. విశ్వనాథ; వేయిపడగలు - అంతరార్థం - నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా
38. వీరభద్రయ్య, ముదిగొండ; 1990; వేయిపడగలు, పరిశీలన: పు: 65.

39. వీరభద్రయ్య, ముదిగొండ ; 1990, వేయిపడగలు - ఒక పరిశీలన. పు: 68-108

40 " " " అనుబంధం - 1

41. " " " పు: 4

42 " " " పు: 6

43 " " " పు: 2

44. సుబ్రహ్మణ్యం : జి.వి. 1990, సాహిత్యంలో వస్తు వియాంశాల పు: 528 నుండి 537 వరకు విషయాన్ని తీసి రాశాను.

45. సుబ్రహ్మణ్యం, జి.వి. 1989, యు.ప్ర. అభినవలావణం. పు: 118

46. " " " పు: 118

47. " (ఉక్త) " " పు: 121.

48.

49. సుబ్రహ్మణ్యం, జి.వి. 1989 (యు.ప్ర), అభినవలావణం పు: 135.

# ఉపయుక్త గ్రంథసూచి


1. అప్పారావు, పియస్ : 1967; నాట్య శాస్త్రము; పి.వి.ఆర్.కె.ప్రసాద్
నం.6, బ్లాక్‌నం.1, సత్యనగర్, హైదరాబాదు.

2. ఆనందమూర్తి, వేటూరి ; 1989-90; వివేచన (వ.వ.); తెలుగు శాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయం.

3. ఉమా రాజేశ్వరరావు, నిడమర్తి ;(అను); 1979; మార్క్సిస్టు, లెనినిస్టు
సిద్ధాంతమూల సూత్రాలు ; ప్రగతి ప్రచురణాలయం, మాస్కో.

4. కమల ఆర్ ; 1988 (వ్రా.ప్ర.); విశ్వనాథ వారి నాటకాలు – ఒక పరిశీలన్రకే. వి.వి

5. కొండలరావు, వెలచాల ;1990; భాష, పరిభాష సాహిత్యం – సంస్కృతి; తె.అ. హైదరాబాదు.

6. కృష్ణకుమారి, నాయని ;1979; 1900-1947 మధ్య తెలుగు సాహిత్యం (వ్యా.స); ఆ.సా.వ.

7. జగన్నాథం, పేర్వారం (సం.); 1987; అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు;
సాహితీ బంధుబృందం.

8. జోగారావు, యస్వీ ; 1989; సాహిత్య భావలహరి; తె.అ. హైదరాబాదు.

9. తిరుమల రావు, సర్దేశాయి ; 1971; సాహిత్య తత్త్వము, శివభారత దర్శనము;
శారదా ప్రింటిగ్ ప్రెస్, అనంతపురం.

10. నాగేంద్ర, భీమ్‌సేన్ నిర్మల్, (తె.అను); 1985; రససిద్ధాంతం; తె.అ., హైదరాబాదు.

11. నరసింహ రాఘవన్, కె.వి ; 1989; వేయిపడగలు సమకాలీనత –
సార్వకాలీనత; తె.అ., హైదరాబాదు.

12. నాగిరెడ్డి బి ; 1987; ఆంధ్ర పురాణం – సమగ్ర పరిశీలన.

13. నారాయణరెడ్డి సి ; 1989; ఆధునికాంధ్ర కవిత్వము, సంప్రదాయము, ప్రయోగములు;
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

14. నారాయణరెడ్డి సి ; 1990; సాహిత్యసమాలోచన, ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు.

15. నారాయణరావు, వెల్చేరు ; 1987; తెలుగులో కవితా విప్లవాల స్వరూపం; హైదరాబాదు
బుక్‌ట్రస్టు.

16. నిర్వికల్పానంద స్వామి (అను); నాగురుదేవుడు వివేకానంద ప్రవచనము;
శ్రీరామకృష్ణమఠము, మైలాపూరు, మద్రాసు. 4

17. ప్రభాకరరావు, ముదివేడు; వేంకట కృష్ణయ్య తాటికొండ ; 1976; బ్రాహ్మీమయమూర్తి.

18. బాల గంగాధర తిలక్, దేవరకొండ ; 1984; అమృతం కురిసిన రాత్రి;
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. ప్ర.ము. 1968.

19. మండేశ్వరరావు, వడలి ; 1985; ఇది కల్పవృక్షం; సమదర్శిని, సాహిత్య సమాఖ్య.

20. మండేశ్వరరావు, వడలి ; 1988; మరోమారు కల్పవృక్షం;
కవి ప్రభా త్రివేణి ప్రెస్ బిల్డింగ్, మచిలీపట్నం.

21. మండేశ్వరరావు, వడలి ; 1989; సాహిత్య విమర్శ, సమదర్శిని, సాహితీసమాఖ్య.

22. మహతి; సంపాదక వర్గం, మహతి, యువభారతి.

23. మీనన్, కె.కె ; 1990; రంజని రజతోత్సవ సంచిక, ఎ.జి. ఆఫీసు.

24. ముద్దుకృష్ణ ; 1987; వైతాళికులు.

25. రంగనాథా చార్యులు, కె.కె (సం.); 1979) తెలుగు సాహిత్యవికాసం
(1900-1947 సంవత్సరాల మధ్య );ఆ.సా.పరిషత్తు.

26. రంగానాథా చార్యులు, కె.కె. ; 1982; ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు;

27. రాజశేఖర శతావధాని, దుర్భాక, ; 1933; రాణా ప్రతాపసింహ చరిత్ర ;

28. రామకోటిశాస్త్రి, కేతవరపు ; 1977; విమర్శిని (వ.వ.) తెలుగు విభాగము;
కాకతీయ విశ్వవిద్యాలయం.

29. రామకోటిశాస్త్రి, కేతవరపు ;(సం.) 1978; విమర్శిని,(వ.వ.) తెలుగు విభాగము;
కాకతీయ విశ్వవిద్యాలయం.

30. రామచంద్రారెడ్డి, రాచమల్లు ;(తె.అను); 1976; మార్క్స్, ఏంగెల్స్
కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక, ప్రగతి ప్రచురణాలయం.

31. రామమోహనరాయ్, కడియాల ; 1982; తెలుగు కవితావికాసం ; (1947-1980);
ఆ.సా.అ. కళాభవన్, హైదరాబాదు.

32. రామ్మోహన్, సాదు ; 1986; పెరిస్త్రోయికా, (తె.అను);

33. రామరాజు, బి. (సం.); 1976; వివేచన ;(వ.వ.), తెలుగుశాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయం.

34. రామారావు, చేకూరి ; 1988; పాతికేళ్ళ తెలుగు కవిత్వం; యువభారతి.

35. రామరాజ భూషణుడు, ; (వివకర్త); శిరోమణి సన్నిధానము, సూర్యనారాయణశాస్త్రి; 1987;
కావ్యాలంకార సంగ్రహము; యం. శేషాచలం అండ్ కంపెనీ, మచిలీపట్నం.

36. రామారెడ్డి, ముకురాల ; 1982; ఆధునిక సాహిత్యంలో విభిన్న ధోరణులు; ఆ.సా.వ.

37. విద్యేశ్వరి డి. ; 1980; తెలుగు నవల- మనో విశ్లేషణ.

38. వీరభద్రయ్య, ముదిగొండ ; 1990; తెలుగు కవిత సాంఘిక సిద్ధాంతాలు; తె.అ., హైదరాబాద

39. వీరభద్రయ్య, ముదిగొండ ; 1990; వేయి పడగలు ఒకపరిశీలన; తె.అ.

40. వెంకటరామనరసింహం, కాకర్ల ; 1982; ఆధునికాంధ్ర కవితా సమీక్ష; గంగధార పబ్లికేషన్స్.

41. వెంకటరామనరసింహం, కాకర్ల ; 1985; సాహిత్య దర్శనము; గంగాధర పబ్లికేషన్స్,
రామమందిరం వీధి, విజయవాడ.

42. వెంకటసుబ్బయ్య, వల్లంపాటి ; 1989; నవలా శిల్పం; విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
విజ్ఞాన్ భవన్.

43. వేంకటశేషశాస్త్రి, గడియారం ; 1948; శివభారతము; దేశబంధు ముద్రణాలయమందు
ముద్రితము.

44. వేంకటావధాని, దివాకర్ల ; 1983; కవిసమ్రాట్ విశ్వనాథ; నాగార్జున విశ్వ విద్యాలయం

45. వేంకటావధాని, దివాకర్ల ; 1987; రామాయణ ప్రశస్తి.

46. వేంకటావధాని, దివాకర్ల ; 1987; వాల్మీకి, విశ్వనాథ, కవిప్రభా, మచిలీపట్నం.

47. శ్రీరామమూర్తి, ధూళిపాళ ; 1986; రామాయణ కల్పవృక్ష రామణీయకము;
కవిప్రభా,మచిలీపట్నం.

48. శ్యామసుందరరావు, ఎన్.వి ; 1983; విమర్శకునిగా విశ్వనాథ; (కేం.వి. ఎమ్.ఫిల్ వ్రా.ప్ర.)

49. సత్యనారాయణ, విశ్వనాథ ; ________ ; ఆంధ్రపౌరుషము; కొండపల్లి వీరవెంకయ్య
అండ్ సన్స్, రాజమండ్రి.

50. సత్యనారాయణ, విశ్వనాథ ; 1986; వేయిపడగలు(14వము); వి.యస్ అండ్‌కో.

51. సత్యనారాయణ, విశ్వనాథ ; 1981; ఏకవీర; వి.యస్ అండ్‌కో.

52. సత్యనారాయణ, విశ్వనాథ ; 1982; చెలియలికట్ట; వి.యస్.అండ్‌కో.

53. సత్యనారాయణ, విశ్వనాథ ; 1982; బాణావతి; వియస్.అండ్‌కో.

54. సత్యనారాయణ, విశ్వనాథ ; _____; దమయంతీ స్వయంవరము; వి.యస్.అండ్‌కో.

55. సత్యనారాయణ, విశ్వనాథ ; _____; బద్దన్న సేనాని; వి.యస్.అండ్‌కో.

56. సత్యనారాయణ, విశ్వనాథ ; 1985; ప్రళయనాయుడు; కమలా పబ్లిషింగ్.

57. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; వీరవల్లుడు; కమలా పబ్లిషింగ్.

58. సత్యనారాయణ, విశ్వనాథ ; 1961; సముద్రపు దిబ్బ; చింతల నరసింహాం అండ్ సన్స్.

59. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; భగవంతునిమీద పగ; పు.వై. 1.

60. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; నాస్తిక ధూమము; పు.వై. 2.

61. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; ధూమరేఖ; పు.వై. 3.

62. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; నందోరాజా భవిష్యతి; పు.వై. 4.

63. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; చంద్రగుప్తుని స్వప్నము; పు.వై. 5.

64. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; అశ్వమేధము; పు.వై. 6.

65. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; అమృతవల్లి; పు.వై. 7.

66. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; పులిముగ్గు; పు.వై. 8.

67. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; నాగసేనుడు; పు.వై. 9.

68. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; నివేదిత; పు.వై. 10.

69. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; వేదవతి; పు.వై. 11.

70. సత్యనారాయణ, విశ్వనాథ ; 1980; హెలీనా; పు.వై. 12.

71. సత్యనారాయణ, విశ్వనాథ ; 1976; కల్పవృక్షరహస్యములు; పియస్.అండ్‌కో, గుంటూరు.

72. సత్యనారాయణ, విశ్వనాథ ; 1977; శ్రీ మద్రామాయణ కల్పవృక్ష (ఆరుకాండలు)

73. సత్యనారాయణ, విశ్వనాథ ; 1970; వేనరాజు; వి.యస్.యస్. అండ్‌కో.

74. సత్యనారాయణ, విశ్వనాథ ; 1970; అనార్కలి; వి.యస్.యస్. అండ్‌కో.

75. సత్యనారాయణ, విశ్వనాథ ; 1982; గుప్త పాశుపతము; వి.యస్.యస్. అండ్‌కో.

76. సత్యనారాయణ, విశ్వనాథ ; 1982; నర్తనశాల; వి.యస్.యస్. అండ్‌కో.

77. సత్యనారాయణ, విశ్వనాథ ; 1979; ఆత్మకథ; విశ్వనాథ పావనిశాస్త్రి, ఖైరతాబాదు.

78. సత్యనారాయణ, విశ్వనాథ ; 1972; కావ్యానందము, అరవింద ప్రచురణలు, విజయవాడ.

79. సత్యనారాయణ, విశ్వనాథ ; ____; శాకుంతలము యొక్క అభిజ్ఞానత; అరవింద ప్రచురణలు, విజయవాడ.

80. సత్యనారాయణ, విశ్వనాథ ; 1974; శివార్పణము; ఛత్రపతి శివాజీ రాజ్యారోహణ త్రిశతాబ్ది సమితి, ఆం. ప్ర.

81. సత్యనారాయణ, విశ్వనాథ ; 1968; నన్నయ్యగారి ప్రసన్న కథాకలితార్థయుక్తి;

82. సత్యనారాయణ, విశ్వనాథ ; 1968; ఒకడు నాచన సోమన్న; వి.యస్.యస్.అండ్‌కో

83. సత్యనారాయణ, మధునాపంతుల ; 1954, 64; ఆంధ్రపురాణము.

84. సంపత్కుమారాచార్య, కోవెల ; 1981; ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ, సాంప్రదాయికరీతి; దక్షిణ భారత ప్రెస్, ఖైరతాబాదు.

85. సంపత్కుమారాచార్య, కోవెల ; 1989; విశ్వనాథ సాహిత్య వ్యక్తిత్వం; తె.అ.

86. సరోజిని, రేగాని, సం. ; 1988; భారతీయ వారసత్వం, సంస్కృతి, తె.అ.

87. సీతారామ భట్టాచార్యులు, రురుగంటి, హనుమంతరావు, పిల్లల మర్రి ; 1942;
'సర్వాంధ్ర సాహిత్య వీధులు II

88. సుదర్శనం, ఆర్.ఎస్ ; 1983; సాహిత్యనేపథ్యం .

89. సుప్రసన్నాచార్య, కోవెల ; 1971; సాహిత్య వివేచన ,

90. సుప్రసన్నాచార్య, కోవెల ; 1983; సహృదయ చక్రము, శ్రీవాణి ప్రచురణలు.

91. సుబ్రహ్మణ్యం, జి.వి ; 1980; వీరరసము .

92. సుబ్రహ్మణ్యం, జి.వి ; 1980; రసోల్లాసము, నవోదయం, సాహితీ సాంస్కృతిక సంస్థ.

93. సుబ్రహ్మణ్యం, జి.వి ; 1981; ఆంధ్ర సాహిత్య విమర్శ, ఆంగ్ల ప్రభావం., యువభారతి ప్రచురణలు.

94. సుబ్రహ్మణ్యం, జి.వి ; 1983; అభినవలోచనం (సా.వ్యా.స.), యువభారతి,
సాహితీ సాంస్కృతిక సంస్థ.

95. సుబ్రహ్మణ్యం, జి.వి ; 1988; అక్షరాల ఆలోచనలు, యువభారతి ప్రచురణలు.

96. సుబ్రహ్మణ్యం, జి.వి ; 1991; సాహిత్యంలో చర్చనీయాంశాలు; తె.అ.

97. సుమన్‌బాబు, జంధ్యాల ; 1990; కరుణశ్రీ కవితాసారథం.

98. _______ 1982; విశ్వనాథశారద I; శ్రీ విశ్వనాథ సత్యనారాయణ స్మారక సమితి.

99. _______ విశ్వనాథ శారద II ; శాతవాహన స్నాతకోత్తర అధ్యయన సంస్థ.

100. హనుమచ్ఛాస్త్రి, ఇంద్రగంటి ; 1978; కీర్తి తోరణము; నవోదయ పబ్లిషర్స్, విజయవాడ.

## వ్యాసాలు

1. ఆరుద్ర ; 1961; నవం; చెలియలికట్ట ఒక విమర్శ, భారతి

2. గణపతిశాస్త్రి, పి ; 1950; అక్టో. విఖ్యాతాంగ్లకవి, టియస్ ఎలియట్, భారతి

3. గోపాలకృష్ణమూర్తి, శ్రీపాద ; 1963; ఏప్రి. జాతీయ రచనలు; భారతి

4. చౌదరి, జి.యస్ ; 1935; వేనరాజు విమర్శలు, భారతి.

5. నమశ్శివాయ, గూడూరు ; 1988; ప్రసంగవ్యాసం.ఆ.జో.వా.పత్రిక

6. నారాయణాచార్యులు, పుట్టపర్తి ; 1943; ఫిబ్ర. మహాకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ; భారతి.

7. పద్మనాభస్వామి, యామిజాల ; 1977; మార్చి. ఆంధ్ర పురాణము; భారతి.

8. ప్రభాకరరావు, ముదివేడు ; 1981; నవంబర్. విశ్వనాథ వారి ఆంధ్రపౌరుషము ఒక సమగ్ర పరిశీలన, మూసీ -

9. భాస్కర్, కల్లూరి ; 1990; తెలుగు సాహిత్యంలో కాలిక స్పృహ(వ్యా.ఆ..జ్యో.).

10. మలయవాసిని, కొలవెన్ను ; 1990; ప్ర.వ్యా. రామాయణ కల్పవృక్షంపై జరిగిన సెమినార్.

11. మధుసూదనరావు, త్రిపురనేని, 1991; నవం. నేటి కవిత్వతత్త్వం;(వ్యా.) ఆ.జ్యో.ది.వ.

12. రాజేశ్వరీదేవి, ఆర్ ; 1990; అక్టోబర్. ఆధునిక మహాకావ్యం; స్రవంతి.

13. రామకృష్ణారావు, వి ; 1962; ఏప్రెల్, ఆధునిక చరిత్ర కావ్యములు; ఒక పరామర్శ; భారతి

14. రామారావు, చేకూరి ;17, 1991 నవంబర్, నేటి కవిత్వ తత్త్వం; ఆ.జ్యో. డైలీ.

15. రామారావు, టి ; 1952; మార్చి, భారతీయాధ్యాత్మిక భావాలు; పాశ్చాత్యుల నవలలు; భారతి.

16. రుక్మిణీనాథ శాస్త్రి, జలసూత్రం ; 1942 ఫిబ్రవరి; మహాకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు వ్యక్తి హృదయావిష్కరణము.

17. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి ; 1990; జూన్, తెలుగు విమర్శలో ఇటీవలి పెడధోరణులు; ఆ.జ్యో.డైలీ.

18. వేంకటరమణాచార్యుల గారు, మేడేపల్లి ; 1924; ఏప్రి; స్వామి వివేకానందుని చరిత్రము; భారతి.

19. శివలింగం, యు ; 1991; భారతీయ సాహిత్యం – సంప్రదాయం–ప్రయోగం; స్రవంతి.

20. శివశంకర్, పాపినేని ; 1990; జూన్, తెలుగు కవిత్వంలో అవిచ్ఛిన్నత;ఆం.జ్యో.

21. శివప్రసాద్, ముదిగొండ ; 1913; జూన్, అరవిందుని పూర్ణ యోగానికి ఆధారచక్రం–జాతీయ తత్త్వం, భారతి

22. శేషగిరిరావు, కొండపర్తి ; 1968; సెప్టెం; భారతీయ రసతత్త్వం, భారతి.

23. శ్రీ బుచ్చిబాబు ; 1965; ఫిబ్ర, టి.యస్. ఎలియట్, భారతి.

24. శ్రీరామమూర్తి, ధూళిపాళ ; 1956; ఆగష్టు; జీవునివేదన; భారతి.

25. సత్యనారాయణ, గుమ్మలూరు ;1987; శ్రీమద్రామాయణ హితోపదేశము.

26. సత్యనారాయణ, టి ; 1957; ఫిబ్ర, విశ్వనాథవారి కిష్కింధము; భారతి.

27. సత్యనారాయణ చౌదరి, కొత్త ; 1961; విశ్వనాథ వైలక్షణ్యము; భారతి.

28. సత్యనారాయణమూర్తి, జొన్నలగడ్డ ; 1935; మే. వేనరాజు; భారతి.

29. సత్యనారాయణమూర్తి, జొన్నలగడ్డ ; 1933; డిసెం.; జాతీయత్వం, అంతర్జాతీయత్వం; భారతి.

30. సత్యనారాయణ, విశ్వనాథ ; 1943; అక్టో. శివభారతము; భారతి.

31. సత్యనారాయణ, విశ్వనాథ ; 1943; నవం. రాణాప్రతాపసింహ చరిత్ర; భారతి.

32. సాంధ్యశ్రీ ; 1977; జూన్. సంప్రదాయం ప్రగతి వ్యతిరేకమా....?

33. సుబ్బరామయ్య, గన్నవరపు ; 1934; డిసెం. రాణాప్రతాపసింహ చరిత్ర; భారతి.

34. సుదర్శనం, ఆర్.ఎస్ ; 1964; ఆగష్టు. నవ్యాంధ్ర సాహిత్యంలో దృక్పథాలు; భారతి.

35. సుదర్శనం, ఆర్.ఎస్ ; 1964; సెప్టె.; వేయిపడగలు; భారతి.

36. సుదర్శనం, ఆర్.ఎస్ ; 1964; అక్టో. విశ్వనాథవారి మూడు నవలలు; భారతి.

## ఇంగ్లీషు

1. Traditional and the Individual talent
2. What is a classic? Essays of Generalization 1918-1930.